# గ్రంథాలయ వర్గీకరణ - ప్రయోగం

## బోధనాక్రమం - 7

### ఖండం - 1

### డ్యూయీ దశాంశ వర్గీకరణ ( డి.డి.సి. )

BRAOU

డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాదు

2002

## పాఠ్య నిర్మాతలు

పాఠ్యాంశ అభివృద్ధి బృందం (1985) :

శ్రీ బి.పి. షినాయ్ (సంపాదకులు)

శ్రీ ఎస్.పాండురంగం (రచయిత)

పాఠ్యాంశ పరిష్కృతం (1993) :

డా॥ వి. చంద్రశేఖర్‌రావు (సంపాదకులు)

శ్రీ జి.సూర్యారావు (రచయిత)

శ్రీమతి జి.సుజాత (రచయిత)

అనువాద బృందం (2002) :

డా॥ కె.సోమశేఖరరావు (సంపాదకులు)

శ్రీ ఆర్.వి.గోపాలరావు

డా॥ పి.భాస్కరరావు

శ్రీ సి.నాగేశ్వరరావు

డా॥ జి.వలసయ్య

శ్రీ పి. నాగేశ్వరరావు

పాఠ్యాంశ సమన్వయం :

డా॥ వి.చంద్రశేఖరరావు

శ్రీమతి వి.ఛాయాదేవి

ముఖచిత్రం : చంద్ర

11 5087
29-4-05

డా॥ బి. ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు

Dr. B R.A.O.U. LIBRARY
Acc No. 115087
Date 29-4-2005
Call No. 02
BRAOU

ప్రథమ ప్రచురణ, 1985
పరిష్కృత ప్రచురణ, 1993
తెలుగు అనువాదం, 2002

© 2002, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలో ఏ భాగాన్నయినా ఉపయోగించదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి. ఈ పాఠ్యాంశాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకాడమిక్),
డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
రోడ్ నెం.46, జూబిలీహిల్స్, హైదరాబాదు-500 033.
Web : http: // www.braou.ac-in

Lr. No. 698/Dr. BRAOU/DMP/PTG/31/JO-107/2002-2003/dt.27-03-2003 No. of copies 1000

Printed at Srinivas Art Printers, Nallakunta, Hyderabad.

# విషయసూచిక


| ఖండం / భాగం సంఖ్య | శీర్షిక | పుట సంఖ్య |
|---|---|---|
| ఖండం-I : | డి.డి.సి. (19వ కూర్పు) ఆధారంగా పుస్తక వర్గీకరణ | |
| భాగం-1 : | డ్యూయీ దశాంశ వర్గీకరణం (డి.డి.సి.19) – పరిచయం | |
| భాగం-2 : | పుస్తక నిర్దిష్ట విషయ గ్రహింపు – సాపేక్ష సూచీ వినియోగం | |
| భాగం-3 : | వర్గసంఖ్యల నిర్మాణ విధానం | |
| భాగం-4 : | పట్టిక-1 : ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించటం | |
| భాగం-5 : | పట్టిక-2 : భౌగోళిక విభాగాలను ఉపయోగించటం | |
| భాగం-6 : | పట్టిక-3 ను ఉపయోగించటం | |
| భాగం-7 : | 4 నుండి 7 పట్టికలను ఉపయోగించటం | |
| భాగం-8 : | బహుళ సంశ్లేషణ, పూర్వానుగమక్రమం | |


BRAOU

## బోధనాక్రమం-7 : గ్రంథాలయ వర్గీకరణ- ప్రయోగం

ఈ పాఠ్యాంశం డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సమర్పిస్తున్న గ్రంథాలయ సమాచారశాస్త్రం (బి.యల్. ఐ.యస్.సి.) కోసం రూపొందించిన ప్రణాళిక కార్యక్రమంలోని గ్రంథాలయ వర్గీకరణ ప్రయోగంలోని అంశాలను చర్చిస్తుంది. ఈ అంశాలు మీరు చదివే విషయానికి సంబంధించిన మౌలికాంశాలు. సౌకర్యంకోసం పాఠ్యప్రణాళికను ఖండాలుగా, భాగాలుగా విభజించడమైంది. ఈ పాఠ్యాంశంలో రెండు ఖండాలున్నాయి. మొదటి ఖండంలో డ్యూయీ దశాంశ వర్గీకరణ (డి.డి.సి.) ఉంది. రెండో ఖండంలో ద్విబిందు వర్గీకరణ (సి.సి.) ఉంది.

ఈ ఖండం-డ్యూయీ దశాంశ వర్గీకరణ-ఎనిమిది భాగాలు. ఈ ఎనిమిది భాగాలు విద్యార్థులు తమకు తాము చదువుకోవడానికి వీలుగా డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంవారు రూపొందించిన అధ్యయన వ్యూహాన్ని అనుసరించి రూపొందించడమైంది. విషయాన్ని పెద్దగా శ్రమలేకుండా చదవడానికీ, అర్థం చేసుకోవడానికీ వీలుగా ఈ ప్రతిభాగం విషయసూచికతో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఉద్దేశాలు-లక్ష్యాలుంటాయి. పాఠ్య ఉపోద్ఘాతం ఉంటుంది. అర్థం చేసుకోటానికి, గుర్తుంచుకోటానికి వీలుగా పాఠ్యవిషయాన్ని భాగాలు, ఉప విభాగాలుగా విభజించడమైంది. విద్యార్థులు తమ అవగాహనను పరీక్షించుకోవడానికి అవగాహన ప్రశ్నలు అక్కడక్కడా పొందుపరచడమైంది.

BRAOU

అధిక శాతం ప్రత్యేక గ్రంథాలయాలు (స్పెషల్ లైబ్రరీస్), విశ్వదశాంశ వర్గీకరణ పద్ధతిని అనుసరిస్తున్నప్పటికీ, భారతదేశంలో చాలా గ్రంథాలయాలు ఈ పాఠ్యాంశాలలో పేర్కొన్న వర్గీకరణ పద్ధతులు (డి.డి.సి., సి.సి.)లను అనుసరిస్తున్నాయి. ముద్రణా మాధ్యం ద్వారా వర్గీకరణ ప్రయోగాన్ని బోధించటానికి పరిమితులున్నాయి. అందువల్ల వాటిని అతిక్రమించటానికి భాగాలను వీలైనంత సులభతరం చేయటమే గాకుండా కావలసినన్ని ఉదాహరణలను కూడా పొందుపరచడమైంది. ఏ అంశాలనైనా మీరు అర్థం చేసుకోలేని పక్షంలో, అధ్యయన కేంద్రంలోని సలహాదారు (కౌన్సిలర్)లను సంప్రదించండి. అవసరమైన సూచనలనూ, సలహాలనూ, మార్గదర్శక సూత్రాలనూ ఆ సలహాదారులనుంచీ మీరు పొందగలరు.

## ఖండం-1: డ్యూయీ దశాంశ వర్గీకరణం

డ్యూయీ దశాంశ వర్గీకరణ అతి ప్రాచుర్యం పొందిన వర్గీకరణ పద్ధతి. ఈ పద్ధతిని ప్రపంచమంతటా ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతిని ఉపయోగించడంలో భారతదేశ గ్రంథాలయాలు మినహాయింపుకాదు. భారతదేశంలోని అనేక పౌర, కళాశాల, విశ్వవిద్యాలయాల గ్రంథాలయాలు ఈ పద్ధతిని అనుసరిస్తున్నాయి.

డి.డి.సి. ద్వారా పుస్తక వర్గీకరణ, అమరికను గురించి ఈ ఖండం ద్వారా మీరు పరిచయం చేసుకుంటారు. మీ పాఠ్యప్రణాళికలో ఉండే 1979లో ప్రచురితమైన 19వ కూర్పును మీరు అనుసరించాల్సి ఉంటుంది. వాస్తవంగా పుస్తకాలను వర్గీకరించేటప్పుడు రకరకాల ఏర్పాట్లను స్వతహాగా అర్థంచేసుకొని, పుస్తక వర్గీకరణ సమయంలో వాటిని వర్తించేయడానికి ఈ పద్ధతిని అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

ఈ ఖండంలో ఎనిమిది భాగాలున్నాయి. మొదటి భాగంలో డి.డి.సి. స్వరూపం, వ్యవస్థాక్రమం గురించి పరిచయం చేశాము. రెండవభాగంలో పుస్తక నిర్దిష్ట విషయ గ్రహింపు, సాపేక్ష సూచీ వినియోగం గురించి చర్చించాము. మూడవ భాగంలో వర్గ సంఖ్య నిర్మాణ ప్రయోగం గురించి వివరించాము. 4,5,6,7 భాగాల్లో వరుసగా పట్టిక-1, పట్టిక-2, పట్టిక-3, పట్టికలు 4-7లను గురించిన వివరాలను పొందుపరిచాము. బహుళ సంశ్లేషణ, పూర్వానుగమ క్రమాల పరిచయం చివరి భాగం అంటే 8వ భాగం. డ్యూయీ దశాంశ వర్గీకరణ (మూడు సంపుటాలు) పుస్తకాల సహాయంతో ఈ భాగాలను అధ్యయనం చేయండి. వర్గీకరణ అను సూచీలను (schedules) ఉపయోగించకుండా, వర్గీకరణ అధ్యయనం కష్టం.

BRAOU

# భాగం-1 : డ్యూయీ దశాంశ వర్గీకరణ (డి.డి.సి.19) - పరిచయం

విషయక్రమం

1.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

1.1 ప్రవేశిక

1.2 గ్రంథాలయ వర్గీకరణ పద్ధతులు

1.3 డ్యూయీ దశాంశ వర్గీకరణ

1.3.1 డి.డి.సి. 19వ కూర్పు

1.3.2 డి.డి.సి. 19వ కూర్పు లక్షణాలు

1.3.3 మూడు సంక్షిప్తాలను ఉపయోగించటం

1.4 ముఖ్యవిషయం

1.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1.6 అభ్యాసాలు

1.7 చదువదగిన పుస్తకాలు

1.8. పదకోశం

## 1.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

డ్యూయీ దశాంశ వర్గీకరణ (19వ కూర్పు), దాని స్వరూపం, సూత్రాలు, లక్షణాలు, మొదలైన వాటిని గురించి పరిచయం చేయడం ఈ భాగం ముఖ్యోద్దేశం.

BRAOU

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత మీరు క్రింది అంశాలను విశ్లేషించగలుగుతారు.

- డి.డి.సి. ప్రాథమిక లక్షణాలను వర్ణించగలగటం
- డి.డి.సి. ప్రాథమిక స్వరూపాన్ని వివరించగలగటం
- డి.డి.సి.లో ఉపయోగించిన దశాంశ భిన్న సంకేత గుణాలను గురించి చర్చించగలగటం.
- మూడు సంపుటాల ఉపయోగాన్ని విశదీకరించగలగటం.

## 1.1 ప్రవేశిక

పుస్తకాలను (పుస్తకాలు లేదా పత్రికలు లేదా ఏదైనా మానవ ఆలోచనా రూపం) ఉపయోగకరమైన క్రమంలో అమర్చడానికి సంబంధించిన విజ్ఞాన విభాగమే గ్రంథాలయ వర్గీకరణ. సారూప్యత లేదా ఒక దానితో ఇంకొక విషయానికి గల సంబంధం ఆధారంగా ఒక వర్గీకరణ పద్ధతిలో, పుస్తకాలకు తగిన స్థానాలను కల్పించే కళ గ్రంథాలయ వర్గీకరణ.

పుస్తకాలను అతి ఉపయోగకరమైన క్రమంలో అరలలో అమర్చుటయే గ్రంథాలయ వర్గీకరణ ఉద్దేశం. గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు వచ్చి చేరినా, చదువరుల ఉపయోగార్థం అరువు ఇచ్చిన పుస్తకాలు తిరిగి గ్రంథాలయానికి వచ్చి చేరినా అమరిక క్రమం చెడరాదు.

## 1.2 గ్రంథాలయ వర్గీకరణ - పద్ధతులు

ఉల్లేఖిత పద్ధతి, సంశ్లేషణాత్మక పద్ధతి అనే రెండు ప్రధాన వర్గీకరణ పద్ధతులున్నాయి. ఉల్లేఖిత వర్గీకరణ పద్ధతి, విషయాలను పేర్కొని, వాటిని ఒక ఉపయోగకరమైన క్రమంలో అమర్చుతుంది. డ్యూయీ దశాంశ వర్గీకరణ పద్ధతి ఈ కోవకు చెందింది. సంశ్లేషణాత్మక వర్గీకరణ పద్ధతిలో ముందుగా విషయాలను, వాటి పృథక్కరణలుగా లేదా భావనలుగా విశ్లేషిస్తారు. ఆ తర్వాత ఒక ప్రత్యేక పద్ధతిలో పొందుపరచిన నిర్ణీత సిద్ధాంతాలు, సూత్రాలు, నియమాలు మొదలైన వాటి ఆధారంగా సంశ్లేషిస్తారు. డా॥ యస్. ఆర్. రంగనాథన్ ద్విబిందు వర్గీకరణ పద్ధతి ఈ సంశ్లేషణాత్మక వర్గీకరణకు ఉదాహరణ.

## 1.3 డ్యూయీ దశాంశ వర్గీకరణ

డ్యూయీ దశాంశ వర్గీకరణ పద్ధతి అనేది ఒక నామకరణం. అది దాని రచయిత మెల్విల్ డ్యూయీ పేరునూ, ఆ పద్ధతి అధారపడి ఉన్న దశాంశ భిన్న సూత్రాన్నీ కలపడంవల్ల వచ్చింది. మెల్విల్ డ్యూయీ అమెరికా సంయుక్త రాష్ట్రాలకు చెందిన న్యూయార్క్‌లోని అమ్‌హెర్స్ట్ కళాశాలలో గ్రంథ పాలకుడు. డి.డి.సి. మొదటి కూర్పు 1876లో వెలుగులోకి వచ్చింది, 15వ కూర్పు 1951లో వెలుగులోకి వచ్చింది. ఇంతవరకూ కూర్పులన్నీ ఒకే సంపుటంగా ప్రచురింపబడినవి. 16, 17వ కూర్పులు వరుసగా 1958, 1965లలో రెండేసి సంపుటాలుగా ప్రచురితమైంది. డి.డి.సి. పూర్వపు కూర్పులన్నీ పూర్తిగా ఉల్లేఖనా లక్షణాలను కలిగి ఉన్నప్పటికీ, 1971లో మూడు సంపుటాలలో విడుదలైన 18వ కూర్పు నుండి కొంత మేరకు డి.డి.సి. కొన్ని సంశ్లేషణా సిద్ధాంతాలు ఆధారంగా సాగుతోంది. 1979లో ప్రచురితమైన 19వ కూర్పు, మూడు సంపుటాల గ్రంథం. ఐతే 1989లో ప్రచురితమైన 20వ కూర్పు మాత్రం నాలుగు సంపుటాల గ్రంథం.

### 1.3.1 డి.డి.సి. 19వ కూర్పు

డ్యూయీ దశాంశ వర్గీకరణ 19వ కూర్పులోని మూడు సంపుటాలు కిందివిధంగా ఉన్నాయి.

ఒకటవ సంపుటం – ఉపోద్ఘాతం, పట్టికలు

రెండవ సంపుటం – అనుసూచీలు

మూడవ సంపుటం – సాపేక్ష సూచీ

(ప్రయోగం కోసం డి.డి.సి. 19వ కూర్పును మీ పాఠ్యప్రణాళికలో నిర్దేశించడమైంది)

**ఒకటవ సంపుటం :** ఈ సంపుటంలో ముందుమాట, పరిచయం, ఉపోద్ఘాతం, పదకోశం, ఏడు సహాయ పట్టికలు, పునఃస్థాపనలు–తొలగింపులు, మార్పు చెందిన సంఖ్యల జాబితా, అనుసూచీల మూడు సంక్షిప్తాలు ఉన్నాయి. వర్గీకరణ పద్ధతి స్వరూపాన్నీ, ప్రత్యేక లక్షణాలనూ ఉపోద్ఘాతం వర్ణిస్తుంది. వర్గీకరణ పద్ధతిని ఎలా ఉపయోగించాలో, అందుకు కావలసిన అన్ని సూచనలనూ ఇందులో పొందుపరచడమైంది. అంతేకాకుండా, పుస్తక నిర్దిష్ట విషయాన్ని నిర్ధారించటానికి అవసరమైన మార్గదర్శకాలను కూడా ఇందులో పొందుపరచడమైంది.

BRAOU

**రెండవ సంపుటం :** ఈ సంపుటంలో 000–999 వరకు భారత–అరబ్బీ ఏక సంఖ్యాక్రమంలో అమర్చి ఉన్న వర్గసంఖ్యల అనుసూచీలు ఉన్నాయి. ఈ సంఖ్యలు అనుక్రమంలో ఉన్న ప్రధాన వర్గాలనూ, వాటి ఉపవిభజన సంకేతాలనూ తెలియజేస్తాయి. ప్రతి పద్దుకూ ఎడమవైపున వర్గసంఖ్య, కుడి వైపున సంబంధిత విషయనామం లేదా విషయాంశ నామం ఉంటుంది. ఎడమవైపున ఉండే వర్గసంఖ్య నిడివి ద్వారా, కుడివైపున ఉండే సంబంధిత విషయ శీర్షికలు అంచుల్లో గల మార్పుల ద్వారా ఆనుషంగిక సంబంధాలనూ, సహకార సంబంధాలనూ సూచించడం జరుగుతుంది. ఈ శీర్షికల్లో అనేకం వర్గ సంఖ్య నిర్మాణానికి అత్యవసరమైన వివిధ రకాల గమనికలనూ, విశదీకరణలనూ, సూచనలనూ కలిగి ఉంటాయి. కచ్చితమైన వర్గీకరణ సంఖ్య రూపొందించడానికి ఇవి చాలా ముఖ్యం.

**మూడవ సంపుటం :** ఈ సంపుటంలో విశిష్టంగా సాపేక్ష సూచీ ఉంది. పట్టికలలో ( ఒకటవ సంపుటం), అనుసూచీల (రెండవ సంపుటం) లో ఉండే భావనలనూ, వాటి సంకేత పదాలను అక్షరక్రమంలో ఈ సాపేక్షసూచీ అమర్చుతుంది. సంగ్రహ ఆదేశాలతోపాటుగా సూచీలో ఉపయోగించిన సంక్షిప్త రూపాల వివరాలుంటాయి. అనుసూచీలో విషయ విభాగంగా విస్తరించి ఉండే ఒకే విషయానికి సంబంధించిన అన్ని అంశాలనూ ఒకచోటకు తెస్తుంది కాబట్టి ఈ సూచీని సాపేక్ష సూచీ అని పిలుస్తారు. అందువల్ల అనుసూచీ (Schedules), సూచీ (Index) ఒకదాని కొకటి పూరకమైనవి. అనుసూచీలను పరికించడానికి వర్గీకరణకారునికి సూచీ చాలా ఉపయోగపడుతుంది. సూచీ యొక్క ఉపయోగాన్ని గురించి ఇదే ఖండం రెండవ భాగంలో క్షుణ్ణంగా తెలుసుకుంటారు.

అవగాహన ప్రశ్నలు - 1

డ్యూయీ దశాంశ వర్గీకరణ మూడు సంపుటాలను పేర్కొనండి.

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబుతో మీ సమాధానాన్ని సరిపోల్చుకోండి.

## 1.3.2 డి.డి.సి. 19వ కూర్పు లక్షణాలు

డి.డి.సి. విశ్వజ్ఞానాన్నంతటినీ ఒకటిగా పరిగణించింది. ఒక దానితో ఇంకొక దానికి సంబంధంలేని పది ప్రధాన వర్గాలుగా విభజించింది. కింద పేర్కొన్న దశాంశ సంఖ్యలద్వారా నిర్దేశించింది.

| | | |
|---|---|---|
| 0 | Generalities | (సాధారణ గ్రంథాలు) |
| 1 | Philosophy and related disciplines | (తత్వశాస్త్రం, సంబంధిత శాస్త్రాలు) |
| 2. | Religion | (మతం) |
| 3. | Social Sciences | (సామాజిక శాస్త్రాలు) |
| 4. | Languages | (భాషలు) |
| 5. | Pure Sciences | (శుద్ధ శాస్త్రాలు) |
| 6. | Applied Sciences or Technology | (అనువర్తిత శాస్త్రాలు లేదా సాంకేతిక శాస్త్రాలు) |
| 7. | The Arts | (కళలు) |
| 8. | Literature (Belles-lettres) | (సాహిత్యం/సాహిత్యపరమైన రచనలు) |
| 9. | General geography and history | (సాధారణ భూగోళశాస్త్రం, చరిత్ర) |

BRAOU

వర్గాన్ని చూపడానికి ఒక వర్గసంఖ్యలో కనీసం మూడు అంకెలను డి.డి.సి. నిర్దేశించింది.

| | |
|---|---|
| 000 | Generalities |
| 100 | Philosophy and related disciplines |
| 200 | Religion |
| 300 | Social Sciences |
| 400 | Languages |
| 500 | Pure Sciences |
| 600 | Applied Sciences or Technology |
| 700 | The Arts |
| 800 | Literature (Belles-lettres) |
| 900 | General geography and history |

డి.డి.సి.లో, సంశ్లేషణకు వీలు కలిగించడానికి, అంటే వర్గ సంఖ్యలను అవసరమైన నిర్దిష్ట స్థాయిలో నిర్మించడానికి అనువైన అనేక లక్షణాలు కలసి ఉన్నాయి. భారత-అరబ్బీ సంకేతాలను ఉపయోగించడం; ఏడు

సహాయ పట్టికలు; సూచీ ఏర్పాటు; కేంద్ర పద్ధులు; పూర్వానుగమ పట్టిక; కాల విభజన; నిర్వచన గమనికలు, పరిధి గమనికలు, చేర్పు గమనికలు వంటి వివిధ రకాల గమనికలు ఈ లక్షణాల్లో కలసి ఉన్నాయి. 'సమీకరణ' సాధన, ఉద్ధరణ క్రమం, మొదలైన వాటిని అనుసూచీలలోను, పట్టికలలోను అనేక చోట్ల ఇవ్వడమైంది.

1. **మూడు సంక్షిప్తాలు (The Three Summaries) :** ఒకటవ సంపుటంలో ఇచ్చిన మూడు సంక్షిప్తాలు, రెండవ సంపుటంలో ఉండే అనుసూచీలోని వర్గ సంఖ్యలకు సంక్షిప్త వివరణలు. ఈ మూడు సంక్షిప్తాలను అవి అభివృద్ధి పొందే నిర్దిష్ట క్రమంలో ఇవ్వడమైనది. డి.డి.సి. విశ్వజ్ఞానాన్నంతటిని ఒకటిగా పరిగణించి, ఆ జ్ఞానాన్ని ఒకదానితో ఇంకొకదానికి సంబంధంలేని పది ప్రధాన వర్గాలుగా విభజించింది. దీనినే ''మొదటి సంక్షిప్తి'' అని పిలుస్తారు. ఈ పద్ధతి మొత్తం విశ్వజ్ఞాన విభజనకు విశాల దృక్పథంలో గావించిన నమూనా సంక్షిప్త వర్ణన.

   ఈ పది ప్రధాన వర్గాలు తిరిగి పది విభజనలు (10x10) గా, వంద విభజనలు వచ్చేటట్లు విభాజితమవుతాయి. దీనినే రెండవ సంక్షిప్తిగా పిలుస్తారు. అదేవిధంగా, రెండవ సంక్షిప్తిలోని ప్రతి విభజన తిరిగి ఒక్కొక్కటి, పది ఉపవిభజనలు లేదా ఖండాలు (100 x 10) గా, అంటే వెయ్యి ఉపవిభజనలుగా, మూడవ సంక్షిప్తిలో విభాజితమవుతాయి.

   ఈ సంక్షిప్తాలు, అనుసూచీలతో పొందుపరచి ఉన్న వివిధ విషయాల స్వరూపాన్నీ, పరిధులనూ తొందరగా అర్థం చేసుకోటానికి సహాయపడతాయి. అవి మిక్కిలి ఆచూకీ విలువను కలిగి ఉంటాయి. కావలసిన వర్గ సంఖ్యను కనుగొనటంలో వర్గీకరణ కారుని కాలాన్ని ఆదా చేస్తాయి. (సౌకర్యార్థం ఈ మూడు సంక్షిప్తాలను ఈ భాగం చివర ఇవ్వడమైంది. గమనించండి).

   అందువల్ల పై అన్ని లక్షణాలను తెలుసుకున్నట్లైతే, వర్గీకరణకారుడు వర్గ సంఖ్యలను అతి సులభంగా రూపొందించుకోవచ్చు.

2. **సంకేతం (The Notation) :** డి.డి.సి. పద్ధతిలో 0 నుండి 9 వరకు గల భారత – అరబ్బీ సంఖ్యలను కలిగి ఉన్న శుద్ధ సంకేతాన్ని ఉపయోగిస్తారు. మొత్తం మానవ జ్ఞానాన్నంతటిని సంకేతించటానికి ఈ పద్ధతి దశాంశాలను పరిగణలోకి తీసుకుంది. వర్గ నామాలకు, లేదా వర్గ విభజన లేదా ఉప విభజనలకు ఇచ్చే చిహ్నాలను (గుర్తులను) తెలిపే పద్ధతినే సంకేతం అంటారు. ఇది గ్రంథాలయంలోని పుస్తకాల వర్గీకరణ ప్రయోగానికి మూలం.

   పదులలో కావలసిన నిర్దిష్టస్థాయి వరకు విశ్వజ్ఞాన విభజనా ప్రక్రియలో డి.డి.సి. దశాంశ భిన్న సంకేతాన్ని ఉపయోగించింది. ఈ పద్ధతిలో ప్రతి వర్గ సంఖ్య శుద్ధ దశాంశ భిన్నంగా పరిగణించబడింది, అంతేకాని పూర్ణాంకంగా కాదు. ప్రతి అంకె ముందు 0.1, 0.2, 0.3 మాదిరిగా దశాంశ బిందువు ఉంటుందని భావించడమైంది. కాని సౌకర్యార్థం, నిజ ప్రయోగంలో ప్రథమ సున్నాను, దశాంశ బిందువును విడిచిపెట్టడమైంది. వర్గ సంఖ్యలోని మూడు అంకెల తర్వాత ఉంచిన బిందువు (.), ఉదాహరణకు, 341.23 కేవలం సులభ అధ్యయనానికి, నమోదుకు మాత్రమే ఉద్దేశించబడింది కానీ దీనిని దశాంశ బిందువుగా మాత్రం తీసుకోరాదు.

3. **అనుక్రమం (Hierarchy) :** డ్యూయీ దశాంశ వర్గీకరణ అనేది సోపాన క్రమ వర్గీకరణ. సోపాన క్రమం అంటే విషయాల తక్కువ ప్రాధాన్య పరంపర క్రమం. ఈ క్రమం సాధారణ విషయం నుండి నిర్దిష్ట విషయంవైపు సాగుతుంది. ప్రతి విభజన స్థాయి వద్ద ''వర్గాలు''గా పిలువబడే భావనల వరస ఉంటుంది. వర్గసంఖ్య అనేది ప్రధాన వర్గం లేదా ఏ స్థాయి ఉప విభజన అయినా కావచ్చు. అంటే 300 లేదా 330 లేదా 338.669. వర్గాలన్నీ ఒక దానితో ఒకటి సమన్వయ సంబంధంగా రూపొందుతాయి. ప్రతి స్థాయి విభజనతో విషయ ఉపవిభజన నిర్దిష్టత పెరుగుతుంది. అంటే, వర్గం అతి నిర్దిష్టతను, నిశితత్వాన్ని పొంది, వెంటనే వచ్చే ఎక్కువస్థాయి వద్ద గల వర్గానికి తక్కువ స్థాయి సంబంధాన్ని సూచిస్తుంది. అందువల్ల ఇచ్చిన వర్గం సమాన స్థాయిలో ఉండే ఒకటి లేదా ఎక్కువ వర్గాలతో సమన్వయాన్ని కలిగి ఉండి, పై స్థాయిలో ఉండే ఒకే వర్గానికి



BRAOU

తక్కువ ప్రాధాన్యతా క్రమ సంబంధంలో ఉంటుంది. ఐతే ఇది ( ఇచ్చిన వర్గం) వెంటనే వచ్చే ఒకటి లేదా ఎక్కువ తక్కువ స్థాయి వర్గాలకు తక్కువ ప్రాధాన్యతా క్రమంలో ఉండవచ్చు. ఉదాహరణకు,

| | |
|---|---|
| 020 | Library and Information Sciences |
| 025 | Library Opeartions |
| 025.4 | Subject analysis and control |
| 025.42 | Classification |
| 025.43 | General Classification systems |
| 025.431 | Dewey Decimal Classification |
| 025.432 | Universal Decimal Classification |
| 025.433 | Library of Congress Classification |
| 025.434 | Bliss's Bibliographic Classification |
| 025.435 | Ranganathan's Colon Classification |
| 025.47 | Subject Cataloguing |
| 025.48 | Subject indexing |

4. **బిందువు, విరామ స్థలాలు (The Dot and the Spaces) :** వర్గ సంఖ్య మూడు కంటె ఎక్కువ ప్రాథమికమైన అంకెలను కలిగి ఉన్నట్లైతే, మూడవ అంకెకు నాల్గవ అంకెకు మధ్య బిందువు ఉంచాలి. ఉదాహరణకు 494.827. ఈ బిందువు కేవలం విరామ సంకేతం మాత్రమే. దశాంశ బిందువుగా మాత్రం తీసుకోరాదు. సులువుగా రాయడానికీ, కాపీ చేయడానికీ, కొంతసేపు వర్గ సంఖ్యను గుర్తుంచుకోవడానికీ, మానసికంగా వర్గ సంఖ్యలోని సంఖ్యలలోగల వైవిధ్యాన్ని చూపించడానికీ మినహా బిందువుకు వేరే ప్రయోజనం ఏమీలేదు. ఉదాహరణకు, వర్గసంఖ్య 32412 కంటే 324.12గా గుర్తుంచుకోవడం మానసికంగా సులభం. కావున బిందువు అదనపు జ్ఞాపకశక్తికి సహకరిస్తుంది.

BRAOU

అదేవిధంగా, సులువుగా గుర్తుంచుకొనే నిమిత్తమే ఆరు అంకెల కంటె ఎక్కువ వున్న వర్గ సంఖ్యలో ఆరు- ఏడు అంకెల మధ్య కొంత ఖాళీస్థలాన్నీ, అట్లాగే తొమ్మిది-పది అంకెల మధ్య కొంత ఖాళీ స్థలాన్నీ వదలివేయాలి. ఈ ప్రక్రియలో బిందువు తర్వాత వచ్చిన ప్రతి మూడు అంకెల తరువాత కొంత ఖాళీ స్థలాన్ని ఉంచాలి. ఉదాహరణకు, "Bose-Einstein Statistics" కు వర్గసంఖ్యను 530.133 2గా చూపిస్తాం గాని 530.1332గా కాదు. అలాగే, Solid state masers కు వర్గ సంఖ్యను 621.281 336 1 గా నమోదు చేస్తాం.

అందువల్ల ఈ బిందువూ, విరామ ( ఖాళీ) స్థలాలూ వర్గసంఖ్యను చూడ్డంలో కొంత విశ్రాంతిని కలిగిస్తాయి. సూచీనుండి అరలలోకి వెళ్ళి పుస్తకాలను వెతకటానికి కొంతమేరకు వర్గ సంఖ్యను గుర్తుంచుకోవడానికి సహకరిస్తాయి.

5. **చతురస్రాకార కుండలీకరణాలలో ఉంచిన సంఖ్యలు (Numbers enclosed within the Square brackets):** అనుసూచీలలో వివిధ స్థాయిల వద్ద కొన్ని వర్గ సంఖ్యలు చతురస్రాకార కుండలీకరణ [ ] లలో ఉంటాయి. అవి ఎప్పుడూ నిర్దేశించని సంఖ్యలు కావచ్చు. లేదా నిర్దేశరహిత సంఖ్యలు కావచ్చు లేదా ఖాళీగా వదిలిన సంఖ్యలు కావచ్చు లేదా ఐచ్ఛిక సంఖ్యలు కావచ్చు. అందువల్ల, కుండలీకరణాలలో ఉంచిన వర్గ సంఖ్యలు ఉపయోగం లేనటువంటివి. ఉపయోగించనటువంటివి. అటువంటి వర్గసంఖ్యల కిందనే ''మరోచోట వర్గీకరించండి'' అనే గమనిక లేదా ''పూర్వపు'' గమనికలు వంటి గమనికలు ఉంటాయి. ఈ గమనికలకు రెండు రకాల

ప్రయోజనాలున్నాయి. అవి : 1) ఇవి పూర్వపు కూర్పుకు-కొత్త కూర్పుకు మధ్యగల మార్పులను స్పష్టంగా తెలియజేస్తాయి. 2) పూర్వపు కూర్పును ఉపయోగించే వారికి ముద్రణలో తప్పులుగాని, వదిలివేయడాలుగాని లేవని తెలియజేస్తూ సంఖ్యమాత్రం ఖచ్చితంగా పునఃస్థాపన నిర్దేశం పొందుతుందని తెలియజేస్తుంది. ఐనప్పటికి కొన్ని సంఖ్యలను వాడడం ఐచ్ఛికం. ఉదా : జీవితచరిత్ర వర్గం.

చతురస్రాకార కుండలీకరణాలలో ఉంచిన ఒక్కొక్కరకపు సంఖ్యలకు ఉదాహరణలు చూద్దాం :

[004] [Never assigned]

[005] [Never assigned]

ఈ ఖాళీలు కొత్త విషయాల సమన్వయానికి ఉపయోగపడతాయి.

[006] [Unassigned]

16వ కూర్పులో ఉపయోగించడమైంది.

[164] [Unassigned]

17వ కూర్పులో ఉపయోగించడమైంది.

[175.83] Reading Comics

వదిలివేసిన సంఖ్య; 175.5 లో వర్గీకరించండి

[268.068] Management

ఉపయోగించరాదు; 268.1లో వర్గీకరించండి.

[925] (Biographies of) Scientists

దీనిని ఉపయోగించడం ఐచ్ఛికం. 920.1-928.9 క్రింద వివరించిన పరిగణనను అనుసరించండి.

శాస్త్రజ్ఞుల స్వీయచరిత్రలను 925, దాని ఉపవిభజనల కింద గాని, లేదా ఒకటవ పట్టికలో ఇచ్చిన 092 ప్రామాణిక ఉప విభజనలను ఉపయోగించుకొనే 500 కిందగాని ఉంచాలని ఈ సూచనకు అర్థం. ఐతే రెండు సందర్భాలలోనూ స్థిరత్వాన్ని పాటించాలి.

848 French miscellaneous writings.

[848.99] French language, literatures కు స్థానిక పరిగణన అవసరం లేదు.

(నిర్దిష్ట దేశాల సాహిత్యాలను ఇక్కడ వర్గీకరించడం ఐచ్ఛికం. ఉదాహరణకు, కెనడా సాహిత్యానికి ప్రాధాన్యతనిచ్చే గ్రంథాలయాలు-అన్నిదేశాల సాహిత్యాలను, ప్రధానంగా వివరణాత్మక, విమర్శనాత్మక, స్వీయచరిత్ర, వ్యక్తిగత రచయితల రచనా సాహిత్యాలను ఇక్కడ వర్గీకరించాలి. మిగిలిన ఎంపికలను 800 కింద వివరించడమైంది).

6. **కేంద్ర పద్దు (Centered entry) :** సంకేత అనుక్రమంలో నిర్దిష్ట సంఖ్య లేనటువంటి భావనలను ప్రతిపాదించే పద్దునే కేంద్ర పద్దు అంటారు. ఇది సంఖ్యల సముదాయాన్ని, అంటే వివిధ ఉపవిభాజనలను లేదా అంశాలను కలిగి ఉంటుంది. ఒక ప్రత్యేక వర్గసంఖ్య లేనటువంటి విశాల వ్యాప్తి కలిగిన తక్కువ ప్రాధాన్యం గల అంశాలకు అతి సాధారణ సంఖ్యను ఉపయోగించడానికి ఇది సాధారణ సిద్ధాంతాన్ని సహేతుకంగా ఋజువు చేస్తుంది. ఉదాహరణకు, 380 కిందగల 381-382లో 'Trade' 383-384 లో 'Communication', 385-386 లో 'Transporation' లను కలిగి ఉంది. 380లోని ఈ ముఖ్యమైన ఉపవిభాజనలను తెలియజేయడానికి అంకెలేదు, ప్రతి ఉపవిభజనను అనుసూచీలో కేంద్ర పద్దు ద్వారా చూపిస్తారు.

BRAOU

అనుసూచీలు, పట్టికలలోని ఎడమ అంచులలో అనేకచోట్ల ఈ కేంద్ర పద్ధులను నల్లటి బాణం గుర్తు మార్కుతో (>) సూచిస్తారు. కొన్ని సందర్భాలలో సంకేత పరిధి : "Class Comprehensive works in ........" వంటి వాటికి బదులు ప్రత్యేక సంఖ్యను ఉపయోగించాలి అనే సూచనల ద్వారా కేంద్ర పద్ధులను సూచిస్తారు.

ఉదాహరణకు, '250-280 Christian church' అనే కేంద్ర పద్ధు కింద సూచన ఈ విధంగా ఉంది : "Class Comprehensive works in 260".

ఒక వేళ పుస్తకం కేంద్రపద్ధులోని కేవలం ఒకటి లేదా రెండు ఉపవిభజనలను కలిగి ఉన్నట్లైతే; మొదట ఇచ్చిన వర్గసంఖ్యను ఉపయోగించాలి. కాని పుస్తకం మూడు అంశాలనుగానీ అంతకంటె ఎక్కువ అంశాలను గానీ కలిగి ఉంటే, తరువాత గల పైస్థాయి ఏకసంఖ్యను ఉపయోగించాలి. ఉదాహరణకు, 616.91-616.96 కేంద్ర పద్ధు కింద 'Communicable diseases' అనే పుస్తకానికి 616.9 వర్గ సంఖ్య వస్తుంది. కాని 'Eruptive diseases' అను పుస్తకానికి 616.91 సంఖ్యను ఇవ్వాలి.

7. **సూచనలు లేదా గమనికలతో 'సమీకరణ' సాధన ('Add' device with instructions or notes) :** అనేక వర్గసంఖ్యల కింద 'సమీకరణ సాధన'ను ఉపయోగించటానికి సూచనలను లేదా గమనికలను ఇవ్వడం జరిగింది. వర్గ సంఖ్య నిర్మాణానికి సంశ్లేషణాత్మక పరికరంగా పనిచేయటమే కాకుండా సమీకరణ సాధన ముద్రిత అనుసూచీల పొదుపుకు సాయపడుతుంది. సమీకరించమని సూచన ఉంటేనే ఈ సాధనను ఉపయోగించి సమీకరించాలి. సాధారణంగా అనుసూచీలలోగాని లేదా ఒకటవ సంపుటంలో ఇచ్చిన ఏడు పట్టికలలోగాని లేదా వర్గాలనుండి, పట్టికల నుండి తీసుకున్న సంయోగ సంఖ్యలోగాని లేదా మరోచోట ఉన్న ఇతర వర్గ సంఖ్యలనుండి తీసుకున్న సంఖ్యలను ''సమీకరణ'' సూచనకు అనుగుణంగా సంబంధిత 'మూలసంఖ్య'కు నియోగించడం జరుగుతుంది. ( ఈ అంశాన్ని గురించి మూడవ భాగంలో విపులంగా చర్చించడమైంది. చూడండి.)

BRAOU

8. **వివిధ రకాల గమనికల ఏర్పాటు (Provision of different kinds of notes) :** నిర్వచనాలు, పరిధి గమనికలు (విశదీకరణ గమనికలు), ఉదాహరణ గమనికలు, చేర్పు గమనికలు (Notes beginning with "Including"), నిర్దేశక గమనికలు (అంటే 'ఇచ్చట వర్గీకరించు' గమనికలు), కుండలీకరణలలో గల పర్యాయపదాలు, విశదీకరణలు, మొదలైనవాటిని అనుసూచీలలోనూ పట్టికలలోనూ నిర్ణీత సంకేతాలకింద ఇవ్వడమైంది. వీటి ఉద్దేశం వర్గీకరణ కారుడు జాగ్రత్తగా అనుసరించాలని. ఎందుకంటే విషయ వివరణలో ఇవి సహకరిస్తాయి. ఈ గమనికలన్నింటిని కింద వివరించడమైనది.

   i) **నిర్వచన గమనికలు (Definition notes) :** ఈ గమనికలు వర్గసంఖ్య విషయ నిర్వచనాన్ని ఇస్తాయి. ఉదాహరణకు, వర్గ సంఖ్య 330 Economics, ఈ విధమైన గమనికను కలిగి ఉన్నది : "The Science of human behaviour....". కొన్ని నిర్వచన గమనికలను ఉదాహరణల ద్వారా వివరించవచ్చు : 343.074 2 Specific kinds of (economic) assistance వర్గం కింద గల గమనిక ఈ కింది విధంగా నున్నది : Examples: loans, price supports, subsidies, mortgage insurance". సంబంధంలేని విషయ ఉపవిభజనలను బహిర్గతం చేయడానికీ, వాటి సరిహద్దులను నిర్ణయించడానికీ ఈ రకమైన గమనికలు ఉపయోగపడతాయి.

   ii) **పరిధి గమనికలు (Scope notes) :** ఈ గమనికలు వర్గ సంఖ్య పరిధినీ, అధికార విస్తరణనూ నిర్వచిస్తాయి. ఉదాహరణకు, 379.11 వర్గ సంఖ్య ఈ విధమైన గమనికను కలిగి ఉంది : "Costs, expenditure, allocation and management of funds, budgets, budgeting, financial reports".

   iii) **కలిపే గమనికలు (Inclusion notes) :** కొన్ని ఉప అంశాలు ఇచ్చిన సంఖ్యలో భాగాలై ఉండనవసరం లేదు, కాని తాత్కాలికమైనవిగానైనా విశాలసంఖ్యలో తగిన ఏర్పాటును కలిగి ఉండాలి. ఉదాహరణకు, 351.778 Government control of product hazards.... అనే వర్గం కింద includes also "Textiles, toys, household appliances" అన్న గమనిక కలదు. అంటే Textiles, toys వంటి అంశాలు Government control of product hazards అనే విషయం కింద భాగం కావు. అందువలన వాటికి ప్రత్యేకమైన సంఖ్య

లేదు. కాబట్టి అవి స్వంత వర్గ సంఖ్యలను పొందేవరకు వాటికి తగిన అవకాశాన్ని కల్పించాలి. అటువంటి వర్గ సంఖ్యలకు ఎటువంటి ప్రామాణిక ఉపవిభజనలను జత చేయరాదు.

iv) ''ఇక్కడ వర్గీకరించండి'' గమనికలు (Class here notes) : కొన్ని సందర్భాలలో కొన్ని ఉప అంశాలు "class here....." సూచన ఉన్న వర్గసంఖ్య కింద ఉల్లేఖింపబడతాయి. అటువంటి అంశాలు నిజానికి వర్గసంఖ్య కంటే విశాలమైనవి. ఐతే కేవలం సౌలభ్యం కోసం మాత్రమే వాటిని ఆయా స్థానాలలో పొందుపరుస్తారు. ఉదాహరణకు, 343.98 Regulation of trade (Law), వర్గం కింద, కింది విధమైన సూచన ఉంటుంది. "Class here commodity exchanges and exchange transactions".

v) మరోచోట వర్గీకరించండి గమనికలు (Class elsewhere notes) : ఒక అంశం ఖచ్చితంగా విశాలవర్గంలో భాగమైనపుడు, దానిని వ్యక్తిగత వర్గసంఖ్యగా ఇచ్చినపుడు, విశాలవర్గ సంఖ్య ఈ విధమైన గమనికను కలిగి ఉంటుంది : "Class in.....". ఉదాహరణకు, 181.12 Philosophy of Japan లోని 181.12 Philosophy, "class Shinto Philosphy in 181.09561" అనే గమనికను కలిగి ఉంటుంది.

అదే విధంగా, 778.3 Special kinds of photography కింద : "Class a specific application with the subjects, e.g., Use of photography in astronomy 522.63" అన్న గమనిక ఉంటుంది. అటువంటి గమనికను, వ్యక్తిగత వర్గ సంఖ్యలను కలిగి ఉన్న సంబంధంగల అంశాలకు కూడా ఇవ్వడమైంది. ఉదాహరణకు, 181.4 India (Philosophy of) వర్గం కిందగల గమనిక ఈ విధంగా ఉంటుంది : "Class Philosophy of Pakistan and Bangladesh in 181.95".

vi) పూర్వ గమనిక (Formerly note) : కొత్త కూర్పులో పునఃస్థాపనల ఫలితంగా విషయం కొత్త సంఖ్యను పొంది, కొత్త స్థానం వద్ద పూర్వపు సంఖ్యను కూడా ఇవ్వడం జరుగుతుంది. పూర్వపు సంఖ్యను చతురస్రాకార కుండలీకరణలలో ఉంచి, దానికి ముందు "Formerly" అన్న పదాన్ని ఉంచి చూపడం జరుగుతుంది. ఉదాహరణకు, 002 "the book" (formerly 001.552). అంటే, పూర్వపు కూర్పు నందు "the book" నకు వర్గ సంఖ్య 001.552, ఇపుడు వర్గ సంఖ్య 002. వరుసగా వచ్చే రెండు కూర్పులలో జరిగిన మార్పులను గుర్తించటమే దీని ఉద్దేశం.

BRAOU

9. అక్షరక్రమ స్మృతి సహాయక చిహ్నాలు (The Alphabetical mnemonics) : సమన్వయ వర్గాలకు సంపూర్ణ వర్గ సంఖ్యలు చాలా నిడివి కలిగి ఉన్నపుడూ; అమోదదాయకమైన పేర్లను కలిగి ఉన్న సందర్భంలోనూ ఈ పద్ధతి స్మృతి సహాయక చిహ్నాలను ఉపయోగిస్తారు. ఇది వర్గసంఖ్యల నిర్మాణానికి నామవాచకాల పేర్లు, వర్తక సంస్థల పేర్లు, కొన్ని సాంకేతిక పారిభాషిక పదావళి వంటి వాటిలో ముందు ఉండే మొదటి అక్షరాన్ని లేదా మొదటి రెండు అక్షరాలనూ లేదా మొదటి మూడు అక్షరాలనూ ఉపయోగిస్తుంది. 'స్మృతి సహాయకత' అనేది గుర్తుంచుకోవడానికి సహాయపడే సంకేత చిహ్నం.

ఉదాహరణలు :

| | |
|---|---|
| 324.241L2 | Labour Party of United Kingdom |
| 4A0 | Arabic Language (మూలసంఖ్య 4A) |
| 8A0 | Literature of Arabic Language (మూలసంఖ్య 8A) |
| C810 | Literature of Canada |
| NZ822.2 | English Drama by New Zealand authors of 20th Century. |

10. కాలం (లేదా) సమయ విభజనలు (Period (or) Time Divisions) : 'సమయం' అనేది కాలవ్యవధి. సాధారణంగా ఇది రెండు అంచెలలో ఉంటుంది. 1) క్రమానుసార కాలం. 2) విశిష్ట చిహ్నంగా ఉండే కాలం. సంవత్సరం, నెల, దినం, గంట మొదలైన వాటిని క్రమానుసారకాలం అని చెప్పవచ్చు. వివిధ ఋతువులు, శీతాకాలం, వేసవికాలం, లేదా పగటికాలం, ప్రాతఃకాలం, సాయం సమయం, రాత్రి మొదలగు వాటిని విశిష్ట

కాలాలు అని చెప్పవచ్చు.

కాలం అనే ప్రాథమిక అంశం అనేక విషయాలలో కానవస్తుంది. ఉదాహరణకు, 1) India at the time of Moghuls, 2) Economic conditions in India in the 19th Century, 3) Summer in Simla అనే శీర్షికలలో కాలాంశం ఉంది. కాబట్టి శీర్షికలను వర్గీకరించేటప్పుడు వర్గ సంఖ్యలో కాలాంశాన్ని జతచేయాలి.

కాలవిభజనలను ఒకటవ పట్టిక (ప్రామాణిక ఉపవిభజనలు)లోనూ, అనుసూచీలలో అనేకచోట్ల పొందుపరచడమైంది. ఈ కాలాంశం సాహిత్య, రాజకీయ అంశాలలో వేరువేరుగా ఉంటుంది. సాహిత్యానికి సంబంధించిన కాలాలు వర్గం 800 లో ఉన్నాయి.

11. పూర్వానుగమ పట్టిక **(Table of precedence)** : అనుసూచీలలోని కొన్ని నిర్ణీత వర్గాలలోను, పట్టికలలోని కొన్ని నిర్ణీత స్థలాలలోను పూర్వానుగమ పట్టికలను పొందుపరచడమైంది. అవి విషయం కింద ఉండే ఖచ్చితమైన ఉద్ధరణ క్రమాన్ని తెలియజేస్తాయి. అంటే, ఏదైనా విషయ లక్షణాలకు అనుగుణంగా ప్రాధాన్యతలను స్థిరపరచడం జరుగుతుంది. పూర్వానుగమక్రమాన్ని సాధించినట్లైతే మిశ్రమ విషయాన్ని అతి ప్రాముఖ్యం గల అంశాలను ఎన్నుకోవటం ద్వారా అతి ఉపయోగకర స్థలంలో వర్గీకరించవచ్చు.

ఉదాహరణకు, Male Infant Twins అనే శీర్షికకు కింద పేర్కొన్న వివిధ వర్గ సంఖ్యను ఇవ్వవచ్చు.

| | |
|---|---|
| 155.422 | Infants |
| 155.432 | Boys |
| 155.444 | Twins |

BRAOU

కానీ, 155.42-155.45 కింద ఇచ్చిన పూర్వానుగమ పట్టిక ప్రకారం ఉపయోగించవలసిన సంఖ్య 155.444.

12. ఉద్ధరణ క్రమం **(Citation order)** : ఉద్ధరణ క్రమాన్ని పొందుపరచిన పద్ధతి (డి.డి.సి.) ఇది. విషయంలోని వివిధ లక్షణాలకు అనుగుణంగా అమర్చే క్రమాన్నే ఉద్ధరణ క్రమం అంటారు. అనుసూచీలలోగల అనేక వర్గాలలో లక్షణాల అమరికను స్పష్టంగా చూపడమైంది. ఉదాహరణకు, Weaving Cotton Textiles. 677 Textiles, 677.21 Cotton (Textiles) (Materials): 677.212 42 Weaving (Cotton Textiles) (Process).

ఏదైనా ప్రత్యేక సూత్రం లేనట్లైతే, సాధారణ ఉద్ధరణ క్రమం : 1) వస్తువులలో వర్గీకరణ (Class by things), 2) వస్తువుల రకాలు (Kinds of things), 3) వస్తువుల భాగం (Part of things), 4) వస్తువులు, వస్తు రకాలు, వస్తు భాగాలను తయారుచేసిన పదార్థాలు (Materials from which the things, kinds or parts are made), 5) వస్తువుల, వస్తు రకాల, భాగాల లేదా పదార్థాల గుణాలు (Properties of the things, kinds, parts or materials), 6) వస్తువులు, వస్తు రకాలు, భాగాలు, లేదా భాగాలలోని ప్రక్రియలు (Processes within the things, kinds, parts or materials), 7) వస్తువులు, వస్తురకాలు, భాగాలు లేదా పదార్థాలపై ఆచరణాత్మక రూపాలు (Operations upon the things, kinds, parts or materials), 8) అటువంటి పనిని అంటే ఆచరణలను చేపట్టగలిగే కారకుడు (Agents performing such operations). ఉదాహరణకు, Harvesting of club wheat ను 633.117 (Varieties of wheat including club wheat) లో వర్గీకరించాలేగాని 633.115 (Harvesting of wheat) లో కాదు.

13. పునఃస్థాపనలు, అనుసూచీల తగ్గింపు, మార్పుచెందిన సంఖ్యల జాబితా (List of Relocations and Schedule reductions, and changed numbers) : ఒకటవ సంపుటిలో వర్గీకరణ క్రమంలో ఇచ్చిన పునఃస్థాపనలు, తిరిగి ఉపయోగించిన సంఖ్యల జాబితా ఉంటాయి. కొత్త కూర్పుతో పుస్తకాల పునః వర్గీకరణలో ఈ సంఖ్యల ఏర్పాటు ఎంతైనా అవశ్యకం.

14. సహాయ పట్టికలు (Auxiliary tables) : రూపం, కాలం, స్థలం, భాష, దృక్పథం, మొదలైన తక్కువ ప్రాధాన్యం ఉండే భావనలను ప్రతిపాదించే అంశాలకు సంకేతాలను సహాయపట్టికలలో ఇవ్వడమైంది. అనుసూచీలలో ఉండే అనేక వర్గాలకు ఈ భావనలను సామాన్యంగా వర్తింపజేయవచ్చు.

డి.డి.సి. 19వ కూర్పులో ఈ భావనలను ఏడు పట్టికల రూపంలో పొందుపరిచారు. నిజానికి అవి, డి.డి.సి. పద్ధతి పూర్వపు కూర్పులలో పొందుపరచిన రూపవిభాజనలు, రూపవర్గాలు, భాషా విభజనలు, భౌగోళిక విభజనలు మొదలైన భావనలతో కూడుకున్న ఆలోచనలకు కొనసాగింపులే. డి.డి.సి.లో ఏడు సహాయ పట్టికలు కింది విధంగా ఉన్నాయి :

ఒకటవ పట్టిక : ప్రామాణిక ఉపవిభజనలు (Table-1 : Standard Subdivisions)

రెండవ పట్టిక : భౌగోళిక విభాగాలు (Table-2 : Areas)

మూడవ పట్టిక : వ్యక్తిగత సాహిత్యాల ఉపవిభజనలు (Table-3 : Subdivisions of Individual Literatures)

నాల్గవ పట్టిక : వ్యక్తిగత భాషల ఉపవిభజనలు (Table-4 : Subdivisions of Individual Languages)

ఐదవ పట్టిక : తెగ, వర్గ, జాతీయ సముదాయాలు (Table-5 : Racial, ethnic, national groups)

ఆరవ పట్టిక : భాషలు (Table-6 : Languages)

ఏడవ పట్టిక : వ్యక్తులు (Table-7 : Persons)

అనేక సంఖ్యల నిర్మాణానికి ఈ పట్టికల నుండి తీసుకున్న సంకేతం అధారంగా ఉంటుంది. అంటే, వర్గసంఖ్య సంశ్లేషణకు ఆధారభూతంగా పనిచేస్తుంది. (ఈ ఏడు పట్టికల సూక్ష్మ వివరణను, వాటి అనువర్తననూ ఉదాహరణలతో సహా 4,5,6,7 భాగాల్లో చర్చించాము. చూడండి).

15. సూచీ (The Index) : మూడవ సంపుటంలో పొందుపరచిన సూచీ, మెల్విల్ డ్యూయి, శాశ్వత ఉపయుక్త రచన అని పరిగణిస్తారు. సూచీ ద్వారా అనుసూచీలలోకి వెళ్ళటానికి ఇది వర్గీకరణ కారులకు చాలా ఉపయోగపడుతుంది. అనుసూచీలో విషయ విభాగంలో విస్తరించి ఉండే ఒక విషయానికి చెందిన అన్ని అంశాలనూ ఒక చోటుకి చేరుస్తుంది, కాబట్టి దీన్ని సాపేక్ష సూచీ అని వ్యవహరిస్తారు. (సూచీని ఏవిధంగా ఉపయోగించాలో రెండవ భాగంలో విపులంగా చర్చించాము.)

16. పదకోశం (The Glossary) : మొదటి సంపుటంలో పదకోశాన్ని చేర్చడం ఒక ప్రత్యేక లక్షణం. ఈ లక్షణాన్ని 18వ కూర్పు నుండి పరిచయం చేయడమైంది. పద్ధతిలో ఉపయోగించిన అన్ని సాంకేతిక పదాల అర్థాలనూ పదకోశం వివరిస్తుంది.



BRAOU
Dr. BRAOU LIBRARY
Acc. No. Class No.
115087
025
GRA

## అవగాహన ప్రశ్నలు - 2

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాన్ని సరిపోల్చుకోండి.

a) దశాంశ భిన్న సంకేతం గుణాలు ఏమిటి?

b) డి.డి.సి. సంఖ్యల్లో ఉపయోగించిన బిందువు, విరామస్థలాల ఉపయోగం ఏమిటి?

BRAOU

c) డి.డి.సి. 19వ కూర్పులో ఉండే సహాయ పట్టికలు ఎన్ని? వాటిని పేర్కొనండి.

### 1.3.3 మూడు సంక్షిప్తాలను ఉపయోగించడం

గ్రంథాలయంలో వర్గీకరణ చేసే సమయంలో - పుస్తకాలు మీ చేతిలో ఉంటాయన్న విషయాన్ని గుర్తుంచుకోండి, కాబట్టి ఇది మీకు విషయాలపై ఉండే పరిజ్ఞానం మీద ఆధారపడి ఉంటుంది. మూడు సంక్షిప్తాలలో మీరుచూసిన విషయ నామాలతో అనేక పుస్తకాల శీర్షికలు వస్తాయి. అందువల్ల వర్గసంఖ్యలను గుర్తించి, వాటిని పుస్తక శీర్షికలకు ఇవ్వటం కష్టమైన అంశం కాదు.

పుస్తక విషయం 'Chemistry' (రసాయనశాస్త్రం) అని భావించి, దానికి వర్గసంఖ్యను కనుక్కోవాలని అనుకుందాం. ఈ ప్రక్రియను కాలయాపన లేకుండా చేయవచ్చు, ఎందుకంటే గ్రంథాలయంలో వర్గీకరణకు అనేక పుస్తకాలు ఉంటాయనీ, ప్రతి పుస్తకానికి ఎక్కువ కాలాన్ని కేటాయించరాదనీ మీకు తెలుసు.

మొదటి సంక్షిప్తిలో అన్ని విషయాలను పది విశాల ప్రధాన వర్గాల కింద ఉంచినట్లు మీరు చూశారు. మీరు మొదటి సంక్షిప్తిని పరిశీలించినట్లైతే రసాయన శాస్త్రాన్ని శుద్ధ శాస్త్రాల కింద లేదా ప్రధాన వర్గం 500 కింద వర్గీకరించినట్లు వెంటనే తెలుసుకుంటారు. అంటే మీ పరిశీలన 500 వర్గానికి పరిమితమైపోతుందన్నమాట. ఇప్పుడు రెండవ సంక్షిప్తికి వెళ్ళి 500 వద్ద వెతికినట్లైతే, రసాయన శాస్త్రాన్ని 540 సంఖ్య వద్ద పేర్కొన్నట్లు గమనిస్తారు. అందువల్ల రసాయనశాస్త్రానికి సంఖ్య 540. కాబట్టి 540 వర్గ సంఖ్యను పై పుస్తకానికి ఇస్తారు.

వేరొక శీర్షిక,'Modern Physics' (ఆధునిక భౌతికశాస్త్రం)ను తీసుకుందాం. మొదటి సంక్షిప్తిలో 500 శుద్ధ శాస్త్రాల (Pure sciences) కింద వర్గీకరించినట్లు మీరు తెలుసుకుంటారు. రెండవ సంక్షిప్తిలోని 500 శుద్ధ శాస్త్రాల కింద పరిశీలించినట్లైతే 530 సంఖ్యను భౌతికశాస్త్రానికి ఇచ్చినట్లు కనుగొంటారు. ఇంకా మూడవ సంక్షిప్తిలోని 530 Physics కింద పరిశీలించినట్లైతే, 539 కింద Modern Physics ను పేర్కొన్నట్లు గుర్తిస్తారు. కాబట్టి Modern Physics కు వర్గ సంఖ్య 539.

రెండవ సంపుటం 'అనుసూచీ'లలో విషయాలు, వాటి వర్గ సంఖ్యలను విస్తారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తుంచుకోండి. కాబట్టి విషయాన్ని, అనుసూచిల నుండి దానికి ఇచ్చిన వర్గసంఖ్యతో తనిఖీ చేయండి. మీ విషయానికి సంబంధించిన అవసరమైన సూచనలనూ మీరు కనుగొంటారు.

BRAOU

అన్ని శీర్షికల విషయాలను, వాటికి వర్గ సంఖ్యలను ఇవ్వడాన్ని గురించి అర్థం చేసుకోవడం అంత సులభం కాదు. పుస్తకాలను వివిధ రకాల శీర్షికలను ఇచ్చినట్లు మీరు కనుగొంటారు. అందువల్ల పుస్తక విషయాన్ని కనుక్కోవడం కష్టమన్న విషయాన్ని తరచుగా చూస్తాం. పుస్తక విషయాన్ని ఏ విధంగా కనుగొనాలో రెండవ భాగం చదవడం ద్వారా తెలుసుకుంటారు.

## 1.4 ముఖ్య విషయాలు

ఈ భాగంలో డ్యూయీ దశాంశ వర్గీకరణ 19వ కూర్పు (డి.డి.సి.)ను గురించి మీకు పరిచయం చేశాము. దీని ప్రాథమిక ప్రణాళికనూ, స్వరూపాన్నీ వివరించాము. డి.డి.సి. మొదటి కూర్పు 1876లో 42 పుటలతో కరపత్ర రూపంలో ప్రచురితమైంది, 19వ కూర్పు 1979లో మూడు సంపుటాలలో వెలువడింది. డి.డి.సి. పద్ధతి విశ్వజ్ఞానాన్ని పది ప్రధాన వర్గాలు (0 to 9)గా అమర్చి దశాంశ భిన్న సంకేతాన్ని ఉపయోగించింది. నిర్దిష్ట భావన అన్నివిశాల భావనలకంటే తక్కువ ప్రాధాన్యతలో ఉన్న సందర్భాలలో ఇది అనుక్రమణిక సిద్ధాంతాన్ని ఉపయోగించింది. సంఖ్యా నిర్మాణానికి, డి.డి.సి. సహాయ పట్టికలను, వివిధ సాధనలను కూడా ఉపయోగించింది. వాటి గురించి తరువాతి భాగాలలో వివరంగా చర్చించడం జరుగుతుంది.

## 1.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. డి.డి.సి. మూడు సంపుటాలు : సంపుటం-1 ఉపోద్ఘాతం, పట్టికలు; సంపుటం-2: అనుసూచీలు; సంపుటం-3: సహాయపట్టికలు.
2. a) దశాంశ సంకేతాలలో సంఖ్యలకు ముందు దశాంశాన్ని ఉంచాలి. ఉదాహరణకు .025.

డి.డి.సి.లో వర్గ సంఖ్యలకు ముందు దశాంశం ఉన్నట్లు భావించాలి. కాని రాసేటప్పుడు దశాంశాన్ని రాయరాదు.

b) వర్గసంఖ్యలో మూడు, నాలుగు అంకెల మధ్య బిందువును ఉంచాలి. ఈ బిందువును ఉంచడం వల్ల, సంఖ్యను చదివేటప్పుడు, మానసిక విరామం లభిస్తుంది. అదేవిధంగా బిందువు తరువాత వచ్చే ప్రతి మూడు అంకెల తరువాత విరామస్థలం ఉంటుంది. ఇది కేవలం వర్గ సంఖ్యను చదివే సౌలభ్యంకోసం మాత్రమే.

c) డి.డి.సి. 19వ కూర్పునందు ఏడు సహాయపట్టికలు కలవు. అవి :

పట్టిక-1 : ప్రామాణిక ఉపవిభజనలు

పట్టిక-2 : భౌగోళిక విభాగాలు

పట్టిక-3 : వ్యక్తిగత సాహిత్య ఉపవిభజనలు

పట్టిక-4 : వ్యక్తిగత భాషల ఉపవిభజనలు

పట్టిక-5 : తెగ, వర్గ, జాతీయ సముదాయాలు

పట్టిక-6 : భాషలు

పట్టిక-7 : వ్యక్తులు

## 1.6 అభ్యాసాలు

1. మీ పరిసరాలలో ఉన్న ఏదైనా గ్రంథాలయాన్ని సందర్శించండి. ఉపయోగిస్తున్న వర్గీకరణ పద్ధతిని పరికించండి.
2. వివిధ విషయాలకు సంబంధించిన పది పుస్తకాలను నమూనాగా తీసుకొనండి. వాటి వర్గసంఖ్యలను (మొదటి మూడు అంకెల వరకు) మూడవ సంక్షిప్తితో పోల్చిచూడండి.

BRAOU

## 1.7 చదువదగిన పుస్తకాలు

Batty C.D. : *An introduction to the nineteenth edition of the Dewey Decimal Classification.* London : Clive Bingley, 1981.

Bloomberg, Marty and Webber, Hans : *An introduction to classification and number building in Dewey.* Littleton, Colo : Libraries unlimited, 1976.

Dewey, Melvil : *Dewey Decimal Classification and Relative Index,* 19th edition. Volume 1 : Introduction and Tables. New York : Forest Press, 1979.

Dhyani, Pushpa : *Dhyani's guide to Dewey Decimal Classification.* New Delhi : Metropolitan Book Co., 1985.

Gangadhara Rao, P. : *Synthesis in DDC : 18th edition.* Waltair : Andhra University, 1983.

Krishan Kumar : *Theory of classification.* New Delhi: Vikas, 1979.

Maltby, Arthur : *Sayer's manual of classification for libraries,* 5th edition, London: Andre Deutsch: A Grafton Book, 1975.

*Manual of the use of the Dewey Decimal Classification : 19th edition.* New York: Forest Press, 1982.

Osborne, Jeanne : *Dewey Decimal Classification, 19th edition:* A study manual. Littleton, Colo : Libraries unlimited, 1982.

Satija, M.P. and Comaromi, John P. *Introduction to the Practice of Dewey Decimal Classification.* New Delhi: Sterling, 1987.

## 1.8 పదకోశం

**మూల సంఖ్య (Base Number) :** 1) సంఖ్యల క్రమంలో మార్పు చెందని భాగం. ప్రతి సంఖ్యాక్రమంలో యదాతథంగా ఉంటుంది. ఈ సంఖ్యకు పట్టికలనుండిగాని, అనుసూచీలలోని ఇతర క్రమాల నుండి గాని తీసుకున్న అంకెలను సూచన మేరకు జతచేయవచ్చు. 2) ఏ క్రమం నుండి ఐతే తీసుకొన్న అంకెల భాగం మారకుండా ఉండి, వేరొక క్రమం రూపకల్పనకు దారితీస్తుందో దానిని మూలసంఖ్యగా పేర్కొనవచ్చు.

**పుస్తక సంఖ్య (Book Number) :** ఒక వర్గంలోని నిర్దిష్ట వ్యక్తిగత రచనను తెలియజెప్పే సూచీసంఖ్యలోని భాగం. ఇది రచయిత సంఖ్యను కలిసి ఉంటుంది. దీనితోపాటుగా లేదా ఇతర అంశాలను కలిగి ఉంటుంది.

**సూచీసంఖ్య (Call Number) :** వ్యక్తిగత రచనను, దాని సంబంధిత స్థానాన్ని గుర్తించడానికి ఇచ్చిన అక్షరాల, అంకెలతోపాటు లేదా ఇతర గుర్తుల సమూహం. ఈ సంఖ్య వర్గ సంఖ్యను, పుస్తక సంఖ్యను కలిగి ఉంటుంది. కొన్ని సందర్భాలలో తేదీ, సంపుట సంఖ్య, రచన సంఖ్య, స్థానం గుర్తు వంటి ఇతర సమాచారాన్ని కలిగి ఉంటుంది.

**కేంద్ర పద్దు (Centered entry) :** సంకేత అనుక్రమంలో నిర్దిష్ట సంఖ్యలేని భావనను ప్రతిపాదించే పద్దు. అందువల్ల ఇది కొన్ని సంఖ్యల విస్తృతిని కలిగి ఉంటుంది.

**వర్గసంఖ్య (Class Number) :** ఇచ్చిన రచన వర్గాన్ని తెలియజెప్పే, సూచీ సంఖ్యలోని ఒక భాగం.

**వర్గీకరణ (Classification) :** 1) మొత్తం జ్ఞానాన్ని లేదా అందులోని ఒక నిర్దిష్ట భాగాన్ని తార్కిక క్రమంలో అమర్చుటయే వర్గీకరణ. 2) ఒక పద్ధతి ప్రకారం పుస్తకాలను లేదా ఇతర వస్తువులను అమర్చే కళయే వర్గీకరణ.

**వర్గీకరించు (Classify) :** వర్గీకరణ పద్ధతిలోగల ఏర్పాట్లకు అనుగుణంగా రచనల సముదాయాన్ని అమర్చటం.

**అనుక్రమం (Hierarchy) :** అతి సామాన్యం నుండి అతి నిర్దిష్టానికి సాగే క్రమంలో విషయం విభాగాలను, విషయాలను అమర్చటం. డి.డి.సి.లో నిర్దిష్టత అనేది సాధారణంగా సంకేతం నిడివివల్ల ఎప్పుడూ ఉపాంత గాఢతతో సూచించబడుతుంది.

**జ్ఞాపకశక్తి ఉపకరణం (Memory aid) :** వివిధ సందర్భాలలో ఒకే అంశాన్ని తెల్పడానికి ఒకే రకమైన సంఖ్యల సమూహాన్ని ఉపయోగించిన వివిధ పద్ధతులలో ఒకటి.

**సంకేతం (Notation) :** వర్గీకరణ పద్ధతిలోని ప్రధాన, తక్కువ ప్రాధాన్యత గల విభజనలను తెలియజేయడానికి ఉపయోగించిన అంకెలు, అక్షరాలు, వాటితో సహా లేదా ఇతర గుర్తులు.

**క్రమసంఖ్యలు (Ordinal numbers) :** కేవలం క్రమం/వరుస ను తెలిపే సంఖ్యలు, ఇవి ఎటువంటి శుద్ధ అంక విలువను కలిగి ఉండవు. ఉదాహరణకు, 22 విలువను రెండు–రెండుగా చదవాలేగాని ఇరువది రెండుగా కాదు.

**సంఖ్యల తగ్గింపు (Reduction of numbers) :** అనుసూచీలు లేదా పట్టికలలో ఇచ్చిన సంఖ్యలో చివరి ఒకటి లేదా ఎక్కువ అంకెలను వర్గీకరణ కారుడు వదిలివేయడం. దీని ఫలితంగా విశాల వర్గీకరణలో చిన్న సంఖ్య అతి అర్థవంతంగా ఉంటుంది.

**పునఃస్థాపన (Relocation) :** క్రమానుసారంగా వచ్చే రెండు కూర్పులలో మార్పుచెందిన అంశం తాలూకా నిడివి అనుసూచీలలో మార్పు చెందుతుంది.

**సంఖ్యలను తిరిగి ఉపయోగించటం (Reuse of numbers) :** ఒక కూర్పుకు వేరొక కూర్పుకు మధ్య ఇచ్చిన సంఖ్య అర్థంలో వచ్చిన మార్పు. రెండు క్రమానుసార కూర్పులలో తిరిగి ఉపయోగించిన సంఖ్య ఖాళీ అయితే తప్ప, డి.డి.సి. నందు ఇది అరుదుగా సంభవిస్తుంది.

**అనుసూచీలు (Schedules) :** డి.డి.సి. పది ప్రధాన వర్గాలు, వాటియొక్క అన్ని ఉపవిభజనలకు గల సంకేతాలలో కూడుకున్న సంఖ్యల అనుక్రమం. దీనిని పూర్వం 'సాధారణ పట్టికలు లేదా పట్టికలు' అని పిలిచేవారు.

**పరిధి గమనిక (Scope note) :** సాధారణంగా విషయానికి, దాని ఉప విభజనలకు వర్తించే ప్రత్యేక అర్హతలను ఉల్లేఖించే గమనిక, కాని ప్రత్యేక అభివృద్ధిని మాత్రం ఇవ్వదు.

**డి.డి.సి. ఖండం (Section of DDC) :** వర్గీకరణలో మూడవస్థాయి ఉపవిభజన (రెండవస్థాయి ఉపవిభజన పది ప్రధాన వర్గాలు 100 విభజనలు, మూడవ స్థాయి ఉపవిభజన-1000 ఖండాలు గురించి). దీని సంకేతంలో మూడవ అంకెతో ప్రతిపాదిస్తారు. ఉదాహరణకు, 629 లోని 9. డి.డి.సి.లో ఇంచుమించు 1000 ఖండాలు ఉన్నాయి.

**పట్టిక (Table) :** రకరకాల విషయాలు, విషయ భాగాలతో మళ్లీ మళ్లీ ఉపయోగించిన వివిధ ప్రత్యేక భావనలను సూచించే పరాధీన సంకేతాల క్రమం. దీనిని సంఖ్యా నిర్మాణంలో ఉపయోగిస్తారు. కాని స్వతహాగా దీనిని ఉపయోగించరు. దీనిని 'సహాయ పట్టిక' అని కూడా పిలుస్తారు. పూర్వం దీనిని 'అనుబంధ పట్టికలు' అని పిలిచెడివారు. పట్టికలు అన్న పదాన్ని ప్రస్తుతం అనుసూచీలుగా పిలువబడుతున్న వాటికి కూడా ఇంతకుముందు వాడేవారు.

BRAOU

## మూడు సంక్షిప్తాలు

### మొదటి సంక్షిప్తి

### పది ప్రధాన వర్గాలు

| | | |
|---|---|---|
| 000 | Generalities | సాధారణ గ్రంథాలు |
| 100 | Philosophy & related disciplines | తత్వశాస్త్రం, సంబంధిత విభాగాలు |
| 200 | Religion | మతం |
| 300 | Social Sciences | సాంఘికశాస్త్రాలు |
| 400 | Language | భాష |
| 500 | Pure Sciences | శుద్ధ శాస్త్రాలు |
| 600 | Technology (Applied Sciences) | సాంకేతిక శాస్త్రం (అనువర్తిత శాస్త్రాలు) |
| 700 | The Arts | కళలు |
| 800 | Literature (Belles-lettres) | సాహిత్యం (సాహిత్యపరమైన రచనలు) |
| 900 | General geography & History | సాధారణ భూగోళశాస్త్రం, చరిత్ర |

# రెండవ సంక్షిప్తి
## నూరు విభజనలు

| | |
|---|---|
| 000 | GENERALITIES |
| 010 | Bibliography |
| 020 | Library & Information Sciences |
| 030 | General encyclopedic works |
| 040 | |
| 050 | Genral serial publications |
| 060 | General organizations & museology |
| 070 | Journalism, publishing, newspapers |
| 080 | General collections |
| 090 | Munauscripts & book rarities |
| 100 | PHILOSPHY & RELATED DISCIPLINES |
| 110 | Metaphysics |
| 120 | Epistemology, causation, humankind |
| 130 | Paranormal phenomena & arts |
| 140 | Specific philosophical viewpoints |
| 150 | Psychology |
| 160 | Logic |
| 170 | Ethics (Moral philosphy) |
| 180 | Ancient, medieval, oriental |
| 190 | Modern western philosophy |
| 200 | RELIGION |
| 210 | Natural religion |
| 220 | Bible |
| 230 | Christian theology |
| 240 | Christian moral & devotional |
| 250 | Local church & religious theology |
| 260 | Social & ecclesiastical theology |
| 270 | History & geography of church |
| 280 | Christian denomiantions & sects |
| 290 | Other & comparative religions |
| 300 | SOCIAL SCIENCES |
| 310 | Statistics |
| 320 | Political Science |
| 330 | Economics |
| 340 | Law |
| 350 | Public administration |
| 360 | Social problems & services |
| 370 | Education |
| 380 | Commerce (Trade) |
| 390 | Customs, etiquette, folklore |

BRAOU

400 LANGUAGE
410 Linguistics
420 English & Anglo-Saxon languages
430 Germanic languages German
440 Romance languages French
450 Italian, Romanian, Rhaeto-Romanic
460 Spanish & Portuguese languages
470 Italic languages Latin
480 Hellenic Classical Greek
490 Other languages

500 PURE SCIENCES
510 Mathematics
520 Astronomy & allied sciences
530 Physics
540 Chemistry & allied sciences
550 Sciences of earth & other worlds
560 Paleontology
570 Life sciences
580 Botanical sciences
590 Zoological sciences

600 TECHNOLOGY (APPLIED SCIENCES)
BRAOU
610 Medical sciences
620 Engineering & allied sciences
630 Agriculture & related technologies
640 Home economics & family living
650 Management & auxiliary services
660 Chemical & related technologies
670 Manufactures
680 Manufacture for specific uses
690 Buildings

700 THE ARTS
710 Civic & landscape art
720 Architecture
730 Plastic arts Sculpture
740 Drawing, decorative & minor arts
750 Painting & paintings
760 Graphic arts Prints
770 Photography & photographs
780 Music
790 Recreational & performing arts

| | |
|---|---|
| 800 | LITERATURE (Belles-lettres) |
| 810 | American literature in English |
| 820 | English & Anglo-Saxon literature |
| 830 | Literatures of Germanic languages |
| 840 | Literatures of Romance languages |
| 850 | Italian, Romanian, Rhaeto-Romanic |
| 860 | Spanish & Portuguese literatures |
| 870 | Italic literatures Latin |
| 880 | Hellenic literatures Greek |
| 890 | Literatures of other languages |

| | |
|---|---|
| 900 | GENERAL GEOGRAPHY & HISTORY |
| 910 | General geography Travel |
| 920 | General biography & genealogy |
| 930 | General history of ancient world |
| 940 | General history of Europe |
| 950 | General history of Asia |
| 960 | General history of Africa |
| 970 | General history of North America |
| 980 | General history of South America |
| 990 | General history of other areas |

## మూడవ సంక్షిప్త వెయ్యి ఖండాలు

BRAOU

| | |
|---|---|
| 000 | GENERALITIES |
| 001 | Knowledge |
| 002 | The book |
| 003 | Systems |
| 004 | |
| 005 | |
| 006 | |
| 007 | |
| 008 | |
| 009 | |

| | |
|---|---|
| 010 | BIBLIOGRAPHY |
| 011 | Bibliographies |
| 012 | Of individuals |
| 013 | Of works by specific classes of writers |
| 014 | Of anonymous & pseudonymous works |
| 015 | Of works from specific places |
| 016 | Subject bibiogrpahies & catalogs |
| 017 | General subject catalogs |

| | |
|---|---|
| 018 | Author & date catalogs |
| 019 | Dictionary catalogs |
| | |
| 020 | LIBRARY & INFORMATION SCIENCES |
| 021 | Library relationships |
| 022 | Physical plant |
| 023 | Personnel & positions |
| 024 | |
| 025 | Library Operations |
| 026 | Libraries of specific subjects |
| 027 | General libraries |
| 028 | Reading & use of information media |
| 029 | |
| | |
| 030 | GENERAL ENCYCLOPEDIC WORKS |
| 031 | American |
| 032 | Others in English |
| 033 | In other Germanic languages |
| 034 | In French, Provencal, Catalan |
| 035 | In Italian, Romanian, Rhaeto-Romanic |
| 036 | In Spanish & Portuguese |
| 037 | In Slavic languages |
| 038 | In Scandinavian languages |
| 039 | In other languages |
| | |
| 040 | |
| 041 | |
| 042 | |
| 043 | |
| 044 | |
| 045 | |
| 046 | |
| 047 | |
| 048 | |
| 049 | |
| | |
| 050 | GENERAL SERIAL PUBLICATIONS |
| 051 | American |
| 052 | Others in English |
| 053 | In other Germanic languages |
| 054 | In French, Provencal, Catalan |
| 055 | In Italian, Romanian, Rhaeto-Romanic |
| 056 | In Spanish & Portuguese |
| 057 | In Slavic languages |
| 058 | In Scandinavian languages |

BRAOU

059 In other languages

060 GENERAL ORGANIZATIONS & MUSEOLOGY
061 In North America
062 In British Isles
063 In Central Europe
064 In France & Monaco
065 In Italy & adjacent territories
066 In Iberian Peninsula & adjacent islands
067 In Eastern Europe
068 In other areas
069 In Museology (Museum science)

070 JOURNALISM, PUBLISHING, NEWSPAPERS
071 In North America
072 In British Isles
073 In Central Europe
074 In France & Monaco
075 In Italy & adjacent territories
076 In Iberian Peninsula & adjacent islands
077 In Eastern Europe
078 In Scandinavia
079 In other areas

BRAOU

080 GENERAL COLLECTION
081 American
082 Others in English
083 In other Germanic languages
084 In French, Provencal, Catalan
085 In Italian, Romanian, Rhaeto-Romanic
086 In Spanish & Portuguese
087 In Slavic languages
088 In Scandinavian languages
089 In other languages

090 MANUSCRIPTS & BOOK RARITIES
091 Manuscripts
092 Block books
093 Incunabula
094 Printed books
095 Books notable for bindings
096 Notable Illustrations & materials
097 Notable ownership or origin
098 Works notable for content
099 Books notable for format

## PHILOSOPHY AND RELATED DISCIPLINES

| | |
|---|---|
| 100 | PHILOSOPHY AND RELATED DISCIPLINES |
| 101 | Theory of philosophy |
| 102 | Miscellany of philosophy |
| 103 | Dictionaries of philosophy |
| 104 | |
| 105 | Serials on philosophy |
| 106 | Organizations of philosophy |
| 107 | Study & teaching of philosophy |
| 108 | Treatment among groups of persons |
| 109 | Historical treatment of philosophy |
| 110 | METAPHYSICS |
| 111 | Ontology |
| 112 | |
| 113 | Cosmology |
| 114 | Space |
| 115 | Time |
| 116 | Evolution |
| 117 | Structure |
| 118 | Force & energy |
| 119 | Number & quality |
| 120 | EPISTEMOLOGY, CAUSATION, HUMANKIND |
| 121 | Epistemology |
| 122 | Causation |
| 123 | Determinism & indeterminism |
| 124 | Teleology |
| 125 | |
| 126 | The self |
| 127 | The unconscious & the subconscious |
| 128 | Humankind |
| 129 | Origin & destiny of individual souls |
| 130 | PARANORMAL PHENOMENA & ARTS |
| 131 | Well-being, happiness, success |
| 132 | |
| 133 | Parapsycology & occultism |
| 134 | |
| 135 | Dreams & mysteries |
| 136 | |
| 137 | Analytic & divinatory graphology |
| 138 | Physiognomy |

BRAOU

139 Phrenology

140 SPECIFIC PHILOSOPHICAL VIEWPOINTS
141 Idealism & related systems & doctrines
142 Critical philosophy
143 Intuitionism & Bergsonism
144 Humanism & related systems
145 Sensationalism & ideology
146 Naturalism & related systems
147 Pantheism & related systems
148 Liberalism & other systems
149 Other systems & doctrines

150 PSYCHOLOGY
151
152 Physiological Psychology
153 Intelligence & intellect
154 Subconscious states & processes
155 Differential & genetic psychology
156 Comparative psychology
157 Abnormal & clinical psychologies
158 Applied psychology
159 Other aspects

BRAOU

160 LOGIC
161 Induction
162 Deduction
163
164
165 Fallacies & sources of error
166 Syllogisms
167 Hypotheses
168 Argument & persuasion
169 Analogy

170 ETHICS (Moral Philosophy)
171 System & doctrines
172 Political ethics
173 Ethics of family relationships
174 Professional & occupational ethics
175 Ethics of recreation & leisure
176 Ethics of sex & reproduction
177 Ethics of social relations
178 Ethics of consumption
179 Other ethical norms

| | |
|---|---|
| 180 | ANCIENT, MEDIEVAL, ORIENTAL, PHILOSOPHY |
| 181 | Oriental |
| 182 | Pre-Socratic Greek |
| 183 | Sophistic, Socratic & related Greek |
| 184 | Platonic |
| 185 | Aristotelian |
| 186 | Skeptic & Neoplatonic |
| 187 | Epicurean |
| 188 | Stoic |
| 189 | Medieval Western |
| 190 | MODERN WESTERN PHIOLOSOPHY |
| 191 | United States & Canada |
| 192 | British Isles |
| 193 | Germany & Austria |
| 194 | France |
| 195 | Italy |
| 196 | Spain & Portugal |
| 197 | Russia & Finland |
| 198 | Scandinavia |
| 199 | Other geographical areas |

## RELIGION

BRAOU

| | |
|---|---|
| 200 | RELIGION |
| 201 | Philosophy of Christianity |
| 202 | Miscellany of Christianity |
| 203 | Dictionaries of Christianity |
| 204 | Special topics of general applicability |
| 205 | Serials on Christianity |
| 206 | Organizations of Christianity |
| 207 | Study & teaching of Christianity |
| 208 | Christianity among groups of persons |
| 209 | History & geography of Christianity |
| 210 | NATURAL RELIGION |
| 211 | Concepts of God |
| 212 | Nature of God |
| 213 | Creation |
| 214 | Theodicy |
| 215 | Science & religion |
| 216 | Good & evil |
| 217 | |
| 218 | Humankind |
| 219 | Analogy |

220 BIBLE
221 Old Testament
222 Historical books of Old Testament
223 Poetic books of Old Testament
224 Prophetic books of Old Testament
225 New Testament
226 Gospels & Acts
227 Epistles
228 Revelation (Apocalypse)
229 Apocrypha & pseudepigrapha

230 CHRISTIAN THEOLOGY
231 God
232 Jesus Christ & his family
233 Humankind
234 Salvation (soteriology) & grace
235 Spiritual beings
236 Eschatology
237
238 Creeds & confessions of faith
239 Apologetics & polemics

240 CHRISTIAN MORAL & DEVOTIONAL THEOLOGY
241 Moral theology
242 Devotional literature
243 Evangelistic writings for individuals
244
245 Hymns without music
246 Art in Christianity
247 Church furnishings & articles
248 Christian experience, practice, life
249 Christian observances in family life

250 LOCAL CHURCH & RELIGIOUS ORDERS
251 Preaching (Homiletics)
252 Texts of sermons
253 Secular clergymen & duties
254 Parish government & administration
255 Religious congregations & orders
256
257
258
259 Parochial activities

BRACU

260 SOCIAL & ECCLESIASTICAL THEOLOGY
261 Social theology
262 Ecclesiology
263 Times & places of religious observance
264 Public worship
265 Other rites, ceremonies, ordinances
266 Missions
267 Associations for religious work
268 Religious training & instruction
269 Spiritual renewal

270 HISTORY & GEOGRAPHY OF CHURCH
271 Religious congregations & orders
272 Persecutions
273 Doctrinal controversies & heresies
274 Christian church in Europe
275 Christian church in Asia
276 Christian church in Africa
277 Christian church in North America
278 Christian church in South America
279 Christian church in other areas

280 CHRISTIAN DENOMINATIONS & SECTS
281 Primitive & Oriental churches
282 Roman Catholic Churches
283 Anglican churches
c) Preservation of library materials : ఈ శీర్షికలో ప్రధానంగా రెండు భావనలు ఉన్నాయి. అవి 'preservation', 'library materials'. ఈ రెండింటిలో ఏ ఒక్కదానికిందగాని లేదా రెండింటి కిందగాని సూచీకరించటానికి అవకాశం ఉంది. 'Preservation' పదంతో ప్రయత్నిద్దాం. గ్రంథాలయ సామగ్రికి సంబంధించి preservation కు ఇచ్చిన సంఖ్య 025.84 గా కనుగొంటాం. రెండవ పదం 'library materials' తో కూడా ప్రయత్నిద్దాం. భద్రపరచటానికి సంబంధించి, 'library materials' కు ఇచ్చిన సంఖ్య 025.84 గా కనుగొంటాం. ఇప్పుడు అనుసూచీలలోని సంఖ్యను పరిశీలిద్దాం. 025.8 Maintenance and Preservation of collection కి ఉపవిభజనగా preservation కు ఇచ్చిన సంఖ్య 025.84.

d) Folk beliefs : సూచీనందు 'Folk' కింద చూచినట్లైన, కింది విధంగా వర్గాన్ని చూస్తాం :

Folk

beliefs

folklore 398.41

ఇపుడు అనుసూచీలలోని సంఖ్యతో పరిశీలిద్దాం. 398 Folklore; 398.4 paranatural and legendary as subjects; 398.41 Folk beliefs.

e) Cancer : 'Cancer' పదం కింద పద్దులేదు. 'Cancers' (పదానికి బహువచన రూపం) కింద చూచినట్లైన, 'చూడండి' నిర్దేశ పద్దును గమనిస్తారు. Cancers see Malignant neoplasms. Malignant neoplasms కు

ఇచ్చిన సంఖ్య 616.994. అనుసూచీలలో వర్గాన్ని ఈ కింది విధంగా ఇవ్వడమైంది :

616.994 Milagnant neoplasms (Cancers)

f) Ethics and law : సాపేక్ష సూచీలో 'Ethics' కింద నేరుగా పద్దు ఉంది. అది : Ethics & law 340.112. కాని సూచీనందు 'Law' పదం కింద పద్దులేదు. కాని అనుసూచీలలో ఇది 340 law కింద, 340.112 Law and Ethics కింద వర్గీకరించడమైంది.

g) Parent-teacher relations : ఈ పదసముదాయం కింద చూచినట్లైతే, సాపేక్ష సూచీలో మనం ఎటువంటి వర్గాన్నీ పొందలేము. అప్పుడు పదాలను ముందు వెనుకలుగా 'Teacher - Parent relations' గా అమర్చి ప్రయత్నిస్తే మనం 371.103 సంఖ్యను పొందగలం.

h) Right-to-vote : ఈ పదసముదాయం కింద ఇచ్చిన పద్దు 'Right-to-vote' see political rights. ఇపుడు మనం political rights కింద చూచినట్లైతే కింద పేర్కొన్న పద్దు కన్పిస్తుంది.

Political

Rights

Law

| | |
|---|---|
| Electoral | 342.072 |
| Pol.Sci. | 323.5 |

అనుసూచీలలోని సంఖ్యలను పరిశీలించినట్లైతే, మనం కింద పేర్కొన్న వర్గాలను చూస్తాం :

342.072 Voting rights and Qualifications for voting

323.5 Political rights

BRAOU

ఇక్కడ, రచన రాజ్యాంగ సంబంధ అంశాలైన ఓటు హక్కును గురించి చర్చిస్తున్నందువల్ల 342.072 సంఖ్యను ఇవ్వడం సరియైన పద్ధతి.

i) Fossil Aves : సూచీలో ఈ పదం కింద చూచినట్లైతే, మనం ఎటువంటి పద్దును పొందలేము. 'Aves' అంటే 'Birds' అని మనకు తెలుసు. కాబట్టి దీని పర్యాయ పదంతో ప్రయత్నిద్దాం. ఇది కూడా సూచీలో పొందుపరచబడి లేదు. ఇపుడు మనం విస్తృత అంశం 'Bird' కింద ప్రయత్నిద్దాం. అక్కడ 'Fossil Birds' అనే వర్గం లేదు. కాని కింద పేర్కొన్నట్లు 'see also' సూచన ఉంది.

Birds

s.a. Aves

ఇపుడు Aves కింద చూచినట్లైతే, Aves ఉపవిభజనగా పేర్కొన్న 'Paleozoology' ని కనుగొంటారు. దీనికి సంఖ్య 568. అనుసూచీలలో 568 Fossil Aves (Fossil birds) Fossil Neornithes" ను సూచిస్తుంది.

j) Gregorian Chants : దీనికోసం సాపేక్షసూచీ కింద పద్దునిచ్చినది :

Gregorian chants

see Chants sacred music

Chants

sacred music 783.5

అనుసూచీలలో సంఖ్యను కింది విధంగా ఇవ్వడమైంది.

783.5 Nonliturgical chants

Gregorian, Ambrosian, Anglican, Jewish chants

అందువలన పై శీర్షికకు వర్గసంఖ్య 783.5

### అవగాహన ప్రశ్నలు - 3

సాపేక్ష సూచీ (సంపుటం-3) సహాయంతో కింది శీర్షికలను వర్గీకరించి, తర్వాత అనుసూచీ (సంపుటం-2)లలోని సంఖ్యలతో పరిశీలించండి.

a) Scientology

b) Library orientation

c) Cuckoos

d) Crime and Press

e) Family ethics

f) Extraction of mineral water

g) Ionization of gas

h) Post office savings bank

i) Child psychology

j) Sanitation engineering

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 2.9 ముఖ్య విషయాలు

ఈ భాగంలో మనం రెండు అంశాలను గురించి చర్చించాం. అవి : 1) పుస్తక నిర్దిష్ట విషయాన్ని కనుక్కోవటం, 2) సాపేక్ష సూచీని ఉపయోగించటం. పుస్తక వర్గీకరణ, అనేక సందర్భాల్లో పుస్తక శీర్షికలు వెల్లడి కానందువల్ల మనం ముందుమాట, ప్రవేశిక, పుస్తకాంశం, మొదలైన విషయ క్రమానికి సంబంధించిన జాబితాను అధ్యయనం చేయడం, మరికొన్ని సందర్భాల్లో నిర్దిష్ట విషయాన్ని కనుక్కోవటానికి విషయ నిపుణులను సంప్రదించడం వంటి అంశాలు వర్గీకరణ ప్రయోగంలో ఇమిడి ఉన్నాయి. ఒకసారి నిర్దిష్ట విషయాన్ని కనుగొన్నాక, సరియైన వర్గ సంఖ్యను ఇవ్వడం తర్వాత దశ. ఇందుకోసం ప్రధానంగా రెండు పద్ధతులు ఉన్నాయి. i) అనుసూచీలనుండి వర్గ సంఖ్యను ఇవ్వడం, ii) సాపేక్ష సూచీని ఉపయోగించడం. అనుసూచీల నుండీ,

పట్టికల నుండీ సంఖ్యలను కనుగొనటానికి సాపేక్ష సూచీ మనకు మార్గదర్శకంగా ఉంటుంది. అనుసూచీలు, పట్టికలలో ఉపయోగించిన అన్ని పదాలనూ పదం తర్వాత పదం క్రమంలో సాపేక్ష సూచీని కలిగి ఉంటాయి.

## 2.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. a) Literature - English drama
   b) Political science - Elections - India
   c) Law-India - Statutes
   d) History - India - British rule
   e) Medicine - Paediatrics
2. a) 025.1
   b) 133.6
   c) 294.5
   d) 332.1
   e) 382
   f) 551.7
   g) 616.12
   h) 629.1
   i) 726.1
   j) 894.827
3. a) 299.936
   b) 025.56
   c) 598.74
   d) 345.056
   e) 173
   f) 622.373
   g) 537.532
   h) 332.22
   i) 155.4
   j) 628

BRAOU

## 2.11 అభ్యాసాలు

1. పుస్తక నిర్దిష్ట విషయాన్ని నిర్ధారించటంలో పరిశీలించవలసిన పుస్తకం వివిధ భాగాలు ఏవి?
2. వర్గీకరణ పద్ధతిలో ఏకరీతిన పుస్తకం అమరికను నిర్ణయించే సూత్రాలు ఏవి?
3. డి.డి.సి. నుండి పుస్తకానికి వర్గ సంఖ్యను కనుగొనటంలో గల ప్రాథమిక పద్ధతులు ఏవి? సోదాహరణంగా వివరించండి.

## 2.12 చదువ దగిన పుస్తకాలు

Batty, C.D. : *An introduction to the nineteenth edition of the Dewey Decimal Classification.* London : Clive Bingley, 1981.

*Dewey Decimal Classification and Relative Index*, 19th ed./edited by Benjamin A Custer. Albany, N.Y. Forest Press, 1979.

*Manual of the use of the Dewey Decimal classification :* 19th ed. Albany, N.Y. Forest Press, 1982.

Osborne, Jeanne : *Dewey Decimal classification - 19th edition : a study manual.* Littleton, Colo. : Libraries unlimited, 1982.

## 2.13 పదకోశం

Blurb (గ్రంథప్రసంశ) : పుస్తక విషయాలకు ప్రచురణ కర్తల వివరణ. సాధారణంగా అటువంటి వివరణ గ్రంథం అట్టమీదగాని, ఇతరత్రాగాని ముద్రించబడి ఉంటుంది.

Discipline (విషయవిభాగం) : ఒక నిర్దిష్ట దృక్పథంలో నిర్దిష్ట విషయాన్ని గురించి చర్చించే జ్ఞాన సంచయన విభాగం లేదా అధ్యయన విభాగ నిర్వహణయే విభాగం.

Relative Index (సాపేక్ష సూచీ) : అనుసూచీలో విభాగాలచే విస్తరించబడి ఉన్న ఒక విషయానికి చెందిన అన్ని అంశాలను ఒకచోట చేర్చే అక్షరక్రమ సూచీయే సాపేక్ష సూచీ.

Specific Subject (నిర్దిష్ట విషయం) : ఆలోచనా విషయానికి సమానంగా విషయ విస్తరణ, విషయ సాంద్రత కల్గిన జ్ఞాన విభజన. ఇది వీలైనంత మేరకు చేసిన విషయ సూక్ష్మ ఉపవిభజన.

BRAOU

# భాగం-3 : వర్గసంఖ్యలు నిర్మించు విధానం

విషయక్రమం :


3.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

3.1 ప్రవేశిక

3.2 వర్గసంఖ్య నిర్మాణవిధానం

3.3 సామాన్య, నిర్దిష్ట విషయాలకు సంఖ్యను నిర్మించటం

3.4 వర్గసంఖ్యల సంశ్లేషన

3.4.1 మూలసంఖ్య

3.4.2 సంశ్లేషణ రకాలు

3.4.3 ఉదాహరణలు

3.5 ముఖ్య విషయాలు

3.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

3.7 అభ్యాసాలు

3.8 చదువదగిన పుస్తకాలు

3.9 పదకోశం


BRAOU

## 3.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

పుస్తకాలకు వర్గసంఖ్యలను ఏవిధంగా నిర్మించటమనేది ఈ భాగంలో వివరించాము. ఈ భాగాన్ని చదివిన తరువాత మీరీ కింది విషయాలను వివరించగలుగుతారు.

- వివిధ పుస్తకాలకు వర్గసంఖ్యల నిర్మాణ ప్రక్రియ
- వర్గ సంఖ్య నిర్మాణానికి కావలసిన సంశ్లేషణ పద్ధతులు

## 3.1 ప్రవేశిక

వర్గీకరణకారుడు పుస్తకాన్ని వర్గీకరణ చేసే ముందు డి.డి.సి. పద్ధతిని పూర్తిగా అర్థం చేసుకోవాలి. డి.డి.సి. నిర్మాణాన్నీ, సూత్రాలనూ, లక్షణాలనూ జాగ్రత్తగా అధ్యయనం చేయటంవల్ల విజ్ఞానం పోకడల గూర్చి అవగాహన ఏర్పడుతుంది. తద్వారా పుస్తకం (లేదా శీర్షిక) లో నిబిడీకృతమైన భాగాలను విశ్లేషించి, ఆ పుస్తకంలో ఉండే నిర్దిష్ట విషయం, వివిధ అంశాలు, ముఖ్యోద్దేశం వంటి వాటిని తెలుసుకోవడానికి వీలవుతుంది. ఆ విధంగా విశ్లేషించిన భాగాల్ని సంకేత చిహ్నాల పథకం ద్వారా సంకేతాలు ఇవ్వవలసి ఉంటుంది.

వర్గీకరణకారుడు పుస్తకాన్ని (శీర్షికను) సంశ్లేషణ చేసేటపుడు శీర్షికలో ఉండే సహాయక పదాలను, Articles, Prepositions, Conjunctions మొదలైన వాటికి ప్రాముఖ్యం ఇవ్వరాదు. ఉదా: A, an, the; in, from, to, out of; and, but, or-; introduction, elements, fundamentals, premier, advances, story of - etc. ఉదాహరణకు "An introduction to library classification and cataloguing" అనే శీర్షికలో 'An', 'introduction', 'to', 'and' అన్న పదాలను శీర్షికను విశ్లేషణ చేసేటప్పుడు పరిగణనలోనికి తీసుకోరాదు. Library Science - Classification - Cataloguing పదాలకు మాత్రమే వర్గసంఖ్యలో ప్రాతినిధ్యం ఉంటుంది.

## 3.2 వర్గ సంఖ్యా నిర్మాణం

పుస్తకానికి వర్గసంఖ్యను ఇవ్వటమే, వర్గ సంఖ్య నిర్మాణం. వర్గీకరణకారుడు ప్రతి పుస్తకాన్నీ, వర్గీకరణ పట్టికలో ఇచ్చిన విధంగా, దాని ప్రధాన వర్గాన్నీ, విభాగాన్నీ, ఉపవిభాగాన్నీ నిర్దిష్ట స్థాయి వరకూ గుర్తించాలి. ఈ వర్గసంఖ్యలను క్రమసంఖ్యలు నిర్దేశిస్తాయి.

వర్గీకరణ పట్టిక, మిగిలిన పట్టికల్లోని విషయాలకు సంబంధించిన సంఖ్యల్ని తెలుసుకోవాలంటే, మీరు సాపేక్షసూచి (Relative Index- 3వ సంపుటం) ని గానీ, వర్గీకరణ పట్టిక (2వ సంపుటం) ను గానీ సంప్రదించాలి. ఈ విషయాలను రెండవ భాగం ద్వారా గ్రహించారు.

ఈ విధంగా తీసుకున్న సంకేత చిహ్నాల సహాయంతో, వర్గసంఖ్యలను నిర్మించే ప్రక్రియను ప్రారంభించాలి. సామాన్య విషయాలకూ, నిర్దిష్ట విషయాలకూ, వర్గీకరణ పట్టికలో వర్గసంఖ్యలను ఉల్లేఖించారు. కానీ బహుముఖమైన విషయాలలో ఉండే విషయాలకు (multi faceted subjects) తత్సంబంధమైన వర్గసంఖ్యలను పట్టికలో నుంచి గ్రహించి, నిర్దేశించిన నియమాల ప్రకారం సంశ్లేషణ చేయాలి.

## 3.3 సామాన్య, నిర్దిష్ట విషయాలకు వర్గ సంఖ్యాలను నిర్మించటం

డి.డి.సి. ప్రధానంగా ఉల్లేఖిత వర్గీకరణ పథకం. వర్గీకరణ పట్టిక (Schedules) లో, సామాన్య విషయాలకూ, నిర్దిష్ట విషయాలకూ, చాలా వాటికి వర్గసంఖ్యలు పట్టికలో ఉన్నాయి. ఈ కింది ఉదాహరణలు చూడండి.

| | |
|---|---|
| Library Administration | 025.1 |
| Adult Psychology | 155.6 |
| Primitive Methodist Church | 287.4 |
| A Text book of Rural Sociology | 307.72 |
| The Art of Translation | 418.02 |
| The Text book of Physics | 530 |
| Manufacture of Colour T.V. sets | 621.388 874 |
| Swimming for fitness and fun | 797.21 |
| Iranian Literature | 891.5 |
| The Reign of Aurangazeb (History of India) | 954.0258 |

BRAOU

### అవగాహన ప్రశ్నలు - 1

A) ఈ కింది వర్గసంఖ్యలకు డి.డి.సి.లోని విషయాల (Subjects) ను కనుగొనండి.

a) 070.49

b) 155.532

c) 370.113

d) 530.42

e) 652.307

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

B) కింది శీర్షికల్ని వర్గీకరించండి.

a) Unmanned space flights

b) Asian influenzas

c) Export policy

d) Income laws

e) Materia medica

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

BRAOU

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 3.4 వర్గసంఖ్యల సంశ్లేషణం

బహుముఖ విషయాలకు డి.డి.సి.లో వర్గసంఖ్య, వాటిలో నిబిడీకృతమైన వివిధ విషయాల లేదా భావనల యొక్క సమ్మేళనంతో నిర్మితమవుతుంది. ఈ ప్రక్రియనే సంశ్లేషణ అంటారు. సంకేతాల సంశ్లేషణ అంటే అంకెల నిర్మాణం. వర్గీకరణ పట్టికలో ఆయా వర్గసంఖ్యలవద్ద ఇచ్చిన వివిధ రకాల సూచనలనూ, మార్గదర్శక సూత్రాలనూబట్టి, సంకేత చిహ్నాల సంశ్లేషణం సాధించాలి.

మూలసంఖ్యలను ఆధారంగా చేసుకొని, బహుముఖ విషయాలకు వర్గసంఖ్యను నిర్మాణం చేయాలి. మూలసంఖ్యకు సూచనలేని పక్షంలో, వర్గసంఖ్యనే యథాతథంగా వాడాలి. అయితే ఇది వర్గసంఖ్యలో ప్రాముఖ్యం సంతరించుకున్నదై ఉండాలి.

### 3.4.1 మూలసంఖ్య (Base number)

క్రమసంఖ్యల్లో భాగమే మూలసంఖ్య. ఇది మార్పు చెందకపోవటమేగాక, క్రమసంఖ్యల్లో, ఒక్కొక్క సంఖ్యలో కూడా అలాగే ఉంటుంది. ఈ సంఖ్యల అంకెలకు, పట్టికలనుంచి గానీ, లేదా వర్గీకరణ పట్టిక క్రమసంఖ్యలనుంచిగానీ, సూచనలనుబట్టి అంకెలను చేర్చవలసి ఉంటుంది. మూలసంఖ్య మూడు అంకెలకు తక్కువగాగానీ, మూడు అంకెల కంటె ఎక్కువగా గానీ ఉండొచ్చు.

ఉదాహరణకు :

9 base number for 'History';

91 base number for 'Geography';

911 base number for 'Historical geography';

910.1 base number for 'Tropical geography';

910.09 base number for 'Geography and Travel in areas, regions, places in general'.

మూలసంఖ్యకు చేర్చవలసిన సంఖ్యను, ఆ వర్గ సంఖ్య వద్ద ఉదాహరించారు. దీనినే 'చేర్పుసాధనం' అంటారు.

### 3.4.2 సంశ్లేషణ రకాలు

"Add" సాధన సహాయంతో అనేకరకాల సంశ్లేషణలు ఏర్పడ్డాయి. వేరొక విషయాన్ని (Subject), మూలసంఖ్యతో అనుసంధానం చేసేటపుడు '0' (Zero) గుర్తింపు సంఖ్యగా వాడవలసి ఉంటుంది. అనేక విషయాలకు సంబంధించిన సాధారణ అంశాలను Centered Heading (మధ్యస్థ శీర్షిక) వద్ద పొందుపర్చడమైంది. అయా వర్గసంఖ్యల కింద సూచనలిచ్చి, అనుసరించమని చెబితేగాని, వర్గసాధనల్ని (devices) స్వేచ్ఛగా ఉపయోగించరాదు.

వివిధ రకాల సంశ్లేషణలు ఇలా ఉన్నాయి.

i) వర్గీకరణ పట్టికలో ఆతిథేయ ప్రధాన వర్గం (Hosting main class) కింద ఇచ్చిన సూచనల ప్రకారం రెండు ప్రధాన వర్గాల్ని కలపటం.

ii) ఆతిథేయ ప్రధాన వర్గసంఖ్య వద్ద ఉండే నియమం ప్రకారం, వర్గీకరణ పట్టికలో ఒక ప్రధానవర్గాన్ని, వేరొక ప్రధాన వర్గంలోని భాగాన్ని కలపడం.

iii) ఆతిథేయ వర్గసంఖ్య వద్ద ఉండే నియమం ప్రకారం, వర్గీకరణ పట్టికలో ఒక ప్రధాన వర్గానికి, వివిధ ప్రధాన వర్గాల భాగాల్ని కలపడం.

iv) వర్గీకరణ పట్టికలో అక్కడక్కడ ఇచ్చిన మధ్యస్థ శీర్షికల కింద ఉన్న పట్టికల్లోని సాధారణాంశాలు, అనేక విషయాలకు (many subjects) సామాన్యంగా ఉపయోగించి కలపడం.

v) వర్గీకరణ పట్టికలో, తత్సంబంధిత వర్గ సంఖ్యలకు, ఒక పట్టికనుంచి సంకేత చిహ్నాల్ని ఉపయోగించిగానీ, లేదా రెండు విభిన్న పట్టికల నుంచిగానీ సంకేత చిహ్నాల్ని తీసుకొని కలపడం.

ఈ భిన్న రకాల సంశ్లేషణలను, విపులమైన ఉదాహరణలతో ఈ కింద ఇస్తున్నాం.

### 3.4.3 వివిధ రకాల సంశ్లేషణలను విపులీకరించడానికి ఉదాహరణలు

ఈ కింది విభాగాల్లో పైన వివరించిన మొదటి నాలుగు రకాల సంశ్లేషణలను ఉదాహరణలతో సహా విపులీకరించాం. చివరి రకాన్ని విపులీకరించటానికి, ఏడు పట్టికల పరిజ్ఞానం అవసరం. ఈ విషయాన్ని 5,6,7 భాగాల్లో చర్చించాము.

i) వర్గీకరణ పట్టికలో ఉండే ఆతిథేయ ప్రధానవర్గం కింద ఇచ్చిన నియమం ప్రకారం, రెండు ప్రధాన వర్గాలను ఒకచోటకు చేర్చి చూపిన ఉదాహరణలు :

a) Classification of books on 'Political parties' 025.463241. నిర్దిష్ట విషయాల (disciplines) ను వర్గీకరించటానికి వర్గీకరణ పట్టిక (Schedules) నుండి 001–999లలో గల అవసరమైన వర్గసంఖ్యను 025.46 కు కలపాలి.

324.2 Class number for 'Political parties'

025.46 + 324.2 = 025.463 242

b) Zoological Museum 069.9591

069.9 మ్యూజియములు ఒక విషయానికి సంబంధించిన అంశం అయితే 001–999 లలోని అవసరమైన వర్గసంఖ్యను కలపాలి.

591 Zoology కి వర్గసంఖ్య

069.9 + 591 = 069.959 1

c) Reporting Election News 070.449 324 6

070.449 News reporting on a specific subject.

(001–999 నుండి అవసరమైన విషయాన్ని జతచేయడానికి సూచన ఉంది.)

324.6 Elections

070.449 + 324.6 = 070.449 324 6

d) Unemployment in Medical Profession 331.137 8161

331.137 81 Unemployment in specific industries and occupations other than extractive, manufacturing, construction.

(001–999 నుండి అవసరమైన విషయాన్ని జతచేయడానికి సూచన ఉంది)

61 Medical Sciences (610 వర్గసంఖ్యలోని చివరి సున్నాను విడిచిపెట్టాలి)

331.3781 + 61 = 331.13781 61

BRAOU

e) Strikes in Banks 331.892 813 321

331.892 81 Strikes in specific industries and occupations (మూలసంఖ్య)

(001–999 నుండి అవసరమైన విషయాన్ని జతచేయడానికి సూచన ఉంది)

332.1 Banks and Banking

331.892 81 + 332.1 = 331.892 813 321

f) Textile Manufacturing Industry 338.476 77

338.47 Secondary Industries (goods and services)

(001–999 నుండి అవసరమైన విషయాన్ని జతచేయడానికి సూచన ఉంది.)

677 Textile manufacturing

338.47 + 677 = 338.476 77

g) Student organisation of Department of Inorganic Chemistry 371.84546

371.84 Student organisations in specific field

(001–999 నుండి అవసరమైన విషయాన్ని జతచేయడానికి సూచన ఉంది.)

546 Inorganic chemistry

371.84 + 546 = 371.845 46

h) Curriculum in Dewey Decimal Classification 375.025431

375.01.99 Curriculum and courses of study in specific subjects.

(010–999 నుండి అవసరమైన విషయాన్ని 375కు జతచేయడానికి సూచన ఉంది.)

025.431 Dewey Decimal Classification

375 + 025.431 = 375.025 431

i) Clothing Trade 381.456 87

381.45 Production of Secondary industries and services (001–999 నుండి అవసరమైన విషయాన్ని జతచేయడానికి సూచన ఉంది.)

687 Clothing

381.45 + 687 = 381.456 87

j) Motion picture photography of Birds 778.538 598

778.538 Photography of specific subjects

(001–999 నుండి అవసరమైన విషయాన్ని జతచేయడానికి సూచన ఉంది.)

598 Aves (Birds)

778.538 + 598 = 778.538 598

ii) ఆతిథ్యమిచ్చే ప్రధాన వర్గం కింద ఇచ్చిన సూచనల ప్రకారం ఒక ప్రధాన వర్గానికి వేరొక ప్రధాన వర్గ భాగంతో జతచేసి చూపిన ఉదాహరణలు.

BRAOU

a) Reviews of Braille Books 028.163

028.16 Review works for specific kinds of users

(011.6 ను అనుసరించు సంఖ్యలు 011.62–011.67 నుండి అవసరమైన విషయాన్ని 028.16 సంఖ్యకు జతచేయాలి)

011.63 Braille books (011.6 ను అనుసరించి వచ్చే సంఖ్య 3)

028.16 + 3 = 028.163

b) Psychology of royal family children 155.4562

155.45 Psychology of Exceptional children

(371.91–371.97 లో 371.9 ను అనుసరించే సంఖ్యలను జతచేయాలి)

371.962 Royal children ( ఈ సంఖ్యలోని 62ను జతచేయాలి)

155.45 + 62 = 155.4562

c) Buddhistic philosophy 181.043

181.04-09 Philosophies of specific religions (oriental)

181.0 Oriental philosophies (మూలసంఖ్య 294–299లో 29ను అనుసరించే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

294.3 Buddhism ( ఈ సంఖ్యలోని 43ను జతచేయాలి)

181.0 + 43 = 181.043

d) Buddhist concept of Hell 294.342 3

294.34 Doctrines and practices in Buddhism (మూలసంఖ్య) (291-4 లో 291ను అనుసరించే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

291.23 Eschatology Hell ( ఈ సంఖ్యలోని 23 ని జతచేయాలి)

294.34 + 23 = 294.342 3

e) Wages of Agriculture Labour 331.204 3

331.2042-2049 Wages in specific industries and occupations

331.204 Wages for Labour (మూలసంఖ్య) (620-690 లోని 6ను అనుసరించి వచ్చే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

630 Agriculture (6లోని 630 నుండి సున్నాను విడిచిపెట్టి 3 అంకెను మాత్రమే జతచేయాలి)

331.204 + 3 = 331.204 3

f) Monopoly in Cosmetic Industry 338.826 685 5

338.826 Monopoly in Extractive, manufacturing, construction industries (మూలసంఖ్య) 620-690 లోని 6ను అనుసరించి వచ్చే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

BRAOU

668.55 Cosmetics ( ఈ సంఖ్యలోని 6855ని జతచేయాలి)

338.826 + 6855 = 338.826 685 5

g) Wheat Trade 380.141 311

380.141 Trade of products of agriculture (మూలసంఖ్య)

(633-638లో 63ని అనుసరించివచ్చే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

633.11 Wheat (దీని సంఖ్యలోని 311ని జతచేయాలి)

380.141 + 311 = 380.141 311

h) Etiquette for Men 395.123 2

395.1 Etiquette (manners) for specific ages and sexs (170.2022-170.2024 లో 170.202ను అనుసరించి వచ్చే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

170.202 232 Ethics of men ( ఈ సంఖ్యలోని 232ని జతచేయాలి)

395.1 + 232 = 395.1232

i) Seasonal changes in plants 581.543

581.5 Ecology of plants (మూలసంఖ్య)

(574.52-57 లో 574.5 ను అనుసరించి వచ్చే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

574.543 Seasonal changes ( ఈ సంఖ్యలోని 43ని జతచేయాలి)

581.5 + 43 = 581.543

j) Forest Fires 634.961 8

634.96 Industries, diseases, pests etc. (in Forestry

(632.1-632.9లో 632ను అనుసరించి వచ్చే అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

632.18 Fire (ఈ సంఖ్యలోని 18ని జతచేయాలి)

634.96 + 18 = 634.961 8

iii) అతిథ్యమిచ్చే ప్రధాన వర్గం కింద ఇచ్చిన సూచనల ప్రకారం, వర్గీకరణ పట్టికలో ఒక ప్రధాన వర్గానికి అనేక ప్రధాన వర్గాల భాగాలతో జతచేసి చూపిన ఉదాహరణలు :

a) Islamic View of women and family 297.197834 4

297.197 Social theology and inter-religious relations and attitudes towards other religions, etc. ( ఈ సంఖ్యకు 291.17 లోని 291.171-291.178 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

291.178 34 Social structure under religious ( ఈ సంఖ్యలోని 834ను జతచేయాలి)

( ఆ సంఖ్యకు 305లోని 305.2-305.8 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

305.4 Women (ఈ సంఖ్యలోని 4ను జతచేయాలి)

297.197 + 834 + 4 = 297.197 8344

b) Wages in Mining of Granites 331.282 235 2

331.282 - 289 Wages in extractive, manufacturing construction industries.

331.28 మూలసంఖ్య 620-690లో 6ను అనుసరించి వచ్చే అంకెలను జతచేయడానికి సూచన ఉంది.

622.3 Mining engineering (ఈ సంఖ్యలోని 223 ని జతచేయాలి)

553.52 Granite (ఈ సంఖ్యలోని 52ని జతచేయాలి)

331.28 + 223 + 52 = 331.282 2352

c) Laws dealing with Rice Trade 343.085 131 8

343.085 Law relating to specific commodities

( ఈ సంఖ్యకు 380.14 లోని 380.141-145 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

380.141 Trade of Agricultural productions ( ఈ సంఖ్యలోని 1ని జతచేయాలి)

380.141-145 Specific products

BRAOU

(380.141 సంఖ్యకు 63లోని 633-638 నుండి అవసరమైన అంకెలను

జతచేయడానికి అదనపు సూచన ఉంది)

633.18 Rice ( ఈ సంఖ్యలోని 318ని జతచేయాలి)

343.085 + 1 + 318 = 343.085 131 8

d) Students club for Indoor games and amusements in universities

378.198 479 3

378.196-198 Higher education - physical plant, health and safety of the students

(378.19 సంఖ్యకు 371లోని 371.6-8 నుండి అవసరమైన అంకెలను

జతచేయడానికి సూచన ఉంది)

371.84 Student organisation in specific fields

( ఈ సంఖ్యలోని 84ను జతచేయాలి)

(001-999 నుండి అవసరమైన విషయాన్ని తీసుకొని 371.84 సంఖ్యకు

జతచేయడానికి అదనపు సూచన ఉంది)

793 Indoor games and amusements

378.19 + 84 + 793 = 378.198 4793

BRAOU

e) A study of spiders in Deserts 595.440 452 652

595.44 *Araneia (spiders)

(పువ్వు గుర్తు * అధోజ్ఞాపికల ద్వారా 592-599 వర్గాల సాధారణాంశాలను చేర్చి, తద్వారా అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

592-599 Specific animals and groups of animals

04 General principles

( ఈ సంఖ్యకు 591లోని 591.1-591.8 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

591.52 Specific kinds of environments (ఈ సంఖ్యలోని 52ను జతచేయాలి)

591.52-524 Inter relations of organisms and environment and of species to

species (591.52 సంఖ్యకు 574.52 లోని 574.522-524 నుండి

అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

574.526 52 Desert ( ఈ సంఖ్యలోని 652 ను జతచేయాలి)

595.44 + 04 + 52 + 652 = 595.440 452 652

f) Circulatory organs of Fishes 597.011 6

597 Pisces (Fishes)

597.01-08 General Principles

(597.0 సంఖ్యకు 591లోని 591.1-591.8 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

591.11 - 13 Circulation, respiration, nutrition, etc.

(591 సంఖ్యలోని 1ని జతచేయాలి)

(591 సంఖ్యకు 574.1 లోని 574.11-574.13 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

574.116 Organs of circulation (ఈ సంఖ్యలోని 16ను జతచేయాలి)

597.0 + 1 + 16 = 597.0116

g) Erysipelas in Turkeys 636.592 089 694 2

636.592 Turkeys

636.592 01-59208 General Principles

(636.5920 సంఖ్యకు 636.0లోని 636.01-636.08 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

636.089 Veterinary Sciences (ఈ సంఖ్యలోని 089ను జతచేయాలి)

(636.089 సంఖ్యకు 61లోని 610-619 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

BRAOU

616.942 Erysipelas ( ఈ సంఖ్యలోని 6942ను జతచేయాలి)

636.5920 + 89 + 6942 = 636.592 0896942

h) Air-Conditioning in Law School Buildings 697.937434

697.93 Air Conditioning

697.935 938 Specific types of buildings

(697.93 సంఖ్యకు 72లోని 725-728 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

727.4 Professional and technical school buildings ( ఈ సంఖ్యలోని 74ను జతచేయాలి)

(001-999 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

340 Law ( ఈ సంఖ్యలో చివరి సున్నాను విడిచిపెట్టి 34ను జతచేయాలి)

697.93+74+34 = 697.937 434

i) Effects of Social conditions on the Architecture of the National Library Buildings 727.825 010 3

727.82 *General Library (Buildings)

(ఈ సంఖ్యకు 027లోని 027.1–027.8 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

027.5 Government Libraries (National) ( ఈ సంఖ్యలోని 5ను జతచేయాలి.) 727.82 వద్ద అదనపు సూచన కలదు. ( ఆ తరువాత 721–729 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

721-729 Architecture

0103-0108 Special topics

(010 సంఖ్యకు 700.10లోని 700.103–700.108 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది).

700.103 Effects of social conditions and factors on the arts ( ఈ సంఖ్యలోని 3ని జతచేయాలి.)

727.82 + 5 + 010 + 3 = 727.825 010 3

j) Chinese Buddhist Bronzes 731.889 439 2

731.8 Iconography

731.82-89 Iconography for specific subjects

(731.8 సంఖ్యకు 704.94లోని 704.942–949 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

704.9489 Other religions ( ఈ సంఖ్యలోని 89ను జతచేయాలి.)

(పై సంఖ్యకు 29లోని 292–299 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

294.392 Buddhism ( ఈ సంఖ్యలో 4392 ను జతచేయాలి)

731.8 + 89 + 4392 = 731.889 4392

iv) వర్గీకరణ పట్టిక (Schedules) లో వివిధ మధ్యస్థ శీర్షికల వద్ద పట్టికగా ఇచ్చిన వివిధ సాధారణాంశాలు, అనేక విషయాలకు సర్వసాధారణాంశాలుగా జతచేసి చూపిన సంఖ్యల ఉదాహరణలు:

a) Archaeology of Gospels and Acts 226.093

226 * Gospels and Acts (పువ్వుగుర్తు అధోజ్ఞాపికల ద్వారా 222–224 వద్ద గల మధ్యస్థ శీర్షికల్లోని సాధారణాంశాల్ని చేర్చి, తద్వారా అవసరమైన అంకెలను జత చేయడానికి సూచన ఉంది.)

222-224 (09 సంఖ్యకు 221.9లోని 221.91–221.95 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

221.93 Archaeology ( ఈ సంఖ్యలోని 3ని జతచేయాలి)

226 + 09 + 3 = 226.093

BRAOU
Dr. BRAOU LIBRARY Acc. No. Class No. 115087 025

b). Cases in Constitutional Law 342.0264

342 * Constitutional and Administrative Law.

(పువ్వుగుర్తు అధోజ్ఞాపికల ద్వారా 342–347 వద్ద ఇచ్చిన సాధారణాంశాల్ని జతచేయ డానికి సూచన ఉంది)

0264 Cases (342-347 వద్దగల మధ్యస్థ శీర్షికల నుండి ప్రామాణిక ఉపవిభాగాల (Standard subdivisions) కు విస్తృతంచేసి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

342 + 0264 = 342.0264

c) Cases of Social Laws 344.026 4

344 * Social Law

(పువ్వుగుర్తు అధోజ్ఞాపికల ద్వారా 342–347 వద్ద ఇచ్చిన సాధారణాంశాల్ని జతచేయడానికి సూచన ఉంది)

0264 Cases (342-347 వద్దగల మధ్యస్థ శీర్షికల నుండి ప్రామాణిక ఉపవిభాగాల (Standard sub divisions) కు విస్తృతం చేసి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

344 + 0264 = 344.0264

d) Use of compulsory remedial action against drug addition 362.2935614

362.293 * Law dealing with drug addiction.

(పువ్వు గుర్తు అధోజ్ఞాపికల ద్వారా 362–363 వద్ద ఇచ్చిన సాధారణాంశాల్ని జతచేయడానికి సూచన ఉంది)

5 Social action (362–363 మధ్యస్థ శీర్షికల వద్ద 361లోని 361.2–361.8 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

361.614 Compulsory remedial action ( ఈ సంఖ్యలో 614ను జతచేయాలి)

362.293 + 5 + 614 = 362.293 561 4

e) Public action against occupational and Industrial hazards 363.115 6

363.11 * Occupational and industrial hazards (పువ్వుగుర్తు అధోజ్ఞాపికల ద్వారా 362–363 వద్ద గల మధ్యస్థ శీర్షికల్లోని అంశాల్ని జతచేయడానికి సూచన ఉంది.)

5 Social action (362–363 మధ్యస్థ శీర్షికల వద్ద 361.2–361.8 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

361.6 Public action ( ఈ సంఖ్యలోని చివరి 6ను జతచేయాలి)

363.11 + 5 + 6 = 363.1156

f) Courses of study in Social studies at elementary school level 372.830 43

372.83 * Social Studies (elementary school)

(పువ్వుగుర్తు అధోజ్ఞాపిక ద్వారా 372.3–.8 వద్ద గల మధ్యస్థ శీర్షికల్లోని అంశాల్ని జతచేయడానికి సూచన ఉంది)

043 Courses of study (372.3-.8 వద్ద గల సంఖ్య)

372.83 + 043 = 372.830 43

g) Respiratory remedies for asthma patients 616.238 063 6

616.238 * Bronchial asthma

(పువ్వుగుర్తు అధోజ్ఞాపికద్వారా 616.1-.9 వద్ద గల మధ్యస్త శీర్షికల్లోని అంశాల్ని జత చేయడానికి సూచన ఉంది.)

062-069 Other therapies (616.1 - .9 వద్ద గల సంఖ్య)

(06 సంఖ్యకు 615.8 లోని 615.82-615.89 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

615.836 Respiratory (inhalatory) therapy ( ఈ సంఖ్యలోని 36 ను జతచేయాలి)

616.238 + 06 + 36 = 616.238 0636

h) Pest control for coffee crop 633.739 9

633.73 * Coffee

(పువ్వుగుర్తు అధోజ్ఞాపిక ద్వారా 633-635 వద్దగల మధ్యస్త శీర్షికల్లోని అంశాల్ని జతచేయడానికి సూచన ఉంది.)

9 Injuries, diseases, pests (633-635 వద్దగల సంఖ్య)

( ఈ అంకెకు 632 లోని 632.1-632.9 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

BRAOU

632.9 Pest Control ( ఈ సంఖ్యలోని 9ను జతచేయాలి)

633.73 + 9 + 9 = 633.739 9

i) Organic farming for banana crop 634.772 84

634.772 * Banana

(పువ్వుగుర్తు అధోజ్ఞాపిక ద్వారా 633-635 వద్ద గల మధ్యస్త శీర్షికల్లోని (అంశాల్ని) అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది).

8 Special cultivation methods

( ఈ అంకెకు 631.58 లోని 631.581-587 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

631.584 Organic farming ( ఈ సంఖ్యలోని 4ను జతచేయాలి)

634.772 + 8 + 4 = 634.772 84

j) Pest Control for Carrot crop 635.139 9

635.13 * Carrots

(పువ్వుగుర్తు అధోజ్ఞాపిక ద్వారా 633-635 వద్ద గల మధ్యస్త శీర్షికల్లోని (అంశాల్ని)

అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది.)

9 Injuries, diseases, pests

( ఈ సంఖ్యకు 632 లోని 632.1 - 632.9 నుండి అవసరమైన అంకెలను జతచేయడానికి సూచన ఉంది)

632.9 Pest Control ( ఈ సంఖ్యలోని 9ను జతచేయాలి)

635.13 + 9 + 9 = 635.139 9

v) వర్గీకరణ పట్టికలో, సంబంధిత వర్గసంఖ్యలకు, ఒక పట్టిక నుంచి అవసరమైన అంకెలను జతచేసిగానీ, లేదా రెండు విభిన్న పట్టికల నుంచి గానీ అవసరమైన అంకెలను జతచేసి చూపటం.

డి.డి.సి. 1వ సంపుటంలోని పట్టికలను ఉపయోగించి, వర్గసంఖ్యల్ని ఏ విధంగా నిర్మించాలనేది, మీరు 4,5,6,7 భాగాల్లో తెలుసుకుంటారు.

## అవగాహన ప్రశ్నలు - 2

కింది శీర్షికల్ని వర్గీకరించండి.

a) Subject headings for banks and banking.

b) Job opportunities in banks

c) Economic aspects of tea

d) Bison hunting

e) High yielding varieties of wheat

f) Migration of birds

g) Paralysis in old age

h) Use of ultramicroscopes in biology

i) Symbolism in the songs of Solomon

j) Landing on Mars

k) Physical therapy for heart diseases

l) Use of fertilizers in Sugar cane growing

m) Langevity of elephants - a scientific study

n) Biomechanics of tortoises.

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

.....................................................................................

.....................................................................................

.....................................................................................

.....................................................................................

BRAOU

## 3.5 ముఖ్య విషయాలు

ఈ సముదాయంలో సామాన్య, నిర్దిష్ట విషయాలకు వర్గసంఖ్యలు నిర్మించే విధానాన్ని చర్చించాం. అదేవిధంగా సంయుక్త విషయాలకు (Compound subjects) వర్గ సంఖ్యలు సంశ్లేషణ చేయటాన్ని ప్రస్తావించాం. వర్గీకరణ పట్టిక నుండి తీసుకున్న వేరే వర్గసంఖ్యలతోగానీ, వాటి విభాగాలతో గానీ, లేదా ఏడు పట్టికలనుంచిగానీ, లేదా రెండు పట్టికల సమ్మేళనంద్వారా తీసుకొని, వర్గసంఖ్యలతో కలిపి విస్తృతం చేయవచ్చు. వర్గసంఖ్యల్ని సంశ్లేషణం చేయటానికి ఆ వర్గసంఖ్యల వద్ద వీలున్నచోట్ల Add సూచనలు (Add instructions) ఇవ్వటమైంది. పట్టికలనుండి సంఖ్యల్ని చేర్చటం (Adding) అనేది తరువాత భాగాల్లో చర్చిస్తాం.

## 3.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1 A a) Photo journalism

b) Psychology of adolescent youth

c) Vocational Education

d) Solid State Physics

e) Type writing

1 B a) 629.43

b) 614.518

c) 382.63

d) 343.052

e) 615.1

2. a) 025.493 321

b) 331.124 133 21

c) 338.173 172

d) 799.277 358

e) 633.112 3

f) 598.252 5

g) 618.976 842

h) 578.44

i) 223.906 4

j) 629.455 304

k) 616.120 62

l) 633.618 91

m) 599.610 437 4

n) 597.920 418 52

BRAOU

## 3.7 అభ్యాసాలు

1) డి.డి.సి. (19వ కూర్పు)లో ఏ ఏ రకాలు సంశ్లేషణలను మీరు గమనించారు? మీ జవాబుల్ని ఉదాహరణలతో సహా విపులంగా తెలపండి.

2) మూలసంఖ్య అంటే ఏమిటో తెలిపి, వర్గీకరణ సంఖ్యల్ని నిర్మించటంలో దీని ఉపయోగం గురించి రాయండి.

## 3.8 చదువదగిన పుస్తకాలు

Batty, C.D : *An introduction to the nineteenth edition of the Dewey Decimal classification.* London : Clive Bingley, 1981.

*Dewey Decimal classification and Relative Index.* 19th edition /edited by Benjamin A Custer Albany, N.Y : Forest press, 1979.

*Manual on the use of the Dewey Decimal classification.* 19th edition. Albany, N.Y. : Forest press, 1982.

Osborne, Jeanne : *Dewey Decimal classification - 19th edition : a study manual.* Littleton, Colo : Libraries unlimited, 1982.

## 3.9 పదకోశం

మూలసంఖ్య : క్రమంలో విడదీయని భాగంలోని అంకెల్ని తీసుకొని, వేరొక క్రమంగా తయారుచేసి, వర్గసంఖ్యల్ని తయారు చేయటం.

నిర్దిష్ట విషయం : ఆలోచనా విషయం (thought content) విస్తృతంగా, ప్రత్యేకంగా ఉండే జ్ఞానవిభజనం.

సంశ్లేషణ : వివిధ విషయాలకు లేదా భావాలకు ప్రాతినిధ్యం వహించే అంకెల్ని జతచేసి వర్గసంఖ్యల్ని నిర్మించటం.

BRAOU

# భాగం - 4 : పట్టిక 1 ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించటం

విషయక్రమం :


4.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

4.1 ప్రవేశిక

4.2 ప్రామాణిక ఉపవిభజనల గుర్తింపు

4.3 ప్రామాణిక ఉప విభజనలను జతపరచటం

4.3.1 ప్రధాన వర్గానికి ప్రామాణిక ఉపవిభజనలను జతపరచటం

4.3.2 విభాగాలకు ప్రామాణిక ఉపవిభజనలను జతపరచటం

4.4 సున్నాల సంఖ్యలో గల మార్పులు

4.4.1 రెండు సున్నాలను ఉపయోగించటం

4.4.2 మూడు సున్నాలను ఉపయోగించటం

4.5 ప్రామాణిక ఉప విభజన సంఖ్యను విస్తృత పరచటం

4.6 ప్రామాణిక ఉప విభజనల అర్థాలలో గల మార్పులు

4.7 రెండు, అంతకంటే ఎక్కువ ప్రామాణిక ఉపవిభజనల సహగోచరం

4.8 ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించకూడని సందర్భాలు

4.9 ముఖ్య విషయాలు

4.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

4.11 అభ్యాసాలు

4.12 చదువవదగిన పుస్తకాలు

4.13 పదకోశం


BRAOU

## 4.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

ఈ భాగంలో పట్టిక 1 ప్రామాణిక ఉపవిభజనలను (Standard Sub-divisions, ముకుళిత పదం ss) గురించి మీకు పరిచయం చేస్తున్నాం. డి.డి.సి. ద్వారా పుస్తకాలను వర్గీకరించేటప్పుడు ఈ పట్టికను తరచుగా వాడతారు.

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు

- డి.డి.సి.లోని ప్రామాణిక ఉప విభజనల భావనను వివరించగలుగుతారు.
- సంఖ్యానిర్మాణంలో పట్టిక 1 ని ఉపయోగించే విధానాన్ని ఉదాహరణలతో సహా ప్రదర్శించగలుగుతారు.
- వర్గ సంఖ్యలో సున్నా లేదా సున్నాలను ఉపయోగించే అవశ్యకతను, అందుకు తగ్గ ఏర్పాట్లను వివరించ గలుగుతారు.

## 4.1 ప్రవేశిక

డి.డి.సి. ప్రకారం ప్రామాణిక ఉపవిభజన పట్టిక అంటే ''ఏదైనా విభాగం లేదా విషయానికి వర్తించేటటువంటి, తరచుగా పునరావృతం అయ్యే కొన్ని అనుసరణ విధాన రూపాలను లేదా పద్ధతులను నిర్దేశించే సంకేతాల పట్టిక''. అనుసూచీలోని ఏ సంఖ్యకైనా అవసరాన్ని బట్టి ప్రామాణిక ఉప విభజన ( ప్రా॥ ఉ॥ వి॥) సంకేతాలను జతచేయవచ్చు.

చాలా విషయాలు లేదా విభాగాలు వివిధ రూపాలలో ప్రచురితమవుతాయి. అవి : సార సంగ్రహం లేదా నమూనా సంక్షిప్తి, పత్రికారూపం, పట్టికలు లేదా సూత్రాలు. కొన్ని విషయాలు విషయ 'సిద్ధాంతం', 'సాంకేతిక నైపుణ్యం' విషయ 'అధ్యయనం-బోధన' వంటి కొన్ని అనుసరణ విధానాలను కలిగి ఉండవచ్చు. ఈ సామాన్య రూపాలనూ, విధానాలనూ కలిపి 'ప్రామాణిక ఉప విభజనలు'గా వ్యవహరిస్తారు. ఈ సంఖ్యలను అవసరమైతే ఎక్కడైనా ఉపయోగించవచ్చు. వీటిని ఉపయోగించటానికి అనుసూచీలలో ప్రత్యేకమైన సూచనలు ఇవ్వనవసరం లేదు.

ఈ ప్రా॥ ఉ॥ వి॥ లను ఒకటవ సంపుటంలో పట్టిక 1 లో ఉల్లేఖించడమైంది. సాధారణంగా వీటిలో రెండు లేదా అంతకంటె ఎక్కువ అంకెలు ఉంటాయి. అందులో మొదటిది సున్నా అయి ఉంటుంది. సందర్భానుసారం వీటిని ఉపయోగించాలి.

పట్టిక 1 లో ఇచ్చిన కొన్ని ప్రా॥ ఉ॥ వి॥లను కింద పొందుపరచడమైంది. ఐతే ఇది పూర్తి జాబితా కాదు. వివరణాత్మక జాబితాకోసం పట్టిక 1ని చూడవలసి ఉంటుంది. మరొక గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, వీటిని యథేచ్ఛగా వాడటానికి వీలు లేదు. వీటిని వర్గీకరణ అనుసూచీలోని సంఖ్యలతో కలిపి అనుబంధంగా మాత్రమే ఉపయోగించాలి.

BRAOU

- -01 Philosophy and theory
  - -012 Classification
  - -015 Scientific Principles
  - -018 Methods
- -02 Miscellany
  - -021 Tabulated and related material
  - -022 Illustrations and models
  - -024 Works for Specific types of Users
  - -025 Directories of Persons and Organisations
  - -027 Patents and Identification Marks
  - -028 Technique, Procedures, Apparatus, Equipment, Materials
- -03 Dictionaries, encyclopaedias, concordances
- -04 Special topics of general applicability
- -05 Serial Publications
- -06 Organisations and Management
- -07 Study and Teaching

-072 Research

-08 History and description of the subject among group of persons

-09 Historical and geographical treatment

-092 Persons associated with the subject

-093-099 Treatment by specific, continents, countries, localities

ఒకటవ పట్టిక (ప్రా॥ ఉ॥ వి॥)లో ఈ సంఖ్యలకు ముందు –(డాష్) ఇవ్వడమైంది. వాటిని విడిగా ఉపయోగించలేం అని దీని అర్థం. సంఖ్యలలో ముందు ఉన్న సున్నా ముఖాన్ని సూచిస్తుంది. అది (సున్నా) నిర్మిత వర్గ సంఖ్యలో విషయ (అనుసూచీ) సంఖ్యనుండి విషయేతర (అనుసూచేతర) భాగం యొక్క సంఖ్యగా జరిగే పరివర్తనను సూచిస్తుంది.

## 4.2 ప్రామాణిక ఉపవిభజనల గుర్తింపు

మూడవ భాగంలో పుస్తకాన్ని విశ్లేషణ ద్వారా నిర్దిష్ట విషయాన్ని కనుగొనటం గురించి నేర్చుకున్నారు. విషయాన్ని ఖచ్చితంగా నిర్ధారించిన తర్వాత, ప్రా॥ ఉ॥ వి॥ ల కోసం స్థిర పరచిన పదాలను గుర్తించాలి. ఈ ప్రా॥ ఉ॥ వి॥లను గుర్తించడానికి కొంత అనుభవం అవసరం. ఈ ప్రక్రియలో సాపేక్ష సూచీ తోడ్పడుతుంది. కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం :

a) Philosophy of science

b) Dictionary of Economics

c) Encyclopaedia of Education

d) Journal of Physics

e) Research in Agriculture

BRAOU

పై ఉదాహరణలలో 'Science', 'Economics', 'Education', 'Physics', 'Agriculture' – ఇవి విషయాలు అని మీరు నిర్ధారించి చెప్పగలరు. అదేవిధంగా 'philosophy', 'dictionary', 'encyclopaedia', 'journal', 'research' అనే పదాలు లేదా అనుసరణ విధానాలు అని మనం చెప్పగలం. కాబట్టి అవి ప్రామాణిక ఉపవిభాజనలు.

ఏమైనప్పటికి, 'Philosophy'(100), 'Dictionary' (030), 'Encyclopaedia' (030), 'Journal' 'Serials' (050) లను అనుసూచీ (సంపుటం 2) లలో ప్రధాన వర్గాలుగా ఉల్లేఖించడమైంది. అవి పుస్తక విషయాలు లేదా దృక్పథాలు. కొన్ని సందర్భాల్లో వర్గీకరణ కారునికి అటువంటి సందేహం తలెత్తవచ్చు. ఏమైనప్పటికీ, కొద్దిపాటి అనుభవంతో మీరు ప్రామాణిక ఉపవిభజనను విషయం నుండి వేరుచేయగల్గుతారు.

విభాగం/విషయంగా ఫిలాసఫీ అనుసూచీలో (100 Philosophy) కింద వర్గీకరించబడింది. ఐనప్పటికీ, విభాగం/విషయం యొక్క ఫిలాసఫీని దాని సంబంధిత విభాగం/విషయం కింద వర్గీకరించాలి. అటువంటపుడు ఫిలాసఫీ అనుసరణ విధాన పద్ధతి అవుతుంది. కాబట్టి అది ప్రామాణిక ఉపవిభజన. అదే విధంగా సాధారణ నిఘంటువులు, సాధారణ విశ్వకోశాలు, సాధారణ పత్రికా ప్రచురణలను అనుసూచీలలో సాధారణ విషయాలుగా రూపొందిస్తాం. విషయ సంబంధమైన నిఘంటువు/విశ్వకోశం, పత్రికలు ప్రామాణిక ఉపవిభజనలు అవుతాయి.

అవగాహన ప్రశ్నలు-1

కింది శీర్షికల నుండి ప్రామాణిక ఉపవిభజనలను గుర్తించండి :

a) Manual of Zoology

b) Bibliography of Documentation

c) Dictionary of Social Sciences

d) Library Journal

e) Techniques of Welding

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 4.3 ప్రామాణిక ఉపవిభజన సంఖ్యను జతపరచటం

BRAOU

శీర్షికను వర్గీకరించేటపుడు ఇచ్చిన పుస్తకానికి సంబంధించిన నిర్దిష్ట విషయం ఏమిటన్నది తెలుసుకోవటం మొదటి దశ. విషయాన్నీ, దాని సంబంధిత వర్గాన్నీ నిర్ధారించుకున్న తరువాత ఇంకా కావలసిన ప్రత్యేక వివరణ ఏమిటి? ఏదైనా ప్రామాణిక ఉప విభజన వర్తిస్తుందా? అనే అంశాలను వర్గీకరణకారుడు పరిగణనలోకి తీసుకోవాలి.

ఒకసారి అనువర్తిత ప్రామాణిక ఉపవిభజనలను గుర్తించిన తర్వాత, వాటి సంఖ్యలను పట్టిక 1 నుండి తీసుకోవాలి. ప్రామాణిక ఉపవిభజన సంఖ్యలను తెలుసుకోవటంలో సాపేక్ష సూచీ కూడా సహాయపడుతుంది. ప్రామాణిక ఉపవిభజనల సంఖ్య (పట్టిక 1 నుండి) లను విషయసంఖ్య (అనుసూచీ) కు జతపరచినట్లైతే వర్గసంఖ్య ఏర్పడుతుంది.

ప్రామాణిక ఉపవిభజనలను ఏ విధంగా ఉపయోగించాలో కింది ఉదాహరణలు తెలియజేస్తాయి. ఐదు శీర్షికలను, సాధించినవాటి సంఖ్యలను కింద పొందుపరిచాము. పరిశీలించండి :

a) Encyclopaedia of Islam

b) Dictionary of Financial Economics

c) Research in Palmistry

d) Study and Teaching of International Relations

e) Journal of Botany

a) Encyclopaedia of Islam : శీర్షిక Islam గురించి చర్చిస్తుంది, దీని ప్రధాన వర్గం Religion (200). అనుసూచీలను పరిశీలించినట్లైతే Islam కు 297 సంఖ్యను ఇచ్చినట్లు కనుగొంటారు. ప్రత్యేకించి ఈ పుస్తకాన్ని Islam పై ఉన్న ఇతర పుస్తకాల నుండి వేరుపరచాలి, ఎందుకంటే ఇది భిన్న రూపంలో ఉంది, కాబట్టి ప్రత్యేక అనుసరణ విధానం అవసరం. ఈ శీర్షిక విషయంలో పుస్తకాన్ని విశ్వకోశం రూపంలో పరిచయం చేయడమైంది. కాబట్టి

ఇక్కడ మనం ప్రామాణిక ఉపవిభజన 03 Encyclopaedia ను జతపరచవలసిన అవసరాన్ని గుర్తిస్తాం. అపుడు 'Encyclopaedia of Islam' కు వర్గసంఖ్య 297.03 అవుతుంది.

b) Dictionary of Financial Economics ఇందులో పుస్తక విషయం Financial Economics. దీనికి అనుసూచీలలోగల సంఖ్య 332. కాని పుస్తకం నిఘంటువు రూపంలో నుండి ప్రామాణిక ఉపవిభజన 03 అనువర్తనను కోరుతుంది. ఇపుడు Dictionary of Financial Economics కు వర్గసంఖ్య 332.03 అవుతుంది.

c) Research in Palmistry : అనుసూచీలలో Palmistry కి ఇచ్చిన సంఖ్య 133.6. Research అనేది ప్రామాణిక ఉపవిభజన, దీనికి పట్టిక 1 లో గల సంఖ్య -072. ప్రామాణిక ఉపవిభజనను విషయ సంఖ్యకు జతపరచడంద్వారా మన సంపూర్ణ సంఖ్య 133.6072 ను పొందగలం.

d) Study and Teaching of International Relations : పుస్తక విషయం International Relations, దీని సంఖ్య 327. అధ్యయనం-బోధన పట్టిక 1 లో ప్రామాణిక ఉపవిభజనగా ఉల్లేఖింపబడ్డాయి. వీటికి పట్టికలో ఉండే సంఖ్య -07. కాబట్టి ఇచ్చిన శీర్షికకు వర్గసంఖ్య 327.07.

e) Journal of Botany : ఇందులో పుస్తక నిర్దిష్ట విషయం Botany. అనుసూచీలలో దీనికి ఇచ్చిన సంఖ్య 581. ప్రామాణిక ఉపవిభజనలలో Journal కు బదులుగా Serial ఇవ్వడమైంది, దీనిసంఖ్య -05. కావున Journal of Botany కి వర్గ సంఖ్య 581.05.

### అవగాహన ప్రశ్నలు - 2

కింది శీర్షికలను వర్గీకరించండి :

a) Encyclopaedia of Macro Economics

b) Dictionary of Biology

c) Research in Hydraulic Engineering

d) Journal of Physical Anthropology

e) Philosophy and theory of Biotechnology

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

### 4.3.1 ప్రధాన వర్గానికి ప్రామాణిక ఉపవిభజనలను జతచేయటం

ప్రామాణిక ఉపవిభజన కనీసం రెండు అంకెలనైనా కలిగి ఉంటుందనీ, అందులో మొదటి అంకె సున్నాఅయి ఉంటుందనీ ఇదివరకే మీరు తెలుసుకున్నారు. ఈ సున్నా అనేది ముఖసూచీ అవుతుంది. ప్రధాన వర్గానికి ప్రామాణిక ఉపవిభజన సంఖ్యను నేరుగా జతచేయరాదు. ఆ విధంగా జతపరచినట్లైన అది తప్పుడు వర్గసంఖ్యకు దారితీయవచ్చు. ఉదాహరణకు,

Encyclopaedia of History

900 History

-03 Encyclopaedia (ప్రామాణిక ఉపవిభజన, పట్టిక 1)

900+03 = 900.03 Encyclopaedia of History

ఈ వర్గసంఖ్య తప్పు. History కి మూలసంఖ్య కేవలం 9 మాత్రమే అని గుర్తుంచుకోవాలి. దీనిని కనీసం మూడు అంకెల సంఖ్యగా చేయడానికి 900 గా రాస్తాం. అందువల్ల, మీరు ప్రధాన వర్గం నుండి రెండు సున్నాలను తప్పించి -03 (ప్రామాణిక ఉపవిభజన) ని 9కి జతపరచాలి. కాబట్టి Encyclopaedia of History వర్గ సంఖ్య 903 అవుతుంది. అదేవిధంగా ఇతర ప్రధాన వర్గాలలో కూడా వస్తుంది.

a) Dictionary of Philosophy

100 + 03 = 1 + 03 = 103

b) Encyclopaedia of Science

500 + 03 = 5 + 03 = 503

c) Study and Teaching of Languages

400 + 07 = 4 + 07 = 407

d) Journal of Technology

600 + 05 = 6 + 05 = 605

e) Organisation and Management of Fine and Decorative Arts

700 + 06 = 7 + 06 = 706

f) Study and Teaching of Literature

800 + 07 = 8 + 07 = 807

BRAOU

### 4.3.2 విభజన సంఖ్యకు ప్రామాణిక ఉపవిభజనను జతచేయడం

డి.డి.సి.లోని రెండవ దశ, ఉపవిభజన సంకేతంలోని రెండవ అంకె ద్వారా వివరించబడుతుంది. మూడవ అంకె సున్నాతో పూరించబడుతుంది. ఉదాహరణకు, 620. ప్రామాణిక ఉపవిభజనను జతపరిచేటప్పుడు చివరి సున్నాను విడిచిపెట్టాలి.

ఉదాహరణకు :

Journal of Psychology

ఈ శీర్షికలో పుస్తక విషయం Psychology. దీనికి సంఖ్య 150. ఇది పుస్తకం కాదు. క్రమబద్ధంగా వ్యవధానంతో ప్రచురింపబడే పత్రిక, కాబట్టి దీనికి ప్రత్యేక అనుసరణ విధానం అవసరం. దీనికోసం ప్రామాణిక ఉపవిభజన -05 కావాలి.

పై శీర్షిక కోసం విద్యార్థులు 150.05 సంఖ్యను రూపొందించడాన్ని మనం అనుభవ పూర్వకంగా చూస్తాం. ఇది సరైన సంఖ్య కాదు, ఎందుకంటే Psychology కి మూలసంఖ్య 15 మాత్రమే. 150 కాదు. ఇక్కడ సంఖ్యను మూడు అంకెలుగా చేయడానికి సున్నాను జతపరచడమైంది. కాని వేరే విధమైన సంఖ్యా విస్తరణ జరిగేటపుడు, మూలసంఖ్య 15 తోనే జతపరచాలి. కాబట్టి వర్గసంఖ్య కింది విధంగా ఉంటుంది.

15 + 05 = 1505 = 150.5

ప్రామాణిక ఉప విభజనను జతచేసిన తరువాత మనం తుది సంఖ్యలో మూడు అంకెల తర్వాత పూర్ణాన్ని (డాట్‌ను) ఉంచడంద్వారా అంకెలను తిరిగి అమర్చాలి.

అదే విధంగా,

a) Encyclopaedia of Science

   550 + 03 = 55 + 03 = 550.3

b) Symbols and Abbreviations in Chemistry

   540 + 0148 = 54 + 0148 = 540.148

c) Formulas in Statistics

   310 + 0212 = 31 + 0212 = 310.212

d) Study and Teaching of Zoological Sceinces

   590 + 07 = 59 + 07 = 590.7

e) History of Astronomy in 19th Century

   520 + 09034 = 52 + 09034 = 520.9034

f) History of Music

   780 + 09 = 78 + 09 = 780.9

g) Research in Medicine

   610 + 072 = 61 + 072 = 610.72

h) Journal of Earth Sciences

   550 + 05 = 55 + 05 = 550.5

i) Statistical Organisations

   310 + 06 = 31 + 06 = 310.6

## అవగాహన ప్రశ్నలు - 3

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను నిర్మించండి :

a) Organisations in the field of Astronomy
b) Journal of Physics
c) History of Engineering
d) Illustrations in Zoological Sciences
e) Models in Chemistry
f) Medicine in 18th Century
g) Research in Library Science

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 4.4 సున్నాల సంఖ్యలో గల మార్పులు

సాధారణంగా ప్రామాణిక ఉపవిభజనలు రెండు లేదా అంతకంటె ఎక్కువ అంకెలను కలిగి ఉంటాయనీ, అందులో మొదటిది సున్నా అయి ఉంటుందనీ 4.1వ భాగంలో తెలుసుకున్నారు. అనుసూచీల నుండి పొందిన సంఖ్యకు ప్రామాణిక ఉపవిభజనను వర్తింపజేయడానికి సున్నాను, దాని తరువాత ఉండే అంకెనూ రెండింటిని కలిపి ఉపయోగించాలి. ఇది సాధారణ నియమం. దీనికి అనేక మినహాయింపులు ఉన్నాయి.

కొన్ని సందర్భాల్లో ఇచ్చిన విషయాన్ని విభజించడానికి అనుసూచీలలో సున్నాను ఇదివరకే ఉపయోగించి ఉండవచ్చు. అటువంటి సందర్భాల్లో ప్రామాణిక ఉపవిభజనను ఉపయోగించడానికి ఒక సున్నాకు బదులు రెండు లేదా అంతకంటే ఎక్కువ సున్నాలను ఉపయోగించుకోవచ్చు. ఈ విషయంలో తడబాటు పడవలసిన అవసరం లేదు. ఎందుకంటే ప్రామాణిక ఉపవిభజనలను వర్తింపజేయడానికి రెండు లేదా అంతకంటె ఎక్కువ సున్నాలను ఉపయోగించాలా, వద్దా అన్న విషయాన్ని తెలుసుకోవడానికి అనుసూచీలలోని ఆయా వర్గసంఖ్యలవద్ద స్థిరమైన సూచనలు ఉన్నాయి.

BRAOU

### 4.4.1 రెండు సున్నాలను ఉపయోగించటం

రెండు సున్నాలను ఉపయోగించడానికి చాలా వర్గసంఖ్యల వద్ద ప్రత్యేక సూచనలు ఉంటాయి. ఈ అంశాన్ని నమూనా ఉదాహరణ ద్వారా వివరించడమైంది. ఉదాహరణకు

Encyclopaedia of Animal Husbandry

Animal Husbandry కి వర్గ సంఖ్య 636. ఈ వర్గ సంఖ్య కింద, దిగువ పేర్కొన్న సూచనను మనం గమనిస్తాం

Use 636.001-636.009 for Standard Sub-divisions.

అంటే రెండు సున్నాలతో ప్రామాణిక ఉపవిభజనను ఉపయోగించడానికి మనకు సూచన ఉంది. కాబట్టి Encyclopaedia కు సంఖ్య –003. ఇపుడు వర్గసంఖ్య

636 + 003 = 636.003

అదేవిధంగా

a) Research on pisces

597 + 0072 = 597.007 2

b) Dictionary of Physics

ఇక్కడ మూల విషయం Physics 530. Dictionary ప్రామాణిక ఉపవిభజన.

అనుసూచీలోని 530 కింద చూచినట్లైన ఈ కింది వివరణ ఉంటుంది.

| | |
|---|---|
| 530.01 | Philosophy and theory |
| 530.02 | Miscellany |
| 530.03 - .09 | Standard Sub-divisions |

ఇది ప్రామాణిక ఉపవిభజనను జతచేయటానికి మార్గాన్ని సూచిస్తుంది. అంటే 530లోని సున్నాను తొలగించకుండా 530కి ప్రామాణిక ఉపవిభజనను జతపరచవచ్చునని ఈ సూచనకు అర్థం. వేరేవిధంగా చెప్పాలంటే, Physics కు మూలసంఖ్య 53; కానీ విషయ విభజనకు సున్నాను ఉపయోగించడమైంది. కాబట్టి Dictionary of physics కి వర్గసంఖ్య 530 +03 = 530.03

c) Dictionary of Political Science

320 + 03 = 320.03

d) Journal of Physics

530 + 05 = 530.05

e) History of Political Science

320 + 09 = 320.09

### 4.4.2 మూడు సున్నాలను ఉపయోగించటం

కొన్ని సందర్భాల్లో ప్రామాణిక ఉపవిభజనలను జతపరచడానికి మూడుసున్నాలను ఉపయోగించవలసిన అవసరం రావచ్చు. ఇక్కడ సాధారణంగా రెండు సున్నాలతో ఇంకా విషయ విభజన చేస్తారు. కావున, ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించే ముందు ఏమైనా నిర్దిష్ట సూచనలు లేదా మార్గదర్శకాలు ఉన్నాయో లేదో అనుసూచీలను పరిశీలించాలి. ఉదాహరణకు,

BRAOU

| | |
|---|---|
| 351 | Central Government |
| 351.0001 | Philosophy and theory of Central Governments |
| 351.0002-.0003 | Standard Sub-divisions |
| 351.0005 | Serial Publications |
| 351.0006 | Reports |
| 351.0007 - .0009 | Standard Subdivisions |

పై మార్గదర్శకం ప్రకారం ఈ వర్గంలోని ప్రామాణిక ఉపవిభజనను తప్పనిసరి మూడు సున్నాలతో జతపరచాలని తెలుస్తుంది.

అదేవిధంగా,

| | |
|---|---|
| a) Study and Teaching the subject of Central Government | 351.0007 |
| b) Journal of Local Government | 351.000.5 |
| c) An encyclopaedia on the history of Eastern Europe | 947.0003 |
| d) Encyclopaedia of Pediatrics | 618.920 003 |

## అవగాహన ప్రశ్నలు - 4

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను నిర్మించండి :

a) Synopsis of Organic Chemistry

b) Specifications in production Economics

c) Dictionary of Criminal Law

d) Philosophy and theory of Land Economics

e) The Mac. Donald Encyclopaedia of Dogs

f) Study and Teaching of the History of Eastern Europe

g) Research in the history of Eastern Europe

h) Study and Teaching of Law

i) Dictionary of Human diseases

j) Biography of Political Thinkers

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

BRAOU

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 4.5 ప్రామాణిక ఉపవిభజన సంఖ్యను విస్తృత పరచటం

'సమీకరణ' సూచన ద్వారా ప్రామాణిక ఉపవిభజనలలో కొన్నింటిని ఇంకనూ విస్తృత పరచవచ్చు. అనుసూచీల నుండి తీసుకున్న సంఖ్య ద్వారాగానీ, లేదా 2-7 పట్టికలలోని ఏ ఒక్క పట్టిక నుండి అయినా తీసుకున్న సంఖ్య ద్వారాగానీ కొన్ని ప్రామాణిక ఉపవిభజన సంఖ్యలను విస్తృత పరచవచ్చు. అటువంటి సందర్భాల్లో ఏ విధంగా విస్తృత పరచాలో పట్టిక 1 లోని ప్రత్యేక స్థలాలలో ఖచ్చితమైన సూచనలు ఉన్నాయి.

i) అనుసూచీలోని భాగం నుండి ప్రామాణిక ఉపవిభజనను విస్తృతపరచడం :

అనుసూచీలనుండి తీసుకున్న సంఖ్య యొక్క భాగం నుండి ప్రామాణిక ఉపవిభజనను విస్తరించే ఒక అంశాన్ని తీసుకొని పరిశీలిద్దాం:

-015 Scientific Principles

510-590 లోని 5ను అనుసరించి వచ్చే సంఖ్యను -015 మూలానికి జతపరచడానికి ఈ వర్గసంఖ్య కింద సూచన ఉంది. కింది అంశాన్ని గురించి చర్చిద్దాం.

a) Optical principles of coordinate and Post-Coordinate Indexing

| | |
|---|---|
| 025.484 | Coordinating and Post Coordinate Indexing |
| -015 | Scientific principles (ఒకటవ పట్టిక నుండి) |
| -01535 | Optical principles (015+35) |
| | (35ను 535 optics నుండి తీసుకోవడమైంది) |

025.484 + 01535 = 025.484 015 35

b) Mathematical principles in logic

| | |
|---|---|
| 100 | Logic |
| -015 | Scientific principles |
| -015 1 | Mathematical principles (015 + 1) |
| | (Mathematics కు సంఖ్య 510) |

ii) 2–7 పట్టికల నుండి తీసుకున్న సంఖ్యతో ప్రామాణిక ఉపవిభజనను విస్తృత పరచడం

ఇతర పట్టికలు (2–7) ల నుండి తీసుకున్న సంఖ్యలను 'సమీకరణ' సూచనతో ప్రామాణిక ఉపవిభజనలలోని సంఖ్యలను కూడా విస్తృతపరచవచ్చు. కింది వర్గసంఖ్యలను పరిశీలించండి :

| | |
|---|---|
| -023 | the subject as a profession, occupation hobby |
| | రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 1–9ను జతపరచాలి. |
| -025 | Directories of Persons and Organisations |
| | రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 1–9ను జతపరచాలి. |
| -032-039 | By Language (నిఘంటువు, విశ్వకోశాలు) |
| | ఆరవ పట్టిక నుండి 'భాషా' సంకేతం 2–9 ను జతపరచాలి. |
| 089 | Treatment among specific r.e.n. groups |
| | ఐదవ పట్టిక నుండి 'r.e.n. groups' సంకేతం 01–99 ను జతపరచాలి. |
| 088 | Treatment among groups of specific kinds of persons. |
| | ఏడవ పట్టిక నుండి 'వ్యక్తులు' సంకేతం 04–99 ను జతపరచాలి. |

(ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించడాన్ని గురించి చర్చించిన ఉదాహరణలు 2–7 పట్టికలు, ముందరి 5,6,7 భాగాలు తెలుసుకుంటారు.

## 4.6 ప్రామాణిక ఉపవిభజనల అర్థాలలోగల మార్పులు

ఇదివరకే తెల్పినట్లు అనుసూచీలలోని ప్రామాణిక ఉపవిభజనలు ప్రత్యేక తరహా మార్గదర్శక పునరావర్తనకు ప్రాతినిధ్యం వహిస్తాయి. కాని అనుసూచీలలోని కొన్నిచోట్ల మినహాయింపులను గమనిస్తారు. వర్గానికి వర్తింప చేసేటపుడు ప్రామాణిక ఉపవిభజనల అర్థం మారుతుంది.

BRAOU

అనుసూచీలలోని ఉపవిభజనలను పరిశీలించండి :

| | |
|---|---|
| 150 | Psychology |
| 150.1 | Philosophy and Theory |
| 150.193 | Functionalism |
| 150.194 | Reductionalism |
| 150.195 | Psycho analytic Systems |
| | |
| 370 | Education |
| 370.1 | Philosophy, Theories, Generalities |
| 370.112 | Humanistic Education (Liberal Education) |
| 370.113 | Vocational Education |
| 370.116 | Education for Creation |
| 370.7 | Study & Teaching |
| 370.72 | Teacher's Conferences, Institutes Workshops |
| 370.78 | Educational Research |
| | |
| 508 | Travel & Surveys |
| 708 | Galleries, Museums and Art Collections |
| 801 | Philosophy & Theory (Literature) |
| 801.3 | Value, influence and effect |
| 907 | Study & Teaching of General History |
| 907.9 | Historiography |

BRAOU

ప్రామాణిక ఉపవిభజనలతో ఇదివరకే సంశ్లేషించిన అనేక వర్గసంఖ్యలను చూశారు. సన్నద్ధం చేసిన సంఖ్యలనేవి ప్రామాణికమైన సంఖ్యలు.

ప్రామాణిక ఉపవిభజన –04 General special కు సంబంధించినది వేరొక మార్పు. ప్రతి వర్గం కింద ఇది వివిధ అర్థాలను కలిగి ఉంది. నిజానికిది ప్రామాణిక ఉపవిభజనకాదు, వర్గీకరణకారులు దీనిని ఉపయోగించరు. వర్గంలోని అవసరాలను బట్టి వర్గీకరణ కర్తలు వాటిని ఉపయోగించుకుంటారు. అనుసూచీలలోని కింది ఉపవిభజనలను చూడండి :

| | |
|---|---|
| 010 | Bibliography |
| 101.4 | Special topics of General Applicability |
| 010.42 | Analytical (Descriptive) Bibliography |
| 010.44 | Systematic Bibliography |
| | |
| 170 | Ethics |
| 170.4 | Special topics of General Applicability |

170.42 Critical Ethics (Metaethics)
170.44 Normative Ethics

200 Religion (201-209 s.s. of Christianity)
204 Special topics of General Applicability
204.5 Christian mythology

400 Languages
404 Special topics of General Applicability (Languages)
404.2 Bilingualism

600 Technology (Applied Sciences)
604 General Technologies
604.2 Technical Drawing
604.6 Waste Technology

700 The arts
704 Special topics of General Applicability in fine and decorative arts
704.03 Treatment among r. e. n groups
704.04 - .87 Treatment among other groups of special kinds of persons

BRAOU

**అవగాహన ప్రశ్నలు - 5**

a) 801 తత్వశాస్త్రం, సాహిత్య సిద్ధాంతాలకు వర్తింపజేసే ప్రామాణిక ఉపవిభజనల అర్థాలలోని మార్పులను గుర్తించండి.

b) 904 కిందగల ప్రామాణిక ఉపవిభజనలు -04 Special topics of general applicability యొక్క వివిధ అర్థాలను గుర్తించండి.

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 4.7 రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రామాణిక ఉపవిభజనల సహగోచరం

కొన్ని పుస్తక శీర్షికలు రెండు లేదా ఎక్కువ ప్రామాణిక ఉపవిభజనలను కలిగి ఉంటాయి. అటువంటి పరిస్థితుల్లో రెండింటినీ ఉపయోగించాలా లేదా రెండింటిలో దేన్ని ఉపయోగించాలి అనే సందేహం తలెత్తుతుంది. ప్రత్యేకమైన సూచనలు లేనట్లైతే ఒక ప్రామాణిక ఉపవిభజనను వేరొక ప్రామాణిక ఉపవిభజనకు చేర్చరాదని డి.డి.సి. సంపాదకులు ఉపోద్ఘాతం ( ఒకటవ సంపుటి)లో పేర్కొన్నారు.

ఉదాహరణకు :

Encyclopaedia of Organisations in Applied Psychology

ఇందులో[6] "Encyclopaedia (-03)", "Organisation (-06)" రెండూ ప్రామాణిక ఉపవిభజనలే. అటువంటి సందర్భాల్లో ఒకటవ పట్టిక ప్రామాణిక ఉపవిభజనల ప్రారంభంలో ఇచ్చిన పూర్వానుగమ పట్టికను అనుసరించాలి. అందువల్ల, వాటిలో ప్రాధాన్యత ఆధారంగా ఒక దానిని జతపరచి మిగిలిన దానిని (యస్.యస్.ను) వదిలివేయాలి. ప్రాధాన్యత పట్టిక ప్రకారం, ''03'' కంటె ''06''కు ప్రాధాన్యత ఇవ్వాలి. అందువల్ల పై శీర్షికకు సరియైన వర్గసంఖ్య 158.06 అవుతుంది కాని 158.03 మాత్రం కాదు.

పూర్వానుగమ పట్టికను చూచినట్లైతే ప్రామాణిక ఉపవిభజనల ప్రాధాన్యత కింద పేర్కొన్న సాధారణ క్రమంలో ఉన్నట్లు తెలుసుకుంటారు :

Methods

View-Points

Internal forms

External forms

BRAOU

మరికొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం :

a) A Journal of Economic Philosophy

| | |
|---|---|
| ఇందులోని మూలవిషయం అర్థశాస్త్రం | 330 |
| Philosophy and theory | -01 |
| Journal (Serial) | -05 |

పూర్వానుగమ పట్టికలో -05 కి ముందు -01 వస్తుంది, కాబట్టి మనం -01 ఉపయోగించుకొని -05ను విడిచిపెడతాం. అపుడు పై శీర్షికకు వర్గసంఖ్య

330 + 01 = 330.01

అదేవిధంగా,

b) Encyclopaedia of Engineering Associations

ఈ శీర్షిక ప్రధాన విషయం Engineering, దీని వర్గసంఖ్య 620. ఇందులో ఉన్న రెండు ప్రామాణిక ఉపవిభజనలు :

| | |
|---|---|
| Encyclopaedia | -03 |
| Associations | -06 |

పూర్వానుగమ పట్టిక ప్రకారం -03 Encyclopaedia కంటె -06 Associations కు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఇక్కడ ప్రామాణిక ఉపవిభజనను జతపరచడానికి గల మార్గదర్శకం

620.005 - .008. కావున వర్గసంఖ్య

620 + 006 = 620.006

అవగాహన ప్రశ్నలు - **6**

a) A Journal on Study and Teaching of Economics

b) A Journal on Study and Teaching of Chemistry

c) Encyclopaedia of Medical Associations

d) A Directory of Political Science Schools

e) A Directory of Library Schools

f) A Journal of Research in Psychology

g) A Journal of Reviews in Chemistry

h) Statistics of Library Organisations

i) Illustration Dictionary of Physics

j) Statistical Models in Chemistry

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

BRAOU

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 4.8 ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించకూడని సందర్భాలు

అనుసూచీలలోని ఏ సంఖ్యకైనా అవసరాన్నిబట్టి ప్రామాణిక ఉపవిభజనలను జతచేయవచ్చునని భాగం ప్రారంభంలో తెలుసుకున్నాం. కాని ప్రామాణిక ఉపవిభజనలు విషయంలో భాగంగా ఉండడానికి అనేక దృష్టాంతాలు ఉన్నాయి. అటువంటి సందర్భాల్లో ఇంకనూ ప్రామాణిక ఉపవిభజనలను జతపరచవలసిన అవసరం లేదు.

ఉదాహరణకు,

Dictionary of Standard French443

ఇక్కడ Dictionary ప్రామాణిక ఉపవిభజన కాదు, విషయ విభజన మాత్రమే.

అదేవిధంగా,

030 కింద వర్గీకరించిన సాధారణ నిఘంటువులు, సాధారణ విశ్వకోశాలు; 050 కింద ఉండే సాధారణ పత్రికా ప్రచురణలు; 060 కిందగల సాధారణ సంస్థ– ఈ విభజనలకు ప్రామాణిక ఉపవిభజనలను జతపరచవలసిన అవసరం లేదు.

ప్రధాన వర్గం 900 History and General Geography దాని విభజనలు, ఖండాలు, ఉపఖండాలు వివిధ భౌగోళిక ప్రదేశాలను ఉల్లేఖించినది. దేశ చరిత్ర లేదా భౌగోళిక ప్రదేశంపైగల పుస్తకాన్ని వర్గీకరించేటపుడు –09 చారిత్రక, భౌగోళిక అనుసరణ విధానాన్ని జతపరచవలసిన అవసరం లేదు. ప్రామాణిక ఉప విభజనలను జతపరచవలసిన అవసరం లేని కొన్ని శీర్షికలను పరిశీలిద్దాం.

a) History of India

900 History

950 History of Asia

954 India

వర్గసంఖ్య 954 అవుతుంది, కాని 954.09 లేదా 954.009 కాదు.

b) Dictionary of English Language

400 Languages

420 English

423 Dictionary of English

c) Research Methods

Class Number is 001.42 (001.42018 కాదు)

d) Critical Philosophy 142

e) Encyclopaedia Britannica 032

f) India Today (a general periodical) 052

BRAOU

## అవగాహన ప్రశ్నలు - 7

కింది విషయాలకు వర్గసంఖ్యలను ఇవ్వండి :

a) Dictionary of German Language

b) General Statistics of Europe

c) History of UK

d) Illustrated weekly of India

e) Linguistic Philosophies

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 4.9 ముఖ్య విషయాలు

ఈ భాగంలో ప్రామాణిక ఉపవిభజనల భావన, వాటి గుర్తింపు, వాటిని ఉపయోగించటం గురించి మీరు పరిచయం చేసుకున్నారు. ప్రామాణిక ఉపవిభజనలు సామాన్యంగా పునరావృత ఉపవిభజనలు కానివి, వాటిని ఒకటవ పట్టికనందు ఇవ్వడమైంది. ఉపయోగించకూడదని సూచన ఇస్తే తప్ప ఈ ప్రామాణిక ఉపవిభజన సంకేతాలను ఏ వర్గసంఖ్యకైనా వర్తింపజేయవచ్చు. ఐనప్పటికి, ప్రామాణిక ఉపవిభజనలు జతచేయటంలో సున్నాలను చేర్చేటపుడు మనం జాగ్రత్త వహించాలి. అనుసూచీలలోని వర్గసంఖ్యలవద్ద ఇచ్చిన సూచనలను వర్గీకరణకారులు పరిశీలించవలసిన అవసరం ఉంది. ప్రామాణిక ఉపవిభజనలు వాటి అర్థాలలో తెచ్చిన మార్పుల గురించి, అవలోకనాంశమే విషయమైనపుడు ప్రామాణిక ఉపవిభజనలను జతచేయవలసిన అవసరం లేని వర్గసంఖ్యల గురించి కూడా వివరించాం.

## 4.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. a) Manual
   b) Bibliography
   c) Dictionary
   d) Journal
   e) Technique
2. a) 339.03
   b) 574.03
   c) 627.072
   d) 573.05
   e) 620.801
3. a) 520.6
   b) 530.5
   c) 620.9
   d) 590.22
   e) 540.22
   f) 610.903 3
   g) 020.72
4. a) 547.002 02
   b) 338.005
   c) 345.003
   d) 333.001

BRAOU

e) 636.700 3

f) 947.000 7

g) 927.000 72

h) 340.07

i) 616.003

j) 320.092

5. a) 801.9 Nature and Character (Literature)

801.92 Psychology

801.93 Aesthetics

801.95 Criticism

b) 904 Collected accounts of specific events (History)

904.5 Events of Material Origin

904.07 Events induced by human activity

6. a) 330.07

b) 540.7

c) 610.6

d) 320.071

e) 020.71

f) 150.72

g) 540.76

h) 020.6

i) 530.03

j) 540.22

7. a) 433

b) 314

c) 941

d) 052

e) 149.94

BRAOU

## 4.11 అభ్యాసాలు

1. ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించేటపుడు సున్నాల సంఖ్యలో ఎందుకు మార్పులు వస్తాయో సోదాహరణంగా వివరించండి.
2. ప్రామాణిక ఉపవిభజన సంఖ్యను ఏ విధంగా విస్తృతపరచవచ్చు? సరియైన ఉదాహరణలతో సమాధానం ఇవ్వండి.

## 4.12 చదువదగిన పుస్తకాలు


*Dewey Decimal Classification* 3v. 19th ed./edited by Benjamin A.Custer. Albany (N.Y) : Forest Press, 1979. Vol.-1 Introduction.

Dhyani, Pushpa, *Dhyani's Guide Dewey Decimal Classification*. New Delhi : Metropolitan, 1985.

*Library classification practice*/edited by G.S. Rao, New Delhi : IG NOU, 1989 (BLS-3P; Unit-6)


## 4.13 పదకోశం

Non-Subject Aspects (విషయేతర అంశాలు) : పుస్తక ప్రధాన విషయానికి సంబంధించని అంశాలు.

Standard Sub-division (ప్రామాణిక ఉపవిభజన) : పుస్తకాల బాహ్య, అంతర రూపాలు తరచుగా కనిపించే అంశాలు. ఇవి సాధారణంగా విషయేతర అంశాలు.

Table of Precedence (పూర్వానుగమ పట్టిక) : ఒక శీర్షిక రెండుగానీ అంతకంటె ఎక్కువగానీ ప్రామాణిక ఉపవిభజనలను కలిగి ఉన్నట్లయితే ఏ ప్రామాణిక ఉపవిభజనకు ప్రాధాన్యం ఇవ్వాలో తెలిపే ప్రత్యేక పట్టిక.

BRAOU

## భాగం-5 : పట్టిక-2 : భౌగోళిక విభాగాలను ఉపయోగించటం

విషయక్రమం :

5.0 ఉద్దేశాలు, లక్ష్యాలు
5.1 ప్రవేశిక
5.2 భౌగోళిక పట్టిక విభజన
5.2.1 సామాన్య స్థలాలు, ప్రాంతాలు, ప్రదేశాలు
5.2.2 ప్రదేశ సంబంధరహిత వ్యక్తులు
5.2.3 పురాతన ప్రపంచం
5.2.4 ఆధునిక ప్రపంచం
5.3 భౌగోళిక సంకేతాన్ని ఉపయోగించే విధానం
5.3.1 భౌగోళిక సంఖ్య వర్గ సంఖ్యలో ఇదివరకే భాగం ఐనపుడు...
5.3.2 భౌగోళిక సంఖ్యను ప్రామాణిక ఉపవిభజన ద్వారా ఉపయోగించటం
5.3.3 భౌగోళిక సంఖ్యను సమీకరణ సాధనకు అనుగుణంగా ఉపయోగించటం
5.4 రెండు భౌగోళిక సంఖ్యలను జతచేయటం
5.5 రెండు విషయ ముఖాల మధ్య భౌగోళిక సంఖ్యను చొప్పించడం
5.6 రెండవ పట్టిక నుండి తీసుకున్న భౌగోళిక సంఖ్యను అదే పట్టికలోని ఇంకొక సంఖ్యచే విస్తృత పరచటం
5.7 ప్రామాణిక ఉపవిభజనలలో --09 తప్ప మిగిలిన ఉపవిభజనలకు భౌగోళిక సంకేతాన్ని చేర్చటం
5.8 భౌగోళిక సంఖ్య తరువాత ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించటం
5.9 ముఖ్య విషయాలు
5.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు
5.11 అభ్యాసాలు
5.12 చదవదగిన పుస్తకాలు
5.13 పదకోశం

BRAOU

## 5.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

రెండవ పట్టిక భౌగోళిక విభాగాలను ఉపయోగించడాన్ని గురించి అర్థం చేసుకోవడానికి ఈ భాగం మీకు సహకరిస్తుంది. వర్గసంఖ్య రూపకల్పనలో ఈ పట్టికను తరచుగా ఉపయోగిస్తారు.

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత మీరు

– రెండవ పట్టిక : భౌగోళిక విభాగాల ప్రాథమిక నిర్మాణం, విస్తృతి వివరించగలుగుతారు.

– అనుసూచీలలోని విషయ సంఖ్యకు రెండవ పట్టికనుండి తీసుకున్న భౌగోళిక సంఖ్యను చేర్చటం ద్వారా వర్గసంఖ్యను నిర్మించగలుగుతారు.

– భౌగోళిక లక్షణాలు ఆధారంగా ఇదివరకే వర్గీకరించిన విషయాలకు అనుసూచీలో సంఖ్యలను కనుగొనగలుగుతారు.

## 5.1 ప్రవేశిక

భౌగోళిక విభాగాల పట్టికను డి.డి.సి. ఈ విధంగా నిర్వచించింది : "భౌగోళిక ప్రదేశాలను కలిగి ఉండే సంకేతాల పట్టిక. సమీకరణ సూచన ద్వారా అనుసూచీలు, పట్టికలలో ఉండే ఇతర సంకేతానికి భౌగోళిక పట్టికను వర్తింపజేయడం". భౌగోళిక సంఖ్యలను తెల్పే భౌగోళిక పట్టిక (పట్టిక-2) విశేషాలు డి.డి.సి. ఒకటవ సంపుటంలో చాలా వివరంగా ఉన్నాయి.

డి.డి.సి.లో ఏడు పట్టికలు ఉన్నాయనీ, అందులో రెండవ పట్టిక భౌగోళిక సంకేతాలను కలిగి ఉందనీ ఇదివరకే ఒకటవ భాగంలో తెలుసుకున్నారు. ప్రామాణిక ఉపవిభజనల వలెనే ఈ భౌగోళిక సంఖ్యలను కూడా స్వతంత్రంగా ఉపయోగించలేం. ఈ సంఖ్యలను ఏ విధంగా ఉపయోగించాలో సాధారణంగా అనుసూచీలలో మీకు సూచనలు లభిస్తాయి.

## 5.2 భౌగోళిక పట్టిక విభజన

రెండవ పట్టిక : భౌగోళిక విభాగాల ప్రారంభంలో డ్యూయీ ఉపయోగించిన స్థలాల ప్రధాన విభజనల సంక్షిప్తిని మీరు చూస్తారు. ఆ సంక్షిప్తిని కింద ఇవ్వడమైంది.

-1 Areas, regions, places in general

-2 Persons regardless of area, region, place

-3 Ancient world

-4 Europe, Western Europe

-5 Asia, Orient, Far East

-6 Africa

-7 North America

-8 South America

-9 Other parts of World and Extraterrestrial worlds, Pacific Ocean Islands (Oceania)

BRAOU

### 5.2.1 సాధారణ ప్రదేశాలు, ప్రాంతాలు, స్థలాలు :

కింద పేర్కొన్న విధంగా సాధారణ ప్రదేశాలనూ, ప్రాంతాలనూ, స్థలాలను డ్యూయీ విపులీకరించారు.

-11 Zones - like Frigid zone, Torrid zone (-11 to -13)

-14 Land forms - like continental shelves, islands

-15 Regions by type of vegetation - like Forests, Grass lands, Deserts

-16 Regions covered by Air and Water- like Atmosphere, ocean and seas

-17 Socio-economic regions : Under this category many regions are given like

- -171 by political orientation - nonaligned, communist bloc
- -172 by economic - developed countries, developing countries
- -173 by population concentration of urban regions, rural areas
- - 174 region by r.e.n. groups (social)

-175 by language - English speaking countries, French speaking countries

-176 by religion - Islamic States, Christian predominates

-18 Other kinds of terrestrial regions - like Eastern hemisphere, Western hemisphere

-19 Space

### 5.2.2 ప్రదేశ, ప్రాంత, స్థలసంబంధరహిత వ్యక్తులు

ఈ శీర్షిక కింద గల విభజనలకు తిరిగి కిందివిధంగా ఉపవిభజనలు కన్పిస్తాయి.

-2 Persons regardless of area, region, place

-22 Collected

-24 Individual

-26 Case histories

ఈ విభజనలను విషయంతో సంబంధం ఉన్న రచనలు, జీవిత చరిత్రలనూ, స్వీయచరిత్రలనూ, దినచర్యలనూ, జ్ఞాపికలనూ, వ్యక్తుల ఉత్తర ప్రత్యుత్తరాల వివరణాత్మక, విమర్శనాత్మక నిర్ణయాలను గురించి చర్చించే రచనలనూ వర్గీకరించడానికి వాడతారు.

ఉదాహరణకు,

Elementary Educators 372.92

372.9 Historical and Geographical Treatment of Elementary Education.

.91 - .99 Geographical Treatment

మూలసంఖ్య 372.9 కు రెండవ పట్టికలోని 1-9 నుండి భౌగోళిక సంకేతాన్ని చేర్చాలి.

BRAOU

–2 Persons regardless of areas, regions, places (రెండవ పట్టిక)

372.9 + 2 = 372.9 Elementary Educators

అదేవిధంగా,

Biography of famous librarians 027.022

027 General Libraries

027.01 - .09 Geographical Treatment

మూలసంఖ్య 027.0 కు రెండవ పట్టికలోని –1–9 నుండి భౌగోళిక సంకేతాన్ని చేర్చాలి.

22 Collected (Persons regardless of area, region, place)

### 5.2.3 పురాతన ప్రపంచం

పురాతన ప్రపంచానికి గాను అరబిక్ అంకె 3ను ఉపయోగించారు. ఈ శీర్షిక కింద వచ్చే విభజనలను కింద పేర్కొనడమైంది.

-31 China

-32 Egypt

-33 Palestine

-34 India

-35 Mesopotamia and Iranian Plateau

-36 Europe North and West of Italian Peninsula

-37 Italian Peninsula and adjacent territories

-38 Greece

-39 Other parts of ancient world

–4–9 కింద పొందుపరచని పురాతన ప్రపంచానికి సంబంధించిన ప్రత్యేక భాగాన్ని గురించి చర్చించే పుస్తకాలను వర్గీకరించడానికి '' ఇక్కడ వర్గీకరించండి'' ("Class here" note) అనే గమనికలో మనకు సూచనలుంటాయి. పురాతన ప్రపంచం యొక్క ప్రత్యేక భాగాలను –4–9 లో వర్గీకరించడం ఐచ్ఛికమైనది, కానీ మనం పురాతన ప్రపంచాన్ని –3 కింద వర్గీకరించడానికి ప్రాధాన్యతనిస్తాం.

ఉదాహరణకు,

| | |
|---|---|
| Ancient History of India | 934 |
| History of Roman Empire | 937 |

## 9.2.4 ఆధునిక ప్రపంచం, భూ బాహ్య ప్రపంచం

ఆధునిక ప్రపంచంలోని వివిధ ఖండాలనూ, భూ బాహ్య ప్రపంచాలనూ పేర్కొనడానికి –4–9 అరబిక్ సంఖ్యలను వినియోగించారు. విభజన క్రమాన్ని కింద పేర్కొనడమైంది :

BRAOU

-4 Europe, Western Europe

-5 Asia, Orient, Far East

-6 Africa

-7 North America

-8 South America

-9 Other parts of the world and Extraterrestrial words. Pacific Ocean Islands (Oceania)

ప్రతి అంకె తిరిగి దేశాలుగానూ, ప్రాంతాలు గానూ విభజించబడింది. ఈ విభజనా ప్రక్రియను మనం, "5 Asia, Orient, Far East" ఉదాహరణతో గమనిద్దాం :

–5 Asia, Orient, Far East

- -51 China and adjacent areas
- -52 Japan and adjacent Islands
- -53 Arabian peninsula and adjacent area
- -54 South Asia, India
- -55 Iran (Persia)
- -56 Middle East (Near East)
- -57 Siberia (Asiatic Russia)
- -58 Central Asia
- -59 South East Asia

పైన పేర్కొన్న ప్రతిదేశాన్నీ, ప్రాంతాన్నీ తిరిగి రాష్ట్రాలుగానూ, అధికారిక ప్రాంతాలుగానూ విభజించారు. ఉదాహరణకు,

-54 South Asia, India

- -541 North Eastern India
- -542 Uttar Pradesh
- -543 Madhya Pradesh
- -544 Rajasthan
- -545 Punjab region of India
- -546 Jammu and Kashmir
- -547 Western India
- -548 Southern India
- -549 Other jurisdictions

పైన పేర్కొన్న రాష్ట్రాలు, అధికారిక ప్రాంతాలను తిరిగి చిన్న చిన్న విభాగాలుగా విభజించారు. ఉదాహరణకు,

-548 Southern India

- -5481 Laccadive, Minicoy and Amindivi Islands (Lakshadweep)
- -5482 Tamilnadu (formerly Madras)
- -5483 Kerala
- -5484 Andhra Pradesh
- -5486 Pondichery
- -5487 Karnataka (formerly Mysore)
- -5488 Andaman and Nicobar Islands

BRAOU

## 5.3 భౌగోళిక సంకేతాన్ని ఉపయోగించే విధానం

రెండవ పట్టికలోని భౌగోళిక సంకేతం – (డాష్)తో ప్రారంభమైనట్లు మీరు గమనించారు. దీని అర్థం అనుసూచీలనుండి తీసుకొన్న వర్గసంఖ్యలకు కలపవలసి ఉంటుంది. పట్టికల నుండి తీసుకున్న సంఖ్యలను వర్గసంఖ్యకు జతచేసేటపుడు – (డాష్)ను వదిలివేయాలి.

భౌగోళిక సంకేతాన్ని ఉపయోగించడంలో మూడు పద్ధతులు ఉన్నాయి అవి :

i) భౌగోళిక సంఖ్య వర్గసంఖ్యలో ఇదివరకే భాగం అయి ఉండడం

ii) సమీకరణ సూచన ప్రకారం భౌగోళిక సంఖ్యను జతపరచడం

iii) ప్రామాణిక ఉపవిభజన –09 ద్వారా భౌగోళిక సంఖ్యను జతపరచడం.

### 5.3.1 భౌగోళిక సంఖ్య వర్గసంఖ్యలో ఇదివరకే భాగం ఐనపుడు

చరిత్ర, భూగోళశాస్త్రం, గణాంక శాస్త్రాలలో భౌగోళిక విభాగాలు విషయంలో భాగాలై ఉంటాయి. అటువంటి సందర్భాలలో విషయాన్నే భౌగోళికంగా విభజించి వ్యవస్థీకరించాలి.

కింద పేర్కొన్న ప్రధాన వర్గాలలోని విభజనాధారాలను గమనించండి.

270 Church History

31 Statistics

55 Earth Sciences

9 History

91 Geography

271 History & Geography of Church

270 History & Geography of Church

- 274 Christian Church in Europe (4 Europe in Table-2)
- 275 Christian Church in Asia (5 Asia in Table-2)
- 276 Christian Church in Africa (6 Africa in Table-2)
- 277 Christian Church in North America (7 North America in Table-2)
- 278 Christian Church in South America (8 South America in Table-2)
- 279 Christian Church in Other Parts of the World (9 Other parts of the World in Table-2)

అదేవిధంగా,

310 General Statistics

- 314 General Statistics of Europe
- 315 General Statistics of Asia
- 316 General Statistics of Africa
- 317 General Statistics of North America
- 318 General Statistics of South America

550 Sciences of Earth (Geology)

- 554 Treatment in Europe
- 555 Treatment in Asia
- 556 Treatment in Africa
- 557 Treatment in North America
- 558 Treatment in South America

910 Geography and Travel

- 914 Geography of and Travel in Europe
- 915 Geography of and Travel in Asia
- 916 Geography of and Travel in Africa
- 917 Geography of and Travel in North America
- 918 Geography of and Travel in South America

BRAOU

930 History of Ancient World

940 History of Europe

950 General History of Asia

960 General History of Africa

970 General History of North America

990 General History of South America

పై విభజనలన్నీ రెండవ పట్టికలో ఇచ్చిన భౌగోళిక సంకేతం ఆధారంగా చేయబడినవి. వర్గసంఖ్యలోని చివరి అంకెలను రెండవ పట్టిక భౌగోళిక విభజనలలోని అంకెలతో పోల్చి చూస్తే రెండూ సమానం అనే విషయాన్ని మీరు గమనిస్తారు.

ఒక్క చరిత్ర ప్రధాన వర్గంలో మాత్రం విభజనలు దేశాల స్థాయివరకు చేయబడ్డాయి. మిగిలిన సందర్భాల్లో విభజనలు ఖండాలకే పరిమితం. ఐతే పై అన్ని సందర్భాల్లో అటువంటి సంఖ్యా విభజనను రెండవ పట్టిక-భౌగోళిక విభజనల మాదిరిగా ఇంకా అవసరమైన విభజనలు చేయడం జరిగింది. ఇందుకోసమే అనుసూచీలలో కొన్ని వర్గసంఖ్యల వద్ద 'సమీకరణ' సూచనలు పొందుపరచడం జరిగింది.

ఉదాహరణకు, 930-990 వద్ద మీరీ కింది సూచనలను గమనిస్తారు. మూలసంఖ్య 9కి రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 3-9ను జతచేయాలి.

950 History of Asia, Orient, Far East

954 History of South Asia, India

954.1 History of Northern India

954.8 History of Southern India

954.84 History of Andhra Pradesh

అదేవిధంగా,

270 Historical Geographical treatment of organised Christian Church

274-279 Treatment by continent, country, locality

274 Christian Church in Europe

274.2 Christian Church in England

274.21 Christian Church in Greater London

274.213 Christian Church in West London

274.2132 Christian Church in Westminster

BRAOU

కొన్ని ఉదాహరణలను సాధిద్దాం :

a) General Statistics of Kerala

31 + 5483 = 315.483

b) Geography and Travel in Japan

91 + 52 = 915.2

c) A Statistical Account of Egypt

31 + 62 = 316.2

d) Christian Church in New York City

27 + 7471 = 277.471

e) A Geological Study of Tibet

55 + 515 = 555.15

f) Rajasthan - A Historical Sketch

9 + 544 = 954.4

**అవగాహన ప్రశ్నలు - 1**

కింది శీర్షికలను వర్గీకరించండి :

a) History of China

b) Emergence of Arunachal Pradesh

c) General statistics of France

d) Africa in Modern History

e) Geology of Mexico

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

### 5.3.2 భౌగోళిక సంఖ్యను ప్రామాణిక ఉపవిభజన (-09) ద్వారా జతపరచటం

కొన్ని వర్గసంఖ్యల వద్ద భౌగోళిక సంకేతాన్ని జతచేయటానికి ఎటువంటి సూచనలు కన్పించవు. అటువంటి సందర్భాలలో మీరు -09 ప్రామాణిక ఉపవిభజనల సహాయాన్ని తీసుకోవాలి. వేరేవిధంగా చెప్పాలంటే, డి.డి.సి.లో భౌగోళిక విభజనల వినియోగానికి ఎటువంటి సూచనలు లేనప్పటికీ, -09 ప్రామాణిక ఉప విభజనల ద్వారా భౌగోళిక ప్రదేశాన్ని అనుసూచీలోని ఏ వర్గసంఖ్యకైనా జతచేయవచ్చు. ఒకటవ పట్టికలో ప్రామాణిక ఉపవిభజన -09 చారిత్రక, భౌగోళిక అంశాలను వ్యక్తీకరిస్తుంది.

091 Treatment by areas regions, places in general

మూలసంఖ్య -09 కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతాన్ని జతచేయాలి.

093-099 Treatment by specific continents, countries, localities extraterrestrial worlds.

మూలసంఖ్య -09 కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 3-9ను జతచేయాలి.

పై అంశాలను పరిశీలిస్తే 1 లేదా 3-9 చే వ్యాపించి ఉన్న భౌగోళిక సంఖ్యలను 09కు జతచేయవచ్చునని అర్థమవుతుంది. అనుసూచీలలోని ఏ వర్గసంఖ్యకైనా ప్రామాణిక ఉపవిభజనను జతచేయవచ్చు. కాబట్టి -09 (SS) ద్వారా ఏ భౌగోళిక సంఖ్యనైనా ఎటువంటి ప్రతిబంధకం లేకుండా ఏ వర్గసంఖ్యకైనా జతచేయవచ్చు.

ఈ నిబంధనను ఉపయోగించి కొన్ని శీర్షికలను ప్రయత్నిద్దాం :

a) Central Banks in France

322.11 Central Banks

ఈ వర్గ సంఖ్య కింద భౌగోళిక పరిగణనకు అవకాశం లేదు. కావున మనం -09 ప్రామాణిక ఉపవిభజన (పట్టిక-1)ను ఉపయోగిస్తాం.

093 - 099 Treatment by specific continents, countries, localities

మూలసంఖ్య.... 09కు రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 3-9ను జతచేయాలి.

44 France (రెండవ పట్టిక)

332.11 + 09 + 44 = 332.110 944

b) Military Science in India

355 Military and Science

355.009 Historical and Geographical Treatment (see extra zero)

54 India (రెండవ పట్టిక)

355 + 009 + 54 = 355.009 54

### అవగాహన ప్రశ్నలు - 3

భౌగోళిక విభజన పట్టిక సహాయంతో కింది శీర్షికలను వర్గ సంఖ్యలను రూపొందించండి :

a) Women workers in India

b) Christian religious congregations in India

c) Works on parapsychology in India



d) Public worship in Roman Catholic Churches in India

e) Agricultural extension work in Australia

f) Men customers in Punjab

g) Civil rights in Communist Countries

h) Standard of living in rural areas

i) Trade unions in France

j) Political rights in India

k) Textile production in Korea.

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

### 5.3.3 సమీకరణ సూచన ప్రకారం భౌగోళిక సంఖ్యను జతపరచుట

BRAOU

అనుసూచీలలో అనేకచోట్ల సమీకరణ (''చేర్చు'' "Add to") సూచనలు ఉండటాన్ని మీరు గమనిస్తారు. అంటే, అయా వర్గసంఖ్యలలో భౌగోళిక సంకేతాన్ని ఏ విధంగా ఉపయోగించవలెనో ఈ 'సమీకరణ' సూచన తెలియజేస్తుంది. అటువంటి సూచనలు కింద పేర్కొన్న ఏ రూపంలోనైనా కనిపించవచ్చును.

i) మూలసంఖ్యకు రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 1–9 ను జతచేయుట; లేదా

ii) మూలసంఖ్యకు రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 3–9 ను జతచేయుట; లేదా

iii) మూలసంఖ్యకు రెండవ పట్టికనుండి భౌగోళిక సంకేతం 4–9 ను జతచేయుట.

వీటికి సంబంధించి కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం :

**i) రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 1-9 ను జతచేయుట :**

ఈ సూచన ప్రకారం రెండవ పట్టికలో 1–9 నుండి ఏ సంఖ్యనైనా జతచేయుటకు మీకు అవకాశం కలదు.

ఉదాహరణకు,

a) General libraries in India

ఈ పుస్తక అంతర్విషయం సాధారణ గ్రంథాలయాలు. దీనికి వర్గ సంఖ్య 027.

027.01 - .09 Geographical Treatment

మూలసంఖ్య 027.0 కు రెండవ పట్టిక నుండి 1–9 భౌగోళిక సంకేతాన్ని జతపరచాలి.

54 India

027.0 + 54 = 027.054

027.054 "General Libraries in India"

అదే విధంగా,

b) Unemployment in India

331.137 Unemployment

331.13791 - 13799 Geographical treatment

మూలసంఖ్య 331.137కు రెండవ పట్టిక నుండి ''భౌగోళిక'' సంకేతం 1-9ను జతచేయాలి.

c) Foreign Policy of India

327 International Relations

327.3 - .9 Foreign Policies of and foreign relations between specific nations

మూలసంఖ్య 327కు రెండవ పట్టిక నుండి ''భౌగోళిక'' సంకేతం 3-9 ను జతచేయాలి.

327 + 54 (రెండవ పట్టిక) = 327.54

ii) రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 3-9 ను జతచేయటం.

రెండవ పట్టిక నుండి కేవలం 3-9 భౌగోళిక సంకేతాన్ని (పురాతన, అధునాతన ప్రపంచాలు) మాత్రమే ఉపయోగించాలని ఈ సూచన పరిమితిని తెలియజేస్తుంది.

BRAOU

ఉదాహరణకు,

a) Emigration from India325.254

325.23 - .29 Emigration from specific continents, countries, localities

మూలసంఖ్య 325.2 కు రెండవ పట్టిక నుండి ''భౌగోళిక'' సంకేతం 3-9 ను జతపరచాలి.

54 India (రెండవ పట్టిక)

325.2 + 54 = 325.254

అదే విధంగా,

b) British Cartoons 741.594 1

741.59 Cartoons, Caricatures, Comics

741.593-.599 Treatment by specific continents, countries, localities

41 Great Britain (రెండవ పట్టిక)

741.59 + 41 = 741.594 1

iii) రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 4-9 ను జతచేయటం.

రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 4-9 ( ఆధునిక ప్రపంచం) వరకే ఉపయోగించాలని ఈ సూచన పరిమితిని తెలియచేస్తుంది.

ఉదాహరణకు,

a) Dispensatories in Korea 615.125 19

615.12 Dispensatories

మూలసంఖ్య 615.12 కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 4–9 ను జతచేయాలి.

519 Korea (రెండవ పట్టిక)

615.12 + 519 = 615.125 19

b) Methodist Churches in England 287.544 2

287.5 Methodist Churches in British Isles

287.54 Treatment by Central Locality

మూలసంఖ్య 287.5 కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 41–42ను జతచేయాలి.

42 England (రెండవ పట్టిక)

287.54 + 42 = 287.544 2

## అవగాహన ప్రశ్నలు - 2

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను ఇవ్వండి

a) General Libraries in Pennsylvania

b) Economic situation and conditions in Pakistan

c) Foreign Policy of USA

d) Wages in China

e) Economic policies of United Kingdom

f) State taxes in United States

g) Study clubs in India

h) Political campaigns in Japan

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 5.4 రెండు భౌగోళిక సంఖ్యలను జతచేయటం

కొన్ని వర్గసంఖ్యలలో రెండు భౌగోళిక సంఖ్యలను జతగా ఉపయోగించటానికి గల నిబంధనను డి.డి.సి.లో పొందుపరచడమైంది. విదేశీ వ్యాపారం, అంతర్జాతీయ సంబంధాలు, ఒడంబడికలు, ఒక ప్రాంతం/దేశం నుండి వేరొక ప్రాంతం/దేశానికి వలసలు, మొదలైన విషయాలను గురించి చర్చించే పుస్తకాల విషయంలో అటువంటి దృష్టాంతాలు సంభవిస్తాయి. సాధారణంగా రెండు భౌగోళిక సంఖ్యలను సున్నా (జీరో) తో అనుసంధానం చేస్తారు. ఉదాహరణకు,

a) Foreign relations between France and UK

| | |
|---|---|
| 327 | International relations |
| 327.3 - .9 | Foreign policies of and Foreign relations between specific nations. |
| | మూలసంఖ్య 327 కు రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 3-9 ను జతపరచాలి. |
| 44 | France (రెండవ పట్టిక) |
| 327.44 | Foreign policy of France |
| | ఒక దేశానికి వేరొక దేశం, ప్రదేశం, ప్రాంతం, స్థలాలతో గల విదేశీ సంబంధాన్ని తెలియచేయటానికి 'సున్నా' (0)ను చేర్చాలి. ఫలితంగా రెండవ పట్టిక నుండి 'భౌగోళిక సంకేతం' 1-9ను జతచేయాలని 327.3 – .9 వద్ద ఉన్న సూచనలు తెల్పుతాయి. |
| 327.440 41 | Foreign relations between France and UK |
| 41 | UK (రెండవ పట్టిక) |

BRAOU

**ప్రాధాన్యత :** భౌగోళిక సంకేతాలలో ప్రాధాన్యతను నిర్ణయించడానికి ఈ సూచన మరింత స్వేచ్ఛను కల్పించింది. ప్రత్యేకించి చెప్పబడిన దేశం సంకేతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఇచ్చిన రెండు దేశాలు సమాన ప్రత్యేకతను కలిగి ఉన్నపుడు, వరుస క్రమంలో ముందు వచ్చిన దానికి ప్రాధాన్యం ఇవ్వాలి. మనకు ఇచ్చిన ఉదాహరణలో రెండు దేశాలకు సమానస్థాయి ఇవ్వడమైంది. భౌగోళిక సంఖ్యల వరుసక్రమంలో UK (-41) ముందు వస్తుంది. కాబట్టి వర్గసంఖ్య 327.41 044 అవుతుంది.

b) Foreign Relations between UK and USA

| | |
|---|---|
| 327.3 - .9 | Foreign Relations between specific nations |
| 41 | UK (Table-2) |
| 0 | Connecting digit (as per instructions) |
| 73 | USA (Table-2) |
| 327.410 73 | Foreign relations between UK and USA |

c) Trade between India and France

| | |
|---|---|
| 382 | International Commerce |
| 382.09 | Historical and Geographical treatment |
| | Add 'Areas' nation 1-9 from Table-2 to base number 382.09 |

54 India (Table-2)

0 Connecting digit (as per instruction)

44 France (Table-2)

382.09 + 54 + 0 + 44 = 382.095 404 4

d) Trade relations between India and Western bloc

382.09 Historical & geographical treatment of Trade (International commerce)

54 India (Table-2)

0 Connecting digit

1713 Western bloc (Table-2)

382.09 + .54 + 0 + 1713 = 382.095 401 713

e) British economic aid to India

338.911 - 919 International Assistance (Aid) by Specific jurisdictions and groups of jurisdiction. The rule here is

338.91 (Base Number) + Donor country (Table-2) + 0 + Country receiving aid (Table-2)

338.91 + 41 + 0 + 54 = 338.914 105 4

BRAOU

f) American economic aid to Pakistan

338.91 International assistance (Aid)

73 USA (Table-2)

0 Connecting digit

5491 Pakistan (Table-2)

338.91 + 73 + 0 5491 = 338.917 305 491

g) Emigration from India to USA

325.2 Emigration

325.23 - .29 Emigration from specific continents, countries and localities

54 India (Table-2)

325.254 Emigration from India

09 Connecting digit (as instructed)

73 USA (Table-2)

325.2 + 54 + 09 + 73 = 325.254 097 3

నియమాలలో సూచించినట్లు రెండవ దేశం సంఖ్యను జతచేయడానికి ముందు 09 ను జతచేయాలని గుర్తుంచుకోండి.

h) Emigration from Italy to New York City

| | |
|---|---|
| 325.2 | Emigration (base number) |
| 45 | Italy (Table-2) |
| 09 | Connecting digits (as instructed) |
| 747 | New York (Table-2) |

325.2 + 45 + 09 + 747 = 325.245 097 47

**అవగాహన ప్రశ్నలు - 4**

రెండు భౌగోళిక విభాగాలు కలిగి ఉన్న కింది శీర్షికలను వర్గీకరించండి :

a) Trade agreement between France and Australia
b) Trade between United States and Australia
c) Foreign relations between Japan and Great Britain
d) Foreign relations between India and USA
e) Trade Agreement between Japan and India
f) Treaties between India and United Kingdom
g) Emigration from Asia to Developed Countries of the World
h) US Economic Aid to Kuwait
i) Exchange rate of currencies between India and Iraq
j) Immigrant workers from China in California

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 5.5 రెండు విషయ ముఖాలమధ్య భౌగోళిక సంఖ్యను చొప్పించడం

న్యాయశాస్త్రం, ప్రభుత్వ పాలనాశాస్త్రం, రాజనీతిశాస్త్రం, మొదలైన వర్గాలలో 'భౌగోళిక' సంఖ్య రెండు వర్గ సంఖ్యల మధ్య మధ్యవర్తిత్వ ముఖంగా రూపొందుతుంది. వేరేవిధంగా చెప్పవలెనంటే, రెండవ పట్టిక నుండి భౌగోళిక సంఖ్యను జతచేసి, వర్గ సంఖ్యలను ఇంకా విస్తృతపరచవచ్చు.

### 5.5.1 న్యాయశాస్త్రంలోగల మూడు వైకల్పికాలు

కింద పేర్కొన్న ముఖ్య శాఖలుగా న్యాయశాస్త్రాన్ని విభజించడమైంది :

342 Constitutional and Administrative Law

343 Miscellaneous Public Law

344 Social Law

345 Criminal Law

346 Private Law

347 Civil Procedure & Courts

348 Statutes, regulations, cases

349 Law of individual states & nations

ఒక నిర్దిష్ట న్యాయశాస్త్ర శాఖకు సంబంధించిన అంశాలు తిరిగి ఉపవిభజన గావించబడి, 0 (జీరో)తో ప్రారంభమైన అంకెల ద్వారా సూచించబడతాయి. 340 న్యాయశాస్త్రం వద్ద ఇచ్చిన సూచనలు మూడు రకాల అమరిక పద్ధతులను తెలియజేస్తాయి.

వైకల్పికం-ఎ:

ప్రతి న్యాయశాస్త్ర శాఖ దేశం, తర్వాత ముఖ్య న్యాయశాస్త్ర శాఖల కింద ఇచ్చిన ఉప అంశాలచే విభజింపబడుతుంది. వేరేవిధంగా చెప్పాలంటే, న్యాయశాస్త్రంపై ఉండే పుస్తకాలను కిందివిధంగా వర్గీకరించవచ్చు:

| Law | + Major Branch | + Country | + Sub-topic of Law |
|---|---|---|---|
| (Base No) | (Notation) | (Table 2) | (Notation) |

ఉదాహరణకు,

Criminal Procedure in Australia 345.9405

345 Criminal Law

94 Australia (Table-2)

05 General Criminal Procedure (345–క్రిమినల్ లా కింద ఉప అంశం)

345 + 94 + 05 = 345.940 5

BRAOU

వైకల్పికం - బి:

న్యాయపరిపాలనకు అనుగుణంగా న్యాయశాస్త్ర ఉపవిభజనల అమరికకు 342–349 వద్ద సూచన ఇవ్వడమైంది. దీనిని సాధించడానికి మూలసంఖ్య 34కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 3–9 ను జతచేయటానికి సూచన ఉంది.

349.4 Law of Australia (94 Australia- రెండవ పట్టిక నుండి తీసుకున్న భౌగోళిక సంఖ్య)

349.40 వచ్చిన సంఖ్యకు '0' జతచేసి, తర్వాత 342–348 లో గల 34 ను అనుసరించి వచ్చే మొదటి అంకెను జతచేయాలని ఇంకా సూచన ఉంది.

349.405 Criminal law of Australia

342 - 348 లోని సరియైన సంఖ్య కింద ఉప విభజనలు 01–09 లోని '0' ను అనుసరించి వచ్చే సంఖ్యలను జతచేయాలని ఇంకా సూచనలో చెప్పడమైంది.

5 Criminal Porcedure. 345.05 లోని '0'ను అనుసరించి వచ్చే సంఖ్య.

349.405 5 Law of Criminal Procedure in Australia

| Law | + Country | + Zero | + Major Branch of Law | + Sub Topic |
|---|---|---|---|---|
| 34 | 94 | 0 | 5 | 5 |

వైకల్పికం - సి:

పట్టిక 1 నుండి ప్రామాణిక ఉపవిభజన 026 సంకేతాన్ని ఉపయోగించిన విషయవిభాగం లేదా విషయం కింద – న్యాయశాస్త్ర నిర్దిష్ట విషయ విభాగాన్ని లేదా విషయాన్ని వర్గీకరించాలి. కాని ఒకటవ పట్టికలోని (-026) న్యాయశాస్త్రం వైకల్పిక ( ఎంపికచేసిన) సంఖ్యగా రూపొందించడమైంది.

ఉదాహరణకు :

Law of Education 370.26

ఉదాహరణలు :

a) Law of unemployment Insurance in India 344.540 22

344 Social Law

54 India (రెండవ పట్టిక)

024 Unemployment Insurance (344 కింద గల ఉప అంశం)

344 + 54 + 024 = 344.540 24

b) Law of Mental Health Services in India 344.540 44

344 Social Law

54 India (రెండవ పట్టిక)

044 Mental Health services

(344 కింద గల ఉప అంశం)

### 5.5.2 ప్రభుత్వ పాలనాశాస్త్రంలోని పుస్తకాలను వర్గీకరించుటం

BRAOU

డి.డి.సి. 353-354 కేంద్ర శీర్షికలను నిర్దిష్ట కేంద్ర ప్రభుత్వాలకోసం నిర్దేశించింది. 353 వర్గసంఖ్యను అమెరికా సంయుక్త రాష్ట్రాలకు కేటాయించింది. ప్రభుత్వ అంతర్జాతీయ సంస్థలు, సంయుక్త రాష్ట్రాలు కాని నిర్దిష్ట కేంద్రప్రభుత్వాలను 354 వద్ద వర్గీకరించింది.

(354 కింద సూచనలు ఇవ్వడమైంది)

354.3 - .9 Specific Central Governments other than those of United States.

మూలసంఖ్య 354 కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 3-9ను జతచేయాలి. తరువాత ఉల్లేఖించిన విధంగా జతచేయాలి. (01-09 లు వివిధ అంశాలకు కేటాయించబడి ఉల్లేఖింపబడినవి) (సంపుటం-2, పుటసంఖ్య 444 ను పరిశీలించండి).

ఉదాహరణకు :

a) Ministry of Foreign Affairs of the Government of India

| | |
|---|---|
| 354.3 - .9 | Specific Central Governments other than those of USA (మూలసంఖ్య 354) |
| 54 | India (రెండవ పట్టిక) |
| 354.54 | Central Government of India |
| 06 | Specific executive departments and ministries of cabinet rank (354.3-.9 కింద ఉల్లేఖించిన విధంగా) |

351.01-351.08లోని 351.0ను అనుసరించి వచ్చే సంఖ్యలను 06కు జతచేయాలి.

351.01 Foreign Affairs

1 351.01 లో 351.0 ను అనుసరించి వచ్చే సంఖ్య

354 + 54 + 06 + 1 = 354.540 61

b) Ministry of Finance of the Government of France

354 Central Government

44 France (రెండవ పట్టిక)

06 Ministries (354 కింద ఉల్లేఖించిన మాదిరిగా)

2 351.0 ను అనుసరించి వచ్చే సంఖ్య (351.02 Finance)

354 + 44 + 06 + 2 = 354.440 62

### 5.5.3 రాజనీతి శాస్త్రంలోని పుస్తకాలను వర్గీకరించటం

భౌగోళిక సంకేతం తర్వాత ఇంకనూ జతపరచవలసిన విషయ విభజనల కోసం 320 రాజనీతి శాస్త్రంలోని కొన్ని ఎర్పిత స్థలాలలో నిర్దిష్టమైన సూచనలను మనం చూస్తాం. ఉదాహరణకు :

a) Standing Committee of Indian Parliament

328.4 - .9 Legislative Branch of specific jurisdiction in Modern World.

54 India (రెండవ పట్టిక)

328.54 Parliament of India

07652 - 07657 Generalities and specific types of committees

328.3652 – 328.3657 లోని 328.365ను అనుసరించి వచ్చే సంఖ్యను 0765కు జతచేయాలి.

328.3657 Specific types of Committees (Standing, special, select, etc)

07657 Stands for standing committee

328 + 54 + 07657 = 328.540 765 7

b) Labour party in New South Wales 324.294 407

324.294 Political parties of Australia

324.2941 - .2948 Political parties of states territories of Australia

మూలసంఖ్య 324.2 కు రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 941–948 ను జతచేయాలి.

944 New South Wales

324.29401 - 324.294 09 లోని 324.294 ను అనుసరించి వచ్చే సంఖ్యను జతచేయటానికి గల సూచన.

324.29407 Labour Party (324.294 ను అనుసరించి వచ్చే సంఖ్య 07)

324.2 + 944 + 07 = 324.294 407

BRAOU

అవగాహన ప్రశ్నలు - 5

కింది శీర్షికలను వర్గీకరించండి :

a) Conservative parties of UK

b) Rajya Sabha - The Upper House of Indian Parliament

c) US Law of Public Health

d) Indian Law of Income Tax

e) Debates in Andhra Pradesh Assembly

f) Law of Social Insurance in India

g) Amendment procedure in India

h) Ministry of House Affairs of the Government of UK

i) Prime Minister of India

j) Queen of Britain

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

BRAOU

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5.6 రెండవ పట్టిక నుండి తీసుకున్న భౌగోళిక సంఖ్యను అదే పట్టికలోని ఇంకొక సంఖ్యచే విస్తృత పరచటం

రెండవ పట్టికలోని ఒక భౌగోళిక సంఖ్యను వేరొక భౌగోళిక సంఖ్యతో విస్తృత పరచడానికి రెండు పద్ధతులు ఉన్నాయి :

i) 1 కింద ఉల్లేఖించిన భౌగోళిక విభాగాలను –3–9 కింద ఉల్లేఖించిన భౌగోళిక సంఖ్యలతో కలిపి ఉపయోగించటం.

ii) ముఖాల వరుస క్రమాన్ని తారుమారు చేయటం (అంటే –3–9 కింద ఉల్లేఖించిన భౌగోళిక విభాగాలను 1 కింద ఉల్లేఖించిన భౌగోళిక విభాగాలతో కలిపి ఉపయోగించటం).

**పద్ధతి - 1 :**

రెండవ పట్టికలోని భౌగోళిక సంఖ్యలు –1, –3 to –9 ల కింద ఉల్లేఖించారు. –1 కింద వచ్చే భౌగోళిక సంఖ్యను –3 –9 నుండి తీసుకున్న వేరే భౌగోళిక సంఖ్యచే విస్తృత పరచడానికి డి.డి.సి. లో నిబంధనను పొందుపరచడమైంది. ఈ నిబంధనతో సామాన్య స్థలాలనూ, ప్రాంతాలనూ, ప్రదేశాలనూ, నిర్దిష్ట ఖండాలు, దేశాలు ప్రాంతాలతో ఏకీకృతం చేయవచ్చును.

ఉదాహరణకు,

Rural Regions in India

-1734 Rural Regions (రెండవ పట్టిక)

-54 India (రెండవ పట్టిక)

"Rural areas in India" కోసం మిశ్రమ సంఖ్యను సంశ్లేషణ చేయడానికి -1 సాధారణ స్థలాలు, ప్రాంతాలు, ప్రదేశాల వద్ద ఇచ్చిన సూచనలను పరిశీలించవలసిన అవసరం మనకుంది.

-03-09 Treatment by continent, country, locality

మూలసంఖ్యకు '0'ను జతచేసి, తర్వాత రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 3-9ను జతచేయాలి.

1734 + 0 + 54 = -1734054 Rural Areas in India

అదేవిధంగా,

a) Rural regions of Andhra Pradesh -173405484

1734 Rural Regions (రెండవ పట్టిక)

0 సూచన మేరకు చొప్పించిన సున్నా

5484 Andhra Pradesh (రెండవ పట్టిక)

1734 + 0 + 5484 = -173405484

b) Rivers of Bangladesh -169305492

1693 Rivers and other streams (రెండవ పట్టిక)

0 అనుసంధాన పరిచే సున్నా

5492 Bangladesh (రెండవ పట్టిక)

1693 + 0 + 5492 = -169305492

c) Deserts of Australia -154094

154 Deserts (రెండవ పట్టిక)

0 అనుసంధానపరిచే సున్నా

94 Australia (రెండవ పట్టిక)

154 + 0 + 94 = -154094

d) Tropics of Asia - 1305

13 Tropics (Torrid zone)

0 అనుసంధానపరిచే సున్నా

5 Asia (రెండవ పట్టిక)

13 + 0 + 5 = -1305

BRAOU

e) Mountain regions of USA - 143073

143 Elevations (Mountains) (రెండవ పట్టిక)

0 అనుసంధాన పరిచే సున్నా

73 USA (రెండవ పట్టిక)

143 + 0 + 73 = -143073

పై సంశ్లేషణ ఆధారంగా కొన్ని ఉదాహరణలను సాధిద్దాం :

a) Private Libraries in Rural areas of India

027.1 Private Libraries

1734 Rural Regions (రెండవ పట్టిక)

0 అనుసంధానపరిచే సున్నా

54 India (రెండవ పట్టిక)

027.1 + 1734 + 0 + 54 = 027.117 340 54

b) Crimes in the rural regions of A.P.

364.9 + 1734 + 0 + 5484 = 364.917 340 5484

c) Welfare work in Andhra Pradesh

631.9 + 1812 + 0 + 5484 = 361.918 120 5484

BRAOU

## పద్ధతి - 2 :

ముఖాల అవరిక క్రమాన్ని తారుమారు చేయటం. భౌగోళిక ముఖాల క్రమం కూడా తారుమారు చేయబడుతుంది. ఇందుకు సంబంధించిన సూచనలను –3–9 నిర్దిష్ట ఖండాలు, స్థలాలు, భూ బాహ్య ప్రపంచాల వద్ద పొందుపరచడమైంది. ప్రాంతీయ పరిగణన అవసరమైనపుడు విషయంలో కొన్ని నిర్దిష్ట సందర్భాలలో ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు.

–3–9 లోని ఏ సంఖ్యకైనా 009 ప్రాంతీయ పరిగణనను జతచేసి, వచ్చిన సంఖ్యకు –11–19లోని 1ని అనుసరించి వచ్చే సంఖ్యను జతచేయాలన్నది ఇక్కడి సూచన. ఉదాహరణకు,

a) Rural Regions of India -54009 1734

54 India (రెండవ పట్టిక)

009 అనుసంధాన సంఖ్య

1734 Rural regions (రెండవ పట్టిక)

54 + 009 + 1734 = 540 091 734

b) Rivers of Bangladesh -5492009693

5492 + 009 + 693 = -549 200 969 3

c) Deserts of Australia -9400954

94 + 009 + 954 = -940 099 54

d) Tropics of Asia -50093

5 + 009 + 3 = -50093

e) Mountain Regions of US -7300943

73 + 009 + 43 = 730 094 3

పై సంఖ్యల ఆధారంతో కొన్ని ఉదాహరణలను సాధిద్దాం :

a) Geography of Rural Regions of India

91 Geography (మూలసంఖ్య)

54 India (రెండవ పట్టిక)

009 Regional treatment (రెండవ పట్టిక)

-11-19 లోని 1ని అనుసరించి వచ్చే సంఖ్యలను 009కు జతపరచాలి.

734 Rural Regions (1734లోని 1 ని అనుసరించి వచ్చే సంఖ్య)

91 + 54 + 009 + 734 = 915.400 973 4

b) Geography of Mountains area of India

91 + 5400943 = 915.400 943

రెండవ పట్టికనుండి రెండు భౌగోళిక సంఖ్యలను కలిగి ఉన్న వాటికి పై రెండు పద్ధతులలోని ఏ పద్ధతినైనా ఉపయోగించవచ్చు. ఐతే ఏదో ఒక పద్ధతిని స్థిరంగా పాటించాలి.

BRAOU

## అవగాహన ప్రశ్నలు - 6

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను సంశ్లేషించండి :

a) School Libraries in rural regions of India

b) A study of Juvenile delinquents of Under-developed countries of Asia

c) Crimes in the cities of India

d) Standard of living in Indian villages

e) Atmospheric pressure in Indian Forests

f) Political conditions in Communist countries of Asia

g) Political conditions in Christian countries of Africa

h) Commercial Policy in British colonies.

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5.7 ప్రామాణిక ఉపవిభజనలలో -09 తప్ప మిగిలిన విభజనలకు భౌగోళిక సంకేతాన్ని జతచేయటం

-09 ద్వారా కాక, ఇతర ప్రామాణిక ఉపవిభజనలద్వారా భౌగోళిక సంకేతాన్ని వర్గసంఖ్యకు జతచేయవచ్చు. అటువంటి ఏర్పాటు కింది అంశాల్లో కనిపిస్తుంది.

-023 The subject as a Profession, occupation, hobby

రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 1-9ను జతచేయాలి.

-025 Directories of persons and organisations

రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 1-9ను జతచేయాలి.

-0294 Price lists and trade catalogues

రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 4-9ను జతచేయాలి.

-0603-9 National, state, provincial, local organisations

మూలసంఖ్య -060 కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 3-9ను జతచేయాలి.

-0701-9 Geographical treatment of study & teaching

మూలసంఖ్య -070 కు రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 1-9ను జతచేయాలి.

-0711 Colleges and Universities - 0771

-0771కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 1-9ను జతచేయాలి.

BRAOU

-0712 Secondary school

రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 1-9ను జతచేయాలి.

--07201-9 Geographical Treatment (Research)

-0720 కు రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 1-9ను జతచేయాలి.

ఉదాహరణలు :

a) Study and Teaching of Economics in France

330 Economics

-070 Base Number Geographical treatment of Study & Teaching ( ఒకటవ పట్టిక)

44 France (రెండవ పట్టిక)

330 + 070 44 = 330.070 44

b) Study and Teaching of Botany in India 581.070 54

581 + 070 54 (పట్టిక-1) = 581.070 54

c) Teaching Political science in Colleges and Universities in India

320 Political Science

0711 Colleges & Universities ( ఒకటవ పట్టిక)

54 India (రెండవ పట్టిక)

32 + 071154 = 320.711 54

d) Teaching Statistics in Universities in Andhra Pradesh

31 Statistics (Base Number)

0711 Study and Teaching at Universities and Colleges ( ఒకటవ పట్టిక)

54 84 Andhra Pradesh (రెండవ పట్టిక)

31 + 0711 + 5484 = 310.711 548 4

### అవగాహన ప్రశ్నలు - 7

కింది శీర్షికలను వర్గీకరించండి :

a) Research in Political science in India.

b) Engineering profession in UK.

c) Study and teaching of Economics in India

d) Teaching Public Administration in Colleges & Universities in India

e) Telephone Directory of A.P.

f) UK Library Directory.

g) Banking Organisations in India

h) Social welfare organisations in USA

i) Research in Physics in India

j) Research in Education in India.

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5.8 భౌగోళిక సంఖ్య తరువాత ప్రామాణిక ఉపవిభజనలను ఉపయోగించటం

నాల్గవ భాగంలో ఒకటవ పట్టిక ప్రామాణిక ఉపవిభజనల సంకేతాన్ని అనుసూచీలోని వర్గసంఖ్యలకు జత చేయడాన్ని మనం నేర్చుకున్నాం. 'సమీకరణ' సూచన ప్రకారం రెండవ పట్టిక నుండి భౌగోళిక సంఖ్యను విస్తృత పరచడం ద్వారా ఏ సంఖ్యకైనా పైన చెప్పినట్లు ప్రామాణిక ఉపవిభజనలను వర్గసంఖ్యకు జతపర్చవచ్చు. అట్లైతే అది విషయంలో భాగమవుతుంది.

ఉదాహరణకు,

a) Research on Economic Geography of India 330.954 072

| | |
|---|---|
| 330.91 - .99 | Geographical Treatment (Economic Geography) |
| | మూలసంఖ్య 330.9కు రెండవ పట్టిక నుండి 'భౌగోళిక' సంకేతం 1-9ను జతచేయాలి. |
| 54 | India (రెండవ పట్టిక) |
| 330.954 | Economic Geography of India |
| 072 | Research (ఒకటవ పట్టిక) |

330.9 + 54 + 072 = 330.954 072

b) Journal of Secondary Education in Scandinavia 373.480 5

| | |
|---|---|
| 373 | Secondary Education |
| 373.3 - .9 | By specific continents, countries, localities |
| 48 | Scandinavia (రెండవ పట్టిక) |
| 05 | Journal ( ఒకటవ పట్టిక) |

373 + 48 + 05 = 373.4805

c) Research in UK on Indian Land Reforms

333.31 + 54 (పట్టిక-2) + 0720 (పట్టిక-1) + 41 (పట్టిక-2) = 333.254 072 041

BRAOU

హెచ్చరిక (Caution) : మనం ప్రామాణిక ఉపవిభజన సంకేతాన్ని 'భౌగోళిక' సంఖ్యకు జతచేసేటపుడు, భౌగోళిక సంఖ్యను ప్రామాణిక ఉపవిభజన -09 (SS-09) ద్వారా జతపరుస్తున్నామేమో పరిశీలించాలి. అలా చేస్తున్నట్లైతే భౌగోళిక సంకేతానికి ఇకముందు ఏ ప్రామాణిక ఉపవిభజనను (SS) జతపరచే అవకాశం ఉండదు. రెండు ప్రామాణిక ఉపవిభజన సంకేతాలను ఏకకాలంలో వర్గసంఖ్యకు జతచేయలేము. అటువంటి సందర్భాల్లో పూర్వానుగమ పట్టిక ప్రకారం వాటిలో ఒకదానిని ఎన్నుకోవాలి.

d) Journal of Radiotelephony in UK

| | |
|---|---|
| 384.54 | Radiotelephony (రెండవ పట్టిక నుండి భౌగోళిక సంఖ్యను జతచేయటానికి అవకాశం లేదు) |
| 093-099 | Treatment by specific continents, countries, localities, extra terrestrial worlds (పట్టిక-1). |
| | రెండవ పట్టిక నుండి భౌగోళిక సంకేతం 3-9 ను జతచేయాలి. |
| 05 | Journal ( ఒకటవ పట్టిక) |
| | నియమాల ప్రకారం రెండింటిలో ఒకదానిని జతపరచవలెను. పూర్వానుగమ పట్టిక ప్రకారం -05 కంటె 093-099కే ప్రాధాన్యం ఇవ్వాలి. కాబట్టి వర్గసంఖ్య. |

384.54 + 09 (పట్టిక-1) + 41 (పట్టిక-2) = 384.540 941

ఇచ్చట మనం ప్రామాణిక ఉపవిభజన -05 (SS-05)ను వదిలివేశాం.

అవగాహన ప్రశ్నలు - 8

కింది శీర్షికలను వర్గీకరించండి :

a) Journal of Art History in India

b) Seminar on postal organisation in India

c) Research in India on Bangladesh Economy

d) Journal of Telephony in France

e) Conference on Government Libraries in India

f) National (Indian) Seminar on Roman Law

g) Conference on Child Labour in India

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

BRAOU

## 5.9 ముఖ్య విషయాలు

ఈ భాగంలో మీకు రెండవ పట్టిక, భౌగోళిక విభాగాలను పరిచయం చేయడమైంది. వర్గసంఖ్యల నిర్మాణంలో ఈ పట్టికను ఏ విధంగా ఉపయోగించాలో మీకు వివరించడమైంది. ఈ పట్టికలో తొమ్మిది ముఖ్య విభాగాలు ఉన్నాయి. –1 సామాన్య స్థలాలు, ప్రాంతాలు, ప్రదేశాలు; –2 స్థలాలు, ప్రాంతాలు, ప్రదేశాలకు అతీతమైన వ్యక్తులు; –3 పురాతన ప్రపంచం; –4–9 అధునాతన ప్రపంచంలోని ఖండాలు, స్థలాలు. భౌగోళిక సంఖ్యలను 'సమీకరణ' సూచన ద్వారా గాని లేక –09 ప్రామాణిక ఉపవిభజన ద్వారాగాని అనుసూచీలలోని వర్గసంఖ్యలకు జతపరచవచ్చు. అదేవిధంగా కొన్ని నిర్దిష్ట వర్గసంఖ్యల కింద రెండు భౌగోళిక సంఖ్యలను కలిపి ఉపయోగించే అవకాశాన్ని డి.డి.సి. కల్పించింది.

## 5.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

i) a) 951

b) 954.163

c) 314.4

d) 960

e) 557.2

2. a) 027.074 8

b) 330.954 9

c) 327.73

d) 331.295 1

e) 338.941

f) 336.201 373

g) 367.954

h) 324.972

3. a) 331.409 54

b) 255.009 54

c) 133.095 4

d) 264.020 095 4

e) 630.715 094

f) 391.109 545 52

g) 323.409 171 7

h) 339.470 917 34

i) 331.880 944

j) 323.509 54

k) 677.009 519

4. a) 382.944 094

b) 382.097 309 4

c) 327.410 52

d) 327.540 73

e) 382.952 054

f) 341.914 705 4

g) 325.250 917 22

h) 338.917 305 367

i) 332.456 095 405 67

j) 331.625 107 94

5. a) 324.410 4

b) 328.540 71

BRAOU

c) 344.730 4

d) 343.540 52

e) 328.548 402

f) 344.540 2

g) 342.540 32

h) 354.410 63

i) 354.540 313

j) 354.410 312

6. a) 027.825 400 973 4 (or) 027.821 734 054

b) 364.360 950 097 24 (or) 364.360 917 240 5

c) 364.917 320 54 (or) 364.954 009 732

d) 339.470 917 340 54 (or) 339.470 954 009 734

e) 551.540 915 205 4 (or) 551.540 954 005 2

f) 320.917 170 5 (or) 320.950 097 17

g) 320.917 610 6 (or) 320.960 097 6

h) 381.309 171 204 1 (or) 381.309 410 097 12

BRAOU

7. a) 320.072 054

b) 620.234 1

c) 330.070 54

d) 350.071 154

e) 384.602 554 84

f) 020.254 1

g) 332.106 054

h) 362.060 73

i) 530.720 54

j) 370.720 54

8. a) 709.540 5

b) 383.495 406

c) 330.954 920 720 54

d) 384.609 44

e) 027.554 06

f) 340.540 654

g) 331.065 4

## 5.11 అభ్యాసాలు

1. రెండవ పట్టికలో భౌగోళిక విభజనకు ఆధారం ఏమిటి?
2. భౌగోళిక సంకేతాన్ని ప్రామాణిక ఉపవిభజన సంకేతం ద్వారా ఎప్పుడు జతచేస్తారు? ఉదాహరణలతో వివరణాత్మకంగా సమాధానం ఇవ్వండి.
3. రెండవ పట్టికలోని ఒక భౌగోళిక సంఖ్యను అదే పట్టికలోని వేరొక భౌగోళిక సంఖ్యచే విస్తృత పరచటంలో ఉండే పద్ధతులు ఏవి?

## 5.12 చదువదగిన పుస్తకాలు


*Dewey Decimal Classification* : 3V. 19th ed/ed. by Benjamin A.Custer. Albany, New York : Forest Press, 1979

*Manual on the use of the Dewey Decimal Classification* : 19th Edition. New York : Forest Press, 1982

Satija, M.P. and Comarami, John P. *Introduction to the Practice of Dewey Decimal Classification.* New Delhi : Sterling, 1987.


## 5.13 పదకోశం

Areas Table (భౌగోళిక విభాగాల పట్టిక) : భౌగోళిక స్థలాలు – ఖండాలు, దేశాలు, ప్రాంతాలు, ప్రదేశాలను గుర్తించడానికి గల సంకేతాల పట్టిక.

BRAOU

Table of Precedence (పూర్వానుగమ పట్టిక) : ఒక పుస్తక శీర్షికలో రెండు లేదా అంతకంటె ఎక్కువ ప్రామాణిక ఉపవిభజనలు ఇమిడి ఉన్న పక్షంలో ఏ ప్రామాణిక ఉపవిభజనను తీసుకోవాలో నిర్దేశించే – డి.డి.సి.లోని ఒక పట్టిక.

# భాగం - 6 : పట్టిక-3 ను ఉపయోగించటం

విషయక్రమం :

6.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

6.1 ప్రవేశిక

6.2 3వ పట్టికను ఉపయోగించే పద్ధతి

6.2.1 ప్రధాన వర్గాల విభజన : 800 సాహిత్యం

6.2.2 నిర్దిష్ట సాహిత్యాల్లో ఉపవిభాగాలు

6.2.3 3వ పట్టిక సారాంశం

6.2.4 సంఖ్యల సంశ్లేషణ

6.2.5 వేరువేరు రచయితల రచనల వర్గీకరణం

6.2.6 సంకలనాలు, సమీక్షలు

6.2.7 నిర్దిష్ట భాషా సాహిత్యాలు – రూపాలు

6.2.8 నిర్దిష్ట భాషా సాహిత్యం – రూపం – యుగం

6.3 3 ఎ పట్టికను ఉపయోగించే పద్ధతి

6.3.1 నిర్దిష్ట కథావస్తు విషయాల్ని చిత్రించిన సాధారణ సాహిత్యం

6.3.2 నిర్దిష్ట కథావస్తు విషయాల్ని చిత్రించిన నిర్దిష్ట భాషా సాహిత్యాలు

6.3.3 నిర్దిష్ట కథావస్తు విషయాన్ని చిత్రించిన నిర్దిష్ట సాహిత్య రూపం

6.3.4 రంగస్థల ప్రత్యేక చిత్రణలు

6.4 ముఖ్య విషయాలు

6.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

6.6 అభ్యాసాలు

6.7 చదువదగిన పుస్తకాలు

6.8 పదకోశం

BRAOU

## 6.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

ఈ విభాగంలో 3, 3A పట్టికలను గూర్చి చర్చించాం. వీటిని మీరు వర్గీకరణ పట్టిక, పట్టికల్లో ఇచ్చిన సూచనల ప్రకారం ఉపయోగించాలి. ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తరువాత : 1) వర్గీకరణ పట్టికలో, పట్టికలో ఏయే చోట్ల 3వ పట్టిక ఉపయోగించాల్సిన అవసరాన్ని వివరించగలుగుతారు. 2) అన్ని భాషల్లోని సృజనాత్మక సాహిత్యరూపాల రచనలను 3, 3A పట్టికల్ని ఉపయోగించి వర్గీకరించగలుగుతారు.

## 6.1 ప్రవేశిక

ఇంతకుముందు రెండు భాగాలు 1వ పట్టిక- ప్రామాణిక ఉపవిభాగాలను నాల్గవ భాగంలోనూ, 2వ పట్టిక – భౌగోళిక విభాగాలు అయిదవ భాగంలోనూ ప్రస్తావించాం. ఈ భాగం 3వ పట్టిక : సాహిత్య ఉప విభాగాలు, ఉపయోగించటాన్ని వివరిస్తుంది.

1,2 వ పట్టికలవలెగాక, ఈ పట్టిక ప్రత్యేకించి సాహిత్య వర్గ సంఖ్యల్ని నిర్మించటానికి ఎక్కువగా ఉపయోగపడుతుంది. అంతేగాక ఇది 800 సాహిత్య ప్రధానవర్గం కింద వివరించిన, నిర్దిష్ట సాహిత్యాలకు వర్గసంఖ్యలు నిర్మించటానికి మాత్రమే ఉపయోగపడుతుంది.

## 6.2 3వ పట్టికను ఉపయోగించే పద్ధతి

" ఏదైనా సాహిత్యానికి సంబంధించి నిత్యమూ వస్తున్న విషయాలకు ప్రాతినిధ్యం వహించే సంకేతాల పట్టిక అనీ, ఈ సంకేతాలు 810-890 ల మధ్య వివరించిన వేరువేరు సాహిత్యాలకు అవసరమైనపుడు చేర్చండనీ సాహిత్య ఉపవిభాగాలు : 3వ పట్టికను డి.డి.సి. నిర్వచించింది. ఈ పట్టికలో 3, 3A అను రెండు భాగాలున్నాయి. ఈ '3A' పట్టికను 19వ కూర్పులో చేర్చారు.

### 6.2.1 800 సాహిత్యం : ప్రధాన వర్గంలోని ఉపవర్గాలు

800 సాహిత్య ప్రధాన వర్గంలో వివరించిన నిర్దిష్ట సాహిత్యాల, వివిధ అవసరాల్ని తీర్చటానికి ప్రత్యేకించి ఈ 3వ పట్టికను పొందుపర్చారు. సాహిత్యంలో వచ్చిన రచనలూ, సాహిత్యంపై వచ్చిన రచనలూ ఈ 800 సాహిత్య ప్రధాన వర్గం కిందికి చేరతాయి. ఆయా భాషా కుటుంబాల వర్గాలకింద విస్తృతపరిధిలో సాహిత్య ప్రధాన వర్గాన్ని విభజించారు.

BRAOU

| | |
|---|---|
| 800 | Literature (Belles Letters) |
| 810 | American Literature in English |
| 820 | English : Anglo-Saxan Literature |
| 830 | Literatures of Germanic Languages |
| 840 | Literatures of Romance Languages |
| 850 | Italian, Romanian, Rhaeto-Romanic |
| 860 | Spanish & Portuguese Literatures |
| 870 | Italic Literatures Latin |
| 880 | Hellenic Literatures Greek |
| 890 | Literatures of other languages |

801-809 సంఖ్యల వద్ద సాహిత్యంలోని సాధారణ విషయాలను కూడా వివరించారు. ఈ విభాగాలు, ప్రామాణిక ఉపవిభాగాలు ఆధారంగా విభజించినప్పటికీ, 801 – 808 వద్ద ఇచ్చిన కొన్ని పద్దులు మాత్రం స్థానికంగా మార్పుచేయటంగాని లేదా విస్తృతం చేయటం జరిగింది.

### 6.2.2 నిర్దిష్ట సాహిత్యాల్లో ఉపవిభాగాలు

800 Literature (Balles - Lettres)

801 Philosophy and Theory

- 801.3 Value, influence, effort
- 801.9 Nature and character

802 Miscellany about literature

803 Dictionaries, Encyclopedias, concordances

805 Serial Publications

806 Organisations

807 Science & Technology

808 Rhetoric and collection

809 History, description, critical appraisal of more than one literature

3వ పట్టిక నుండి సంఖ్యల్ని తీసుకొని చేర్చడానికి వీలుగా 808 సంఖ్యను విస్తృత పరిధిలో విభజించడమైంది.

.02 Authorship and Editorial techniques

.04 Rhetoric in specific languages

.06 Rhetoric of specific kinds of composition

.1 Rhetoric of poetry

.2 Rhetoric of Drama

.3 Rhetoric of Fiction

.4 Rhetoric of Essays

.5 Rhetoric of Speech

.6 Rhetoric of Letters

.7 Rhetoric of Satire & Humour

BRAOU

808.1 - 9లో ఉండే పద్యం, నాటకం, నవల, వ్యాసాలు, ఉపన్యాసాలు, లేఖలు మొదలైన వాటిని యధాతథంగా మళ్లీ 810-890 వర్గసంఖ్యల మధ్య వివిధ భాషాసాహిత్యాల కింద గమనిస్తాం. ఉదాహరణకు:

820 English literature

821 Poetry

822 Drama

823 Fiction

824 Essays

825 Speeches

826 Letters

827 Satire & Humour

828 Miscellaneous writings

ఈ చివరి అంకెలు సాహిత ఉపవిభాగాలు అయిన 3వ పట్టిక నుండి తీసికొని, 800 ప్రధాన వర్గంలోని నిర్దిష్ట సాహిత్యభాషతో సంశ్లేషణ చేయటమైంది.

### 6.2.3 3వ పట్టిక సారాంశం

3వ పట్టిక సారాంశం ఈ కిందివిధంగా ఉంది.

-01-07 Standard subdivisions

-08 Collections

-09 History, description, critical appraisal

-1 Poetry

-2 Drama

-3 Fiction

-4 Essays

-5 Speeches

-6 Letters

-7 Satire and Humour

-8 Miscellaneous Writings

ఈ -1-8 మధ్య వివరించిన సాహిత్య ప్రక్రియలు (రూపాలు) ఒక్కొక్కటి పునర్విభజించటమైంది.

a) రెండు సున్నాలు కలిపి ఉంచిన ప్రామాణిక ఉపవిభాగాలు. ఉదా :

-1001-1007 Standard subdivisions of poetry

b) విభిన్న సాహిత్యరూపాలు. ఉదా :

-1 Poetry

- -102 Dramatic
- -103 Epic
- -104 Lyric and balladic
- -105 Diadactic
- -106 Descriptive
- -107 Satirical and Humourary
- -108 Light and ephemeral verse

-2 Drama

- -202 For radio and television
- -203 For motion pictures
- -205 Specific kinds of drama
- -2051 Tragedy and serious drama
- -2052 Comedy and melodrama

-3 Fiction

- -301 Short stories
- -306 Cartoon fiction (Comics)
- -308 Specific types of fiction

BRAOU

c) వర్గీకరణ పట్టిక నుండి తీసుకొన్న యుగవిభజన. ఉదా :

-11 -19 Poetry from specific periods

-21 -29 Drama of specific periods

-31 -39 Fiction of specific periods

### 6.2.4 సంఖ్యల సంశ్లేషణం

వర్గీకరణ పట్టిక (Schedules) నుండి సాహిత్యాల మూలసంఖ్యను తీసికొని, తత్సంబంధిత సాహిత్య ఉపవిభాగ సంకేత చిహ్నాన్ని, 3వ పట్టిక నుండి తీసికొని కలపటాన్ని సాహిత్య ప్రధాన వర్గంలో సంఖ్యల సంశ్లేషణమవుతుంది. 8వ అంకె సాహిత్య వర్గమూలసంఖ్య. దీనికి ఏ భాష సంఖ్యను చేర్చితే, ఆ నిర్దిష్ట భాషా సాహిత్య వర్గమూలసంఖ్య ఏర్పడుతుంది. వర్గీకరణ పట్టికలోని మూలసంఖ్యలకు 3వ పట్టికతో కలిపి వర్గసంఖ్యలు పొందుపర్చటమవుతుంది. నిర్దిష్ట భాషా సాహిత్యాలకు వర్గసంఖ్యలు పొందుపరిచే విధానం ఈ కింద విపులీకరించడమైంది.

810-890 Literatures of specific languages (vol.2 : P 1398-1400)

వర్గసంఖ్యల వద్దనున్న పువ్వుగుర్తుల యొక్క వివరణను అధోజ్ఞాపికద్వారా సూచించబడింది. వర్గసంఖ్యల సంశ్లేషణ విధానాన్ని ఈ కింది పట్టిక మచ్చునకు తెలియజేస్తుంది.

BRAOU

| Literature | Base Number | Poetry | Drama | Fiction | Short Stories |
|---|---|---|---|---|---|
| | | -1 | -2 | -3 | -301 |
| American | 81 | 811 | 812 | 813 | 813.01 |
| English | 82 | 821 | 822 | 823 | 823.01 |
| German | 83 | 831 | 832 | 833 | 833.01 |
| French | 84 | 841 | 842 | 843 | 843.01 |
| Italian | 85 | 851 | 852 | 853 | 853.01 |
| Spanish | 86 | 861 | 862 | 863 | 863.01 |
| Latin | 87 | 871 | 872 | 873 | 873.01 |
| Greek | 88 | 881 | 882 | 883 | 883.01 |
| Punjabi | 891.42 | 891.421 | 891.422 | 891.423 | 891.423.01 |
| Hindi | 891.43 | 891.431 | 891.432 | 891.433 | 891.433.01 |
| Marathi | 891.46 | 891.461 | 891.462 | 891.463 | 891.463.01 |
| Telugu | 894.827 | 894.8271 | 894.8272 | 894.8273 | 894.827301 |

అవగాహన ప్రశ్నలు - 1

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి :

a) Italian Drama

b) Spanish Poetry

c) Tamil Fiction

d) Bengali Poetry

e) Marathi Short Stories

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 6.2.5 నిర్దిష్ట రచయితల రచనల వర్గీకరణం

ఒక్కొక్క సాహిత్య రచయిత రచనలకు వర్గసంఖ్యలు ఇచ్చేటపుడు, సాధారణంగా మూడు లేదా నాలుగు అంచెల్లో ఇవ్వవలసి ఉంటుంది.

BRAOU

మూలసంఖ్య + రూపం + యుగం

(Base Number + Farm + Period)

1వ అంచె : వర్గీకరణ పట్టికలో 810–890 మధ్య ఉండే సంఖ్య వరుసను తెలిపే, నిర్దిష్ట వర్గసంఖ్యను కనుక్కోవాలి. ఇది ప్రధానంగా భాష సంఖ్య అయి, 8వ అంకెను ముందు కలిగి ఉంటుంది.

ఉదా : 82 English Literature

2వ అంచె : సాహిత్య రూపానికి సరిపడే ఉపవిభాగాన్ని కనుక్కోండి.

ఉదా : 1. Poetry. దీన్ని మూలసంఖ్యకు చేర్చండి.

ఉదా : English Poetry 821.

3వ అంచె : వర్గీకరణ పట్టికలో 810–890 మధ్యలో సంబంధిత సాహిత్య వర్గ సంఖ్య వద్ద యుగ పట్టిక ఉన్నదో లేదో చూడండి. ఉంటే నాలుగవ అంచెకు వెళ్ళండి. లేనట్లయితే, లేదా దాన్ని ఉపయోగించనట్లయితే సంఖ్య పూర్తయింది.

4వ అంచె : సంబంధిత యుగ సంఖ్యను ఎంచుకోండి.

ఉదా : Elizabethan period in English Literature of Great Britain-3.

If we look under 820 Literature of English and Anglo-Saxton Languages, there are period tables for English. There is a specific sub-table for Great Britain.

| | | |
|---|---|---|
| 1 | Early English Period | 1066-1400 |
| 2 | Pre-Elizabethan period | 1400-1558 |
| 3 | Elizabethan period | 1558-1625 |
| 4 | Post-Elizabethan period | 1625-1702 |
| 5 | Queen Anne Period | 1702-1745 |
| 6 | Later 18th Century | 1745-1800 |
| 7 | Early 19th Century | 1800-1837 |
| 8 | Victorian period | 1837-1900 |
| 9 | 1900 | |
| 91 | 20th Century | |
| 912 | Early 1900-1945 | |
| 914 | Later 1945- | |

ఈ కింది దేశాలకు ప్రత్యేక పట్టికలిచ్చారు.

దక్షిణాఫ్రికా మినహా మిగిలిన ఆఫ్రికా దేశాలకు :

Asian Countries

Australia

Great Britain

Ireland

New Zealand

South Africa

BRAOU

ఉదాహరణలు :

i) కొందరు ఇంగ్లీషు రచయితలకు ఇచ్చిన వర్గసంఖ్యలు :

a) The Poetry of Chaucer (1340-1400)

| | |
|---|---|
| 82 | Base number for English Literature |
| 1 | Form : Poetry (Table-3) |
| 1 | Period (Early English period) |

82 + 1 + 1 = 821.1

b) *Lycidas* by John Milton (1608-1674)

82 + 1 (Poetry) + 4 (Period : Post - Elizabethan) = 821.4

c) Poems of John Keats (1795-1821)

82 + 1 (Poetry) + 7 (Early 19th Century) = 821.7

d) Men and Women and other poems : Robert Browing (1812-1889)

82 + 1 (Poetry) + 8 (Victorian Period) = 821.8

e) Selected poems by Alfred Tennyson (1809-1892)

82 + 1 (Poetry) + 8 (Victorian Period) = 821.8

అదేవిధంగా,

f) *The Alchemist* by Ben Johnson (1572-1637)

82 + 2 (Drama : Table-3) + 3 (period) = 822.3

g) *Great Expectations* by Charles Dickens (1812-1870)

82 + 3 (Fiction) + 8 (Period) = 823.8

ii) అమెరికను ఇంగ్లీషు రచయితలకు వర్గసంఖ్యలు :

గమనిక : అమెరికను రచయితలకు వర్గీకరణ పట్టికలో 810 వర్గసంఖ్య వద్ద ప్రత్యేక యుగ పట్టిక ఇచ్చారు. (Vol.2 Page No. 1401)

a) *The wings of the Dove* by Henry James (1843-1916)

81 + 3 (Fiction) + 4 (period) = 813.4

b) Wallance Stevens (1979-1) : *The critical Heritage*

81 + 1 (Form) + 52 (period) = 811.52

c) James Fenimore Cooper (1789-1851) : A collection of Critical Essays

81 + 4 (Form, Essays) + 2 (period) = 814.2

d) Poetry of James Fenimore Cooper (1789-1851)

81 + 1 (Form : Poetry) + 4 = 811.4

iii) జర్మను, ఫ్రెంచి, ఇటాలియను, స్పానిష్, తదితర సాహిత్య రచయితలకు వర్గసంఖ్యలనివ్వటం:

a) J.W.Goethe (1749-1832) : *Faust*

83 (German) + 1 (Poetry) + 5 = 831.5

(5 period of limitation 1625 - 1750)

b) Alexandre Dumas (1802-1870) : *The three Musketeers*

84 (French) + 3 (Fiction) + 6 (period) = 843.6

c) Anton Chekhov (1860-1940) : The cherry orchard - A comedy in four Acts

891.7 (Russian) + 20523 (Comedy) + 3 (19th Century) = 891.7205233

d) *Komos* : Greek Ancient Drama

88 + 2 (Drama) + 1 (Period) = 882.01

882.0 సంఖ్యకు Period Table నుండి ప్రాచీన గ్రీకు సాహిత్య సంకేతాన్ని చేర్చండి.

BRAOU

e) *Life is a Dream* : Pedro Calderon (1600-1681)

86 (Spanish) + 2 (Drama) + 3 = 862.3

(3, స్వర్ణయుగం 1516-1700)

అవగాహన ప్రశ్నలు - **2**

ఈ కింది సాహిత్య రచనల్ని వర్గీకరించండి :

a) *School for Husbands* : Baptiste poquelin (1622-1673) (French Drama)

b) *Fashion or life in New York* : Anna Cora Mowath (1819-1970) (American Plays)

c) *Kabuki* by Chikamatsu (1653-1724) (Japanese Drama)

d) *The Frogs and the clouds* : Aristophanes (448-380 B.C.) (Ancient Greek Comedies)

e) Writing and reading in Henry James (1843-1916)

f) Jane Austen's (1775-1817) Heroines, Intimacy in Human Relationships

g) *The Botanions* by Henri James (1843-1916)

h) Yeast : Poems (Yeast 1919-1935)

i) *Comus* : John Milton (1608-1674)

j) The Poetry of chaucer by John Champlin (1933- )

k) Selected poems of Robert Browing (1812-1889)

l) *The English Teacher* : R.K. Narayan (1906- )

BRAOU

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

iv) భారతీయ భాషా సాహిత్యాలకు వర్గసంఖ్యలనివ్వటం :

891.4 వర్గసంఖ్య కింద భారతీయ భాషా సాహిత్యాల్ని వివరించారు. ఆధునిక 'ఇండిక్' సాహిత్యాలు (ప్రాకృతం), 894.8 ద్రావిడ భాషలు. ఈ భాషా సాహిత్యాలకు Period tables వేర్వేరుగా ఇచ్చారు.

| Modern Indic Literatures | Dravidian Literatures |
|---|---|
| 1 To . 1345 | 1 To 1345 |
| 2 1345 - 1645 | 2 1345 - 1645 |
| 3 1645 - 1845 | 3 1645 - 1845 |

| | | | |
|---|---|---|---|
| 4 | 1845 - 1895 | 4 | 1845 - 1895 |
| 5 | 1895 - 1920 | 5 | 1895 - 1920 |
| 6 | 1920 - 1940 | 6 | 1920 - 1940 |
| 7 | 1940 - | 7 | 1940 - |

ఉదాహరణలు :

a) *Preeti Kavya Bhushan* by Ramkher Tripati (A contemporary Hindi writer)

891.43 + 1 (poetry) + 7 (period) = 891.4317

b) Prem Chand (1880 - 1936) : *Chess Players*

891.43 + 3 (Fiction) + 5 (period) = 891.4335

c) Secret of culture and other stories by Prem chand (1806 - 1936)

891.43 + 3 (Fiction) + 5 (period) = 891.433 5

(ప్రేమ్‌చంద్ అన్ని నవలలు కూడా ఒకే వర్గసంఖ్యను కలిగి ఉంటాయి)

d) *Binodini* : A Novel by Rabindranath Tagore (1861 - 1941)

891.44 (Bengali Literature) + 3 (Form) + 5 (period) = 891.443 5

e) *Chaturanga* -Bengali Novel by Rabindranath Tagore

891.44 + 3 (Form) + 5 (period) = 891.443 5

f) *Vidhata* : A Novel by Challa Subrahmanyam (A contemporary Telugu writer)

894.827 (Telugu Literature) + 3 (Form) + 7 (period) = 894.827 37

g) Paleosiberian poetry 894.6

ఇక్కడ 3వ పట్టిక నుండి కవిత్వరూపానికి (poetry form) '1' అంకెను కవిత్వానికి (poetry) కి తీసుకోరాదు. ఎందుకంటే 894.6 సంఖ్య వద్ద పువ్వుగుర్తుగాని, సరియైన సూచనలుగాని లేవు.

అవగాహన ప్రశ్నలు - 3

ఈ కింది భారతీయ భాషా సాహిత్యాల్లోని రచనల్ని వర్గీకరించండి.

a) 19th Century Hindi Fiction

b) *Gora* : Rabindranath Tagore (1861-1941)

c) *Viswambhara* : C.Narayana Reddy (1931-) (poetry)

d) *Cheekatlo Satruvu* : A novel by Magunta Dayakar (A contemporary Telugu writer)

e) *Kagaz Te Kanvas* : Amrita Pritam (Born 1919)

f) *Chora Bali* : Bishnu Day (Born 1909)

గమనిక : i) కింద ఇచ్చిన స్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 6.2.6 సాహిత్య సమీక్షలు (పరిశీలనలు), సంకలనాలు

i) సాధారణ సాహిత్యం

సాహిత్య సాధారణ రచనలు అయిన సాహిత్య సంకలనాలు, సాహిత్య చరిత్రలు, సాహిత్య విమర్శలు (సమీక్షలు) మొదలైనవి 808 వర్గసంఖ్య కింద వర్గీకరించాలి.

808.8 Collections from more than one Literature

809 History, description, critical appraisal of more than one literature

a) Collections of 17th century literature

808.8 Collections from more than one literature

808.8001-8005 Collections from specific periods 808.800 మూలసంఖ్యకు, 1వ పట్టిక, Standard subdivisions 0901-0905 గల సంఖ్యలలో 090 తరువాత వచ్చే సంఖ్యను కలపాలి.

09032 17th Century (Table-1)

32 09032 సంఖ్యలో 090 తరువాత భాగం

808.800 + 32 = 808.80032

BRAOU

b) Anthology of 20th century literature

808.800 Collections from specific period (base number)

0904 20th century, 1900-1999

4 0904 లో నున్న '4' అంకెను కలపాలి.

808.800 + 4 = 808.8004

c) Collections of Epic poetry

808.81 Collections of poetry

808.812-818 Specific Kinds

808.81 మూలసంఖ్యకూ, 3వ పట్టిక – Subdivisions of individual literatures లో 102–108 సంకేతాలలో 10 తరువాత వచ్చే సంఖ్యను కలపాలి.

103 Epic Poetry (103 సంఖ్యలోని '3' అంకెను కలపాలి.

808.81 + 3 = 808.813

d) History of 18th Century Literature

809.01 - 05 Literature from specific periods

మూలసంఖ్య '8' కు 1వ పట్టిక Standard subdivisions లో 0901-0905 మధ్యగల అవసరమైన యుగసంఖ్యను కలపాలి)

| | |
|---|---|
| 09033 | 18th Century (Table-1) |

8 + 09033 = 809.033

e) History of epic poetry and critical appraisal

| | |
|---|---|
| 809.1 - 7 | History of Literature in specific forms<br>809 మూలసంఖ్యకు, 808.81-808.87ల మధ్య గల అవసరమైన సంకేతాల్ని 808.8 తరువాత వచ్చే సంఖ్యకు కలపాలి. |
| 808.81 | Collections of poetry, |
| 1 | Poetry (808.81 లో నున్న '1'ను కలపాలి) |
| 808.812 - 818 | Specific Kinds<br>808.81 మూలసంఖ్యకు, 3వ పట్టిక- Subdivisions of individual literatures లో 02-108 సంకేతాలలో 10 తరవాత వచ్చేసంఖ్యను కలపాలి. |
| 103 | Epic poetry (Table-3) |
| 3 | 103 సంఖ్యలోని '3' అంకెను కలపాలి. |

809 + 1 + 3 = 809.13

## అవగాహన ప్రశ్నలు - 4

ఈ కింది సాహిత్య రచనల్ని వర్గీకరించండి:

a) History of 20th century poetry
b) Collection of 17th century literature
c) Collections of Dramatic poetry
d) Collections of Descriptive speeches
e) History and critical appraisal of one-act plays.

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

ii) నిర్దిష్ట సాహిత్యాలు :

నిర్దిష్ట భాషాసాహిత్యాల్ని 810-890 సంఖ్యల్లో వర్గీకరించాలి. నిర్దిష్ట భాషా సాహిత్యాలకు చెందిన సంకలనాలు, సమీక్షలనూ, నిర్దిష్ట సాహిత్యాన్ని 810-890 సంఖ్యలకింద వర్గీకరించాలి. ఈ సంఖ్యలకి, 3వ పట్టిక – Sub-divisions of individual literature లోని అవసరమైన అంకెలను కలపాలి.

BRAOU

ఉదాహరణకు :

a) An anthology of English Literature 820.8

| | |
|---|---|
| 820 | Literature of *English and Anglo-Saxon Languages |
| 82 | Base number of English Literature<br>810-890 కింద ఒక్కొక్క సాహిత్యానికి ఇచ్చిన * గుర్తు సూచనను అనుసరించి, ప్రాతినిధ్యం గల మూలసంఖ్యకు, 3వ పట్టిక – Sub divisions of individual literatures లోని 01-89 మధ్యగల అవసరమైన అంకెలను కలపాలి. |
| 08 | Collections (Table-3) |

82 + 08 = 820.8 Anthology of English Literature

b) An anthology of Telugu Literature 894.827 08

| | |
|---|---|
| 894.827 | *Telugu Literature<br>810-890 వద్ద 3వ పట్టిక ఉపయోగానికి సూచన ఉంది. |
| 08 | Collections (Table-3) |

c) History of Hindi Literature 891.4309

| | |
|---|---|
| 891.43 | *Hindi Literature |
| 09 | History, Description, Critical Appraisal (Table-3) |

d) History of 20th Century Marathi Literature 891.460 9005

| | |
|---|---|
| 891.46 | *Marathi Literature |
| 09 | History, Description, Critical appraisal (Table-3) |
| 09001 - 09009 | Literature from specific periods<br>0900 సంకేత చిహ్నానికి నిర్దిష్ట సాహిత్యాల కింద ఇచ్చిన Period Table నుండి నిర్దిష్ట కాలాన్ని చేర్చండి. |
| 5 | 1895 - 1920 (Period Table for specific modern Indic literatures given at 891.4) |
| 09005 | 20th Century |

891.46 + 0900 + 5 = 891.460 9005

BRAOU

## అవగాహన ప్రశ్నలు - 5

ఈ కింది సాహిత్య రచనల్ని వర్గీకరించండి :

a) A History of Indian Literature from Vedic times to the present day.

b) Nineteenth Century Telugu Literature

c) Modern Hindi Literature

d) History of French Literature in the 18th Century.

e) A History of urdu literature in the late 19th century.

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

### 6.2.7 నిర్దిష్ట భాషా సాహిత్యాలు, రూపాలు

నిర్దిష్ట భాషా సాహిత్య రూపాలకు సంబంధించిన రచనలకు, ఆ భాషకు సంబంధించిన సాహిత్యంలో వర్గీకరించి, రూపం సంఖ్యను 3వ పట్టిక నుండి తీసుకొని కలపాలి.

a) American Epic Poetry

810 *American Literature in English

81 Base number

103 Epic poetry (Table-3)

81 + 103 = 811.03

b) Anthology of American Epic poetry

81 Base number for American Literature

103 *Epic poetry (Table-3)

పువ్వు గుర్తు అధోజ్ఞాపికద్వారా 1-8 వద్ద ఇచ్చిన సూచనలను అనుసరించి కలపాలి.

08 Collections (-1-8 specific forms)

81 + 103 + 08 = 811.030 8

c) A History of American Odes

81 + 1043 (Table 3) + 09 = 811.043 09

d) A periodical of American Dramatic poetry

81 + 102 + 05 (1-8 వద్దగల Standard sub divisions for Journal కు అనుసూచనలను అనుసరించి అవసరమైన అంకెలను కలపాలి)

e) Encyclopaedia of Telugu Epic Poetry

894.827 + 103 + 03 = 894.827103 03

f) Anthology of comedy in French

84 (Base Number) + 20523 comedy (Table-3) + 08 = 842.052308

g) An anthology of American poetry

81 + 1008 (Table-3) = 811.008

h) Critical appraisal of Telugu Poetry

894.827 + 1009 = 894.827 1009

j) Modern American Fiction 813.5

81 American Literature (Base Number)

31-39 Fiction for specific periods

BRAOU

నిర్దిష్ట సాహిత్యం కింద ఇచ్చిన period table లో గల అవసరమైన సంకేతాన్ని '3' అంకెకు కలపాలి.

5 20th Century

81 + 3 + 5 = 813.5

## అవగాహన ప్రశ్నలు - 6

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి:

a) A Journal of Telugu short stories

b) A Dictionary of Bengali Epic poetry

c) Critical appraisal of science fiction in Telugu poetry.

d) Chinese Poetry : An Anthology

e) Critical appraisal of SanskritDrama

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

BRAOU

## 6.2.8 నిర్దిష్ట భాషా సాహిత్యం, రూపం, కాలం

సంకలనాలు, చరిత్ర, నిర్దిష్ట సాహిత్య రచనల సమీక్షలు, రూపాలు, కాలం, ఈ కింది నమూనా ప్రకారం వర్గీకరించటం జరిగింది.

మూలసంఖ్య + రూపం (3వ పట్టిక) + కాలం ( ఆయా భాషా సాహిత్యాల వర్గీకరణ పట్టిక కింద తీసుకున్నారు) + 08/09

ఉదాహరణలు :

a) An Anthology from Modern American Fiction

81 American Literature (base number)

31-39 Fiction for specific periods

'3' అంకెకు నిర్దిష్ట సాహిత్యం కింద ఇచ్చిన period table లోని సంకేత చిహ్నాన్ని చేర్చండి. దానికి 1001-1009 మధ్య అవసరమైన అంకెలను, అనగా 10 తరువాత వచ్చిన అంకెలను చేర్చండి.

5 20th Century

08 Collections (1008లోని '08' సంఖ్యను కలపాలి)

81 + 3 + 5 + 08 = 813.508

b) Critical appraisal of 20th Century American Poetry

81 (Base + 1 (Form) + 5 (period) + 09 (Critical appraisal : Table 3) = 811.509

అదేవిధంగా,

c) An Anthology of Later 19th Century American Poetry

81 + 1 (poetry) + 4 (period) + 08 (సంకలనం 3వ పట్టిక 1008 నుండి) = 811.408

d) Critical appraisal of Sanskrit Drama of Earliest period.

891.2 + 2 (Drama) + 1 (period) + 09 (Critical appraisal) = 891.221 09

అవగాహన ప్రశ్నలు - 7

a) Critical appraisal of 17th Century Spanish Novel

b) Collection of Victorian English Poetry

c) Critical appraisal of Contemporary Telugu Poetry

d) Critical appraisal of Punjabi Satirical Poetry

e) Collection of Contemporary Urdu Poetry

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 6.3 3 A పట్టికను ఉపయోగించటం

810-890 ల మధ్య సంఖ్యల్లో వివరించిన నిర్దిష్ట భాషా సాహిత్యాలకు సంబంధించి వివిధ అవసరాలు తీర్చటానికి 3వ పట్టిక ప్రత్యేకించి పొందుపర్చారని ముందు మనం తెలుసుకున్నాం. ఈ 3A పట్టిక, 3వ పట్టికకు అనుబంధంగా 19వ కూర్పులో చేర్చారు. వివిధచోట్ల సామాన్య భావనలు పునరావృతం కాకుండా చేయటమే ఈ 3A పట్టిక ప్రధానోద్దేశం.

ఉదా : -08 సంకలనం -09 చరిత్ర, వ్యాఖ్యానం, సమీక్ష, వివిధ సాహిత్యరూపాల్లో కూడా దీనిని ఉపయోగిస్తారు. ఈ 3A పట్టిక అధారంగా, వివిధచోట్ల ఇచ్చిన సూచనల ప్రకారం, ఈ పట్టికలోని సామాన్య భావనల్ని మనం చేర్చుకోవాలి.

3 A పట్టిక ఈ కింది భావనలకు సంకేత చిహ్నాల్ని సమకూరుస్తుంది.

-1 Literature displaying specific features

-2 Literature displaying specific elements

-3 Literature dealing with specific themes and subjects

-4 Literature emphasizing subject values

-8 Literature for and by various specific racial, ethnic, national groups

-9 Literature for and by other specific kinds of persons

3A పట్టికను ఉపయోగించు రచనల్ని ఈ కింది విధంగా విభజించవచ్చు.

1) నిర్దిష్ట ఇతివృత్తాల్ని వివరించే సాధారణ సాహిత్యం.

2) నిర్దిష్ట భాషా సాహిత్యాల్లో, నిర్దిష్ట ఇతివృత్తాల ప్రదర్శన.

3) నిర్దిష్ట సాహిత్య రూపాల్లో నిర్దిష్ట ఇతివృత్తాల ప్రదర్శన.

4) రంగస్థలంలో ప్రత్యేక అంశాల ప్రదర్శన (792.09)

### 6.3.1 సాధారణ సాహిత్యాల్లో నిర్దిష్ట ఇతివృత్తాల ప్రదర్శన

అనేక సాహిత్యాలకు సంబంధించిన సంకలనాలు (808.8), చరిత్ర, వ్యాఖ్యానం, సమీక్షలు వచ్చినపుడు ఈ 3A పట్టికను ఉపయోగించాలి.

a) A collection of literature featuring Romanticism.

808.801 - 803 Collections displaying specific features

808.80 మూలసంఖ్యకు 3A పట్టిక నుండి 1-3 మధ్య అవసరమైన సంకేత చిహ్నాల్ని కలపాలి.

145 Romanticism (Table-3A)

808.80 + 145 = 808.80145

b) Collection of Poetry on Symbolism

808.819 Poetry displaying specific features.

808.819 మూలసంఖ్యకు 3A పట్టిక నుండి 1-3 మధ్య అవసరమైన సంకేత చిహ్నాల్నికలపాలి.

15 Symbolism (Table - 3A)

808.819 + 15 = 808 819 15

c) Critical appraisal of poetry on Social themes 809.193 55

809 History, description, critical appraisal of more than one literature.

809.1 - 7 Literature in specific forms.

809 మూలసంఖ్యకు, 308.8 లోని 808.81 - 87 మధ్యగల అవసరమైన సంఖ్యల్ని చేర్చండి.

808.819 Poetry displaying specific features.

3A పట్టిక నుండి 1-3 మధ్యగల సంకేత చిహ్నాల్ని చేర్చండి.

355 Social themes (Table - 3A)

808.819355 Poetry on Social themes

19355 808.819355 లోని 19355 సంఖ్యను కలపాలి.

809 + 19355 = 809.193 55

BRAOU

b) Critical appraisal of Punjabi Satirical poetry by the writers living in UK.

| | |
|---|---|
| 891.42 107 | Satirical Poetry (Punjabi) |
| 09 | Critical appraisal (Table-3)<br>3A పట్టిక నుండి 1–9 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని తీసుకొని 09కు చేర్చండని సూచన. |
| 93-99 | For and by persons resident in specific continents, countries, localities<br>2వ పట్టిక నుండి 3–9 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని (ప్రదేశాల్ని) తీసుకొని 9 అంకెకు చేర్చండి. |
| 41 | UK (Table-2) |

891.42 + 107 + 09 + 9 + 41 = 891.421 070 994 1

c) History of 20th century English Poetry depicting realism 821.910 912

| | |
|---|---|
| 821 | English poetry |
| 11-19 | Poetry for specific periods (Table-3) |
| 91 | 20th century (820 వద్ద period table ఇచ్చారు) |
| 09 | History (3వ పట్టికలోని 1009 సంఖ్యనుండి తీసుకోవాలి) |
| 12 | Realism (3A పట్టికలోనిది) |

821 + 91 + 09 + 12 = 821.910 912

BRAOU

### అవగాహన ప్రశ్నలు - 10

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి :

a) Abstract concepts in German Fiction.

b) Collection of Victorian English Poetry for youngmen.

c) Collection of contemporary urdu poetry by youngmen.

d) A collection of Western fiction in America written by writers living in UK.

e) Contemporary Telugu poetry written by poets living in USA : An Anthology.

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

### 6.3.4 రంగస్థల ప్రత్యేక ప్రయోగాంశాలు

సాహిత్యానికి, రంగస్థలానికి మధ్యగల సహజసంబంధంవల్ల వర్గసంఖ్య 792లో, 3A పట్టికను ఉపయోగించటమవుతుంది.

792.0909 Special Aspects (Theatre)

792.0909 వద్ద ఇచ్చిన మధ్యస్థ శీర్షికల ప్రకారం, 3A పట్టికనుండి 1–3 మధ్యగల సంకేత చిహ్నాల్ని ఎన్నుకొని 792.0909 మూలసంఖ్యకు కలపాలి.

792.1 - 792.8 Specific kinds of Dramatic performance 792లోని 792.01–09 మధ్యగల * గుర్తు ఉన్న sub divisions కు కలపాలి.

ఉదాహరణలు :

a) Treatment of technical themes in Theatre

792.0909 Theatre + 356 Technical themes (Table 3A) = 792.090 9356

b) Theatrical characters : A Study

792.1 - 792.8 Specific kinds of dramatic performance

ఇక్కడ ఇచ్చిన ఉపవిభజనలను (Sub divisions) 792.04 - 09 సంఖ్యలమధ్య మళ్లీ యధాతథంగా విభజించాలి. 792.07 సంఖ్యలో 3A పట్టిక ఉపయోగించినందువల్ల 792.1 - 792.8 మధ్యగల సంఖ్యల్ని dagger(+) గుర్తుతో సూచించడమైంది. దీనిని 792.0909 ద్వారా 3A పట్టికలోని సంఖ్యలను కలిపి విస్తృత పరచాలి.

ఈ కింది అంశాల్ని చూడండి :

Special Aspects of Tragedy Theatre

792.1 Tragedy and serious drama

792.1 + 0909 (farm 792.0909) = 792.109 09

BRAOU

Special Aspects of Melodrama Theatre

792.27 + Melodrama

792.27 + 0909 (From 792.0909) = 792.270 909

ఉదాహరణలు :

a) Dialogues in a comedy play

792.23 + 0909 + 26 (Table-3A) = 792.230 90926

b) Social Themes in comedies

792.23 + 0909 + 355 (Table-3A) = 792.230 909355

హెచ్చరిక : 792.0909 సంఖ్యకు, 3A పట్టికలోని 1–3 సంకేత చిహ్నాల్ని మాత్రమే ఉపయోగించండని పరిమితం చేయుటమైంది.

## అవగాహన ప్రశ్నలు - 11

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి :

a) Theatrical Dialogues

b) Treatment of literary themes in Theatre.

c) Treatment of moral qualities in Theatre.

d) Dialogues in a Historical Drama.

e) Treatment of friendship in theatre.

f) Idealism in staging of serious drama.

g) A study of Theatrical romanticism.

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 6.4 ముఖ్య విషయాలు

ఈ భాగంలో 3వ పట్టిక గురించి ప్రస్తావించాం. ఈ పట్టికల్ని ఉపయోగించి వివిధ విషయాలకు (Subjects) వర్గసంఖ్యల్ని నిర్మించాం. 3వ పట్టిక దాని అనుబంధం అయిన 3A పట్టిక ప్రధానంగా 810-890 మధ్యగల నిర్దిష్ట భాషా సాహిత్యాల వర్గసంఖ్యలకు ఉపయోగించాలి.

## 6.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. a) 852
   b) 861
   c) 894.8113
   d) 891.441
   e) 891.46301
2. a) 842.4
   b) 812.3
   c) 895.623
   d) 882.05231
   e) 813.4
   f) 823.7
   g) 813.4
   h) 821.9
   i) 821.4
   j) 821.1
   k) 821.7
   l) 821.2
3. a) 891.433 4
   b) 891.443
   c) 894.827 16
   d) 894.827 37
   e) 891.423 5

BRAOU

f) 891.443 5

4. a) 809.104

   b) 808.800 31

   c) 808.812

   d) 808.859 22

   e) 809.241

5. a) 891.109

   b) 894.827 090 04

   c) 891.430 900 7

   d) 840.900 5

   e) 891.439 090 04

6. a) 894.827 301 05

   b) 891.441 030 3

   c) 894.827 308 760 09

   d) 895.110 08

   e) 891.210 09

7. a) 863.309

   b) 821.808

   c) 894.827 170 9

   d) 891.421 070 9

   e) 891.439 170 8

8. a) 808.801 3

   b) 808.819 13

   c) 808.829 355

   d) 809.927

9. a) 895.609 37

   b) 891.440 935 8

   c) 820.992 84

   d) 820.992 84

   e) 820.809 171 7

10. a) 833.093 8

    b) 821.808 092 836

    c) 891.439 080 928 36

    d) 813.087 409 941

    e) 894.827 170 809 73

11. a) 792.090 926

    b) 792.090 935 7

    c) 792.090 935 3

    d) 792.140 909 26

    e) 792.090 935 3

BRAOU

f) 792.109 091 3

g) 792.090 914 5

## 6.6 అభ్యాసాలు

1. మీ గ్రంథాలయం (లేదా ఏ గ్రంథాలయమైనాసరే) నుంచి ఆధునిక భారతీయ భాషా సాహిత్యాల వర్గం నుండి 20 పుస్తకాల్ని తీసుకొని, ఆ రచనల్లో విషయక్రమాన్ని బట్టి సమాన సంబంధ వర్గ సంఖ్యల్నీ, డి.డి.సి. 19వ కూర్పునూ ఉపయోగించి నిర్మించండి.
2. మీ గ్రంథాలయం (లేదా మీ ప్రాంతంలోని ఏ గ్రంథాలయమైనాసరే) నుంచి ఇంగ్లీషు సాహిత్యంపై 10 పుస్తకాల్ని తీసుకొని డి.డి.సి. 19వ కూర్పు ననుసరించి వర్గసంఖ్యల్ని ఇవ్వండి.
3. డి.డి.సి. 19వ కూర్పులో Sub divisions of individual literatures-3, 3A పట్టికలను 18వ కూర్పుతో సరిపోల్చండి.

## 6.7 చదువదగిన పుస్తకాలు


Batty, CD. *An introduction to the Nineteenth edition of the Dewey Decimal classification.* London : Cline Bingley, 1981.

*Library classification practice* (BLS-3P)/edited by G.S.Rao. New Delhi : IGNOU, 1989. (Units 3-7 of Block 1B)

*Dewey Decimal classification and Relative Index* 19th ed./Benjamin A.Custer. Albony (NY) : Forest press 1979. Vol.I : Introduction.

Dhyani, Pushpa. *Dhyani's Guide to Dewey Decimal classification.* New Delhi : Metropolitan, 1985.

*Manual on the use of the Dewey Decimal classification :* 19th edition. New York : Forest Press, 1982.

Satija, M.P. and Camaromi, John P. *Introduction to the practice of Dewey Decimal classification,* New Delhi : Sterling, 1987.


BRAOU

## 6.8 పదకోశం

Form (రూపం) : సాహిత్యాన్ని అభివ్యక్తం చేసే విధానం. ఇది నిర్దిష్ట భాషా సాహిత్యాల్లో, విభజనకు ఆలంబనంగా నిలుస్తుంది.

ఉదా : పద్యకావ్యరూపం, నాటకరూపం, నవలారూపం మొ॥

3వ పట్టిక : నిర్దిష్ట సాహిత్యాల ఉపవిభాగాలు : సాహిత్యానికి సంబంధించి నిత్యమూ వస్తున్న విషయాలకు సంకేత చిహ్నాల్ని కల్పించే పట్టిక. పద్యకావ్యం, నాటకం, నవల, వ్యాసాలు మొదలైన అంశాలతో కూడి ఉంటుంది.

4వ పట్టిక – వేర్వేరు భాషా ఉపవిభాగాలు : భాషకు సంబంధించి అనునిత్యమూ వస్తున్న విషయాలకు, సంకేత చిహ్నాల్ని కల్పించే పట్టిక. ఇది వ్యుత్పత్తి పదకోశం, నిఘంటువు, వ్యాకరణం మొ॥ అంశాలతో కూడి ఉంటుంది.

# భాగం-7 : 4 నుండి 7 పట్టికలను ఉపయోగించటం

విషయక్రమం :

7.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

7.1 ప్రవేశిక

7.2 4వ పట్టికను ఉపయోగించటం

7.3 6వ పట్టికను ఉపయోగించటం

7.3.1 వర్గీకరణ సంఖ్యకు 6వ పట్టికనుంచి సంకేత చిహ్నాన్ని చేర్చటం.

7.3.2 వర్గీకరణ సంఖ్యకు 6, 2 పట్టికలనుంచి సంకేత చిహ్నాన్ని చేర్చటం.

7.3.3 4, 6 పట్టికల్ని కలిపి ఉపయోగించటం.

7.4 5వ పట్టికను ఉపయోగించటం

7.4.1 వర్గీకరణ పట్టికలోని సూచనలు

7.4.2 ఇతర పట్టికల ద్వారా 5వ పట్టికను ఉపయోగించటం

7.4.3 2వ పట్టికనుండి 5వ పట్టిక సంకేత చిహ్నాన్ని విస్తృతం చేయటం.

7.5 7వ పట్టికను ఉపయోగించటం

7.5.1 వర్గీకరణ పట్టికలో ఇచ్చిన సూచనల ప్రకారం 7వ పట్టికను ఉపయోగించటం

7.5.2 ప్రామాణిక ఉపవిభాగాలద్వారా 7వ పట్టికను ఉపయోగించటం.

7.5.3 ఇతర పట్టికలతో 7వ పట్టికను ఉపయోగించటం

7.6 ముఖ్య విషయాలు

7.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

7.8 అభ్యాసాలు

7.9 చదువదగిన పుస్తకాలు

7.10 పదకోశం

BRAOU

## 7.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

ఈ భాగంలో 4, 5, 6, 7 పట్టికలను ఉపయోగించటాన్ని ప్రస్తావించాం. వర్గీకరణ పట్టిక, సహాయపట్టికల్లో ఇచ్చిన సూచనల ప్రకారం మీరు ఈ పట్టికల్ని ఉపయోగించగలగాలి.

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తరువాత మీరు

- వర్గీకరణ పట్టికలోనూ, పట్టికల్లోనూ అయాచోట్ల 4,5,6,7 పట్టికలను ఉపయోగించే అవసరాన్ని విశ్లేషించగలుగుతారు.
- భాషాశాస్త్ర రచనల్ని వర్గీకరించటంలో 4వ పట్టికను ఉపయోగించగలుగుతారు.
- వర్గీకరణ పట్టికలో వర్గసంఖ్యల్ని విస్తృతం చేయటానికి 5వ పట్టికను ఉపయోగించగలుగుతారు.
- వర్గీకరణ పట్టిక, పట్టికలను బట్టి వర్గసంఖ్యల్ని విస్తృతం చేయటానికి 6వ పట్టికను ఉపయోగించగలుగుతారు.
- వర్గీకరణ పట్టిక, పట్టికలనుండి వర్గసంఖ్యల్ని విస్తృతపర్చటానికి 7వ పట్టికను ఉపయోగించగలుగుతారు.

## 7.1 ప్రవేశిక

ఇంతకుముందు 1వ పట్టిక-ప్రామాణిక ఉపవిభాగాలను నాల్గో భాగంలోనూ, 2వ పట్టిక - భౌగోళిక విభాగాలను అయిదోభాగంలోనూ, 3వ పట్టిక-సాహిత్య ఉపవిభాగాలను, ఆరోభాగంలోనూ చర్చించాము. ఈ భాగంలో మిగిలిన నాలుగు పట్టికల్ని ప్రస్తావించటం జరిగింది.

Table - 4 : Sub divisions of Individual Languages

Table - 5 : Racial, ethnic, national groups

Table - 6 : Languages

Table - 7 : Persons

1,2 పట్టికల వాడుకలో ఉన్నంత స్వేచ్ఛ, ఈ పట్టికల (మిగిలిన పట్టికల) కు వర్గసంఖ్యల నిర్మాణంలో ఉండదు. 4వ పట్టిక 400 భాషల ప్రధాన వర్గానికి ఉపయోగపడుతుంది. 5,6,7 పట్టికలు, వర్గీకరణ పట్టికలోను, పట్టికల్లోనూ ఇచ్చిన సూచనల ప్రకారం ఉపయోగించవలసి ఉంటుంది.

## 7.2 4వ పట్టిక ఉపయోగించటం

4వ పట్టిక : '' ఏ భాషకైనా సంబంధించి నిత్యమూ ఉత్పన్నమవుతున్న విషయాలకు స్థానం కల్పించి, సంకేత చిహ్నాల్ని ఇచ్చే పట్టిక. దీన్ని 420--490 మధ్య వివరించిన వేర్వేరు భాషా సంఖ్యలకు సూచనల ప్రకారం చేర్చండి'' అని భాషా ఉపవిభాగాల పట్టికను నిర్వచించవచ్చు. ఈ పట్టిక సారాంశం బట్టి, దీని స్వభావం, విషయక్రమం మీకు తెలుస్తుంది.

-1 ప్రామాణిక భాషా రూపానికి సంబంధించిన లిఖిత, అలిఖిత సంకేతాలు

-2 ప్రమాణ భాష వ్యుత్పత్తి

-3 ప్రమాణ భాషా నిఘంటువులు

-5 ప్రమాణ భాషా నిర్మాణం (వ్యాకరణం)

-7 భాష అప్రామాణిక రూపాలు

-8 ప్రామాణిక భాషా ప్రయోగం (అనువర్తిత, నిర్ణాయక భాషా శాస్త్రం)

420-490 వర్గీకరణ సంఖ్యలవద్ద ఇచ్చిన సూచనల ప్రకారం ఈ సంఖ్యల్ని వాటి ఉపవిభాగాల్ని కలపాలి.

i) 4వ పట్టిక సంకేత చిహ్నాల్ని ఉపయోగించటం

వర్గీకరణ పట్టికలో, ఒక్కొక్క భాష వద్ద పెట్టిన పువ్వు గుర్తును అనుసరించి, మూలసంఖ్యకు, 4వ పట్టిక - భాషల ఉపవిభాగాలు నుండి 01-86 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని చేర్చండని సూచన.

4వ పట్టికనుండి వివిధ సంకేతచిహ్నాల్ని ఉపయోగించి, వివిధ మూలసంఖ్యలకు అనుసంధానం చేసి చూపించిన ఈ కింది పట్టిక, 4వ పట్టిక ఉపయోగం గురించి మీకు ఒక అవగాహన వస్తుంది.

| Language | Base Number | Etymology -2 | Dictionary -3 | Grammar -5 | Readers -86 |
|---|---|---|---|---|---|
| English | 42 | 422 | 423 | 425 | 428.6 |
| German | 43 | 432 | 433 | 435 | 438.6 |
| French | 44 | 442 | 443 | 445 | 448.6 |
| Latin | 47 | 472 | 473 | 475 | 478.6 |
| Sanskrit | 491.2 | 491.22 | 491.23 | 491.25 | 491.258.6 |
| Marathi | 491.46 | 491.462 | 491.463 | 491.465 | 491.468.6 |
| Telugu | 494.827 | 494.8272 | 494.8273 | 494.8275 | 494.82786 |



BRAOU

నిర్దిష్ట భాషలకు 420-490 వద్ద, 4వ పట్టికలోని సంకేత చిహ్నాల్ని ఉపయోగించమని సాధారణ సూచనలున్నాయి. ఆ సూచనలు ఆయా భాషల దగ్గర పువ్వుగుర్తుతో కన్పిస్తాయి. మూలసంఖ్యకు 4వ పట్టిక - భాషల ఉపవిభాగాల నుండి 01-86 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని చేర్చండి. 4వ పట్టికలోని సంకేత చిహ్నాల్ని ఉపయోగించేముందు వర్గీకరణకారుడు నిర్దిష్ట భాషలకు వివరించిన 420-490 వద్ద *గుర్తు ఉందో లేదో తప్పనిసరిగా గమనించమని అర్థం.

ఉదాహరణకు :

a) English Grammar

420 English and Anglo-Saxon Languages

42 Base Number for English

వ్యాకరణం అనేది భాషాశాస్త్రంలో ఒక అంశం కాబట్టి దీన్ని 4వ పట్టికనుండి తీసుకొని కలపాలి.

5 ప్రమాణ భాషల నిర్మాణ ప్రక్రియ (రూపం) (వ్యాకరణం) (4వ పట్టిక)

42 (Base Number) + 5 (Table 4) = 425

b) Marathi Grammar

491.46 (Marathi) + 5 Grammar (Table 4) = 491.465

c) Marathi Dictionary

491.46 + 3 Dictionary (Table-4) = 491.463

d) A Dictionary of Korean language

495.7 Korean language + 3 Dictionary (Table-4) = 495.73

BRAOU

ii) 4వ పట్టికలోని సంకేత చిహ్నాల్ని వాడకూడని సందర్భాలు :

420-490 మధ్యగల సంఖ్యలకు, పువ్వు గుర్తు లేకుండా 4వ పట్టికను వాడి విస్తృతం చేయకూడదు.

ఉదాహరణకు :

e) Grammar of Assamese Language

అస్సామి భాషకు వర్గసంఖ్య 491.45. దీనికి పువ్వు గుర్తు లేదు. కాబట్టి 4వ పట్టికనుండి వ్యాకరణ సంకేత చిహ్నాన్ని వాడరాదు. అందువల్ల పై శీర్షికకు వర్గసంఖ్య 491.45.

f) Grammar of Romany (Gypsy) language

g) Etymology of Kashmiri language

iii) 6వ పట్టిక సంకేత చిహ్నాల్ని 4వ పట్టికకు ఉపయోగించటం.

ఈ కింది 4వ పట్టిక ఉపవిభాగాలకు, 6వ పట్టిక నుండి సంకేత చిహ్నాల్ని ఉపయోగించడమైంది.

-32 -39 ద్విభాషా నిఘంటువులు

-824 మాతృభాషకానివారికి అభివ్యక్తీకరణ చేయటానికి నిర్మాణాత్మక పద్ధతి సామీప్యం

-834 జాతీయ భాషకాని వారికి అభివ్యక్తీకరణ చేయటానికి శ్రవ్యభాష సామీప్యం.

-864 మాతృభాషకానివారికి -- వాచకాలు

పైన చెప్పిన భాష మౌలికాంశాల వద్ద, 6వ పట్టిక నుండి **2-9 సంకేత చిహ్నాల్ని** ఎన్నుకొని భాషకు చేర్చండని సూచనకలదు. 4,6 పట్టికల్ని కలిపి ఉపయోగించి చూపించిన ఉదాహరణల్ని ఈ భాగం 7.3లో ఇచ్చాం.

అవగాహన ప్రశ్నలు - 1

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి :

a) Grammar of Punjabi Language

b) A study of words of Sanskrit Language

c) Punctuation in Telugu Language

d) Bengali Paleography

e) Readers of Telugu Language

f) A study of words of Bengali language

g) Vocabulary of Sanskrit language

h) Readers of Marathi Language

i) Structural system of the Telugu Language.

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మూదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

BRAOU

## 7.3 6వ పట్టిక ఉపయోగం : భాషలు (Table 6 : Languages)

నిర్దిష్ట భాషలను సమాయత్తపరచిన సంకేత చిహ్నాల పట్టిక అని, దీన్ని వర్గీకరణ పట్టికలో, పట్టికల్లో ఇచ్చిన 'చేర్చండి' (add notes) అను సూచనద్వారా, ఆయా పట్టికల సంకేత చిహ్నాలకి అన్వయించాలి. దీనినే 420--490 దగ్గర, భాషలకు అంతకుముందు వివిధ అంశాలను చేర్చటానికి divided like ( ఈ విధంగా విభజించండి) అను సూచన ప్రకారం ఉపయోగించారని 6వ పట్టికను నిర్వచించటమైంది.

6వ పట్టిక సారాంశాన్ని ఈ కింద పొందుపర్చాం.

-1 Indo-European (Indo-Germanic) Languages

-2 English and Anglo-Saxon Languages.

-3 Germanic (Teutonic) Languages

-4 Romance Languages

-5 Italian, Romanian, Rhaeto-Romanic

-6 Spanish and Portuguese

-7 Italic Languages

-8 Hellenic Languages

-9 Other Languages

పై విభాగాలు ఒక్కొక్కటి, ఆరోహణక్రమంలో మళ్లీ ఉపవిభాగాలుగా విభజించారు.

ఉదాహరణకు – 6 స్పానిష్ పోర్చుగీసు భాషా కుటుంబం ఈ కింది విధంగా విభజించబడింది.

-6 Spanish and Portuguese

-61 Spanish

-67 Judeo-Spanish (Ladino)

-68 Papianaento

-69 Portuguese including Galician (Gallegan)

వర్గీకరణ పట్టిక నుండిగాని, పట్టికలనుండి గాని, ఏ సంఖ్యకైనా 'చేర్చండి' (add to) అను సూచన ఇచ్చినపుడు మాత్రమే 6వ పట్టికను ఉపయోగించాలి.

### 7.3.1 పట్టిక సంఖ్యకు 6వ పట్టికనుండి 'చేర్చండి' అను సూచనతో సంకేత చిహ్నాన్ని ఉపయోగించటం

a) Bible in Telugu

220.53-59 Bible in other languages

220.5 మూలసంఖ్యకు, 6వ పట్టిక నుండి 2–9 మధ్యగల అవసరమైన భాషల సంకేత చిహ్నాల్ని తీసుకొని చేర్చండి.

-94827 Telugu (Table 6)

220.5 + 94827 = 220 594 827

అదేవిధంగా,

b) Bible in Russian Language

220.5 (Bible) + 917 Russian (Table-6) = 220 591 71

c) Bible in German Language

220.5 + 31 German (Table-6) = 220.531

d) General encyclopaedia in Kannada

039 General encyclopaedias in other languages

039 మూలసంఖ్యకు 6వ పట్టిక నుండి 2–9 మధ్యగల అవసరమైన భాషల సంకేత చిహ్నాల్ని తీసుకొని చేర్చండి.

94814 Kannada (Table-6)

039 + 94814 (Table-6) = 039.948 14

e) General Encyclopaedia in Tamil

039 + 94811 (Table-6) 039.948 1

f) General Serials in Italian

055 General serial publications in Italian, Romanian, Rhaeto-Romanic Language.

05 మూలసంఖ్యకు, 6వ పట్టికలోని 51–59 మధ్యగల అవసరమైన భాషల సంకేత

BRAOU

చిహ్నాల్ని తీసుకొని చేర్చండి అనే సూచన ఉంది.

51 Italian Language (Table-6)

05 + 51 = 055.1

g) General Periodical in Telugu

059 General serial publications in other languages.

059 మూలసంఖ్యకు, 6వ పట్టిక నుండి 2–9 మధ్యగల అవసరమైన భాషల సంకేత చిహ్నాల్ని తీసుకొని చేర్చండి అను సూచన ఉంది.

94827 Telugu (Table - 6)

059 + 94827 (Table-6) = 059 948 27

## స్వయంపరిశీలక అభ్యాసం - 2

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి :

a) Papiamento Language encyclopaedia

b) General encyclopaedia in Marathi Language

c) Bible in Bengali Language

d) Bibliographies of works of German

e) German as a foreign language in elementary schools

f) Hindi proverbs

g) Sanskrit calligraphy

h) A general periodical in Romanian Language

i) A social study of Marathis

BRAOU

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

## 7.3.2 పట్టిక సంఖ్యకు, 6, 2 పట్టికలనుండి సూచనతో సంకేతచిహ్నాల్ని ఉపయోగించటం

పట్టికలో కొన్ని వర్గసంఖ్యలవద్ద, 6వ పట్టిక నుండి సంకేత చిహ్నాల్ని తీసుకొని చేర్చి, ఆ సంఖ్యకు, 2 వ పట్టిక – భౌగోళిక విభాగాల నుంచి సంకేత చిహ్నాల్ని తీసికొని, రెంటికి సున్నాను మధ్యస్తంగా ఉంచాలి.

305.7 Social Stratification (Social structure) of language groups.

305.7 మూలసంఖ్యకు, 6వ పట్టిక నుంచి 1–9 మధ్యగల అవసరమైన భాషల సంకేత చిహ్నాల్ని తీసుకొని చేర్చండని సూచన ఉంది.

E.g.; English speaking people 305.721; దీనికి సున్నాను చేర్చి, తరువాత 2వ పట్టిక నుండి 1-9 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నిల్ని చేర్చండని సూచన ఉంది.

E.g. : English-speaking people in South Africa. 305.721 068

ఉదాహరణలు :

a) Social status of Tamilians in Sri Lanka

| | |
|---|---|
| 305.7 | Social stratification of language groups |
| 94811 | Tamilians (Table-6) |
| 0 | Interposing Zero |
| 5493 | Sri Lanka (Table-2) |

305.7 + 94811 + 0 + 5493 = 305 794 811 05493

b) French Speaking people in England 305.741 042

| | |
|---|---|
| 305.7 | Social Stratification |
| 41 | French (Table-6) |
| 0 | Interposing Zero |
| 42 | England (Table-2) |

305.7 + 41 + 0 + 42 = 305.741 042

BRAOU

### 7.3.3 పట్టికలు 4, 6 కలిపి ఉపయోగించటం

i) ద్విభాషా నిఘంటువులు

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 8.8 ముఖ్య విషయాలు

ఈ భాగంలో కింది ముఖ్యాంశాలను చర్చించాం :

1. బహుళ విశ్లేషణ : అనుసూచీల నుండి లేదా పట్టికల నుండి లేదా రెండింటి నుండి ఏకకాలంలో ఒకటి కంటె ఎక్కువ ఉపవిభజనలను చేర్చటం ద్వారా చేసే వర్గసంఖ్య నిర్మాణ ప్రక్రియనే బహుళ సంశ్లేషణ అంటారు. ఖచ్చిత మూలసంఖ్య గుర్తింపు, సరియైన సమీకరణ సూచనలు ఈ బహుళ సంశ్లేషణకు ఆధారాలు.
2. పూర్వానుగమ క్రమం : ఇది పట్టిక రూపంలోగానీ, గమనిక రూపంలోగానీ ఉండవచ్చు. అనుసూచీలలో కొన్నిచోట్ల ఒకటికంటె ఎక్కువ లక్షణాల ఆధారంగా ఉపవిభజన జరిగితే, అక్కడ ఉద్ధరణ క్రమాన్ని గురించి వివరించడం జరుగుతుంది. పలు అంశాలలో ఏ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలో పూర్వానుగమ పట్టిక నిర్దేశిస్తుంది.
3. సంఖ్యల ప్రాధాన్యతలను స్థిరపరచుట : ఎక్కడైనా వివరంగా సూచనలేని సందర్భంలో, మనం నిర్దిష్ట సంఖ్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిర్దిష్టత్వాన్ని నిర్ణయించటంలో సమస్య ఏర్పడినపుడు, మనం సంగ్రహానికంటె వాస్తవ స్థిరాన్ని ఎంచుకోవాలి.

## 8.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

| | | | |
|---|---|---|---|
| 1. | a) | 615.315625 | |
| | b) | 626.197441 | |
| | c) | 616.1506 422 | |
| | d) | 636.2089 6995 | |
| | e) | 633.4919693233 | |
| | f) | 634.119799 | |
| | g) | 688.7924841 | |
| | h) | 618.178075 | |
| | i) | 582.160 191 62 | |
| | j) | 341.754 725 12 | |
| 2. | a) | 641.5622 | (not 641.578) |
| | b) | 649.122 | (not 649.132) |
| | c) | 661.87 | (not 661.86) |
| | d) | 704.9425 | |
| | e) | 746.3 | (not 746.44) |
| | f) | 155.423 | (not 155.433) |
| | g) | 336.207 | (not 336.205) |
| | h) | 351.8482 | (not 351.8484 or 351.8485) |
| | i) | 362.799 | (not 362.793) |
| | j) | 658.401 | (not 658.403) |
| 3. | a) | 305.23 | (not 305.3) |
| | b) | 321.04 | (not 321.01) |
| | c) | 351.836 | (not 351.835) |
| | d) | 395.53 | (not 395.122) |
| | e) | 547.074 | (not 547.042) |
| | f) | 331.394 | (not 331.44 or 331.62794) |
| | g) | 331.43 | (not 331.62) |
| | | 658.8343 | (not 658.83866855 or 658.83944) |
| | | 891.45 | |
| | b) | 633.56 | (not 631.568) |
| | c) | 633.202 | (not 631.51) |
| | d) | 027.8 | (not 025.1) |
| | e) | 757.7 | (not 757.3) |
| | f) | 684.13 | (not 684.104) |

BRAOU

g) 332.4222 (not 332.42042)

h) 684.15 (not 684.1044)

i) 649.15 (not 649.133)

j) 636.13 (not 636.083)

## 8.10 అభ్యాసాలు

1. కింద ఇచ్చిన భావనలను ఒక్కొక్కదానికి మూడేసి ఉదాహరణలతో వివరించండి.

   a) బహుళ సంశ్లేషణ b) పూర్వానుగమ క్రమం

2. నిర్దిష్ట సూచనలు లేనపుడు సంఖ్యలను స్థిరపరిచే విధానం.

## 8.11 చదువదగిన పుస్తకాలు


Batty, C.D. *An Introduction to the Nineteenth Edition of the Dewey Decimal Classification*. London : Clive Bingley, 1981.

Gangadhara Rao, P. *Synthesis in DDC : 18th Edition*. Waltair : Andhra University, 1983.

*Library Classification Practice* (BLS-3p), edited by G.S.Rao. New Delhi : IGNOU, 1989. (Unit-5 and 10)

*Manual on the use of the Dewey Decimal Classification* : 19th Edition. New York : Forest Press, 198


## 8.12 పదకోశం

BRAOU

**బహుళ సంశ్లేషణ :** అనుసూచీల నుండి లేదా పట్టికల నుండి, లేదా రెండింటి నుండి ఒకేసారి కంటే ఎక్కువ ఉపవిభజనలను సమీకరణ చేసే సంఖ్యా నిర్మాణ ప్రక్రియ.

**పూర్వానుగమ్మక్రమ గమనిక :** అనుసూచీలో తర్వాతగానీ లేదా ముందుగానీ వచ్చిన సంఖ్యకు ఇతర సంఖ్యలకంటే ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపే గమనిక.

అవగాహన ప్రశ్నలు - 9

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి :

a) Critical appraisal of Supernatural themes in Japanese Literature

b) Nationalism in Bengali Literature.

c) Critical Appraisal of English Literature for Adolescents.

d) A collection of English Literature by authors of communist countries.

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

**6.3.3** సాహిత్యంలో, నిర్దిష్ట రూపంలో, నిర్దిష్ట ఇతివృత్త ప్రదర్శన నిర్దిష్ట రూపాలకు సంబంధించిన సాహిత్య రచనలు ఆ సాహిత్యంలోనే వర్గీకరించాలి. **Sub-divisions of individual literature (3వ పట్టిక)**, ప్రతిరూపాల విభాగంవద్ద (-1 నుండి -8 వద్ద) అవసరమైన సూచనల్ని, **3A** పట్టిక ఉపయోగించటంకోసం వివరిస్తుంది.

BRAOU

ఉదాహరణకు :

| | |
|---|---|
| -1 | Poetry |
| .1008 | Collections of Poetry by more than one author from more than one period. 3A పట్టిక నుండి 1-9 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని తీసుకొని 10080 సంఖ్యకు చేర్చండి. |

a) Depiction of India in Victorian Fiction.

| | |
|---|---|
| 823 | English Fiction |
| 31-39 | Fiction for specific periods (Table-3) |
| 8 | Victorian period, 1837-1900 |
| | 31-391 వద్ద గల 10లోని 1001-1009 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని తీసుకొని 09 సంఖ్యకు చేర్చండని సూచన ఉంది. |
| 1009 | History, description, critical appraisal for more than one period. |
| 09 | 1009 లోని 09 సంఖ్యను కలపాలి. |
| 32 | Places (Table-3A) |
| | రెండవ పట్టిక - భౌగోళిక విభాగాలలోని 1-9 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని తీసుకొని చేర్చండని సూచన. |
| 54 | India (Table-2) |

823 + 8 + 09 + 32 + 54 = 823.809 325 4

b) Critical appraisal of Punjabi Satirical poetry by the writers living in UK.

891.42 107 Satirical Poetry (Punjabi)

09 Critical appraisal (Table-3)

3A పట్టిక నుండి 1–9 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని తీసుకొని 09కు చేర్చండని సూచన.

93-99 For and by persons resident in specific continents, countries, localities

2వ పట్టిక నుండి 3–9 మధ్యగల అవసరమైన సంకేత చిహ్నాల్ని (ప్రదేశాల్ని) తీసుకొని 9 అంకెకు చేర్చండి.

41 UK (Table-2)

891.42 + 107 + 09 + 9 + 41 = 891.421 070 994 1

c) History of 20th century English Poetry depicting realism 821.910 912

821 English poetry

11-19 Poetry for specific periods (Table-3)

91 20th century (820 వద్ద period table ఇచ్చారు)

09 History (3వ పట్టికలోని 1009 సంఖ్యనుండి తీసుకోవాలి)

12 Realism (3A పట్టికలోనిది)

821 + 91 + 09 + 12 = 821.910 912

BRAOU

### అవగాహన ప్రశ్నలు - 10

ఈ కింది శీర్షికల్ని వర్గీకరించండి :

a) Abstract concepts in German Fiction.

b) Collection of Victorian English Poetry for youngmen.

c) Collection of contemporary urdu poetry by youngmen.

d) A collection of Western fiction in America written by writers living in UK.

e) Contemporary Telugu poetry written by poets living in USA : An Anthology.

గమనిక : i) మీ సమాధానాల్ని ఈ కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన మాదిరి జవాబులతో మీ సమాధానాల్ని సరిపోల్చండి.

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

### 6.3.4 రంగస్థల ప్రత్యేక ప్రయోగాంశాలు

సాహిత్యానికి, రంగస్థలానికి మధ్యగల సహజసంబంధంవల్ల వర్గసంఖ్య 792లో, 3A పట్టికను ఉపయోగించటమవుతుంది.

# గ్రంథాలయ వర్గీకరణ ప్రయోగం

## కోర్సు - 7

## ఖండం-II : సి.సి.

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

**2004**

# కోర్సుటీమ్

**రచయితల బృందం (1985)**
శ్రీ బి. పి. షినాయ్ (సంపాదకుడు)
శ్రీ ఎస్. పాండురంగం (రచయిత)

**పరిష్కృత బృందం (1993)**
డా॥ వి. చంద్రశేఖరరావు (సంపాదకుడు)
శ్రీ జి. సూర్యారావు (రచయిత)
శ్రీమతి ఆర్. శారద (రచయిత)
డా॥ శ్రీమతి వి. రమాదేవి (రచయిత)

**అనువాద బృందం (2003)**
డా॥ కె. సోమశేఖరరావు (సంపాదకుడు)
డా॥ వి. చంద్రశేఖరరావు (సహ సంపాదకుడు)
డా॥ పి. భాస్కరరావు
శ్రీ ఆర్. వి. గోపాలరావు
శ్రీ సి. నాగేశ్వరరావు
డా॥ జి. వలసయ్య

**కోర్సు సమన్వయం (2003)**
శ్రీమతి వి. ఛాయాదేవి

**ముఖచిత్రం :** చంద్ర

డా॥బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
ప్రథమ ప్రచురణ : 1985 (ఇంగ్లీషులో)
పరిష్కృత ప్రచురణ : 1993 (ఇంగ్లీషులో)
పరిష్కృత ప్రచురణ : 2003 (తెలుగులో)

BRAOU

కాపీరైట్ © 2003 డా. బి. ఆర్. సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా. అన్నిహక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగాన్నైనా ఉపయోగించదలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి. ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం.

ఇతర వివరాలకు : డైరెక్టరు (అకడమిక్) డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నెం.46, ప్రొ॥ జి. రాంరెడ్డి మార్గ్, జూబ్లిహిల్స్, హైదరాబాద్- 500 033 ను సంప్రదించండి.

*Web* : http://www.braou.ac.in

*Email :* info@braou.ac.in

ముద్రణ : గ్రాఫికా ప్రింటర్స్

LR No. 653 / Dr. BRAOU / DMP / PTG / F.No. 69 / J.O. : 123 (2004) Date : 28-05-04, Copies : 500

**Printed by : Shop No. 9 & 10, K.B. Complex, Opp : Hindi Mahavidyalaya, Vidyanagar, Hyd - 44.**

# కోర్సు-7 : గ్రంథాలయ వర్గీకరణ - ప్రయోగం

ఈ పాఠ్యాంశం (Course 7 ) డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు సమర్పిస్తున్న గ్రంథాలయ సామాచార శాస్త్రం కోసం (బి.యల్.ఐ.యస్.సి.) రూపొందించిన ప్రణాళిక. ఇది గ్రంథాలయ వర్గీకరణ ప్రయోగానికి సంబంధించిన అంశాలను గురించి ఈ పాఠ్యాంశంలో చర్చించడం జరిగింది. అధ్యాయుల సౌకర్యార్థం పాఠ్యప్రణాళిక ఖండాలు గా, భాగాలుగా విభజించబడింది. ఈ పాఠ్యంశంలో రెండు ఖండాలు ఉన్నాయి. అవి ఖండం-I : డ్యూయీ దశాంశ వర్గీకరణ (డిడిసి), ఖండం- II : ద్విబిందు వర్గీకరణ (సిసి).

ప్రస్తుత ఖండం (ద్విబిందు వర్గీకరణ)లో పది భాగాలు ఉన్నాయి. ఈ పది భాగాలు స్వీయ అవగాహన అనుగుణంగా రూపొందించడం జరిగింది. తక్కువ శ్రమతో అర్థం చేసుకొనే విధంగా ఈ భాగాలను పాఠరచయిత ల బృందం రూపొందించింది. ప్రతి భాగంలో విషయక్రమం; ఉద్దేశాలు, లక్ష్యాలు; అధ్యయన భాగానికి ఉపోద్ఘాతాలు ఉన్నాయి. అర్థం చేసుకోటానికీ గుర్తుంచుకోటానికీ వీలుగా విషయం అనేక విభాగాలుగా, ఉపవిభాగాలుగా, విభజించబడింది. అధ్యాయులు తమంతతాముగా అవగాహనా శక్తిని పరీక్షించుకొనే నిమిత్తం ప్రతి భాగం లోనూ స్వయం పరిశీలన అభ్యాసాలను పొందుపరిచాము.

అధికశాతం ప్రత్యేక గ్రంథాలయాలు (స్పెషల్‌లైబ్రరీస్) విశ్వదశాంశ వర్గీకరణను అనుసరించినప్పటికీ భారతదేశంలోని ఎక్కువ గ్రంథాలయాలు ఈ పాఠ్యాంశములో పేర్కొన్న వర్గీకరణ పద్ధతులనే (డిడిసి;సిసి) అనుసరిస్తున్నాయి. ముద్రణ మాధ్యం ద్వారా వర్గీకరణ ప్రయోగాలను బోధించటానికి పరిమితులు లేకపోలేదు. అయితే వాటిని అతిక్రమించటానికి ఆయాభాగాలను వీలైనంత సులభతరం చేయటమే గాకుండా కావలసినన్ని ఉదాహరణలను కూడా పొందుపరచాము.

BRAOU

BRAOU

# ఖండం-II : ద్విబిందు వర్గీకరణ (6వ కూర్పు) ఆధారంగా పుస్తక వర్గీకరణ

ద్విబిందు వర్గీకరణ పద్ధతిని భారతదేశ గ్రంథాలయ శాస్త్రపితామహుడూ, పేరెన్నిక గన్న గ్రంథపాలకుడూ శియాలి రామామృత రంగనాథన్ రూపొందించారు. ఈ వర్గీకరణ పద్ధతిని శాస్త్ర బద్ధమైన సూత్రాల అధారంగా రూపొందించినందువల్ల ఇది మొత్తం వర్గీకరణ సిద్ధాంతాన్ని ప్రభావితం చేసింది.

1960 వ సంవత్సరంలో ప్రచురితమైన ఈ ద్విబిందు వర్గీకరణ పద్ధతి 6 వ సంపుటం (కొన్ని ముఖ్యసవరణలతో పునర్ముద్రణ 1963 లో వెలువడింది). ఈ గ్రంథాలయంలోని పుస్తక వర్గీకరణ విధానాన్నీ అమరికనూ ఈ పుస్తకం మీకు పరిచయం చేస్తుంది. మీరు ఈ వర్గీకరణ పద్ధతిని అభ్యసించినట్లైతే అందులోని వివిధనియమాలను స్వతహాగా అర్థం చేసుకోగలుగుతారు. అవసరమైనపుడు వాటిని పుస్తక వర్గీకరణలో ఉపయోగించుకోగలుగుతారు.

ఈ పుస్తకంలో పది భాగాలు ఉన్నాయి. మొదటి భాగం ఈ వర్గీకరణ పద్ధతి యొక్క స్వరూపం, వ్యవస్థ గురించి పరిచయం చేస్తుంది. రెండవభాగం వర్తులాలు, అంచెలు, అనుసంధాన సంకేతాల గురించి చర్చిస్తుంది. మూడవ భాగం సాధనలు, పద్ధతులు, నిర్ణీతాల గురించి పరిచయం కలుగచేస్తుంది. నాల్గవ భాగం సాధారణ వృథక్కరణల గురించి, ఐదవ భాగం దశా సంబంధం గురించి వివరిస్తుంది. ఆరవ భాగం జనరేలియా, గ్రంథాలయ శాస్త్రంలోని ప్రధాన, మానవ శాస్త్రాలు, సాంఘీక శాస్త్రాలుగా విభజించిన ప్రధాన వర్గాల నుండి తీసుకున్న పుస్తకాలను ఏ విధంగా వర్గీకరించాలో సోదాహరణంగా ఏడవ భాగం మొదలుకుని పదవ భాగం వరకు ఉండే భాగాలు వివరిస్తాయి. ఈ భాగాల్లో పొందుపరచిన ఉదాహరణలు వర్గసంఖ్య సంశ్లేషణకు అవసరమైన ముఖ్య నియమాలు, సాంకేతిక నైపుణ్యతల గురించి విశదీకరిస్తాయి.

BRAOU

BRAOU

# విషయసూచిక


| ఖండం/భాగం నం॥ | శీర్షిక | పుటసంఖ్య |
|---|---|---|
| ఖండం-II | సిసి 6వ కూర్పుతో పుస్తక వర్గీకరణ | |
| భాగం-1 : | ద్విబిందు వర్గీకరణ (6వ కూర్పు) పరిచయం | 1 |
| భాగం-2 : | వర్తులాలు, అంచెలు, అనుసంధాన సంకేతాలు | 35 |
| భాగం-3 : | సాధనలు, పద్ధతులు, నిర్ణీతాలు | 61 |
| భాగం-4 : | సాధారణ వృథక్కరణలు | 95 |
| భాగం-5 : | దశా సంబంధం | 115 |
| భాగం-6 : | ప్రధాన వర్గం నుండి ఉదాహరణలు: జనరేలియా, గ్రంథాలయ శాస్త్రం, వివిధ వర్గాలు | 130 |
| భాగం-7 : | ప్రధాన వర్గాల నుండి ఉదాహరణలు : భౌతిక శాస్త్రాలు | 148 |
| భాగం-8 : | ప్రధాన వర్గాల నుండి ఉదాహరణలు : జీవశాస్త్రాలు | 168 |
| భాగం-9 : | ప్రధాన వర్గాల నుండి ఉదాహరణలు : మానవశాస్త్రాలు | 200 |
| భాగం-10 : | ప్రధాన వర్గాల నుండి ఉదాహరణలు : సామాజిక శాస్త్రాలు | 223 |


BRAOU

BRAOU

# భాగం-1 : ద్విబిందు వర్గీకరణ (6వ సంపుటం) - పరిచయం

విషయ క్రమం


1.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

1.1 ప్రవేశిక

1.2 సిసి 6వ కూర్పు స్వరూపం

1.3 లక్షణాలు

- 1.3.1 పరిచయ సంఖ్య, వర్గ సంఖ్య, పుస్తక సంఖ్య
- 1.3.2 సంకేతం
- 1.3.3 ప్రధాన వర్గాల వ్యూహం
- 1.3.4 అనుసంధాన సంకేతాలు

1.4 విశ్వజ్ఞాన విభజన

- 1.4.1 నిర్దిష్ట విషయ విశ్లేషణ
- 1.4.2 ముఖ విశ్లేషణ
- 1.4.3 ప్రాథమిక ప్రవర్గాలు
- 1.4.4 ముఖక్రమం

1.5 పుస్తక వర్గీకరణలో ప్రాథమిక షరతుల ఉపయోగం

1.6 ద్విబిందు వర్గీకరణలో సంశ్లేషణం

1.7 వర్గీకరణ ప్రయోగంలో గల దశలు

1.8 పట్టికలను సూచికను ఉపయోగించు విధానం

1.9 ముఖ్యవిషయాలు

1.10 అవగాహనప్రశ్నలకు జవాబులు

1.11 అభ్యాసాలు

1.12 చదువ దగిన పుస్తకాలు

1.13 పదకోశం


BRAOU

## 1.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

ఈ భాగంలో ద్విబిందు వర్గీకరణ 6వ సంపుటానికి సంబంధించిన స్వరూపాన్నీ లక్షణాలనూ సిద్ధాంతాలనూ రూపకల్పననూ మీకు పరిచయం చేస్తున్నాం. మీరు ద్విబిందు వర్గీకరణ పద్ధతిని అవగాహన చేసుకొని, తద్వారా పుస్తక వర్గీకరణను గురించి తెలుసుకొంటారు.

ఈ భాగాన్ని చదివాక మీరు :

- సిసి (6వ కూర్పు) స్వరూపాన్ని వర్ణించగలుగుతారు
- సిసిలో విశ్వ విజ్ఞాన విభజనాధారాలను వివరించగలుగుతారు.
- పుస్తక వర్గీకరణలో షరతులు ప్రాముఖ్యాన్ని విశదీకరించగలుగుతారు.

## 1.1 ప్రవేశిక

ఇంతవరకు మనం డ్యూయీ దశాంశవర్గీకరణ పద్ధతిలో పుస్తక వర్గీకరణ గురించి నేర్చుకున్నాం. ఐతే పుస్తక వర్గీకరణ కోసం అనేక వర్గీకరణ పద్ధతులు ఉపయోగించబడుతున్నాయన్న విషయం మీకు తెలుసు. మన దేశంలో బహుళ ప్రచారంలో ఉన్న వేరొక వర్గీకరణ పద్ధతి - ద్విబిందు వర్గీకరణ పద్ధతి ఈ వర్గీకరణ పద్ధతిని 1933 లో శ్రీ శియాలి రామామృత రంగనాథన్ రూపొందించారు. రంగనాథన్ గణితశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తూ, మద్రాసు విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి గ్రంథపాలకునిగా 1924 వ సంవత్సరంలో నియుక్తులయ్యారు. తదుపరి గ్రంథపాలనావృత్తిలో శిక్షణ పొందటానికి ఇంగ్లాండ్ వెళ్ళి, లండన్ విశ్వవిద్యాలయ కళాశాలలో చేరారు. అక్కడ శ్రీ రంగనాథన్‌కు డబ్ల్యు.సి. బెర్విక్ సేయయర్స్‌తో పరిచయం కలిగింది. సేయర్స్ వర్గీకరణ సిద్ధాంతం రంగనాథన్ ఆలోచనా సరళిని చాలా వరకు ప్రభావితం చేసింది. శ్రీ రంగనాథన్ ఇంగ్లాండ్ లో సుమారు రెండు సంవత్సరాలు గడిపి, అనేక గ్రంథాలయాలను సందర్శించి, పుస్తకాల అమరికకు, ఒక శాస్త్రీయ విధానం అవసరం అన్న విషయాన్ని గుర్తించారు. మద్రాసుకు తిరిగి వచ్చిన పిదప మద్రాసు విశ్వవిద్యాలయ గ్రంథాలయంలోని గ్రంథాలను తన పరిశోధనకు వాడుకున్నారు. ద్విబిందు వర్గీకరణ మొదటి సంపుటం 1993 లో ప్రచురింపబడినది.అప్పటి నుండి అనేక మార్పులతో పలు పర్యాయాలు సంస్కరింపబడింది. ప్రస్తుతం సి.సి.6 వ సంపుటం వాడుకలో ఉంది. కొన్ని ప్రధానమైన మార్పులతో 7వ సంపుటం 1987లో ప్రచురితమైంది. అయినప్పటికి మనం 1963లో కొన్ని మార్పులతో ప్రచురితమైన 6వ సంపుటాన్ని పాఠ్యాంశంలో పరిచయం చేసుకుంటున్నాం.

BRAOU

ద్విబిందు వర్గీకరణ మూడు భాగాలుగా విభజింపబడింది. మొదటి భాగంలో నియమాలూ, రెండో భాగంలో వర్గీకరణ పట్టికలూ, మూడవ భాగంలో సాహిత్య సంబంధమైన, పవిత్ర గ్రంథాల వర్గీకరణ పట్టికలు ఉన్నాయి. ప్రతిభాగానికి సంబంధిత సూచిక ఉంది.ప్రతిభాగానికీపుటసంఖ్యలు ప్రత్యేకంగా ఇచ్చారు. పుట సంఖ్య రెండు రాశులుగా ఇవ్వబడి, బిందువుతో (డాట్) వేరుచేయబడి ఉంది. రాశిలో బిందువుకు ఎడమవైపున (బిందువుకు ముందు) ఉన్న సంఖ్య-భాగాన్నీ; బిందువుకు కుడివైపున (బిందువుకుతర్వాత) ఉన్న సంఖ్య-పుట సంఖ్యనూ తెలియ జేస్తాయి. ఉదా: 2.49 అంటే 2 వ భాగంలో 49వ పుట సంఖ్య. ముద్రణా పరమైన తప్పులు, కొన్ని సవరణలను కలిగిన ఒక అనుబంధం పుస్తక ప్రారంభంలో ఉంది.

## 1.2 సి.సి. 6వ కూర్పు స్వరూపం

సి.సి. 6వ కూర్పు పునర్ముద్రిత సంపుటంలో కింది అంశాలున్నాయి.

1. 7,8, పుటల్లో సి.సి. పద్ధతి విషయ సూచిక కన్పిస్తుంది.
2. 9,11, పుటల్లో 6వ సంపుటానికి (ప్రచురణకు) పీఠిక ఉంది.
3. 12,16, పుటల్లో ప్రవేశిక ఉంది.

4. 19,28 పుటల్లో అనుబంధం ఉంది. సి.సి.6వ సంపుటం 1960 ప్రచురణ తర్వాత, ఉపయోగం లోనికి వచ్చిన మార్పులను అనుబంధం విశదీకరిస్తుంది. వర్గీకరణ కారునికి మార్పుల్ని తెలియజేసేందుకు పుట సంఖ్య, నియమం సంఖ్య ఇచ్చి, తరువాత జరిగిన మార్పుల వివరాన్ని పొందుపరిచారు. ఉదా॥ పుట 1.5, నియమం 0214 : అష్టమ అంకె (ఆక్టేవ్ డిజిట్) ను వృత్తఖండన సాధన (సెక్టార్ డివైస్) గా; అష్టమ సాధన (ఆక్టేవ్ డివైస్) ను వృత్త ఖండన సాధన (సెక్టర్ డివైస్) గా చదవాలి. ఈ రకంగా సంకేతించిన అన్ని చోట్ల మార్పుల్ని చేయాలని గమనిక కూడా ఇవ్వడమైంది.

5. భాగం-I : 1.3 నుండి 1.124 పుటల వరకు విస్తరించి ఉంది. ఈ భాగం వర్గ సంఖ్య నిర్మాణంలో అవసరమైన సిద్ధాంతాన్ని తెలుసుకోటానికి సంబంధించిన సూత్రాలను గురించి వివరిస్తుంది. ప్రతి అధ్యాయం సంబంధిత వర్గీకరణకు సంబంధించిన కొన్ని అంశాలను తెలియజేస్తుంది.

6. బాగం -II : 2.29 నుండి 2.123 పుటల వరకు ఉంది. ఇందులో వర్గీకరణ పట్టికల గురించి వివరించడమైంది.

7. బాగం -III : 3.3 నుండి 2.53 పుటల వరకు ఉంది. ఇందులో ప్రత్యేకపేర్లతో పవిత్ర గ్రంథాల సాహిత్య సంబంధమైన గ్రంథాల పట్టికలను పొందుపరిచారు. తొలుత వర్గసంఖ్యనూ దానికి ఎదురుగా సాహిత్యసంబంధమైన గ్రంథంపేరునూ సమకూర్చారు.

8. పుట సంఖ్య 2.3 లో పుస్తక సంఖ్యకు సంబంధించిన ముఖసూత్రం పొందుపరిచారు.

9. పుట సంఖ్య 2.4 లో ప్రధాన వర్గాలను ఇచ్చారు.

10. పుట సంఖ్య 2.5 నుండి 2.6 వరకు సాధారణ వృథక్కరణలను ఇచ్చారు.

11. పుట సంఖ్య 2.7 కాల వృథక్కరణలను పొందుపరిచారు.

12. పుట సంఖ్య 2.8 నుండి 2.17 వరకు స్థల వృథక్కరణలను ఇచ్చారు.

13. పుట సంఖ్య 6లో సవరించిన స్థల వృథక్కరణలను భౌతికలక్షణాలతో సహా అనుబంధంలో పొందుపరిచారు.

14. పుట సంఖ్య 2.26 నుండి 2.27 వరకు భాషా వృథక్కరణలను పొందుపరిచారు.

15. పుట సంఖ్య 2.28 లో దశల సంబంధం ఇచ్చారు.

16. పుట సంఖ్య 1.123 నుండి 1.124 లలో భాగం-I లోని నియమాలకు సూచికను ఇచ్చారు. ఇది అన్ని అధ్యాయాలకూ, విభాగాలకూ, అక్షరక్రమ సూచిక. సులువుగా గుర్తించడానికి, ఆచూకీకిగాను ప్రతిదానికి ఎదురుగా అధ్యాయం సంఖ్యను లేదా విభాగం సంఖ్యను పొందుపరిచారు.

17. పుట సంఖ్య 2.124 నుండి 2.172 వరకు భాగం-II లోనివర్గీకరణ పట్టికల (ప్రధానవర్గాలు) కు సంబంధించిన సూచికను ఇచ్చారు. ఈసముదాయంలోని పుట సంఖ్య 25 లో ఈ సూచికను ఏ విధంగా ఉపయోగించాలో వివరించడమైంది.

18. భాగం-3 లో సాహిత్య పట్టికలకు సూచిక ఇచ్చారు. ఇది అక్షర క్రమసూచిక. మొదట సాహిత్యసంబంధ గ్రంథం పేరు, దానికి ఎదురుగా సంబంధిత వర్గ సంఖ్య ఇవ్వబడ్డాయి.

19. పుటసంఖ్య 2.61 నుండి 2.63లలో వృక్షశాస్త్ర ప్రధాన వర్గంలోని సహజ సిద్ధమైన జంతు సముదాయాలకు సూచిక ఉంది. సంబంధితవృథక్కరణ సంఖ్యలతో జత చేసిన మూర్తిమత్వ ముఖం కింద ఉల్లేఖించిన అన్ని వృథక్కరణ పదాలను అక్షర క్రమంలో పొందుపరిచారు.

BRAOU

20. పుట సంఖ్యలు 2.73 నుండి 2.78 లలో జంతుశాస్త్ర ప్రధాన వర్గంలోని సహజ సిద్ధమైన జంతుసముదాయాలకు సూచిక ఉంది. సంబంధితవృధక్కరణ సంఖ్యలతో జతచేసిన మూర్తిమత్వముఖం కింద ఉల్లేఖించిన అన్ని వృధక్కరణ పదాలను అక్షర క్రమంలో ఇందు పొందుపరిచారు.

21. పుటసంఖ్య 2.18 నుండి 2.25 లలోస్థల వృధక్కరణకు (జి.డి.) సూచిక ఇవ్వబడింది. స్థలాలు, దేశాలు, ఖండాలుమొదలైన వాటిపేర్లను అక్షర క్రమంలో ఉల్లేఖించి,స్థల వృధక్కరణలతో జతపరచడమైంది. ఈ సంఖ్యలు పుటసంఖ్య 2.8నుండి 2.17 భాగం-2లో ఇచ్చిన భౌగోళిక విభజనలను ప్రతిబింబిస్తాయి.

## 1.3.1 పరిచయ సంఖ్య, వర్గ సంఖ్య, పుస్తకసంఖ్య (కాల్ నం.,క్లాస్‌నం.,బుక్‌నం.)

పరిచయ సంఖ్యలో (కాల్‌నంబర్)-వర్గ సంఖ్య (క్లాస్ నంబర్), పుస్తక సంఖ్య (బుక్‌నంబర్),సేకరణ సంఖ్య (కలెక్షన్ నంబర్)లు ఉంటాయి. వర్గ సంఖ్య గ్రంథంలోని విషయాన్ని తెలిపితే, పుస్తక సంఖ్య పుస్తక పృథక్త్వాన్ని తెలియజేస్తుంది. పుస్తకాల అమరిక విడదీసిన క్రమంలో ఉంటే, అపుస్తకం ఏ క్రమంలోనికి వస్తుందో,సేకరణ సంఖ్య తెలియజేస్తుంది.

వర్గసంఖ్య అనేది, ఒకపుస్తకంలో పొందుపరచిన ప్రత్యేక విషయాన్ని సహజ సిద్ధమైన భాష నుండి వర్గీకరణ భాషలోకి తర్జుమాచేయబడిన సంఖ్య. పరిచయ సంఖ్య అనేది ఒక గ్రంథం గ్రంథాలయంలో దానికి గల సంబంధిత స్థానాన్నీ, గ్రంథసూచిలో గ్రంథప్రవేశస్థానాన్ని తెలియజేస్తుంది. ఈ పరిచయ సంఖ్య గ్రంథాలయంలో పుస్తక సాపేక్షస్థానాన్ని సూచిస్తుంది.

భాగం-1 లోని పుటసంఖ్య 1.3 నుండి 1.17 లలో పరిచయ సంఖ్య, వర్గసంఖ్య, పుస్తక సంఖ్యలను గురించి చర్చించడం జరిగింది.

BRAOU

రంగనాథన్ తన వర్గీకరణ పద్ధతిలో "పుస్తక సంఖ్యల సాదృశ్యత"ను (కన్‌ఫర్‌మిటీ) గురించి ప్రత్యేకమైన ముఖ సూత్రాన్ని పొందుపరిచారు. ఈ సూత్రం ఒక పనిని గురించి అభిప్రాయాన్ని వ్యక్తీకరించటానికి వీలైన లక్షణాలను అందిస్తుంది. అంతేకాక పుస్తక రూపకల్పనకు సంబంధించిన లక్షణాలను గూర్చి విశదీకరిస్తుంది.

సేకరణ సంఖ్య తయారీకి అవసరమైన పద్ధతిని కూడా రంగనాథన్ పొందుపరిచారు.

## 1.3.2 సంకేతం

సంకేతం అనగా వర్గాలకు (వర్గసంఖ్యలను) తెలియ చెప్పటానికి వర్గీకరణ పద్ధతిలో ఉపయోగించిన గుర్తులు. ద్విబిందు వర్గీకరణ పద్ధతిలో మిశ్రమసంకేతాన్ని ఉపయోగించారు. ఈ మిశ్రమ సంకేతంలో

1) పది భారత-అరబ్బీ అంకెలు (0,1 నుండి 9 వరకు)

2) 26 రోమన్ పెద్దబడి అక్షరాలు (**A** నుండి **Z** వరకు)

3) 23 రోమన్ చిన్న అక్షరాలు ( **e,i,o** మినహా**a** నుంచి**z** వరకు)

4) 2 గ్రీకు అక్షరాలు (Δ డెల్టా, Σ సిగ్మా)

5) 10 అనుసంధాన సంకేతాలులేదా సూచీ అంకెలు.

ప్రధాన వర్గాలు, అనుసంధాన సంకేతాలు తరువాతిపుటలో ఇవ్వబడ్డాయి.

### 1.3.3 ప్రధాన వర్గాలు

పుట సంఖ్య 2.4 లో ఉల్లేఖించినట్లు అన్ని విషయాలను ద్విబిందు వర్గీకరణ పద్ధతి, కింద పేర్కొన్న 47 ప్రధాన వర్గాలుగా విభజించింది.

| | | |
|---|---|---|
| | Generalia | సాధారణ ప్రధాన వర్గం |
| 1 | Universe of Knowledge | విశ్వ విజ్ఞానం |
| 2 | Library Science | గ్రంథాలయశాస్త్రం |
| 3 | Book Science | పుస్తక శాస్త్రం |
| 4 | Journalism | పత్రికారచన |
| A | Natural Science | ప్రకృతి శాస్త్రాలు |
| AZ | Mathematical Sciences | గణిత సంబంధ శాస్త్రాలు |
| B | Mathematics | గణిత శాస్త్రం |
| BZ | Physical Sciences | భౌతిక శాస్త్రాలు |
| C | Physics | భౌతిక శాస్త్రం |
| D | Engineering | ఇంజనీరింగ్ |
| E | Chemistry | రసాయన శాస్త్రం |
| F | Technology | సాంకేతిక శాస్త్రం |
| G | Biology | జీవశాస్త్రం |
| H | Geology | భూవిజ్ఞాన శాస్త్రం |
| HX | Mining | గనుల తవ్వకం |
| I | Botany | వృక్షశాస్త్రం |
| J | Agriculture | వ్యవసాయ శాస్త్రం |
| K | Zology | జంతుశాస్త్రం |
| KX | Animal Husbandry | పశుపోషణ |
| L | Medicine | వైద్య శాస్త్రం |
| LX | Pharmacognocy | ఔషద తయారీ శాస్త్రం |
| M | Useful Arts | ఉపయుక్త కళలు |
| Δ | Spiritual Experience and Mysticism | అద్యాత్మిక అనుభవం, మార్మికవాదం |
| MZ | Humanities and Social Sciences | మానవ, సాంఘీక శాస్త్రాలు |
| MZA | Hunamitics | మానవ శాస్త్రం |
| N | Fine Arts | లలిత కళలు |
| NX | Literature and Language | సాహిత్యం, భాష |

BRAOU

| | | |
|---|---|---|
| O | Literature | సాహిత్యం |
| P | Liguistics | భాషాశాస్త్రం |
| Q | Religion | మతం |
| R | Philosophy | తత్వశాస్త్రం |
| S | Psychology | మనస్తత్వ శాస్త్రాలు |
| Σ | Social Sciences | సామాజిక శాస్త్రం |
| T | Education | విద్య |
| U | Geography | భౌగోళశాస్త్రాలు |
| V | History | చరిత్ర |
| W | Political Science | రాజనీతి శాస్త్రం |
| X | Economics | అర్థశాస్త్రం |
| Y | Sociology | సమాజ శాస్త్రం |
| YX | Social Work | సామాజికసేవ |
| Z | Law | న్యాయశాస్త్రం |

**ఉదాహరణాత్మక వర్గాలు :**

| | | |
|---|---|---|
| (g) | Criticism technique | విమర్శనా పద్ధతి |
| (p) | Conference technique | సమావేశ నిర్వహణ పద్ధతి |
| (r) | Administration report technique | పరిపాలనా నివేదిక పద్ధతి |
| (p) | Communication Theory | సమాచార సిద్ధాంతం |
| (x) | Management | నిర్వహణ |

BRAOU

### 1.3.4 అనుసంధాన సంకేతాలు

| | | | |
|---|---|---|---|
| 1) | ← | (బాక్ వర్డ్ యారో) | రెండు కాలాలను అనుసంధాన పరచడానికి |
| 2) | → | (ఫార్ వర్డ్ యారో) | భవిష్య కాల గుర్తింపు కోసం |
| 3) | 0 | (జీరో) | దశల మధ్య సంబంధాన్ని తెలియ జేస్తుంది. |
| 4) | ‘ | (సింగిల్ ఇన్వెర్టెడ్ కామా) | కాల ముఖాన్ని గుర్తించడానికి |
| 5) | . | (డాట్) | స్థల ముఖాన్ని గుర్తించడానికి |
| 6) | : | (కోలన్) | శక్తి ముఖాన్ని గుర్తించడానికి |
| 7) | ; | (సెమికోలన్) | పదార్థ ముఖాన్ని గుర్తించడానికి |
| 8) | , | (కామా) | మూర్తిమత్వ ముఖాన్ని గుర్తించడానికి |
| 9) | - | (హైఫన్) | అధి అచ్ఛాధనలను గుర్తించడానికి |
| 10) | ( | (స్టార్టర్) ) (అరెస్టర్) | విషయ సాధనను గుర్తించడానికి |

## 1.4 విశ్వజ్ఞాన విభజన

### 1.4.1 నిర్ధిష్ట విషయ విశ్లేషణ

"విశ్వ జ్ఞానం" నందు వివిధ రకాల విషయాలు పొందు పరచబడి ఉన్నాయి. ఈ విషయాలు వాస్తవాలు కావచ్చు లేదా భావనా సంబంధమైనవి కావచ్చు. అంటే వాస్తవాలు లేదా ఊహలు.

విశ్వ విషయాలు మూడు భాగాలుగా విభజితమయ్యాయి.

1) ప్రకృతిలో మానవ ప్రతిస్పందన ఫలితంగా అభివృద్ధిపొందిన ప్రకృతి, వినియోగిత శాస్త్రాలు.

2) మానవుని మనస్సు, బుద్ధి ప్రభావంతో అభివృద్ధి చేయబడిన మానవ శాస్త్రాలు, అంటే మానవుని వ్యక్తిగత ప్రభావంతో.

3) మానవునిపై సంఘ ప్రభావం ఫలితంగా రూపొందించబడిన సాంఘిక శాస్త్రాలు, వాటి అనువరత్తన - అంటే వేరే వ్యక్తి ప్రభావంతో

ఈ మూడు అంశాల నుండే ప్రాథమిక విషయాలు (లేక వర్గాలు) రూపొందించబడ్డాయి. "ప్రాథమిక విషయం" (బేసిక్‌సబ్జెక్ట్) అంటే ఎటువంటి వృధక్కరణ భావనలూ భాగాలుగా లేనటువంటి విషయం. ప్రాథమిక వర్గాలు రెండు రకాలు: అవి 'ప్రధాన వర్గాలు', 'ప్రామాణిక వర్గాలు'.

విశాల విషయ అంశానికి ప్రాతినిధ్యం వహించే దాన్నే ప్రధాన వర్గంగా పిలువ వచ్చు. ప్రధాన వర్గభావన అనేది సంప్రదాయ బద్ధమైంది. ప్రామాణిక వర్గాలు ప్రధాన వర్గ భాగాలు. కాబట్టి ప్రామాణిక వర్గాలు నిర్ధిష్ట లక్షణాల ఆధారంగా రూపొందించినవి కావు.

BRAOU

ప్రాథమిక వర్గం-అంటే ప్రధాన వర్గం లేదా ప్రామాణిక వర్గం లేకుండా విషయం ఉండబోదు. కాబట్టి ఒక ప్రత్యేక అంశం దృష్టితో ఆలోచిస్తే విషయం సంపూర్ణమైనదిగా పరిగణించబడుతుంది. ఉదా॥ ఆయుర్వేదం (Indian Medicine) (LB). వీటిని పద్ధతులుగా నేర్పుకుంటాం. వీటినే మొదటి రకపు "విపులీకరణ ప్రధాన వర్గాలు"గా పరిగణించారు.

విషయాన్ని సంకుచిత క్షేత్ర ప్రత్యేకతతో కూడా అధ్యయనం చేయవచ్చు. ఉదా॥ Medicine (L) ప్రధాన వర్గంలోChild Medicine (L9C) వీటినే నిర్ణీతాలుగా గుర్తించడం జరిగినది. వీటిని రెండవ రకం'విపులీకరణ ప్రధాన వర్గాలు'గా పరిగణించారు.

ముఖంలోని ప్రతి విభాగం వృధక్కరణగా పిలువబడుతుంది. ఒకే ముఖంలోని వృధిక్కరణలను Foci గా పిలుస్తారు.

ప్రతీ పృధక్కరణ ఒక కేంద్ర బిందువు (Focus) లేదా అర్హత కలిగిన భావన. అందువల్ల ముఖంలో వ్యక్తిగత పృధకరణ ఒక కేంద్రబిందువు. ఉదా॥ సాహిత్య వర్గం లోని భాషాముఖంలో ఆంగ్ల సాహిత్యం ఒక కేంద్ర బిందువు.

ఒక ఉపవర్గం ఒకటి కంటే ఎక్కువ కేంద్ర బిందువులు కలిగి ఉండే దాన్ని మిశ్రమ విషయం అని పిలుస్తారు. ఉదా॥ సాహిత్యవర్గంలో ఆంగ్ల పద్యాలు మిశ్రమ విషయం. ఎందుకంటే ఇది రెండు"FOCI "లను కలుపుతుంది. ఒకటి భాషా ముఖం నుండి, రెండవది సాహిత్య రూపముఖంనుండి.

ప్రతి మిశ్రమ విషయంలో ఒక ప్రాథమిక విషయం లేదా వర్గం ఉంటాయి. ఈ వివరాలుసవివరంగా గాని, గర్భితంగా గాని ఉంటాయి. ఉదా॥ 'బొగ్గు గనుల తవ్వకంపై రచన' అనే మిశ్రమ విషయం ఇచ్చిన పదంలో తెల్పినట్లు సవివరమైన 'గనుల తవ్వకం' అను ప్రాథమిక విషయాన్ని కలిగిఉంది.

ఇచ్చిన పదంలో పేర్కొనక పోయినప్పటికీ గర్భితంగా 'పశుపోషణ' అనే ప్రాథమిక విషయం' 'ఆవుల పరిరక్షణ' అనే మిశ్రమ విషయంలో ఉంది. అదే విధంగా ఆదాయపు పన్ను అనేది సూచన ప్రాయంగా అర్థశాస్త్రం లనే ప్రాథమిక విషయాన్ని కలిగి ఉంది. అందువల్ల కొన్ని అర్హత భావనలను కలిపినట్లయితే ప్రాథమిక విషయం మిశ్రమ విషయంగా రూపొందుతుంది. ఈ అర్హత భావనలనే వృధక్కరణలు అని పిలుస్తున్నారు. పై ఉదాహరణలో 'రచన', 'బొగ్గు''పరిరక్షణ' 'ఆవులు', 'ఆదాయపు పన్ను'లు వృధక్కరణలు. ఉపయోగపరిధిని ఆధారంగా చేసుకొని వృధక్కరణలను రెండురకాలుగా విభజించారు. అవి-సాధారణ వృధక్కరణలు (Common Isolates ), ప్రత్యేక వృధక్కరణలు (Special Isolates ). ప్రత్యేక వృధక్కరణలు కేవలం ప్రధాన వర్గానికి సంబంధించినవి. సాధారణ వృధక్కరణలను అన్ని విషయాలకు వర్తింపజేయవచ్చును. ఈ సాధారణ వృధరకరణలను అవసరానికి అనుగుణంగా ఏ ప్రధాన వర్గానికైనా జోడించవచ్చును.

### 1.4.2 ముఖ విశ్లేషణ (Facet Analysis)

విషయాన్ని ముఖాలుగా విభజించినచో ఒకే విషయానికి చెందిన భిన్న ముఖాలకు చెందిన ఒక వృధక్కరణ వేరొక వృధక్కరణతో సంబంధాన్ని కల్గి ఉండడాన్ని కనుగొంటాం. ఉదాహరణకుసాహిత్యంలో ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్ మొదలైనవి ఒకదానితో ఒకటి సంబంధం గల వృధక్కరణలు. వీటినే భాషా వృధక్కరణలు అని పిలుస్తారు. అదే విధంగా పద్యం, నాటకం, కల్పన, మొదలైనవి వేరొక వర్గానికి చెందిన వృధక్కరణలు. వాటి రూపవృధక్కరణలు అని పిలుస్తారు. ఈ విధంగా సాహిత్యం అనే ప్రాథమిక వర్గం నాలుగు ముఖాలుగా విశ్లేషించబడింది. అవి: భాష, రూపం, రచయిత, రచన. ఈ విధంగాఒక విషయం లోని ముఖాలను నిర్ణయించే మొత్తం ప్రక్రియను ముఖ విశ్లేషణ అంటారు.

### 1.4.3 ప్రాథమిక ప్రవర్గాలు (Fundamental Categories)

వివిధ విషయాలను విడ గొట్టటంద్వారా,పొందినముఖాలనూ, వాటి మధ్యగల సంబంధాన్ని ఆధారంగా చేసుకొని పంచ ప్రవర్గాలుగా లేదా అంశాలుగా లేదా దృక్పధాలుగా విభజించవచ్చు. వాటినే పంచ ప్రాథమిక ప్రవర్గాలుగా పేర్కొనవచ్చు. అవియే మూర్తిమత్వం (Personality ); పదార్థం (Matter ); శక్తి (Energy ); స్థలం (Space ); కాలం (Time ); సంక్షిప్తంగా వాటిని PMEST అని పేర్కొంటారు.

ప్రతి ప్రాథమిక ప్రవర్గం ప్రత్యేక అనుసంధాన సంకేతంలో గుర్తించబడుతుంది. ద్విబిందు వర్గీకరణ మూడవ సంపుటం వరకు ఒకే ఒక అనుసంధాన సంకేతం, "కోలన్" ఉపయోగించడమైంది. ఆ కారణం వల్ల ఈ పద్ధతి, ద్విబిందు వర్గీకరణ పద్ధతి అని పేరుపొందింది. ఐతే నాల్గవ సంపుటంలో చెప్పుకోదగ్గ మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ సంపుటంలోనే పంచప్రాథమిక ప్రవర్గాలను వాటి సంబంధిత అనుసంధాన సంకేతాలను ప్రవేశ పెట్టారు. ఐతే ఇచ్చిన ఒకే విషయంలో అన్ని ప్రాథమిక ప్రవర్గాలు ఉండవలసిన అవసరం లేదు.

పంచ ప్రాథమిక ప్రవర్గాలు - వాటి అను సంధాన సంకేతాలు:

| ప్రాథమిక ప్రవర్గం | అనుసంధాన గుర్తు | ముఖం |
|---|---|---|
| మూర్తిమత్వం | ,కామా | [P] |
| పదార్థం | ;సెమికోలన్ | [M] |
| శక్తి | :కోలన్ | [E] |
| స్థలం | .డాట్ | [S] |
| కాలం | 'సింగిల్ ఇన్వెర్టెడ్ కామా | [T] |

**పంచ ప్రాథమిక ప్రవర్గాలను గుర్తించటం :**

ఈ ప్రాథమిక ప్రవర్గాలను గుర్తించడం కొంచెం సమస్యతో కూడుకున్నదే. ఐనప్పటికీ వీటిలో చాలా ప్రవర్గాలు ఉల్లేఖించబడ్డాయి. అంతేకాక అనుభవం, అంతఃకరణ పరిజ్ఞానం కూడా ఈ ప్రవర్గాలను గుర్తించుటలో సహాయపడతాయి.

కాలం :

కాలం చాలా వరకు సంగ్రహమైంది. ఎందుకంటే కాలం కనిపించదు, ఒకచోట ఆగదు. ఐనప్పటికీ కాలాన్ని గుర్తించడం చాలా తేలిక. విషయంలో కాలం అనేది కాలక్రమానుసార అంశం. ఉదాహరణకు,19th Century, literature, 20th Century Science, The 1982 Presidential Election. ఈ ఉదాహరణలలోని విషయాలన్నింటిలోను కాల ముఖం ఇమిడి ఉంది. ద్విబిందు వర్గీకరణ పద్ధతిలో ప్రత్యేక సంవత్సరం, ఋతువులు శీతాకాలం,మంచుకురిసే కాలం, పగలు లేదా రాత్రి మొదలగు కాలాలకు సంకేతాల నివ్వడానికి ఏర్పాటుంది.

ఈ అంశాలన్నింటిని సి.సి.లోని (అధ్యాయం-3) పుటసంఖ్య 2.7 లో పొందుపరిచారు. ముఖ సూత్రంలో కాలం [T] గాను, వర్గ సంఖ్యలో 'అపాస్ట్రొఫె' లేదా 'సింగిల్ ఇన్వెర్టెడ్ కామా' తోనూ గుర్తించబడుతుంది.

BRAOU

## కాల వృథక్కరణ (Time Isolate)

[T ] లో వృథక్కరణ: కాలక్రమానుసార విభజన

| | |
|---|---|
| A | Before 9999 BC |
| A1 | Eozoic |
| A2 | Palaeozoic |
| A3 | Mesozoic |
| A4 | Carinozoic |
| A5 | Quarternary |
| B | 9999 to 1000 BC |
| C | 999 to 1BC |
| D | 1 to 999 AD |
| E | 1000 to 1099 AD |
| F | 1100 to 1199 AD |
| G | 1200 to 1299 AD |
| H | 1300 to 1399 AD |
| I | 1400 to 1499 AD |
| J | 1500 to 1599 AD |
| K | 1600 to 1699 AD |
| L | 1700 to 1799 AD |
| M | 1800 to 1899 AD |
| N | 1900 to 1999 AD |
| P | 2000 to 2099 AD |
| Q | 2100 to 2199 AD |
| R | 2200 t0 2299 AD |
| S | 2300 to 2399 AD |
| T | 2400 to 2499 AD |
| U | 2500 to 2599 AD |
| V | 2600 to 2699 AD |
| W | 2700 to 2799 AD |
| X | 2800 to 2899 AD |
| YA | 2900 to 2999 AD |
| YB | 3000 to 3099 AD |
| YC | 3100 to 3199 AD |

ఇపుడు మనం 19 వ శతాబ్దాన్ని సూచించాలంటే M(1800-1899AD) ను రాస్తే సరిపోతుంది. ఐతే కాలాన్ని తెలిపే అనుసంధాన సంకేతాన్ని మాత్రం M కి ముందు రాయాలి. అంటే 19 వ శతాబ్దాన్ని తెల్పటానికి 'M రాస్తే సరిపోతుంది. కాలవ్యుత్పత్తి కరణలను ఎలా ఉపయోగించాలో దిగువ ప్రదర్శించడమైంది. గమనించండి.

| Year | = | Nos | | |
|---|---|---|---|---|
| 1985 | = | N85 | ఇందులో | N is 1900 - 1999 |
| | | | | 8 is 1980s Decade |
| | | | | 5 is 1985 Year |
| 1701 | = | 'L01 | | |
| 1215 | = | 'H15 | | |
| 1970s | = | 'N7 | | |
| 685 AD | = | 'D685 | ఇందులో | D is 1-999 |
| | | | | 6 is 7 Century |
| | | | | 8 is Decade |
| | | | | 5 is Year |
| 63 AD | = | 'D063 | | |
| 4 AD | = | 'D004 | | |

1970 అంటే దశాబ్దాన్ని తెలుపుతుంది. అటువంటి సందర్భాల్లో ఒక్క దశాబ్దపు సంఖ్యను మాత్రం చూపితే సరిపోతుంది. దశాబ్దంలో వాస్తవమైన దశాబ్దాన్ని తెలియజేయడానికి కింది విషయాలు ప్రాతినిధ్యం వహిస్తాయి.

దశాబ్దం 0 లేక 1 తో ముగిస్తే అటువంటి దశాబ్దాన్ని 1 ద్వారా సూచిస్తాం.

దశాబ్దం 2 లేక 3 తో ముగిస్తే అటువంటి దశాబ్దాన్ని 3 ద్వారా సూచిస్తాం.

దశాబ్దం 4 లేక 5 తో ముగిస్తే అటువంటి దశాబ్దాన్ని 5 ద్వారా సూచిస్తాం.

దశాబ్దం 6 లేక 7 తో ముగిస్తే అటువంటి దశాబ్దాన్ని 7 ద్వారా సూచిస్తాం.

దశాబ్దం 8 లేక 9 తో ముగిస్తే అటువంటి దశాబ్దాన్ని 9 ద్వారా సూచిస్తాం.

క్రీస్తుకు పూర్వం సంవత్సరాల విషయంలో కాలానికి సంబంధించిన సంఖ్యలను కొంత భిన్న మార్గంలో రూపొందించారు.

| | | |
|---|---|---|
| 32 BC | = | C967 |
| 165 BC | = | C834 |

క్రీస్తుకు పూర్వం సంఖ్యలను కింద విధంగా రూపొందించవచ్చు.

| 32BC | 165 BC విషయంలో : |
|---|---|
| 999 | 999 |
| -32 | -165 |
| 967 | 834 |

BRAOU

క్రీస్తు పూర్వం 2000 సంవత్సరం విషయంలో :

2000 BC న 9999 - 2000 = B 7999 గా రాయాలి.

1080 BC విషయంలో : 9999 - 108 = B8919 అవుతుంది.

క్రీస్తుకు పూర్వం సంఖ్యలను పొందే పద్ధతిని "Method of Complements" అందురు.

వర్గసంఖ్యలో కాలాన్ని ఎలా చూపించాలో కింద పేర్కొన్న కొన్ని ఉదాహరణల ద్వారా తెలుసుకోవచ్చు.

1) 19th Century Literature O'M

O = Literature

M = 19th Century

2) 20th Century Science A'N

A = Natural Sciences

N = 20th Century

3) Libraries in 32 BC = 2'C 967

2 = Library Science

C967 = 32 BC

కొన్ని సందర్భాల్లో రెండు కాలాల మధ్య సంబంధాన్ని తెలియజేయవలసి ఉంటుంది. ఉదాహరణకు : Germany of 1939 to 1945 వంటివి. ఐతే రెండు కాలాలను ఒకచోట చేర్చటానికి అవకాశం ఉంది. వాటిని బాణం గుర్తుల ద్వారా చూపడం జరుగుతుంది. (← →)

BRAOU

Germany of 1939 to 1945 =V55'N45 ← N39

రెండు సంబంధిత కాలాలను గుర్తించవలసి వచ్చినపుడు కొత్త కాలాన్ని ముందు చూపించి, రెండవ (మిగిలిన) కాలాన్ని వెనుకకు పోయే బాణపు గుర్తు ద్వారా చూపించడం జరుగుతుంది. ముందుకు పోయే బాణపు గుర్తును కింది విధంగా ఉపయోగిస్తారు.

Future of Libraries 1977 = 2'N77 →

స్థలం :

ప్రాథమిక ప్రవర్గాలలో ఇంకొకటి అయిన స్థలాన్ని అర్థం చేసుకోవడం కూడా సులభం. ఇక్కడ స్థలం అంటే ప్రపంచంలోని అన్ని దేశాలు; మండలాలు (Zones ) అనగా ఉష్ణమండలం, ఉత్తర ధృవమండలం, సమశీతోష్ణ మండలం మొదలైనవి లేదా దిశలు ఆధారంగా విభజింపబడిన స్థలాలు. అంటే తూర్పు (East ), పశ్చిమ ( West), ఉత్తరం ( North), దక్షిణం (South ). అంతర్భాగం (Inside ),బహిర్భాగం (Outside) మొదలైనవి లేదా ఫ్రెంచి భాషను మాట్లాడే దేశాలు, బంగారపు గనులు గల దేశాలు అనే విషయాలు ఆధారంగా విభజించిన స్థలాలు లేదా సామ్రాజ్యాల నాధారంగా చేసుకొని విభజించిన స్థలాలు. ఉదా :రోమన్ సామ్రాజ్యం, బ్రిటిష్ సామ్రాజ్యం, బ్రిటిష్ సామ్రాజ్యం, మొదలైనవి. ద్విబిందు వర్గీకరణ అధ్యాయం 4 (పుట సంఖ్య 2.8) లో స్థల పృధక్కరణలను పొందుపరిచారు.

స్థల వృథక్కరణ ( Space Isolate)

[S] లో వృథక్కరణ : భౌగోళిక విభజన (Isolate in [S] : Geographical Division)

| | |
|---|---|
| 1. | World |
| 1-0 | Empire<br>To be divided by (GD)<br>(Illustrative) |
| 1-52 | Roman empire |
| 1-56 | British empire |
| 16 | Atlantic Countries |
| 161 | Mediterranean Countries |
| 167 | Baltic Countries |
| 17 | Pacific Countries |
| 19 | By Zone |
| 191 | Equatorial |
| 192 | Tropical |
| 1923 | South |
| 1927 | North |
| 193 | Soub-tropical |
| 195 | Temperate |
| 197 | Sub-arctic |
| 198 | Arctic |
| 19A | By Orientation |
| 19B | East |
| 19C | Near |
| 19D | Middle |
| 19E | Far |
| 19F | South East |
| 19 g | South |
| 19L | South-West |
| 19M | West |
| 19R | Noerth-West |
| 19S | North |
| 19W | North-East |
| 19X | Inside |
| 19Y | Outside |
| IA | Near- Sovereign Formation<br>to be divided by (CD)<br>(Illustrative) |
| IN | League of Nations |
| IN4 | United Nations area |
| IN48 | The Commonwealth area |

BRAOU

Division by (SD)
Illustrative)

1(P111)English speaking countires
1(Q7) Muslim countries
2 Mother country
3 Favoured country
4 Asia
- 41 China
- 42 Japan
- 44 India

5 Europe
- 51 Greece
- 52 Italy
- 53 France
- 54 Germany
- 55 Great Britain and Irland

6 Africa
7 America
- 73 United States

8 Australia
44 India

*As before 1956*

441 Madras (excluding the Indian states)
4411 Eastern Districts
44111 Madras
44112 Chingleput
44113 SouthArcot
44114 Tanjore
4413 Southern Districts
44132 Ramnad
44133 Tinnevelly
44134 Madura
44135 Trichinopoly
44136 Coimbatore
44137 Nilgiris

4415 West Coast
44153 Malabar
44154 South Kanara

4416 Ceded district
44161 Cuddapah
44162 Anantapur
44163 Bellary
44165 Kurnool

*After 1956*

441 Southern States
4411 Madras (Tamil Nadu)
4412 Kerala
4413 Mysore (Karnataka)
4416 Andhra Pradesh
443 Western States
4431 Bombay
4435 Maharashtra
4436 Gujarat
4437 Rajastan

444 North Western States
4443 Punjab (East)
4445 Himachal Pradesh
4447 Jammu and Kashmir

445 Northen States
4452 Uttar Pradesh
4455 Madya Pradesh

447 Eastern States
4471 Orissa
4473 Bihar
4475 Bengal (West)

BRAOU

| | |
|---|---|
| 4418 | Andhra Desa |
| 44181 | Nellore |
| 44182 | Guntur |
| 44183 | Krishna |
| 44184 | Godavari, West |
| 44185 | Godavari, East |
| 44186 | Visakhapatnam |
| 44187 | Ganjam (Before) 1936 |
| | |
| 4419 | Central Districts |
| 44191 | Salem |
| 44192 | North Arcot |
| 44193 | Chittoor |
| 442 | South (excluding Madras) |
| 4421 | Pudukkottain |
| 4422 | Travancore |
| 4423 | Cochin |
| 4424 | Mysore |
| 4425 | Hyderabad |
| 4426 | Coorg |
| 4431 | Bombay |
| 448 | Central India |
| 449 | Islands |
| 4477 | Assam |
| | |
| 448 | Centrally Administered Areas |
| 4481 | Delhi |
| | |
| 4497 | Himalayan States |
| 44971 | Bhutan |
| 44973 | Sikkim |
| 44974 | Nepal |

BRAOU

భారత దేశం విషయంలో రెండు పట్టికలు ఉన్నాయి. అవి1956 వ సంవత్సరానికి ముందు, 1956వ సంవత్సరానికి తరువాత ప్రయోగంలో సారూప్యతను సాధించటానికి 1956 వ సంవత్సరానికి తరువాత రూపొందించిన సంఖ్యలనే వాడాలి.

వర్గ సంఖ్యలో స్థలాన్ని చూపించ దలచినపుడు, స్థలాన్ని బిందువు (.) తర్వాత రాయాలి,ఉదా॥..44 మాదిరిగా. క్రింది ఉదాహరణల ద్వారా ఈ విషయాలను అవగాహన చేసుకోవచ్చు.

| | | | |
|---|---|---|---|
| 1) | Geography of the World | = | U.1 |
| | U | = | Geography |
| | 1 | = | World [S] |
| | | | |
| 2) | Economic Conditions of India | = | X.44 |
| | X | = | Economics |
| | .44 | = | India [S] |
| | | | |
| 3. | Agriculture in African Countries | = | J.6 |
| | J | = | Agriculture |
| | .6 | = | Africa [S] |

స్థల సూచనకు బిందువు (.) ను అనుసంధాన సంకేతంగా తప్పని సరిగా వాడవలసి ఉంటుంది.పొరపాటున మనం J.1 లేక J6 లుగా రాసినట్లైతే వాటి అర్థం పూర్తిగా మారిపోతుంది.గణితం, భూగోళం, ఔషధాల మొక్కల వ్యవసాయం అనే అర్థంవస్తుంది. సంబంధిత అనుసంధాన సంకేతాలు లేనట్లైతే (వాడనట్లైతే) విషయాలు తారుమారవుతాయి. కాబట్టి పుస్తకాలను వర్గీకరించేటపుడు సరియైన అనుసంధాన సంకేతాలను ఇవ్వాలి. ఐతే

కాలవృధక్కరణల గురించి చర్చించేటప్పుడు అనుసంధాన సంకేతంబిందువు(.) లేకుండా జర్మనీ చరిత్రను (వి55) తో ఏ విధంగా చూపడం జరిగిందన్న విషయంలో మీరు ఆశ్చర్య పడవచ్చు. ఈ అంశాన్ని గురించి మూడోభాగంలో తెలుసుకుంటారు.

స్థలవృధక్కరణలో 1 ప్రపంచాన్ని సూచిస్తుంది. అదే విధంగా 2 మాతృదేశాన్ని సూచించటానికి వాడతారు. మాతృదేశం అంటే స్వదేశానికి ప్రాతినిధ్యం వహించడం అన్నమాట. ఇక్కడ మన స్వదేశాన్ని 44 అంకె ద్వారా తెలియజేయడానికి బదులు ఒకే అంకె 2 ద్వారా తెలియజేయవచ్చు. "Economic Condition of India " కు X.44 సంఖ్య ఇవ్వడానికి బదులుగా X.2 అంకె ఇవ్వవచ్చు. ఐతే"Economic Condition of England" పుస్తకాన్ని ఇగ్లాండ్‌లోని గ్రంథాలయంలో వర్గీకరణ చేసేటపుడు, ఆ పుస్తకాన్ని X.56 కు బదులు X.2 సంఖ్యను ఇవ్వవచ్చు. ఈ సందర్భంలో స్వదేశం ఇంగ్లాండుగా గుర్తించాలి. 3. అభిమాన దేశాన్ని సూచిస్తుంది. పైన పేర్కొన్న ఉదాహరణ "Economic Condition of England " ను తీసుకొని, ఆ పుస్తకాన్ని భారత దేశంలోని గ్రంథాలయంలో వర్గీకరిస్తే దానికి X.56 సంఖ్యకు బదులు X.3 అంకె ఇవ్వవచ్చు. ఇక్కడ ఇంగ్లండ్ అభిమాన దేశం (Favoured Country) గా పరిగణించబడుతుంది. ఈ సంఖ్యలు స్థిరమైనవి కావు. ఆయా సంఖ్యలు, వాటి సంబంధిత గ్రంథాలను (స్తుకాలను) ఏదేశంలో వర్గీకరిస్తున్నారు. అనే అంశంపై ఆధారపడి రూపొందించబడతాయి. ఐతే వీటి ముఖ్య ఉద్దేశం మాత్రం వర్గ సంఖ్యలో ఒకటి లేక ఎక్కువ అంకెలను తగ్గించడమే.

భౌగోళిక ప్రదేశాలన్నింటినీ పట్టికల్లో పేర్కొనలేదు. కొన్నింటిని ఉదాహరణాత్మకంగా మాత్రమే ఇచ్చారు. ఉదాహరణకు :Roman Empire 1-52. దీని అర్థంWorld or the Roman's (1=World; 52=Rome). అదే విధంగాPortuguese Empire 1-542. ఈ పద్ధతిని అధి అచ్ఛాదన పద్ధతి అంటారు. ఈ పద్ధతి ప్రకారం రెండు సంఖ్యలను హైఫన్(-) తో కలుపవచ్చు. దీని ప్రకారంPortuguese India కు సంఖ్య 44-542 అవుతుంది. అదే విధంగా French India కు సంఖ్య 44-53. ఏమయునప్పటికీ రెండు వేరు వేరు సంఖ్యలను కలుపటంలో స్వాతంత్ర్యాన్ని తీసుకోరాదు. అధిఅచ్ఛాదన సాధన ఏవిధంగా ఉపయోగపడుతుందనే విషయాన్ని మీరు ఈ ఖండం మూడో భాగంలో తెలుసుకుంటారు.

BRAOU

1N48 సంఖ్య గణతంత్ర దేశాలను తెలియజేస్తుంది. ఇక్కడ 1=world;N48=1948 అంటే 1948, లో ఒక కూటమిగా ఏర్పడిన దేశాలు. ఫ్రెంచి మాట్లాడే దేశాలు అనే మాటలను విషయసాధన ద్వారా రూపొందించడం జరిగింది. దీనికి సంబంధించిన సంఖ్య 1(P122),ఇక్కడ W1 =world, P122= French Language. అదేవిధంగా Rice growing Countries 1(J381). ఇందులో 1=World, J381= Rice. దిశల ఆధారంగా దేశాలకు కూటములుగా గుర్తించే అవకాశం ఉంది. ఉదా:;Eastern Europe, దీని సంఖ్య 5.9B లేదా Southern Delhi, దీనికికి సంఖ్య 4481.9G

శక్తి:

వరుస క్రమాన్ని బట్టి 'శక్తి' అనేది ప్రాథమిక ప్రవర్గాలో మధ్యలో ఉంటుంది. అంటే ఇది ఎంత వాస్తవమైనదో అంత సంగ్రహమైంది. స్థల, కాల ప్రవర్గాలతో పోల్చినట్లైతే, 'శక్తి' ని గుర్తించడం సమస్యతో కూడుకున్న విషయమే. స్థూలంగా దీనిని చర్య, ప్రతిచర్య, సమస్య, ప్రక్రియ, పరిష్కారం, మొదలైన వాటిని ఋజువు చేయటం ద్వారా పొందవచ్చును. ఇది ఇంచుమించు వాక్యంలోని క్రియా పదం వంటిది. ముఖ సూత్రంలో 'శక్తి'ని [E] ద్వారా సూచించాలి. వర్గసంఖ్యలో శక్తిని కోలన్ ":" ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

వీలైనంతవరకు 'శక్తి' ముఖాన్ని, ఇచ్చిన విషయం నుండే సంగ్రహించడం జరుగుతుంది. ఎందుకంటే పట్టికలలో శక్తి ముఖాలు ఉల్లేఖింపబడి ఉంటాయి. ఉదాహరణకు గ్రంథాలయ శాస్త్ర ప్రాథమికవర్గంలో ఇచ్చిన వృధక్కరణలను పరిశీలించండి.

Foci in [E] cum [2P]

| | |
|---|---|
| 1 | Book Selection |
| 2 | Organisation |
| 3 | Function |
| 4 | Co-operation |
| | |
| 5 | Technical Treatment |
| 51 | Classification |
| 55 | Cataloguing |
| | |
| 6 | Circulation |
| 61 | Consultation |
| 62 | Lending |
| | |
| 7 | Reference service |
| | |
| 8 | Adminstration |
| 81 | Book Selection |
| 811 | Source |
| 815 | Indent |
| 82 | Order |
| 84 | Accession |
| 85 | Preparation |
| 88 | Maintenance |
| 97 | Documentation |

Ex:

| | | | |
|---|---|---|---|
| 1) | Library Classification | | 2:51 |
| | 2 | = | Library Science (BC) |
| | 51 | = | Classification [E] |
| 2) | Documentation in India | | 2:97.44 |
| | 2 | = | Library Science (BC) |
| | 97 | = | Documentation [E] |
| | 44 | = | India [S] |

**పదార్థం (Matter) :**

పదార్థం అనేది భౌతికమైన ముఖం. ఇది మూర్తిమత్వం కంటే తక్కువ శక్తివంతమైంది. కాని 'స్థల' 'కాల' ప్రవర్గాలకంటే 'శక్తి' ఎక్కువ శక్తివంతమైనది. పదార్థ ప్రవర్గం దానంతట అది ఒక మాధ్యంగా ఉపరితల వస్తువుగానూ, భౌతిక పదార్థంగానూలేదా, వినియోగ వస్తువుగానూ పనిచేస్తుంది.

BRAOU

ముఖ సూత్రంలో పదార్థాన్ని [M] ద్వారా చూపుతారు వర్గ సంఖ్యలో దీనిని సెమికోలన్(;)తో సూచిస్తారు.

చిత్రలేఖనంలో వాడిన వివిధపదార్థాలు-కాగితం, గుడ్డ, గాజు, మొదలైనవి పదార్థంగా పేర్కొనబడతాయి. అదే విధంగా అర్థ శాస్త్రంలో నాణేల ముద్రణలో వాడే రాగి, వెండి, బంగారం, కాగితం అన్నీ కూడా పదార్థంగానే చూపబడతాయి. ఐతే ప్రాథమిక ప్రవర్గం- 'పదార్థం' చాలా తక్కువ వర్గాలలో ఉపయోగించబడుతుంది. ద్విబిందు వర్గీకరణ. 7వ సంపుటంలో పదార్థం అర్థం మార్చబడింది.

NQ. Painting

NQ[P],[P2][P3],[P4]:[E][2P]

Foci in [M]

1. Woood
2 Paper
3 Fresco
4 Stone
5 Metals
6 Glass
7 Canvas
8 Ivory
9 Other Surface

ఉదాహరణలు :

1) Canvas Paintings NQ;7

| | | |
|---|---|---|
| NQ | = | Painting (BC) |
| 7 | = | Canvas [M] |

2) Paper Money

| | | | |
|---|---|---|---|
| X | = | Economics (BC) | |
| 61 | = | Money | [P] |
| 4 | = | Paper | [M] |

**మూర్తిమత్వం(Personality) :**

మూర్తిమత్వ ప్రవర్గం చాలా శక్తి వంతమైంది. దీనిని గుర్తించడం మాత్రం చాలా కష్టం. ఇది అనేక విషయాల్లో చాలా ముఖ్యమైన ముఖం. మూర్తిమత్వ ముఖంలేని విషయాన్ని రూపరహితమైనదిగా చెప్పవచ్చు. మూర్తిమత్వం దాని మటుకు అది వ్యక్తుల్లో సంస్థల్లో వాస్తవాంశాల్లో, వివిధ రకాల జీవన శైలి లేదా మొక్కల్లో శరీర భాగాల్లో భాషల్లో, మతాల్లో సాక్షాత్కరిస్తుంది. ఇది వాక్యంలో నామవాచకం వంటిది.

ముఖ సూత్రంలో మూర్తిమత్వాన్ని[P] ద్వారాసూచిస్తాం. వర్గసంఖ్యలో కామా(,)ను మూర్తిమత్వానికి గుర్తుగా వాడతారు. ఏమైనప్పటికీ మొదటిస్థాయి మూర్తిమత్వం(First level [P]) విషయంలో ప్రతి పర్తులంలో కామా ఉపయోగించవలసిన అవసరం లేదు.

మూర్తి మత్వ ప్రవర్గాన్ని గుర్తించడం చాలా కష్టం. మిగిలిన నాలుగు ప్రవర్గాలను తీసివేసే ప్రక్రియ ద్వారా ఈ మూర్తిమత్వం ప్రవర్గాన్ని గుర్తించవచ్చును. ఒక విషయంలోని పదార్థం, శక్తి, స్థలం, కాల వృధక్కరణలను

BRAOU

విడదీసిన అనంతరం మిగిలిన దాన్ని మూర్తిత్వంగా పరిగణించవచ్చు. ఈ విధంగా మూర్తిమత్వ ముఖాన్ని కనుగొనే పద్ధతిని "శేషపద్ధతి"(Method of Residue) అంటారు.

పంచ ప్రాథమిక ప్రవర్గాలను గురించి వివరించటానికి కింది ఉదాహరణను ఒకదాన్ని పరిశీలించండి.

Circulation of periodicals in research libraries in India in the years 1970s.

పైన ఇచ్చిన విషయంలో వివిధ ప్రాథమిక ప్రవర్గాలను కనుగొనటానికి ప్రయత్నిద్దాం:

| | | |
|---|---|---|
| 1970s | = | Time |
| India | = | Space |
| Circulation | = | Energy |
| Periodicals | = | Matter |
| Research Libraries | = | Personality |

ఈ శీర్షికలో ప్రధాన వర్గం గ్రంథాలయ శాస్త్రం, కాబట్టి వర్గ సంఖ్య 2. ప్రతీ ప్రధాన వర్గానికి ముఖ సూత్రం ఉంది. గ్రంథాలయ శాస్త్రానికి ముఖ సూత్రం 2[P];[M]:[E] [2P].

| 2[P] | [M] | [E][2P] | [S] | [T] |
|---|---|---|---|---|
| ↓ | ↓ | ↓ | ↓ | ↓ |
| Personality | Matter | Energy | Space | Time |
| ↓ | ↓ | ↓ | ↓ | ↓ |
| Research Libraries | Periodicals | Circulation | India | 1970s |

BRAOU

పైన ఇచ్చిన ముఖ సూత్రంలో [E] తర్వాత [2P] అంటే ఏమిటో మీకు పరిచయం చేయలేదు. ఈ అంశాన్ని మీరు ఇదే భాగంలో తెలుసుకుంటారు. ఇంతకుపూర్వం తెల్పినట్లు అవసరాన్ని బట్టి స్థల, కాల వృథక్కరణలను కలుపుకొనవచ్చు.

ఏ ఒక్క విషయంలో నైనా పంచ ప్రాథమిక ప్రవర్గాలు ఒకటి కంటే ఎక్కువ పర్యాయాలు రావచ్చు. ఈ ప్రక్రియ వర్తులాలు, అంచెలు (Rounds & Levels ) విశదీకరణకు గాను ప్రాథమిక షరతులను రూపొందించడానికి దారితీస్తుంది. ఈ అంశాల నన్నింటిని ఇదే పాఠ్య ప్రణాళికలోని రెండో భాగంలో మీరు చదువుతారు.

ముఖ క్రమం ( Facet Sequence) కింద పేర్కొన్న సూత్రాలు ఆధారంగా ముఖాల క్రమాన్ని అమర్చవచ్చు.

1) గోడ-బొమ్మ సూత్రం (Wall-Picture Principle)

2) అంగ-అవయవ సూత్రం (Whole- Organ Principle)

3) ఆవు-లేగ దూడ సూత్రం ( Cow -Calf Principle)

4) కర్మ-క్రియ-కర్త-ఉపకరణ సూత్రం (Act-Action-Actor-Tool Principle)

5) వస్తువు-ముడిపదార్థం సూత్రం (Commodity - Raw material Principle)

ఈ సూత్రాలన్నింటినీ "ద్విబిందు వర్గీకరణ-సిద్ధాంతం" (Course-3); Unit-15 అనే పాఠ్య ప్రణాళికలోని సి.సి. సిద్ధాంతం భాగంలో విపులంగా వివరించడమైంది.

## 1.5 పుస్తక వర్గీకరణలో ప్రాథమిక షరతుల ఉపయోగం

ఏదైనా ఆలోచనా పద్ధతి లేదా సాంకేతిక పద్ధతి అభివృద్ధికి ఆధారాలుగా ఉపయోగించిన భావనలే ప్రాథమిక షరతులు (Postulates ). అటువంటి ప్రాథమిక షరుతులలో కొన్నింటిని తెలుసుకుందాం.

1. ప్రాథమిక ప్రవర్గాలకు సంబంధించిన ప్రాథమిక షరతులు : వీటిలో ఐదు ప్రాథమిక ప్రవర్గాలు ఉన్నాయి అవి. 1. మూర్తిమత్వం, 2. పదార్థం, 3. శక్తి, 4. స్థలం, 5. కాలం

2. ప్రాథమిక విషయానికి సంబంధించిన ప్రాథమిక షరతులు : దీని ప్రకారం ప్రతి విషయం దానికి సంబంధించిన ఆధార ముఖాన్ని కలిగి ఉంటుంది. ఇక్కడ ప్రధాన వర్గమే ప్రాథమిక వర్గం లేక ప్రాథమిక ముఖం కొన్ని సరళంగా ఉండే విషయాలు ఒకే ప్రాథమికముఖాన్ని కలిగి ఉండడం వల్ల ప్రధాన వర్గానికీ, ప్రాథమిక వర్గానికి మధ్య భేదం ఉంది.

   ఉదా॥Textbook of Physics (ఇక్కడ Physics అనేది ప్రాథమిక ముఖం).

3. పృధక్కరణ ముఖ ప్రాథమిక షరుతులు: ఒక విషయం, ఒకటిగాని ఒకటికంటే ఎక్కువ గాని వృధక్కరణ ముఖాలను కలిగి ఉండవచ్చు. అందులో ప్రతి ముఖాన్ని పంచప్రాథమిక ప్రవర్గాలలోని ఒకే ఒక ప్రవర్గానికి విశదీకరణగా ఎంచబడుతుంది.

   ఉదా॥ Classification of Books in Indian University Libraries in 1985

   Library Science - University libraries - Books - Classification - India - 1985

   (BC) [P] [M] [E] [S] [T]

BRAOU

4. విషయ ప్రాథమిక షరతులు : విషయం కేవలం ఒక ప్రాథమిక వర్గాన్నిగానీ, లేదా ప్రాథమిక వర్గం,ఒకటి లేక అంతకంటేఎక్కువ పంచప్రాథమిక ప్రవర్గాలను గానీ కలిగి ఉంటాయి.

   ఉదా॥ X-ray treatment for the lung diseases of dogs

ఇక్కడ:

| | | |
|---|---|---|
| ప్రాథమిక వర్గం | : | Animal Husbandry |
| మూర్తిమత్వం | : | Dog |
| మూర్తిమత్వం | : | Lung |
| మూర్తిమత్వం | : | X-ray |
| శక్తి | : | Disease |
| శక్తి | : | Treatment |

5) వాస్తవత్వానికి సంబంధించిన ప్రాథమిక షరతులు : తగ్గే శక్తిని బట్టీ అమర్చినట్లైతే పంచ ప్రాథమిక ప్రవర్గాలు కింది పేర్కొన్న క్రమంలో వస్తాయి.

ఉదా॥ Circulation of Periodicals in University Libraries in India in 1885

University Library [P]; Periodicals[M]: Circulation [E]. India [S]' Time [T]

6) క్రమానుగుణానికి ప్రాథమిక షరతులు : ఏదైనా ప్రాథమిక ప్రవర్గానికి ఒకటికంటే ఎక్కువ విశదీకరణలు లేనట్లైతే, వాటిని విశదీకరించేటపుడు - ప్రాథమిక ప్రవర్గాలను తగ్గే శక్తి క్రమంలో పరగణించి, విషయంలోని ప్రాథమిక ముఖాన్ని ముందు ఉంచి మిగిలిన ముఖాలను తర్వాత అమర్చాలి.

7) అనుసంధాన గుర్తులకు చెందిన ప్రాథమిక షరతులు : [P] కొరకు కామా "," [M] కోసం సెమికోలన్ ";" [E] కోసం కోలన్ ":"[S] కోసం బిందువు "."[T] కోసం సింగిల్ ఇన్వేర్టెడ్ కామా " ' "

8) అనుసంధాన సంకేతాలపై విడిచిపెట్టడానికి సంబంధించిన ప్రాథమిక షరతులు

ఎ) ప్రధాన వర్గంతో మొదటి అంచె మూర్తిమత్వం వస్తే మూర్తిమత్వానికి వాడే గుర్తు కామా (,) ను వాడవలసిన అవసరం లేదు.

ఉదా॥ Diseases for ear L185:4

| Medicine | Ear | Disease |
|---|---|---|
| (BC) | [P] | [E] |

బి) [E], [2E] మొదలైన వాటి తర్వాత వెంటనే వచ్చిన [2P1], [3P1] లకు ముందు అనుసంధాన సంకేతాలను పెట్టవలసిన అవసరం లేదు.

ఉదా॥ X-ray treatment for the lung TB of dogs in India in 1985

| KX, | 541, | 45 | : 4 | 21 | : 6 | 253 | .44 | 'N85 |
|---|---|---|---|---|---|---|---|---|
| (BC) | [P] | [P2] | [E] | [2P] | [2E] | [3P] | [S] | [T] |

BRAOU

సి) వరుసగా వచ్చేరెండు ముఖాలలో, పూర్వపు (తొలి) ముఖంలోని అన్ని పృథక్కరణ సంఖ్యలకు వేర్వేరు అంకెలు వాడినట్లయితే రెండు ముఖాల మధ్య అనుసంధాన సంకేతాన్ని వదిలివేయవచ్చు. మూర్తి మత్వ [P] అంచెల కోసం నిర్దేశించిన అనుసంధాన సంకేతాలను (CS) వదిలి వేయడాన్ని ముఖ సూత్రం ద్వారా సూచించడం జరుగుతుంది.

ఉదా ॥Norms in Modern French

| P | 122, | H | 31 |
|---|---|---|---|
| (BC) | [P] | [P2] | [P3] |

9) వర్తులాలకు సంబంధించిన ప్రాథమిక షరతులు: ఒక విషయంలోని 'మూర్తిమత్వం', 'పదార్థం', 'శక్తి' వీటికి సంబంధించిన విశదీకరణలు రెండుగాని అంతకంటే ఎక్కువ గాని ఉండవచ్చు. అందువల్ల శక్తియొక్క మొదటి వర్తులం తరువాత రెండవ వర్తులపు మూర్తిమత్వం, పదార్థం వస్తాయి. అదే విధంగా శక్తి రెండవ వర్తులం తరువాత మూడవ వర్తులపు మూర్తిమత్వం, పదార్థం వస్తాయి.

10) అంచెలకు సంబంధించిన ప్రాథమిక షరతులు : ఒక విషయంలో ఒకే వర్తులంలో మూర్తిమత్వం [P] దాని మట్టుకు అది ఒకటి కంటే ఎక్కువసార్లు సాక్షాత్కరించవచ్చును. అంటే రెండు, అంతకంటే ఎక్కువ అంచెలలో వస్తుందన్నమాట.

11) అంచెల గుంపులకు సంబంధించిన ప్రాథమిక షరతులు : ఒక వర్తులంలోని ఒకే ప్రాథమిక ప్రవర్గానికి చెందిన భిన్న అంచెల ముఖాలను ఒకే చోట ఉంచాలి.

ఉదా ॥ Lung disease of dogs

KX 541, 45 : 4

(BC) [IPI] [IP2] [E]

12 ) పూర్వ గుణాలకు చెందిన ప్రాథమిక షరతులు : రోమన్ చిన్నబడి అక్షరానికి ముందు ఏసంఖ్య అయినా రావచ్చును.

ఉదా ॥ 2a Bibliography of Library Science

### అవగాహన ప్రశ్నలు-1

క్రింది శీర్షికల నుండి ప్రాథమిక ప్రవర్గాలను గుర్తించండి:

a) Population of Kerala 1981

b) Cashewnut Curing in Kerala

c) National Libraries of the world, 1957

d) Evolution on Birds

e) Signalling systems in Indian Railwars

గమనిక: i) కింద ఇచ్చిన స్థలంలో మీసమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో మీసమాధానాన్ని సరిచూసుకోండి.

BRAOU

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 1.6 సంశ్లేషణ

.............................................................................................................

BRAOU

## 2.4 అనుసంధాన సంకేతాలు

### 2.4.1 వివిధ రకాల అనుసంధాన సంకేతాలు

ఒకే ప్రాథమిక ప్రవర్గంలో ఉండి వివిధఅంచెల ముఖాలు ఒకే వర్తులంలో ఉన్నప్పుడు ఆరకమైన అనుసంధాన సంకేతం అంటే ఆ ప్రాథమిక ప్రవర్గానికి వాడిన గుర్తు వాడాలి. అవి

| ప్రాథమిక ప్రవర్గం | అనుసంధాన సంకేతం |
|---|---|
| మూర్తి మత్వం [P] | , కామా |
| పదార్థం [M] | ; సెమికోలన్ |
| శక్తి [E] | : కోలన్ |
| ప్రదేశం [S] | . ఫుల్‌స్టాప్ |
| కాలం [T] | ' అపాస్ట్రాఫి |

### 2.4.2 అనుసంధాన సంకేతాల ప్రాముఖ్యం

ప్రతి ప్రధాన వర్గానికి ముఖ సూత్రం ప్రత్యేకంగా ఉండి అది ప్రాథమిక ప్రర్గాలు, వర్తులాలు అంచెల ఆధారంగా ఏర్పడుతుంది. ముఖ సూత్రం అన్ని వర్గాలకు ఒకే విధంగా ఉండదు. ప్రధాన వర్గంలో కూడా ముఖ సూత్రం వేరుగా ఉండవచ్చు. సంకేత గుర్తులు వాడడంలో తప్పులు చేయడానికి అవకాశం ఉంది. ముఖ్యంగా [2 E] వాడేటప్పుడు ముందు [E] వాడాలి. దీని వివరణ ఈ కిందనిస్తున్నాం.

Medicine ముఖ సూత్రం: L[P]:[E][2P]:[2E][3P]

**ఉదాహరణ**

The Science of diognosis పట్టిక పరిశీలించినట్లయితే diagnosis [2E] [3P] ముఖంగా ఉండి 3 సంకేతంగా ఉంటుంది. అయితే వర్గ సంఖ్యL:3 గా ఇవ్వవచ్చా? ఈ వర్గ సంఖ్యలో శక్తి ముఖం 3 సంఖ్యను [E] 2P] నుంచి తీసుకున్నట్టు. కానీ [2E] [3P] నుంచి కాదు. వాస్తవానికి L:3 అర్థం Human Physiology. ఇటువంటి సందర్భాల్లో [2E] కి సంబంధించిన సంఖ్య తీసుకోవడంలో ఇబ్బందులున్నాయి. దీనికి ఒక పరిష్కారం వర్గ సంఖ్యను L:3 గా ఇచ్చారు. తద్వారా[E] లేదని[2E] [3P] మాత్రమే ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. కోలన్ వర్గీకరణ (Colon Classification) మూడవ కూర్పు వరకు పైవిధంగా వాడే వారు. అప్పుడు అన్ని ముఖాలకు : కోలన్ సంకేతాన్ని మాత్రమే వాడేవారు.

ఉదాహరణకు: History ముఖసూత్రం

V[P] : [P2] : [E] [2P] : [T]

History of India upto 1947 వర్గ సంఖ్య V44 : : :N47.

BRAOU

ఇక్కడ కాల వృధక్కరణాన్ని చెప్పడానికి [P2] [E] [2P] లేనప్పటికి గుర్తులు ఇచ్చారు.

ఈ అసందర్భ పద్ధతిని రంగనాథన్ గుర్తించారు. వివిధ రకాల సంకేత గుర్తుల అవసరాన్ని గుర్తించారు ఈ మార్పు CC4వ కూర్పులో ప్రాథమిక ప్రవర్గాలకు ప్రత్యేక సంకేతాలను ఇవ్వడం జరిగింది. కానీ కాల, స్థల వృధక్కరణాలకే ఒకే గుర్తు (.) ఇచ్చారు. తరువాత ఈ పరిస్థితిని కూడా కాల వృధఃక్కరణాలను ( ' ) Inverted Comma ఇచ్చి సరిచేశారు. ఈ మార్పు వల్ల సంకేతాలు వాడటం వల్ల విషయాలకు వర్గ సంఖ్యలు ఇవ్వడం జరుగుతుంది.

ఉదా : History of India upto 1947 ను V44'N47 గా రాయగలం

ఇక్కడ లేని ముఖాలకు గుర్తులు ఇవ్వలేదు. అయితే శక్తి ముఖం తాలుకు గుర్తులు మొదటి వర్తులాలలో వచ్చినా, రెండ వర్తులంలో వచ్చినా కోలన్ వాడాలి.

ఇది చాలవరకు CC7 వ కూర్పులో సరిచేశారు. మనం CC6 వ కూర్పులో ఉండే నియమాలను అనుసరించే వర్గ సంఖ్యలు నిర్మిస్తాం.

అందువలన Science of diognosis కు వర్గ సంఖ్య L:4:3

దీని వివరణ L Medicine

4 Disease

3 Diagnosis అగును

[2E] ముఖంగాని వాడినట్లైతే దానికి సంబంధించి[E] ముందుగా తీసుకోవాలి. పట్టికలలో చాలా సందర్భాలలో ఇది చెప్పబడింది. అవసరాన్ని బట్టి మీరు [E] గుర్తించాల్సి ఉంటుంది. ఈ విషయంలో Diagnosis, వ్యాధిని గుర్తించడానికి వాడే ప్రక్రియ. అందుచే Diagnosis ముందు వ్యాధిరావలసి ఉంటుంది. అందువల్ల Science of diagnosis కు వర్గ సంఖ్య L:4:3. CC6 వ కూర్పునకు సంబంధించినంత వరకు ఇదొక ప్రాథమిక సూత్రం [E] [2P] ని తీసుకోకుండా [2E] [3P] ని తీసుకోలేరని దీని అర్థం. మిగిలిన సూత్రాలలోకి వెళ్లేముందు కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం.

1. A book of Surgery
2. The need of Fertilizer
3. Storing of Fertilizer
4. Cold Storage of fish
5. Target to improve the life of villages.

వివరణ :

1) A book of surgery

Medicine ప్రధాన ముఖ సూత్రం

| | | |
|---|---|---|
| L[P] : | [E] [2P] : | [2E] [3P] |
| Absent | ? | Surgery<br>8 |

Surgery [2E] [3P] లోనున్నది కనుక దీని ముందు [E] ను తీసుకోవాలి.

ఎందువలననగా వ్యాది ఉన్నట్లైతే శస్త్రచికిత్స అవసరం ఉంటుంది.

L: 4:8

BRAOU

2) The need for Prison Reforms

ప్రధాన వర్గం Sociology Y

ముఖసూత్రం

| | | |
|---|---|---|
| Y[P]: | [E] [2P] : | [2E] [3P] |
| Absent | ? | Prison<br>62 |

మనం [E] నుండి సరియైన సంఖ్యను తీసుకొనవలెను. నేరం జరిగిన తరువాత మాత్రమే కారాగారం గూర్చి చర్చించాలి. అందువల్ల నేరం (crime) [E][2P]45

వర్గ సంఖ్య Y:45:62

3) Storing of Fertilizer

ప్రధాన వర్గం Agriculture = J

| | | |
|---|---|---|
| J [P] : | [E] [2P] : | [2E] [3P] |
| Absent | Fertilizer<br>4 | Storing<br>8 |

మీకు ఏ విధంగా కష్ట సాధ్యము కానప్పటికీ [E] [2P] శక్తి సంఖ్య 2 తో వాడాలి. కనుక J:24:8

4) Cold Storage of fish

ప్రధాన వర్గం Animal Husbandry

KX[P] : [E] [2P] : [2E] [3P]

Fish ? Cold Storage

332 84

[2E] [3P] J లో ఉన్నట్లు వాడాలి. [E] నుండి సరియైన సంఖ్యను గ్రహించాలి. అది Produce. దీనిసంఖ్య 7 కనుక వర్గ సంఖ్య KX 332 : 7:84

5) Target to improve the life of villages

ప్రధాన వర్గం Sociology Y

ముఖసూత్రం Y [P] : [E] [2P] : [2E] [3P]

వర్గసంఖ్య ఇచ్చునపుడు విషయాన్ని అవగాహనచేసుకోవాలి. ఈ శీర్షికలో విషయం గ్రామనివాసాభివృద్ధి

[P] = Rural = 31

[E] = ?

[2E] = ?

[2E] [3P] improvement నకు 7సంఖ్య ఇచ్చాం. ఈ సంఖ్య వాడాలంటే [E] లో 1,3,7,8 లను వాడవలసి ఉంటుంది.

మీరు పట్టికను పరిశీలించినట్లయితే 1,3,7,8 సంఖ్యలలో 1,3,8 సంఖ్యలు improvementకు సంబంధించినవి కావు. అందుచేత సంఖ్య 7 [E] మూర్తి మత్వం మాత్రమే ఇక్కడ వాడాలి.

BRAOU

## 2.5 భేదాత్మక ముఖాలు

ఇందులో ముఖ వరుసలో ఒక ముఖం దానికి ముందున్న ముఖంతో అర్హత పొందనవసరం లేదు. ఉదా: గ్రంథాలయ శాస్త్రంలో మూర్తి మత్వముఖం శక్తి ముఖం ద్వారా అర్హత పొందుతుంది. పలుసందర్భాల్లో ఒకే ముఖంలో ఉండి వేర్వేరు అంశాలకు అర్హత సాధారణంగా పలుముఖాల ద్వారా సాధ్యపడుతుంది.

**ఉదా:-** ఇంజనీరింగ్‌లో ఇరిగేషన్, బిల్డింగ్, రోడ్, రైల్వేలు, విమానాశ్రయాలు, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లు అన్ని మూర్తిమత్వానికి సంబంధించినవే కాని, వీటికి అర్హత సంపాదించే [P2] ఒకటి కాదు. ఇటువంటి పరిస్థితి పట్టికలో కనిపిస్తుంది. ఎందువల్లననగా విషయాలలో కేంద్ర బిందువులు వేర్వేరుగా ఉంటాయి. బేధాత్మక ముఖాలై ఉంటాయి. ఉదాహరణలు గమనించండి.

1. Lending Operations in banks
2. How to avoid double taxation of income tax
3. Taittareya Brahmana
4. Indian Law of trusts
5. Generation of Electricity
6. Television Engineering
7. Signalling System in Indian Railways

8. Library work in elementary schools

9. Admissability of circumastantial evidence in Indian law

10. Hindu Sucession Act.

పైన పేర్కొన్న సమస్యలకు జవాబులు కింద లభిస్తాయి చూడండి.

1) Lending Operations in Banks

ప్రధాన వర్గం Economics = X

ముఖసూత్రం

X [P] : [E] [2P]

Bank Lending

X62:1 1

శక్తి ముఖంగా వివరించాలి, కాని అలా చేయకూడదు. Bankingకు శక్తి ముఖాలు ప్రత్యకంగా పుటసంఖ్య 2.114లో ఇవ్వబడ్డాయి.

అక్కడ 1= Lending

Economics పట్టికల్లో ఇచ్చిన సాదారణ పృధక్కరణాలు Bank మూర్తిమత్వ ముఖానికి వర్తించదు. ప్రత్యేకమైన శక్తి ముఖాలు కొన్ని మూర్తి మత్వ ముఖాలకు ఇవ్వబడింది. ఇవి భేదాత్మకముఖాలు కొన్ని విషయాలను ఆ విషయాల్లో గల ప్రత్యేక గుణ గణాలను బట్టి వర్గీకరించవలసి ఉంటుంది. తరువాత ఉదాహరణకు కూడ ఇదే వర్తిస్తుంది.

BRAOU

2) How to avoid double taxation of income-tax

ప్రధాన వర్గ ముఖ సూత్రం Economics X

X[P] : [E] [2P]

Income tax Double Taxation

724 32

పన్ను విధానంలో ప్రత్యేక శక్తి ముఖం ఇవ్వబడింది. వర్గసంఖ్య X724:323

3) Taittareya Brahmana

ప్రధానవర్గం Religion = Q

ముఖ సూత్రం Q[P] : [E] [2P]

Taittareya Brahmana

125 22

Q125:22

Vedic Religion కు ప్రత్యేక భేదాత్మక ముఖం వుండి 22 బ్రాహ్మణకు[E][2P] లో వుంది.

4) Indian Law of trusts

ప్రధానవర్గం Law= Z

ముఖసూత్రం

| Z[P] | [P2] | [P3] | [P4] |
|---|---|---|---|
| India | ? | Trusts | not aplicable |
| 44 | | 414 | |

వర్గ సంఖ్యలో [P2] రాయనట్లయితే వర్గసంఖ్యZ44,414. అయితే నియమాల ప్రకారం ఈ విధంగా చేయకూడదు. [P2] ను [P3] కి ఆధారంగా గుర్తించి రాయాలి. ఈ విషయంలో[P3] Property [P2] కు సంబంధించినది.

వర్గసంఖ్య Z44, 2,414 కింది వివరణ చూడండి.

Z= Law

Z44 = Indian Law

Z44,2 = Indian Law governming property

Z44, 2. 414 = Indian Law of trusts

5) Generation of electricity

ప్రధానవర్గం Engineering = D ప్రకారం ముఖ సూత్రం

| | | | |
|---|---|---|---|
| D=[P] | ,[P2] | : [E] | [2P] |
| Electrical Generation | absent | | |

వర్గసంఖ్య : 66 1

D 66,1

[P2] కు 1ని వాడుట గమనించాం. అయితే ఇది Electricity కి వాడరాదు. Electrical Engg. 66కె ఒక ప్రత్యేకమైన భేధాత్మక ముఖం ఇవ్వబడినది.

6) Television Engineering

ప్రధానవర్గం Engineering D ముఖసూత్రం D[P], [P2]:[E] [2P]

Television Engineering, Electronics లోకి వెళ్లాలని తెలియకపోయినా వర్గసంఖ్య నిర్మాణం తేలిక. మీరు Television [P2]లో వర్గ సంఖ్య 45 గా గుర్తిస్తే [P]లో Electronics 65 వాడవలసి ఉంటుంది. అందువల్ల వర్గసంఖ్య D 65,45

BRAOU

7. Signalling System in Indian Railways

ప్రధానవర్గం = Engineering = D

ముఖసూత్రం

| | | |
|---|---|---|
| D[P] | [P2] : | [E] [2P] |
| Railway | Signalling | absent |
| 415 | 94 | |

94 సిగ్నలింగ్ [P2]గా ఇవ్వబడింది. కాని (415)కు [P] కు వర్తిస్తుంది. భారతదేశాన్ని స్థల పృథక్కరణ ద్వారా తీసువాలి. కావున సంఖ్య.D415,94.44.

8) Library Work in Elementary Schools

ప్రధానవర్గం Education T

ముఖసూత్రం

| | | | |
|---|---|---|---|
| T[P] | : | [E] [2P], | [2P2] |
| Elementary | Student work | | Library work |
| 15 | 4 | | 2 |

వర్గసంఖ్య T15:4,2

లైబ్రరీ వర్కుకు 2 అంకె గా ఉన్నప్పుడు వాడాలి. [E]ని తీసు కుండా [2P2] వాడరాదు.

9) Admissability of circumastantial evidence in Indian Law

ప్రధానవర్గం Law=Z

ముఖసూత్రం

| Z[P] | ,[P2] | ,[P3] | ,[P4] |
|---|---|---|---|
| India | Evidence | Admissability | Not applicable |
| 44 | 94 | 3 | |

వర్గసంఖ్య Z44, 94,3

[P2]94కు ప్రత్యేకమై భేధాత్మకముఖం ఉంది. Law ప్రధానవర్గంలో చాల భేదాత్మకముఖాలు ఇవ్వబడ్డాయి. అందులో అవివాడేటప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి.

10) Hindu Succesion Act

ప్రధానవర్గం law = Z

| Z[P] | ,[P2] | ,[P3] |
|---|---|---|
| Hindu | Property | Succesion |
| Q2 | 2 | 6 |

కాబట్టి వర్గ సంఖ్య Z(Q2), 2,6

## 2.6 ముఖ్యవిషయాలు

BRAOU

ఈ భాగంలో వర్తులాలు అంచెలు వాటి ప్రాముఖ్యతను విశదీకరించాం. ఆతర్వాత అనుసంధాన సంకేతాలు, సంకేతాల ప్రాముఖ్యతను గురించి వివరించటం జరిగింది.

ఉదాహరణలో వర్తులాలు, అంచెలు సాక్షాత్కారం, CC6 లో D,J,KX, L,N,T,V,Z మొదలైన ప్రధాన వర్గాల్లో వర్తులాలు, మూర్తిమత్వంగా సాక్షాత్కరిస్తాయి. వర్తులాలు, అంచెలు ప్రాముఖ్యత వాటిని CC6 లో వాడే విధానం వివరించడం జరిగింది.

ఈ విషయం CC7 లో ఇంకా ఎక్కువగా విపులీకరించటం జరిగింది.

## 2.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

| | | |
|---|---|---|
| 1) a) | S:38:43 | (S Psychology, 38 Old age [P], 43 Memory [E] ) |
| b) | D64:4 | (D Engineering, 64 Heat engine [P], 4 Design [E]) |
| c) | Q7:26 | (Q Religion, 7 Muhammadanism [P], 26 Tradition [E]) |
| d) | U8.5 | (UGeography, 8 Travel [P], 5 Europe [S] ) |
| e) | P15: 2 | (P Lingusitics, 15 Sankrit [P], 2 Morpholgy [E]) |
| f) | L:3 | (L Medicine, 3 Physiology [E]) |
| g) | H411 | (H Geology, H411 Volcano) |
| h) | KX2:6 | (KX Animal Husbandry, 2 Cattle [P], 6 Breeding [E]) |
| i) | U6.677'M | (Economic geography [P], 577 Egypt [S], M 19th Century [T]) |

| | | |
|---|---|---|
| j) | X415.44 | ( X Economics, 415 Railway [P], 44 India [S]) |
| k) | △2 :864 | (△Spiritual Experience, 2 Hindu [P], 864 Astrology [E]) |
| l) | D: 32 | ( D Engineering, 32 Strength of material [E]) |
| 2) a) | J381:3:5 | (J Agriculture, 381 Rice [P] 3 Propagation [E], 5 Transplating [E]) |
| b) | L 42:47 | (L Medicine, 42 Throat [P], 4 disease [E], 7 Surgery [2E]) |
| c) | Y 57:4:67 | ( Y Sociology, 57 Slum [P], 4 Social pathology [E], 67 Relief work [2E] |
| d) | KX31:71:8 | (KX Animal Husbandry, 31 Secretion [P], 71 Produce, Milk [E] cum [2P], 8 Storing [2E]) |
| e) | J 382:7:5 | (J agriculture, 382 Wheat [P], 7 Harvesting [E], 5 Cleaning [2E]) |
| f) | L:4:616:41171 | (L Medicine, 4 Disease [E], 616 Injection [2E], 441171 Salt. [3M] from E Chemistry) |
| 3) a) | T2:3,3 | (T Education, 2 Secondary [P], 3 Teaching Technique [E], 3 Medium of Instruciton [2P2] |
| b) | Z,7,73, 564 | (Z Law, 7 Cause of action [P2], 73 Ex-parte [P3], 564 Temporary [P4] |
| c) | D43,8: 4.44 | (D Engineering,43 Air way [P], 8 Aerodrome [P2], 4 Design [E], 44 India [S]) |
| d) | B331,1 | (B33 ordinary differential equations, 1 Linear [P2]) |
| e) | K97.3 | (K Zoology, 97 Mammals [P], 15 Leaf [P2], 3 Physiology [E] taken from L Medicine) |
| f) | NA44,J | (NA Architecture, 44 Indian [P], J Moghul [P2]) |
| g) | I42,15:3 | (I Botony, 42, Fern [P], 15 Leaf [P2], 3 Physiology [E] taken form G Biology) |
| h) | D, 7.74 | (D Engineering, 7 Nuclear [P], 74 Waste-Product [P2]) |
| i) | HX551, 1:11 | (HX Mining, 551 Coal [P] taken from F Technology, 1 Pit [P2], 11 Excavation [E]) |
| j) | J371:7:84.4.445'n3 | (J Agriculture,371 Apples [P], 7 Harvesting [E], 84 Cold Storage [2E], 445 Himachal Pradesh [S], n3 Summer [T2]) |

4) a) The subject covers all literature and only broad number can be given = O

b) Language is multifocal and hence absent. Form is poetry.

Poetry= O, IC615 Aristotle's date of birth is 384 B.C. (Hence 999-384)

There is further provision for Common Isolate.

| | | |
|---|---|---|
| c) | O111,3M43,24 | In CC there is no separate number for American literature 24 is work number. |
| d) | O111, 2L51,17 | It is an English play, 17 is work number. |
| e) | O111,3M91 | It can be critical study of her works or her biographical work. A common isolate is to be provided. |
| f) | O11,4M22 | Literature in the form of letters is to be assigned. The form number 4 |
| h) | O15,D40,M | Sanskrit poetry, Kalidasa's approximate date of birth is given. M is for Meghaduta. |
| i) | O164,1G07 | Persian poet. Collection number can be given. |
| j) | O41,1 | Chinese is derived from [S]<br>There is provision to attach common isolate for collection of poems. |

BRAOU

## 2.8 అభ్యాసాలు

ఈ క్రింది శీర్షికలను CC6 ప్రకారం వర్గీకరించండి.

a) An account of Rabindranath Tagore's Works

b) The modern Japanese plays (Youngest author born in 1934)

c) Making American party system 1789 to 1809

d) Panchayat Raj in Rajasthan

e) Kalidas : Shakuntala

f) Basic grammar of modern Hindi

g) Inflamation of Eye lids

h) Construction of overhead transmission wires

i) Biochemical analysis of Alkaloids

j) Cold storage of apples in India in summer season

## 2.9 పదకోశం

**Connecting Symbol (అనుసంధాన సంకేతం)** : వర్గ సంఖ్యలో ముఖానికి సంబంధించిన గుర్తు.

**Level (అంచె)** : ప్రతీ వర్తులంలో అనేక విషయాలు ఒక ప్రాథమిక ప్రవర్గంలో సాక్షాత్కరిస్తాయి. ఈ సాక్షాత్కారాన్ని అంచె అంటారు.

BRAOU

**Round (వర్తులం)** : ఒకే విషయంలో ఒక ప్రాథమిక వర్గానికి చెందిన పలు వర్తులాలు ఉండవచ్చును. శక్తి ప్రవర్గం తనకు తాను ఒకే విషయంలో ఒకటి కంటే హెచ్చుసార్లు ప్రత్యక్షం కావచ్చు. విషయాల లోతును బట్టి శక్తి ప్రవర్గం వివిధ రూపాలలో ప్రత్యక్షం కావచ్చు. మిశ్రమ అంశాలలో ఒక ప్రాథమిక వర్గం పలు మార్లు సాక్షాత్కరించవచ్చు. దీనినే అంచె అంటాము.

# భాగం-3 : సాధనలు; పద్ధతులు - నిర్ణీతాలు

విషయ క్రమం


3.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

3.1 ప్రవేశిక

3.2 సాధనలు

3.2.1 కాలక్రమ సాధన ( Chronological Device) (CD)

3.2.2 భౌగోళిక సాధన (Geographical Device) (GD)

3.2.3 విషయ సాధన (Subject Device) (SD)

3.2.4 అక్షర క్రమసాధన (Alphabetical Device) (AD)

3.2.5 అధి అచ్ఛాదన సాధన (Super imposition Device) (SID)

3.2.6 స్మృతి సహాయక సాధన ( Mnemonic Device) (MD)

3.2.7 మహాగ్రంథ సాధన (Classic Device) (CD)

3.3 పద్ధతులు, నిర్ణీతాలు (Systems and Specials)

3.3.1 పద్ధతులు

3.3.2 నిర్ణీతాలు

3.4 ముఖ్యవిషయాలు

3.5 అవగాహనప్రశ్నలకు జవాబులు

3.6 అభ్యాసాలు

3.7 పదకోశం


BRAOU

## 3.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

ఈ భాగంలో సాధనలు, పద్ధతులు నిర్ణీతాలు, ద్విబిందు వర్గీకరణలో వినియోగించటాన్ని గురించి చర్చించడం జరుగుతుంది.

ఈ భాగం చదివిన తరువాత మీరు

- సాధనలంటే ఏమిటి, రకరకాల సాధనలు ఏవో వివరించగలుగుతారు.
- పద్ధతులు, నిర్ణీతాలను గురించి విశ్లేషించగలుగుతారు
- పద్ధతులు, నిర్ణీతాల ముఖసూత్రాలలో తేడాలను విశదీకరించగలుగుతారు.
- సాధనలు పద్ధతులు, నిర్ణీతాలు వీటికి సంబంధించిన ఉదాహరణలను అన్వయించుకోగలుగుతారు.

## 3.1 ప్రవేశిక

ద్విబిందు వర్గీకరణ కొన్ని సాధనలను ఏర్పరచి, తద్వారా కొత్త వృధక్కరణలను సహవ్యాప్త సంఖ్యలను వర్గీకరణ కారుడు ఇవ్వడానికి వీలును కల్పిస్తుంది. పెరుగుతున్న వాఙ్మయానికి వర్గీకరణ పద్ధతులు తగురీతిలో వర్గసంఖ్యను ఇవ్వలేవు.

ఈ సాధనాలు, పట్టికల్లో పలుచోట్ల ఇవ్వబడి వృధక్కరణ ఉల్లేఖనను లేకుండా చేసి వర్గ సంఖ్యల నిర్మాణానికి ఉపయోగపడతాయి.

## 3.2 సాధనాలు

ద్విబిందు వర్గీకరణలో సాధనాలను ఉపయోగించి వృధక్కరణలను నిర్మించవచ్చు. సాధారణంగా వీటిని గురించి పట్టికలలో సూచనలు ఉంటాయి. వీటిద్వారా పట్టికలలో ఇవ్వని కొత్త వృధక్కరణలను అవసరానికి అనుగుణంగా నిర్మించవచ్చు. ఈ సాధనాల వల్ల వర్గీకరణకారుడు కొత్త వృధక్కరణ సంఖ్యలను నిర్మించుకోవచ్చు.

కింద ఇచ్చినసాధనాలను గమనించండి.

1. కాలక్రమ సాధన (CD)
2. భౌగోళిక సాధన (GD)
3. విషయ సాధన(SD)
4. అక్షర క్రమ సాధన( AD)
5. అది ఆచ్ఛాదన సాధన(SID)
6. స్మృతి సహాయక సాధన(MD)
7. మహాగ్రంధ సాధన(CD)

BRAOU

### 3.2.1 కాలక్రమ సాధన

పట్టికల్లో ఇచ్చిన వృధక్కరణలను ఇంకా ఉప విభజన చేయడానికి లేదా కాల సమాచార లక్షణాన్ని తెలియజేయడానికి కాలక్రమ సాధనను (CD) ఉపయోగిస్తాం. కాలక్రమ అమరిక అవసరమైన ఈ సాధనను ఉపయోగిస్తాం. పరిశీలనలో ఉండే విషయం ప్రారంభంజరగడం లేదా ప్రారంభంకావడం లేదా కనిపెట్టడం లేదా ఉత్పత్తి లేదా పుట్టుక, కాలం, సంవత్సరాలు వీటికోసం కాలక్రమ సాధనాన్ని ఉపయోగిస్తాం. దీనిని వృధక్కరణ విభజనకోసం లేదా రూపకల్పన కోసం, కాలక్రమ రూపకల్పన కోసం లేదా విభజన కొరకు ఉపయోగిస్తారు. ఏ కారణం వల్లగానీ లేదా ఏ రీతిలో గానీ సంబంధిత వృధక్కరణలు నిర్మాణానికి లేదా వృధక్కరణ ఉపవిభజనకోసం కాలక్రమ రూపానికి లేదా ఉప విభజనకు, వృధక్కరణలను వ్యక్తీకరించడానికి లేదా కాల ఉత్పత్తికి, పుట్టుక మొదటి పరిశీలనా సంవత్సరం లేదా కనుగొన్న సంవత్సరం లేదా ఉత్పత్తి సంవత్సరం, ప్రారంభం లేదా సంభవించిన సంవత్సరంలపై ఆధారపడి ఉప వృధక్కరణలను సౌకర్యార్థం తయారుచేయుటానికి కాలక్రమసాధన ఉపయోగిస్తాం. (CC6; p-129) ప్రత్యేకతలు పద్ధతులుగా పిలువబడే కొన్ని ప్రధానవర్గాలలో నుండి వర్గ పద్ధతులనుపొందడానికి కాలక్రమ సాధన (CD ) ను ఉపయోగిస్తాం. దీనిని తర్వాత చర్చించడం జరుగుతుంది. ( CD ) కి సంబంధించిన కొన్ని ఉదాహరణలను కింద విస్తృతంగా ఉపయోగించారు.

B13,5L = Gold Bach theorm

L Stands for 18th Century

18 వ శతాబ్దంలో Gold Bach ప్రతిపాదించిన ఒకసిద్ధాంతం

B239 M = 19 వ శతాబ్దం Abelian ప్రతిపాదించిన ఒకానొక సమీకరణ సిద్ధాంతం

M = 19వ శతాబ్దాన్ని సూచిస్తుంది.

లలిత కళల ప్రధాన వర్గంలోని ఒక ప్రత్యేక కాలంలో ప్రస్తావించిన సంగీతం, చిత్రలేఖనం, శిల్పకళను (CD) ద్వారా చూపిస్తాం.

నిజానికి విషయాన్ని తెలియ జేసే శైలికి (GD), (CD) రెండింటినీ ఉపయోగిస్తాం.

ఉదా॥ German Music of 16th Century=NR55,J ఇందులో

NR= Music

55 = German

J = 16th Century

ఉదా॥ Italian Paintings of 18th Century = NQ52, L

ఇందులో NQ= Painting

52 = Italy

L = 18th Century

సాహిత్య వర్గంలో రచయితలను (CD)ద్వారా వ్యక్తీకరించడానికి వారి పుట్టిన సంవత్సరాన్ని తీసుకొంటాం.
Shakespeare Plays = O111,2J64

ఇందులో = O111=English Literature

2= Drama

J 64 = 1564 the year Shakespeare born.

BRAOU

మతం, విద్య, చరిత్ర వర్గాలతో కూడా ఈ సాధన ఉపయోగించబడింది. (CD) కాలక్రమ సాధనను భౌతిక శాస్త్రం, వ్యవసాయ శాస్త్రం, మనస్తత్వ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం మొదలగునవి. వాటిలో పద్ధతుల నిర్మాణానికి ఉపయోగిస్తారు.

**ఉదాహరణలు :**

Introduction to Dewey Decimal Classification 1966

D.D.C. అనేది గ్రంథాలయ వర్గీకరణ పథకం దీని మూల వర్గం గ్రంథాలయ శాస్త్రం.

కాబట్టి వర్గీకరణ [E] [2P] ఒక సమస్యాత్మక ముఖం.

చాల వర్గీకరణ సిద్ధాంతాలలో DDC ఒకటి. వర్గీకరణ పద్ధతులను వర్గీకరించడానికి సరియైన ఉపవిభజన అవసరం. కాబట్టి ఇది కాక్రమసాధనం ద్వారా తిరిగి విభజింప బడుతుంది. దీన్ని సాధించాలంటే వర్గీకరణ ఆవిర్భావం గురించి తెలుసుకోవాలి. ఇది 19 వ శతాబ్దంలో వెలుగులోకి వచ్చింది. ఇది ప్రథమ వర్గీకరణ వ్యవస్థ కాబట్టి శతాబ్దాన్ని మాత్రమే వర్గీకరణలో తీసుకోవాలి.

Library Science = (BC) 2

Classification = [E] [2P] : 51

DDC19th Century = M

కనుక వర్గ సంఖ్య = 2:51M అవుతుంది.

సూచన: 51 తరువాత వచ్చు M కాలక్రమసాధన. ఇది19 శతాబ్దాన్ని సూచిస్తుంది.

Chap 3 : కాలవృధక్కరణ, Part 2 లో ఇచ్చారు కనుక సంఖ్యకు వెను వెంటనే చేర్చాలి. అట్లుచేస్తే కాలవృధక్కరణను ఇంకా విభజించినట్లవుతుంది.

2. Horne (C Silvesle) : Institutional church 1906

మూలవర్గం (BC) Religion అవుతుంది.

Instituitonal Church Christianity (Sect) కాబట్టి[P] ముఖం

Religion (BC) Q

Institutional Church (1890s)=Q68M9

సూచన[P]లోను Foci కింద సూచించినట్లే పట్టికలో Religion ఇతర తెగ భాగాలను కాలక్రమ సాధన ద్వారా పొందగలం.

పైన తెలిపిన ఉదాహరణలో

M9 = 1890 అనేది ఒక తెగ ఉత్పత్తి. కాలాన్ని తెలియ జేస్తుంది.

3. Indian National Congress, 1955 Constitution :

Indian National Congress అనేది 1885 లో స్థాపించబడిన ఒక రాజకీయ పక్షం. ఈ పుస్తకం చరిత్ర (BC) విషయానికి సంబంధించింది. ఇండియాను ఒక సమాజంగా ఊహించడమైనది. [P] ముఖం. ఇండియన్ నేషనల్ కాంగ్రేస్ [f1885] రాజకీయ పక్షం- సమాజంలో ఒక భాగం లేదా [P2] ముఖం Constituiton అనేది సమస్య ముఖం [E]

BRAOU

History (BC) V

India [P] 44

Indian National Congress [f,1885] అంటే [P2] 4M85

Constitution [E]2

కాబట్టి పై శీర్షికకు వర్గ సంఖ్య V44, 4M85:2 అగును.

సూచన : V History పట్టికలో ఇచ్చిన సూచన ప్రకారం నిర్థిష్ట పార్టీ (రాజకీయ పార్టీ) ని కాలక్రమ సాధన (CD) ద్వారా పొందవచ్చు.

'M85' అంకె కాంగ్రేస్ పార్టీ ఉధ్భవించిన సంవత్సరాన్ని తెలుపుతుంది.

4. Atlantic Alliance (NATO) North Atlantic Treaty Organisation (Founded in 1949): a short guide, 1964.

దీని మూలవర్గం History V

NATO (f.1949) [P] IN49.

వర్గ సంఖ్య V IN49 అగును.

గమనిక: NATO అనేది ప్రపంచ సమాఖ్య. Chap 4 సూచించినట్లు దీనికి సంఖ్యను కాలక్రమసాధన ద్వారా రూపొందించడమైంది. స్థల వృధక్కరణలో 1A కు దగ్గరగా రాజ్యాంగ రూపకల్పనను సూచన క్రింద సూచించినట్లు, దీనికి సంఖ్యను కాలక్రమ సాధన ద్వారా రూపొందించటానికి ఉపయోగించిన యుగం (కాలం) అనేది శతాబ్దం గాని దశాబ్దం లేదా సంవత్సరం కావచ్చును.

సాధారణంగా దీనికోసం అవసరమైన నియమాలను వివిధ విషయాల అనుసూచిలలో ఇవ్వడమైంది. కాని కాలాన్ని తెలియ చేయనప్పుడు శతాబ్దంలో మొదటి దైనపుడు ఒక సారి సంభవించినపుడు శతాబ్దాన్ని ఉపయోగించం. ఒక వేళ అది రెండవ సారి సంభవించినట్లయితే దశాబ్దాన్ని లేదా (LED ) గా ఉపయోగిస్తాం.

ఒకవేళ ఒకే దశాబ్దంలో అంతకంటే ఎక్కువ పర్యాయాలు సంభవించినపుడు సంభవించిన ఖచ్చితమైన సంవత్సరాన్ని ఇవ్వవలసి ఉంటుంది. ఉదాహరణకు4 లో ఖచ్చితమైన సంవత్సరం ఇవ్వబడినది. అదే దశాబ్దంలో1940 లో UNO, Commanwealth, NATO, మరికొన్ని సమాఖ్యలు ఏర్పడడం జరిగింది. వీటితోపాటు N లలితకళల (BC ) లో Style సాహిత్యం (**BC**) లో రచయిత ముఖాన్ని'P' భాషలు (BC) లో Stage కు కొన్ని ఇతర సాదారణ వృధక్కరణ కోసం కాలక్రమ సాధనాన్ని ఉపయోగించడాన్ని ఇదివరకే చూశాం.

## 3.2.2 భౌగోళిక సాధన(GD)

స్థలం లేదా భౌగోళిక ప్రదేశం స్థల ప్రాథమిక ప్రవర్గంలోనే గాక ( ఒకటవ భాగంలో వివరించినట్లు) ఈ సాధన ద్వారా వృధక్కరణలను ఏర్పరచడానికి, లేదా నిశిత పరచడానికి ఉపయోగపడుతుంది. అంటే, అనుసూచీలలో సూచన మేరకు ఈ సాధన ద్వారా వృధక్కరణలను విభజన చేయుట. దీనినే భౌగోళిక సాధన (GD ) గా పిలుస్తాం.

BRAOU

భాషా వృధక్కరణ క్రింద ఇతర భాషలు 4 నుండి 9 వరకు భౌగోళిక సాధనద్వారా రూపొందించబడినవి.

| | |
|---|---|
| Japanese Language | 42 |
| Siamese Language | 43 |
| Mangolian Language | 496 |
| Somali Language | 683 |

ఒకేగ్రంథంలో ఒకే ప్రాంతానికి చెందిన మాండలికాలను చర్చించి ఉంటే మాండలిక సంఖ్యను ఆప్రాంత భౌగోళిక సాధనతో విభజించాలి.

Hindi Dialect of Rajasthan

P152, 9 D4437

అక్కడ P = Linguistics

152, భాషా పట్టికల నుండి హిందీ

9D = Dialect [P2]

4437 = Rajasthan

స్థలవృధక్కరణలు అవుతాయి.

| | | |
|---|---|---|
| American Slang | P111,9B73. | |
| P111 | = | English Language |
| 9B | = | S Lang |
| 73 | = | USA స్థల వృధక్కరణ |

సామాజిక శాస్త్రంలో ఒక దేశంలో గల ప్రజలను భౌగోళిక సాధనం (GD) అదే విధంగా (తత్వ శాస్త్రం) లో కూడ ఒక దేశంలో గల తత్వశాస్త్రాన్ని భౌగోళిక సాధనం ద్వారా (GD) రూపొందించారు.

ఇట్లే History లోను, Law లోను [P] ముఖాన్ని భౌగోళిక సాధనం ద్వారా రూపొందించినారు.

| | | |
|---|---|---|
| Z56 | = | British Law (56 స్థల వృధక్కరణ) |
| V56 | = | History of Britain (56 స్థల వృధక్కరణ) |
| R856 | = | Philosophy of UK. |
| R8 | = | Other Systems |

Got by (GD) 56 UK

| | | |
|---|---|---|
| Y 756 | = | Classes of of people in UK |

(Y7 = by territory 56 is UK స్థల వృధక్కరణ ద్వారా)

ఇటువంటి ఉదాహరణలు సామాన్యంగా లభిస్తాయి. సాధనాలు ఏక రూపపరంపరా సూత్రం, అనుకూల పరంపరా సూత్రం, పంక్తి గొలుసు రూప సూత్రాలలో స్థిరత్వాన్ని సాధించడానికి ఉపకరిస్తాయి.

ఉదాహరణలు :

Indonesian-English Dictionary, 1961: ఈపుస్తకం భాషాశాస్త్రానికి సంబంధించింది కాబట్టి ప్రధాన వర్గం. Linguistics:

రెండు భాషలను శీర్షికలో ఇచ్చారు. Indonesian and English. Indonesian మొదటి భాషగా ఇచ్చారు.

పదాలు ఇండోనేషియన్ భాషలో ఉన్నాయి. అర్థాలు ఇంగ్లీషులో ఇచ్చారు. కాని నియమాల ప్రకారం (See Rule No. P9K= 1-106 కోలన్ వర్గీకరణ)

1. వర్గసంఖ్య మాత్రం Dictionary లో పదాలతో మాత్రమే ఇవ్వబడింది.

2. అర్థాలకు వాడే భాషను పుస్తక సంఖ్యకు చేర్చడమైంది.

Asian Language కు సంఖ్య 5 వఅధ్యాయం భాషా వృధక్కరణలలో Other Asian Language "4" లో ఉంచాలి. Indonesia ఆసియా భాషల క్రింద వస్తుంది. ఈ అంశానికి భౌగోళిక సాధన ద్వారా సంఖ్యను తయారు చేసుకోవాలి.

(See Rule No. 54 Page No. 1.54 of CC)

Indonesian= భాష [P]436

Dictionary= సమస్య [E] k

Dictionary= అనునది ఒక అమరిక(ACI)

Cyclopaedia = కువృధక్కరణ = k

కాబట్టి వర్గ సంఖ్య P436:4k అవుతుంది.

BRAOU

1) పదాలకు అర్థాలు ఇవ్వబడ్డాయి.

అవి [P3] గా వర్గ సంఖ్యలో చూపబడలేదు.

(Rule No. P48 Page No. 106 CC లో చూడండి.)

2. Ancient 1st Millennium BC Egyptian Religion: An Interpretation

Religion (BC) = Q

Egyptian అనేది ఒక మతం = [P] 8677

Ist millennium [BC] = C

కాబట్టి వర్గ సంఖ్య Q8677'C

సూచన: Q Religion ప్రధాన వర్గంలో మూర్తిమత్వం వృధక్కరణ-8 Other Religions భౌగోళిక సాధనను పొందాలని పట్టికలో సూచించాడు. అందువల్ల Egypt కు సంఖ్య 677 గా 4 వ అధ్యాయం స్థల వృధక్కరణలనుండి తీసుకొని, Other Religions సంఖ్య 8 తర్వాత ఉంచడం జరిగింది.

3. Patterns of Soviet thought, 1966. (It is a Historical account of Soviet thought upto 1950) Philosophy other systems (BC) R8

Soviet or Russian System of Philosophy = [P] 58

History = (పూర్వసాధారణ వృధక్కరణం) v

1950= [T] N5

కాబట్టివర్గ సంఖ్య R858'N5v

BRAOU

సూచన: షెడ్యూలు లోసూచనల ప్రకారం "R" Philosophy R8 Other Systems భౌగోళిక సాధన (GD) ద్వారా వస్తాయి. కనుక రాష్యా '58' సంఖ్యను స్థల వృధక్కరణను 8 కిచేర్చాలి.

4. On being Czechs: Reflections towards a better understanding of the Czech Character and Psychology

| | | |
|---|---|---|
| Psychology (BC) | | S |
| Czech | [P] | 75925 |
| Character | [E] [2P] | :74 |

కనుక వర్గ సంఖ్య S75925:74

సూచన Psychology ప్రధాన వర్గంలో వృధక్కరణ 7 Race దీన్ని భౌగోళికసాధన (GD) ద్వారా వృద్ధిచేయాలి. Czech కు స్థల వృధక్కరణలలో 5925 ఇవ్వబడినది. "దీనిని 7 కు జత చేయవలసి ఉంటుంది."

5) African Folk Tale

Folk tale CC Sociology ప్రధాన వర్గ భాగంగా ఉంటుంది.

Sociology (BC)

African అనునది Geographical Social Group [P]

Folk tale సమస్యాముఖం [E] [2P]

Sociology (BC) Y

Aftican [P] 76

Folk lore [E][2P]:351

కనుక వర్గ సంఖ్య Y 76:351

సూచన: Sociology ప్రధానవర్గంలో మూర్తిమత్వ వృధక్కరణాలు 74279 Territorial Divisions గా ఇవ్వబడి, భౌగోళిక సాధన ద్వారా అభివృద్ధి చేసుకోవాలి. Africa కుసంఖ్య కూడ ఇదే విధంగా పొందాలి. పై ఉదాహరణలలో భౌగోళిక సాధన ద్వారా మూర్తిమత్వ ముఖాన్ని పలు ప్రధాన వర్గాలలో వాడటం, ముఖ్యంగా భౌగోళిక లక్షణాలు అవసరమైనపుడు వాడటం జరిగింది. కింది కొన్ని వివరణలను చూడండి.

| | |
|---|---|
| Δ | Spiritual Experience and Mysticism |
| O | Literature |
| P | Linguistics |
| Q | Religion |
| R | Philosophy |
| S | Psychology |
| Y | Sociology |

Spiritual Experience in Mysticisim Δ ప్రధాన వర్గం మూర్తి మత్వ ముఖం.

Q Religion మూర్తి మత్వ ముఖానికి సమానం

'O' Literature, 'P' Linguistics [P] ముఖాలన్ని భాషల ద్వారా ఏర్పడతాయి. మిగిలినప్రధాన వర్గాలకు పట్టికల్లో సూచనలు ఉంటాయి. పైన చెప్పబడిన ఉదాహరణలతో పాటుభౌగోళిక సాధన.

N Fine arts కు

V History కి

Z Law కు మూర్తి మత్వ ముఖం పొందడానికి వాడబడినది.

BRAOU

6) History of India (upto 1947)

History ముఖ సూత్రం. V[P] [P2] : [E] [2P] '[T]

నియమాల్లో ఈ ముఖాలు, సంక్యలు ఎలా తీసుకోవాలో తెల్పారు. History ప్రధానవర్గం పట్టికలో

[P] భౌగోళిక సాధన ద్వారా పొందాలని సూచించి ఉంటుంది.

[P] అనేదిసమాజంలో ప్రజలు అని తెలిసింది. History అనేది ఒకదేశానికి సంబంధించింది. స్థలానికి సంబంధించింది. కాదు. అందువల్ల మూర్తి మత్వం, ముఖం అవుతుంది. మన దేశ, భౌతిక స్వరూపం గురించి చర్చిస్తే అది భౌగోళిక శాస్త్ర మవుతుంది. కనుక History లో దేశం, ప్రజలు గురిచి చర్చిస్తారు. కాబట్టి అది మూర్తిమత్వ [P] ముఖం అవుతుంది.

History ప్రధావ వర్గంలో [P] ని, భౌగోళిక సాధన ద్వారా పొందాలి. దీనికి ప్రత్యేకపట్టిక ఉండదని సూచించబడి ఉంటుంది.

(భౌగోళిక సాధనాల గురించి విపులంగా తర్వాత చర్చించడం జరిగింది)

స్థల వృధక్కరణాలలో India కు44 ఉండటం వల్ల History of India కువర్గ సంఖ్య V44 ఇంకొక ముఖం ఈ శీర్షికలో కాలం. ఈ పుస్తకంలో భారత దేశచరిత్ర 1947 వరకురాయబడింది. దీనికి సంఖ్య N47 కావున పైశీర్షికకు వర్గసంఖ్య 1వ భాగంలో స్థల వృధక్కరణ సంఖ్యముందు డాట్ (.చుక్క) ఎందుకు రాయలేదో చర్చించడమైంది. ఈ శీర్షికలో 4 మూర్తిమత్వ ముఖం స్థలానికి సంబంధించింది కాదు. అందువల్ల అనుసంధాన

సంకేతం చుక్క (.) అవసరం లేదు.

7. Powers of House of Commons.

మీరు ప్రప్రథమంగా చేయవలసింది పైన ఇచ్చిన శీర్షికకు ప్రధానవర్గం కనుక్కోవటం. ప్రధానవర్గం తెలిసిన తరువాత ముఖ సూత్రం ప్రకారం శీర్షికలో ఇచ్చినవి సరిచూచుకోవాలి.

రంగనాథన్ ఉద్దేశం ఇవి ఒక దేశానికి సంబంధించినవైతే చరిత్ర కిందికి, మిగిలినవి సిద్ధాంత రీత్యా రాజనీతి శాస్త్రం కిందికి వస్తాయి.

రాజకీయ పార్టీలు కూడ చరిత్రలో వస్తాయి గానీ రాజనీతి శాస్త్రం కిందికి రావు. ఒక దేశ విదేశాంగ విధానం కూడ చరిత్రలో వర్గీకరించబడుతుంది. గానీ రాజనీతిశాస్త్రంలో మాత్రం కాదు. కాని నేడు ఒకదేశరాజకీయాలు రేపటి చరిత్ర అవుతుంది. కాబట్టి రాజనీతి శాస్త్రం పూర్తిగా చరిత్ర ప్రధాన వర్గంలో వర్గీకరించబడింది.

కనుక ఇక్కడి ఈ పుస్తకం UK చరిత్ర కింద వర్గీకరించబడింది.

ముఖ సూత్రం

| V[P] | [P2]: | [E] [2P] | [T] |
|---|---|---|---|
| UK | House of commons | Powers | Absent (because Not stated in the title ) |

వర్గసంఖ్య= V56,32:3

8) Constitution of Japan

| (MC) | [P] | : | [E] |
|---|---|---|---|
| History | Japan | | Constitution |
| V | 42 | | 2 |

BRAOU

9) Non-Aligned Policy in India

| (MC) | [P] | : | [E] |
|---|---|---|---|
| History | India | | Foreign Policy |
| V | 44 | | 19<br>Non-Aligned (zK) |

వర్గసంఖ్య = V44:19 (zK)

అనుబంధంలో విదేశాంగ విధానానికి V:19 ప్రత్యేక పట్టిక ఇవ్వబడింది. కాబట్టి zK అనునది అలీన విధానంకు ఇవ్వాలి.

10) Relations between USA and Russia

| (MC) | [P] | : | [E] | [P] |
|---|---|---|---|---|
| History | USA | | Foreign | Host Class |
| V | 73 | | 19 | Russia<br>47 |

V73: 1947

పట్టికలో సవరణ ఉంది. 19 Foreign Policy ను ఆతిథ్య వర్గంగా గుర్తించారు.

(అనుబంధ పుట 28 చూడండి)

11) Greek Philosophy

Philosophy = R

ఇతర Philosophy = వ్యవస్థలు= R8 (భౌగోళిక సాధన ద్వారా)

Greek Philosophy = 851

R8 ను తత్సంబంధమైన దేశ సంఖ్య (GD) ద్వారా విభజించవలసి ఉంటుంది. పుట సంఖ్య 2.8 లో స్థల వృధక్కరణాలను వినియోగించి భౌగోళిక సాధనవాడాలి.Greek Philosophy కి స్థల వృద్ధక్కరణాల సంఖ్య 51 ను P8 కు కలపటానికి ఉంటుంది. అందువల్ల వర్గ సంఖ్య 851.

12) Indian Law of Contract

Main Class Law = X

ముఖ సూత్రం Z[P], [P2], [P3], [P4]

మూర్తిమత్వ ముఖం ఉల్లేఖింపబడలేదు. కాని భౌగోళిక సాధన, విషయ సాధనల ద్వారా వృధక్కరణలను పొందాలని సూచన ఉంది. పైన పేర్కొన్న ఉదాహరణ ప్రకారం భౌగోళిక వృధక్కరణల నుండి తీసుకోవాలి.

ఇండియా 44, కనుక

Indian Law 44 అగును.

[P2] 3 Contract

కనుక Indian Law of Contract కు వర్గ సంఖ్య Z44,3

BRAOU

13) Birth of Janatha Party కోలన్ వర్గీకరణలో ఒక దేశం రాజకీయపార్టీలను History ప్రధాన వర్గంలో వర్గీకరించాలి.

ప్రధాన వర్గం

ముఖసూత్రం V [P] [P2] : [E] [2P]

భౌగోళిక సాధన ద్వారా ( ) రాజకీయపార్టీ

India 44

V44,4 = భారతదేశంలో రాజకీయపక్షాలు. ఒక ముఖ్యరాజకీయ పక్షాన్ని గుర్తించడానికి కాలక్రమ సాధన ఉపయోగించాలి. పట్టిలో 44 కాలక్రమ సాధన ద్వారా రూపొందించాలి. ఈ సాధన ద్వారా కాలవృధక్కరణలను ఉపయోగించి సంఖ్యను రూపొందించడం జరుగుతుంది. రాజకీయ పక్షం ఆవిర్భవించిన సంవత్సరాన్ని పరిగణనలోనికి తీసుకుంటాం. జనతాపార్టీ 1977 లో ఆవిర్భవించింది. ఈ సంవత్సరాన్ని కాలవృధక్కరణలో N77 గా వ్రాస్తాం.

అందువలన వర్గ సంఖ్య V44,4N77. పట్టికలో నున్న 4Aను వినియోగించినపుడు 'ఎ' ను విడిచి పెట్టాలి.

### 3.2.3 విషయ సాధన (SD)

ఇప్పటి వరకు ఒక ప్రధాన వర్గానికి సంబంధించిన శీర్షికలను వర్గీకరించడం జరిగింది. ఈ ప్రధాన వర్గాల పరిదులు, ముఖాలు, వృధక్కరణాలు పట్టికలో ఉల్లేఖించబడ్డాయి. అందుచే ఒక ప్రధాన వర్గంలో అన్ని ప్రత్యేకమైన నియమాలనూ ఏర్పరచి ముఖాలను రూపొందించుకొనే సదుపాయం ఉంటుంది. ఒక ప్రధాన వర్గ వృధక్కరణాలు

ఇంకొక ప్రధాన వర్గంలో వాడే ప్రక్రియ (సూచన ప్రకారంగా గాని సూచన లేక పోయిన గాని) విషయ క్రమ సాధనగా పేర్కొంటారు.

ఒక ప్రధాన వర్గం నుండి తీసుకురాబడిన వృధకర్కరణ సంఖ్యలను వేరొక ప్రధాన వర్గం (BC) కు వాడినప్పుడు ఆ సంఖ్యను వృత్తాకార బ్రాకెట్లలో ఉంచాలి. ఈ వృత్తాకార బ్రాకెట్లలో సంఖ్యలను ఒకే అంకె కింది గుర్తించాలి. ఈ విషయ క్రమ సాదన పట్టికలో సూచన ఉన్ననూ, లేకపోయిననూ సందర్భానుసారంగా వృధక్కరణాలను నిశిత పరచడానికి వాడుకోవచ్చు.

**ఉదాహరణలు:**

1) The Cross and the Crown, 1972 (Negros in the United States),

Negros ఒక సామాజిక వర్గానికి చెందిన వారు. కావున Sociology ప్రధాన వర్గం (BC) అగును.

Negro మానవతెగ కాబట్టి ముఖ సూత్రం ప్రకారం ఇది [P] అవుతుంది.

United States అనేది ఒక భౌగోళిక ప్రదేశముఖం [S]

Sociology (BC) Y

Negros [P] 73 [S76]

United States [S]73

కనుక వర్గ సంఖ్య Y 73 (S76). 73 అగును

సూచన: Ethnological Division. 73 మూర్తిమత్వ వృధక్కరణాలో విషయ క్రమ సాధన వాడటానికి సూచన ఉంటుంది. అందువలన Psychology లో నీగ్రో వృధక్కరణ ఉల్లేఖించబడినది. అందువలన Psychology ప్రధాన వర్గం నుండి తీసుకోబడిన S76 వృత్తాకార బ్రాకెట్లలో ఉంచడం జరిగింది.

BRAOU

2) Medical Library 24(L)

| | | |
|---|---|---|
| ఇక్కడ 2 | = | Library Science |
| 4 | = | Special Library (Business) |
| (L) | = | Medicine by (SD) |

3) Law Library = 24(Z)

| | | |
|---|---|---|
| ఇక్కడ 2 | = | Library Science |
| 4 | = | Special Library (Business) |
| (Z) | = | Law by (SD) |

4) Architecture of Hospital Buildings NA, 8 (L:14)

| | | |
|---|---|---|
| NA | | Architecture |
| 8 | = | Other buildings [P3] |
| (L:14) | = | Hospital by (SD) |

5) Education of Scheduled castes= T9 (Y5927)

| | | |
|---|---|---|
| T | = | Education |
| 9 | = | Other classes [P3] (విషయ సాధన ద్వారా పొందవలెను) |
| Y5927 | = | Harijans (Sociology) |

6) Auto mobile Industry = X8 (D5133)

X8 (A) = Industry (Division by (SD)

D5133 = Motor car (Engineering)

7) Pharamaceutical Industry X 8(LX8)

X8 (A) = Industry (Divisions by (SD)

LX8 = Pharmacy

విషయ సాధన సంఖ్యను వృత్తాకా బ్రాకెట్లలో రాయాలి.

8) Muslim Law=Z(Q7)

Law = Z

[P] Foci ని భౌగోళిక సాధన, విషయ సాధనల ద్వారా పొందవచ్చు. ఈ విషయాలలో దేశం పేరు ఇవ్వనందున భౌగోళిక వృధక్కరణ వర్తించదు. దానికి బదులుగా మతం వర్తిస్తుంది. అటువంటి సందర్భాల్లో ఇచ్చిన సూచన మేరకు సంఖ్యను (SD ) విషయంలో మీరు Islam మత సంఖ్యను కనుక్కోవాలి.

కావున Foci in [P] Q7 అవుతుంది. అటువంటప్పుడు వర్గ సంఖ్య Z(Q7) అవ్వాలి. ఏది ఏమైనప్పటికీ నియమాల ప్రకారం విషయ సాధన (SD )ద్వారా పొందినసంఖ్యను బ్రాకెట్లలో ఉంచాలి.

కాబట్టి Muslim Law కు వర్గ సంఖ్య Z(Q7)

9) Hindu Sucession Act

Main Class Law = Z

ముఖ సూత్రం -

| | | |
|---|---|---|
| Z[P] | [P2] | [P3] |
| Hindu | Property | Sucession |
| Q2 | 2 | 6 |

=Z(Q), 2;6

**(SD) ను [E] వృధక్కరణగా ఉపయోగించుట:** ఇంతవరకు మనచర్చ పట్టికలో అనుసూచీల వరకే పరిమితమై ఉంది. ఇందులో వృధక్కరణలను, విషయ సాధనలో నిశిత పరచడాన్ని గురించి సూచనలు ఇవ్వడమైంది. కాని విషయసాధనను శక్తి వృధక్కరణగా కూడా ఉపయోగించవచ్చును. CC లో సూచన ప్రకారం విషయ సాధనను అవసరాన్ని బట్టి [E] లోని వృధక్కరణలను విస్తృత పర్చటానికి ఉపయోగించవచ్చు. సందర్భాల్లో (SD) విషయ సాధన (BC) కంటే చాలాసంగ్రహంగా ఉండవచ్చును.

విషయసాధనను శక్తి వృధక్కరణగా ఉపయోగించడం అంత తేలికైన విషయంకాదు.

విషయాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ఒక విషయంపై వర్తింప చేయడం. కింద ఇచ్చిన ఉదాహరణల ద్వారా మీరు విషయం మధ్య భేదాలు తెలుసుకోగలరు.

1) Psychology for teachers
2) Educational Psychology

BRAOU

మొదటి విషయంలో పుస్తక విషయం Psychology. కాని Education వైపు మొగ్గు, పక్షపాతంలో కూడుకున్నది. రెండవ ఉదాహరణలో విషయమనేది అంతర్లీనమై విడదీయడానికి వీలు లేనట్లుగా ఉన్నది. కాకపోతే భేదాన్ని చూపించే విషయం ఏమిటంటే Education అనేది మొదటి దశగాను, Psychology అనేది రెండవ దశగా చెప్పగలం. Psychology for Teachers శీర్షికకు వర్గ సంఖ్య: S0bT

Educational Psychology కు వర్గసంఖ్య T:(S)

Philosophy of Arts, Philosophy of Science వంటి కొన్ని సామాన్య విషయాలు వరుసగా N: (R), A:(R) సంఖ్యలను పొంది ఉంటుంది.

అటువంటి సంఖ్యలను క్రింది సాధించడమైనది.

ఉదాహరణలు: 1) Econometrics - ఇక్కడ విషయాన్ని విశ్లేషించినట్లైన, అర్థశాస్త్రాన్ని గణాంఖశాస్త్ర అధ్యయనం (Econometrics) గా పొందవచ్చు. ఇందులో మొదటి దశ అర్థశాస్త్రం

రెండవ దశ Statistics

అర్థశాస్త్ర అధ్యయనానికి గణాంక శాస్త్రం ఒక పరికరం అవుతుంది. దీనిని విషయ సాధన ద్వారా పొందాలి. అందువలన వర్గసంఖ్య X: B28.

విషయ సాధన ద్వారా పొందిన విషయాలను బ్రాకెట్లలో ఉంచాలని ఇక్కడ గుర్తుచేయడమైంది.

2) Mathematical Physics

ఇందులో Mathematics అనేది పరికరం కాబట్టి రెండోదశ అవుతుంది. దీనివర్గ సంఖ్య C:(B)

3) Psychology of Marriage

ఇక్కడ Psychology అనేది పరికరం కాబట్టి రెండో దశ అవుతుంది.

BRAOU

Marriage సామాజిక శాస్త్ర వర్గం కింద వస్తుంది.

| | | |
|---|---|---|
| Y217 | = | Marriage |
| ఇందులో 217 | = | వివాహం |
| 17 | = | R4 నుంచి పొదవలెను. |

Y217 (S)=Psychology of marriage.

4) Chemical Analysis of Milk

Chemical Analysis అనేది పరికరము

| | | |
|---|---|---|
| Milk | = | KX31:71 |
| KX | = | Animal Husbandry |
| KX31 | = | Secretion of Animals |
| KX31:7 | = | Produce of Animals 7 is form [E] |
| KX31:71 | = | Milk, the Last 1 is from [2P] |

Chemical Analysis of Milk is KX31:71: [E:3]

5. Soil Microbiology

ఈ శీర్షికలో Microbiology ని పరికరంగా గుర్తించాలి.

Soil = J:1

Microbiology (Protista) =G91

Therefore, Microbiology of Soil is J:1:(G91)

6) Sociological prospectus in Indian Education

Indian Education is First Phase and Sociology ఒక పరికరం

కాబట్టి Number is T:(Y):44

7) Biology of Brain Tumor

Biology is tool for the study of brain tumor

Brain = L71

Brain Tumor = L71:472

Its biology = L71:472:(G)

8) Income tax act (India)

Income tax = X624

Law of income tax = X724:(Z)

Indian Law of income tax కు వర్గ సంఖ్య X 724 :(Z44)

9) Physics of living Organism

Living Organism = G1

Its Physics = G1:(C)

BRAOU

10) Text book of Geophysics

ఇది Physical Geology కాబట్టి Physics ఒక పరికరం

Geology = H

Geophysics = H:(C)

### 3.2.4 అక్షర క్రమసాధన (AD)

CC లో ఇచ్చిన స్వయం వివరణ నియమాలను కొంత మేరకు తిరిగి ఇవ్వడమైంది. ఒక వస్తువు లేదా వ్యాప్తి లేదా సంస్థ పేరు నుండి మొదటి అక్షరం లేదా 2 లేక 3 అక్షరాలు క్రమంగా తీసుకొని వీటి సహాయంలో ఒకవర్గంలోని వృథక్కరణలను విభజింపవచ్చు. దీనినే అక్షరక్రమ సాధనం అంటారు. ఏ ఇతర ఉపవిభజన పద్ధతీ దోహద పడని సందర్భాలలో మాత్రమే ఈ సాధనను ఉపయోగించాలి.

అక్షరక్రమ సాధనను వాడుకలో నున్న అంతర్జాతీయ సర్వనామాలు, వ్యాపార సంస్థల పేర్లు, సాంకేతిక, కొన్ని సాంకేతిక పరిభాష విషయాలలో మాత్రమే వర్తింపచేస్తాం.

ఇక్కడ అక్షరక్రమ సాధన (AD) ను ఉపయోగించతగిన కొన్ని అంశాలను ఇవ్వడం జరిగింది. పట్టణాలు, నగరాలు, గ్రామాలు, నదులు, పర్వతాల పేర్లు విషయంలో అక్షర క్రమ సాధనను వినియోగిస్తారు. Generalia వర్గవిషయంలో ప్రచురణ కర్తలు, పుస్తక విక్రేతలకు, అక్షర క్రమసాధనగా ఉపయోగిస్తారు.

అనేక వర్తమానాలను, వ్యాపార పేర్లను అక్షరక్రమ సాధన ద్వారా చూపించవచ్చు.

ఉదా : Design of Maruthi cars D5133M:4

ఇందులో D5133 = Motor Car

D5133 M = Maruthi కిగాను M ను అక్షర క్రమం ద్వారా చూపటం అయింది.

D5133 M:4 = Design of Maruthi Cars

సాంకేతిక శాస్త్ర వర్గంలోని ప్రక్రియలను అక్షర క్రమ సాధనం ద్వారా చూపిస్తాం. వ్యవసాయంలోని మొక్కల పేర్లను అక్షర క్రమ సాధనం ద్వారా చూపిస్తాం.

ఉదా: Basmati Rice = J 381B

సాహిత్యంలో రచయిత పేర్లను అక్షర క్రమ సాధన ద్వారా చూపిస్తాం.

ఉదా: O111, INN

| | | |
|---|---|---|
| ఇందులో O111 | = | English Literature |
| O111,I | = | English poetry |
| O111,IN | = | English poet born in 20th Century |
| O111,INN | = | English poet of the 20th Century<br>Starting with name N= Norman |

అక్షర క్రమ సాధన(AD) ను విపులీకరించటానికి కింద ఉదాహరణలు చూడండి.

1) Guide to Paris U8.53.P

| | | |
|---|---|---|
| Geography (BC) | = | U |
| Travel [P] | = | 8 |
| France [S] | = | 53 |

Paris (Population cluster) నుండి (AD) P

సూచన: ఇక్కడ CC లో Paris కు జనాభాక్షేత్రం గా గుర్తించాలి. వర్గసంఖ్య (AD) ద్వారా (Annexure, p22.4B of CC).France దేశం తరువాత రాయాలి.

BRAOU

2) Asian Publishing House: Catalogue of Publications (books)

ప్రధాన వర్గం - Generalia 'a' (BC) Bibliography (ACI)

Printed Book materal [P] 14

It is a publishers' catalogue ముఖం [P2]3

[P3] (AD) ద్వారా=APH అనగా Asia Publishing House (APH)

కాబట్టి సంఖ్య a14, 3APH

సూచన : Name of the Publisher in [P3] (AD) నుండి వచ్చింది. (P.1.63 of CC)

3) Contact process for Sulphuric Acid Technology

| | | |
|---|---|---|
| దీని ప్రధాన వర్గం | = | Technology = F |
| Sulphuric Acid [P] | = | 3616 (E Chemistry) |
| Contact [E] | = | C |
| కాబట్టి వర్గ సంఖ్య | | F3616 :C |

సూచన : Contact Process కు సంఖ్యను (AD) సాధన ద్వారా పొందడమైనది.

( Rule No F; P177 of CC )

4) Basmati Rice

దీని ప్రధాన వర్గం Agriculture J

Basmati Rice [P] 381B

కాబట్టి వర్గసంఖ్య J381 B.

పైన పేర్కొన్న ఉదాహరణలో (AD)అనేది ముఖం[S] నకు జనాభా క్షేత్రం కు సంబంధించింది. అనగా City, town, village, మొ॥నవి. Generalia, Bibliographyలో [P3] Publishers, Book Sellers ముఖానికి; Ex-2 Technology లో సాధారణ పేర్లను శక్తిముఖంలో గుర్తించాలి.

**అక్షరక్రమ సాధనతో రెండవ అంచె స్థ॥ వృథక్కరణ వినియోగం:** వర్తులాలు, అంచెలు గురించి చర్చించినపుడు స్థల, కాలాలను వాటి అంచెలలో మాత్రమే చెప్పాలి. [S2] వృధక్కరణలు అక్షర క్రమ సాధన ద్వారా రూపొందించుకోవాలి.

1) Ecology of Silent Valley G:5.4412.g1

G:5 = Ecology

G:5.4412 = Ecology of Kerala

G:5.4412.g1= Ecology of Valley in Kerala

g1అనేది రెండవ అంచె స్థలం కావున [S1] కు [S2] మధ్యచుక్క పెట్టాలి. అనుబంధంలో [S2] కు ప్రత్యేకంగా పట్టిక ఇవ్వడమైంది.

G:5.4412.g1= Silent Valley పేరు అక్షర క్రమసాధన ద్వారా పొందడమైంనది.

BRAOU

2) Floal Geography of Western Ghats U35.4411.g7W.

U35 = Floral geography

U35.441 = Floral geography of South India

U35.441. g7= Floral geogranhyof South Indian Mountains

U35.441.g7 W= Floral geography of South Indian mountains with name starting with 'W'

3) Population of Pune, 1981 Y : 5. 4435.P'N81

Y = Sociology

Y:5= Demography

Y:5.4435P= Population of a city in Maharastra where the name starting with 'P'

దీనికి (AD) ద్వారా తీసుకొనిన P అనునది స్థలంలో రెండవ అంచె అగును.

Y: 5,4435. P'N81 = Population of Pune in 1981.

4) Indian Everest expedition of 1985 MY 26.4g7E'N85

MY26 = Mountaineering

MY 26.4= Mountaineering in Asia

MY 26.4.g7 = Mountaineering in Asia g7 = is second level of Space

MY 26.4.g7E= Mountaineering of expedition to a mountain with the name starting with alphabet E

MY26.4.g7E'N85 = Everest Expedition in 1985.

5) Population control in river Ganges area D854 : 5.445,p1G

D854 = Pollution

5 = Specification

ఈ విషయంలో specification అంటే Prevention. దీనిని స్మృతి సహాయ చిహ్నసాధన ద్వారా చూపడమైంది.

445 Northern States of India p1 River [S2] G Ganges (AD)

### 3.2.5 అది ఆఛ్ఛాదన సాధన (SID )

ఇంతవరకు వివరించిన సాధనలలో వర్గసంఖ్యను రూపొందిచటానికి వృధక్కరణలను వివిధ ముఖాల నుండి తీసుకొని ఆయాముఖ సంకేతాల సాయంతో వర్గసంఖ్యను రూపొందింటం జరిగింది. ఒకవేళ అయా ముఖాలలో అవసరమైన వృధక్కరణ లేదా వృధక్కరణలు లేకపోతే వాటిపై వివరించిన సాధనాల ద్వారా తీసుకొని వర్గ సంఖ్యరూపకల్పన చేయవచ్చు.

కొన్నిసందర్భాల్లో ఒకటి కంటె హెచ్చు వృధక్కరణలను ఒకే ముఖం నుండి తీసుకొని వర్గసంఖ్య నిర్మించవలసి ఉంటుంది. ఉదాహరణకు Rural Women of Middle class ఈ మూడు వృధక్కరణలు అంటే Rural, Women, middle Class అంశాలు Sociology ప్రధాన వర్గంలో మూర్తిమత్వ ముఖంలోనే ఉంటాయి.

కాని ఈ వృధక్కరణలు వేరు వేరు పట్టికలలో ఉల్లేఖింపబడి ఉన్నాయి. వీటిని జతపరచి సంయోజనవర్గ సంఖ్యను రూపొందించాలి. ఈ ప్రక్రియను ఆధి అచ్చాధన పద్ధతి అని రంగనాధన్ నామకరణం చేశారు.

వీటిని సంయోజన గుర్తుగా- (హైఫెన్) ను ఉపయోగించారు. ఈ ప్రక్రియలో రెండు లేదా అంతకంటె ఎక్కువ వృధక్కరణలను అనుసంధాన పరిచేటపుడు వాటివరుస వృధక్కరణలను పట్టికలలో ముందు వచ్చే వృధక్కరణలను ముందుగా రాయండి.

BRAOU

ఒక వృధక్కరణను అది ఆచ్చాదన సాధన ద్వారా రూపొందించవచ్చు. ఇందులో ఈ సాధన ప్రక్రియ వాడునపుడు జాగ్రత్త వహించాలి. ఇందులో రెండు వృధక్కరణలను ఇష్టమువచ్చినట్లు వాడరాదు.

అది అచ్చాదన సాధనాలలో రెండు గాని, అంతకన్నా ఎక్కువగాని వృధక్కరణాలను సంయోగసంఖ్యను రూపొందించటం వల్ల ఒక వృధక్కరణ ఏర్పడును.

ఉదా: 1) Urban Slum Dwellers.

సమాజ శాస్త్రం లో గల వృధక్కరణలు తీసుకొని రెండు వృధక్కరణలను సమాజశాస్త్రంలో లోని వాటిని కలిపి సంయోగవర్గసంఖ్య రూపొందించవచ్చు.

అక్కడ Y = Sociology (MC)

33 = Urban (P)

57 = Slum (P)

2) T3-55 = Education of female adults.

దీనిని తారుమారు చేసి ఈ విధంగాను రాయవచ్చు. (T55- 3 )

3) S 21-58 = Psychology of blind boys

ఇక్కడ కూడా సంఖ్యను తారుమారుచేయవచ్చు. S58-21

4) L25-12 = Tisue of intestine

Ear and Nose వీటి గురించి చర్చించేటప్పుడు వాటి అధి అచ్చాధన పద్ధతి ద్వారా కలుపలేం. అది అపసవ్య ఫలితాన్నిస్తుంది.

**ఉదాహరణలు :**

1) Current periodicals in English: An Annotated guide. (Indian) ,1978

Generalia (BC) a

Bibliography (AC1)

English, Current and periodical belongs to the facet [P]

It is a list of publications in an area Facet [P2]

India is the country covered [P3]

1970's is the period covered [P4]

General Bibliography (BC) a

| | | |
|---|---|---|
| English | [P] | 11 |
| Periodical | [P] | 46 |
| Current | [P] | 66 |
| List of publications in a Geographical area | | [P2]1 |
| India | | [P3]44 |
| 1970s | | [P4]N7 |

కాబట్టి సంఖ్య a3111-46-66:144,N7

2) Marine Microbial ecology, 1965

Biology 'G'

| | |
|---|---|
| Protesta or Microbe | [P] 91 |
| Marine | [P] 9555 |
| Ecology | [E] :5 |

కాబట్టి వర్గ సంఖ్య G91-9555:5

సూచన: ప్రొటిస్టా మెరైన్ అనునది అధి అచ్చాధన సాధన ద్వారా వచ్చినది.

3) Baldness, Greyness, Drandruff, Treatable or non-treatable (Disease of hair of head)

Medicine is (BC) L

Head is [P] 18

Hair is [P] 881

Disease [E] 4

కాబట్టి వర్త సంఖ్య L18-881:4

సూచన: పృథక్కరణలో head hair పృథక్కరణకు సంఖ్యను అది అఛ్ఛాదన సాధన (Super Imposition Device) నుండి తీసుకొనబడింది.

4) Spanish Empire in America (AD 1242-1770)

History (BC) V



BRAOU

America [P] 7

Spain [P] 541

1770-1242 [T]=L7 ← G42

కనుక వర్గసంఖ్య V7-541'L7 ← G42

సూచన: ఒక భౌగోళిక ప్రదేశాన్ని మరొక దేశం ఆక్రమించబడినపుడు అధి ఆచ్ఛాదన సాధన (SID) వాడాలి. ఆక్రమిత భౌగోళిక స్థలం సంఖ్యముందువచ్చి, తరువాత రెండవ భౌగోళిక సంఖ్య వస్తుంది.

5) History of Byzantine (Greek) Empire upto AD1290

History is (BC) V

Byzantine (Greek) Empire [P] 1-51

1210's [T]1

కాబట్టి వర్గ సంఖ్య V1-51'G1

సూచన: సామ్రాజ్యానికి సంఖ్య అది ఆఛ్ఛాదన సాధన (SID ) ద్వారా పొందాలి. పై ఉదాహరణలో ప్రపంచం ముందు, తరువాత ఆదేశ సామ్రాజ్యం వస్తాయి. అంటే గ్రీను సామ్రాజ్యాం తరువాత వస్తుంది.

ఈ విధంగా రెండు పృధక్కరణాలు ఒకే ముఖానికి, ఒకే అంచెకు సంబంధించినవి. అది ఆఛ్ఛాధన సాధన (SID ) లో ఉంటాయి. ఈ సాధన (SID) ను మూర్తిమత్వం, పదార్ధ ముఖాలలో వాడటం జరుగుతుంది. శక్తి ముఖంలో దీని అవసరం ఉండదు.

ఈ సాధన, సామ్రాజ్య విస్తరణలో బాగా ఉపయోగపడుతుంది. అంటే ఆక్రమిత దేశం, ఆక్రమించిన దేశాల మధ్య సంబంధాన్ని చూపించడానికి వీలవుతుంది. ఈ వివరణకు పైఉదాహరణలు 4,5 లను పరిశీలించనట్లైతే విశిదమవుతుంది. ప్రధాన వర్గంలో మొదటి పంక్తిలో పలు లక్షణాలు ఒకే పృధక్కరణలో ఉన్నట్లయితే (SID)ని వాడాలి.

BRAOU

| | |
|---|---|
| a | Generalia |
| 2 | Library Science |
| G | Biology |
| L | Medicine |
| S | Psychology |
| T | Education |
| Y | Sociology |

మొదలైన వాటిలో (SID) వినియోగాన్ని చూడవచ్చు. Sociology ప్రధాన వర్గంలో మూర్తిమత్వ ముఖ ప్రధమపంక్తి (వరుస) లో Age, Sex, Family, Residence, Occupation, Birth/Status, Abnormal and Defection associations and others లక్షణాలతో విభజించడం జరిగింది.

ఈ పద్ధతిలో రూపొందిచబడిన పృధక్కరణలు Quasi Isolates గా గుర్తిస్తారు. అది ఆచ్ఛాదన సాధన ( SID ) ద్వారా రూపొందించబడిన సంఖ్యను Super- Imposed Isolate idea లేదా Compound Isolate Idea గా పేర్కొంటారు.

### 3.2.6 స్మృతి సహాయక సాధన(MD)

గుర్తుంచుకోవడానికి సహాయపడే సాధనలను స్మృతి సహాయక సాధనలు అంటారు. వర్గీకరణకారునికి స్మృతి సహాయక చిహ్నాలు వర్గీకరణలో చాలా విధాలుగా ఉపయోగపడతాయి. వర్గీకరణలో సంకేతాలకు ఈ లక్షణం చాలా ముఖ్యం. స్మృతి సహాయక చిహ్నం ఒకే సంకేతాన్ని ఒక అంశానికి పలు వర్గాల్లో వాడడం వర్గాన్ని విభజించడానికి సాధన ఉపయోగపడుతుంది.

పట్టికలో సంకేతం గుర్తు లేనప్పటికీ అదే భావన కలిగిన సంకేతాలను ఈ భావన ద్వారా నిర్మించవచ్చు. వర్గీకరణ పద్ధతులలో ఈ సాధనలో వాడే గుర్తుల ప్రాముఖ్యం వేరు వేరుగా ఉంటుంది. CC Seminal స్మృతి సహాయక చిహ్నాలు సంకేతాలకు సంప్రదాయ పద్ధతిని అనుసరించారు.

సి.సి. పుటసంఖ్య 1.32 చూడండి. అంశాలను నిర్మించడానికి గానీ నిశిత పరచడానికి గానీ ఈ స్మృతి సహాయక చిహ్నాలు పట్టికలో ఇవ్వనప్పటికీ సాంప్రదాయక పద్ధతి ననుసరించి వాడుకోవచ్చు.

ఉదాహరణలు :

1 Ashok Chandra : Administration

Political Science is (BC) W

Administration relates to civil services [P2]8

Administration is problem [E] 98.

కనుక వర్గ సంఖ్య W, 8:98.

Administration కు Political Science పట్టికలో సంఖ్యలేదు. ఈ సాధన ద్వారా organisation, administration కు 8 సంఖ్యను పుట 1.32 సి.సి. లో ఇవ్వడమైంది. Administration లో ఒక విభజన, 98 administration గా రెండవ స్థానం లో ఉంటుంది.

BRAOU

2. Social Work Programme for women in India, 1970.

Social Work is (BC) YX

Women [P] 15

India [P] .44

197 [T] 'N7

కాబట్టి సంఖ్య YX15.44'N7

3. Social work among Harijans

Social work is (BC) YX

Harijans [P] 5927

కాబట్టి వర్గ సంఖ్య YX 5927

4. Motor Truck Driving

వర్గ సంఖ్య MD5132

(సంఖ్య D5132 ను మోటారు ట్రక్కు, ట్రాన్స్ పోర్ట్ ఆధారంగా ఇవ్వబడినది.)

5) Quantitative anatomical analysis of the level plants grown under different conditions Agriculture. (BC) J

Rice [P] 381

Leaf [P2], 15

Morphology [E] : 2

Quantitative analysis [2E] : (E:34)

కాబట్టి సంఖ్య J381,15:2: (E34)

1) సూచన: [P2] ముఖం పట్టికలో ఈయలేదు. కనుక ఈ సాధన ద్వారా Botany ప్రధాన వర్గంలో [P2] ముఖం నుండి leaf కు సంఖ్య తీసుకోవడమైంది.

2) Quantitative analysis కు సంఖ్యను విషయసాధన ద్వారా పొందడమైంది.

ముఖాలను ఏర్పరచడానికి ఈ సాధన ఉపకరిస్తుంది. కొన్ని సందర్భాల్లో ప్రాథమిక వర్గ రూపకల్పనకు సహకరిస్తుంది.

స్మృతి సహాయ చిహ్నం (MD) చాలా శక్తివంతమైంది. వర్గీకరణ చేసేటపుడు స్వేచ్ఛను కల్పిస్తుంది. అనుభవంతో జాగ్రత్తతో ముందు చూపుతో ఈ సాధన ప్రయోగించాలి.

### 3.2.7 మహాగ్రంథసాధనం (CD)

ఒక మహాగ్రంథం పై రాసిన వ్యాఖ్యలు, ఉపవ్యాఖ్యలు మొ॥లైన పుస్తకాలన్నీ ఒకే స్థలంలోకి తీసుకురావడానికి ఈ పద్ధతి రూపొందించబడింది. మహాగ్రంథంపై రాసిన ఇతర గ్రంథాలన్నీ ఒకే దగ్గర ఉంటే చదువరులకు ఎంతో సహాయకారిగా ఉంటుంది.

BRAOU

గ్రంథకర్త ముఖం (Facet) కృతి సంఖ్యను ముఖంతో జతపర్చాలి. పవిత్ర గ్రంథాలు, సాహిత్యాలు, మహాగ్రంథాల కింద వర్గీకరింపబడకుండా ప్రత్యేకంగా గుర్తించబడ్డాయి. మహాగ్రంథ సాధనం ముఖ్యోద్దేశం:

1) గ్రంథాల వివిధ కూర్పులు ఒకచోటకు

2) వివిధ కూర్పులపై ఉపవ్యాఖ్యలు ఒకచోటకు

భావనా తలంలో మహాగ్రంథసాధన నిర్మాణానికి 'x' రచయిత, రచనా ముఖాలతో ఏర్పడుతుంద. రచయిత ముఖం రచయిత పుట్టిన సంవత్సరం ఆధారంగా గానీ అనుకూల ప్రవర్గం ద్వారా గానీ సాధించబడుతుంది. ఈ అంశాన్ని

ఈ కింద ఉదాహరణలో విశదీకరించడమైంది.

a) NR 44x1 Sarangadeva: *Sangtha-Ratnakena*

ఇక్కడ NR = Music

NR44 = Indian Music

NR44x1 = x మహాగ్రంథం తెలియజేసే చిహ్నం మొదటి సంకలన కర్తకు, సంయోగ సంకేతం

N844x1,1 = Sangitha-Ratnakara

ఆఖరి 1 రచనకు సంకేతం.

b) NR44x 20,1.

Rama-Matya Sarvamela Kala-nidhi

ఇందులో NR44 = Indian Music

NR44xJ20 = A Composer born in 1520.

NR44 xJ20,1 = Rama- Matya's first known work.

సంస్కృత భాష, భారతతత్త్వ శాస్త్రంలో చాలా గ్రంథాలు వెలువడ్డాయి. వాటికి వ్యాఖ్యలూ, వ్యాఖ్యాలపై వ్యాఖ్యలు చాలా వెలువడ్డాయి. అటువంటి తరహాకు చెందిన గ్రంథాలను మూలగ్రంథంతో పాటు ఉంచడానికి సి.సి.లో అవకాశం ఉంది.

Part 3 CC నుండి తయారు చేసిన సంఖ్యలను దిగువ పొందుపరిచాము గమనించండి.

| | | |
|---|---|---|
| 1) R66,5x1,1 | = | Shankara : *Brahma Sutra-Bhashyam* |
| 2) R66,5x1,1,1 | = | Padma Pade: *Panca-Padika* |
| 3) R66,5x1,1,1,1 | = | Prakasatman: *Panca Padika vivarana* |
| 4) R66,5x1,1,1,1,1= | | Akhandananda muni: *Tattva dipana* |
| 5) R66,5x1,1,1,1,2= | | Cit-sukha: *Vivarana-Tatprayadipika* |
| 6) R66,5x1,1,1,1,3= | | Narasiharama muni : *Bhava Prakasika* |
| 7) R66,5x1,1,1,1,2= | | Amalananda: Panca Padika-darpana |

## వర్గ సంఖ్య నిర్మాణ పద్ధతి:

1) The Orginal work Brahma sutra Bhasya by Sankara

| | | |
|---|---|---|
| R66 | = | Advaita Philosophy |
| R66,5 | = | Brahamasutra |
| R66,5x1 | = | బ్రహ్మసూత్ర మొదటి రచయిత శంకర |
| R66,5x1,1 | = | Sankara's first work |

2) R66,5x1,1,1= R66,5x1,1 ఉదాహరణ 1లో ఇచ్చిన విధంగా వర్గ సంఖ్యలో ఆఖరి Padma Pada 's Commentary Sankara's Brahma Sutra Bhashya

3) R66,5x1,1,1,1= నాల్గవ 1 Padma Pada's work పై Prakasatman వ్రాసిన Commentary

4) R66,5x1,1,1,1 ఆఖరి 1 Prakasatman's work పై commentary.

5) R66,5x1,1,1,1,2 చివరి 2 Prakasatnan's work మీద second commentary

6) R66,5x1,1,1,1,3 చివరి 3 3rd Commentary on Padmapade's work

7) R66, 5x1,1,1,2 ఆఖరి 2, Padmapada's work (వర్గ సంఖ్యను ఈ విధంగా కొనసాగించవచ్చును. భాగం 3 పుట సంఖ్యలు 43,44లను చూడండి)

ద్విబిందు వర్గీకరణలో సంఖ్య నిర్మాణాన్ని వీలైనంత మేరకు కొనసాగించటానికి వీలును కల్పిస్తుందన్న విషయాన్ని పై ఉదాహరణ తెల్పుతుంది.

Classic Device ఆధారంగా కింది కొన్ని ఉదాహరణలు సాధించడమైంది.

1) Studies in Paninis grammar P15, Cx1

BRAOU

ఇది గుర్తింపు కల్గిన మహాగ్రంథాలుగా అటువంటి రచనలను భావించి తదనుగుణంగా పరిగణించాలి.

P15 = Sanskrit Language

P15,C = Classic Sanskrit

P15,Cx1 = x Classics ను సూచిస్తుంది. 1. రచయితను సూచిస్తుంది.

2) Nandi Keseva: *Abhinaya Darpana* NS44x1,1

ఇది Indian Classical Dance పై ఒక treatise. అందువలన ప్రత్యేకంగా గుర్తించాలి.

ఇందులో NS = Dance

NS44 = Indian Dance

NS44x1 = First known exponent of Indian dance (Nandi kesava)

NS44x1,1= First work of Nandi kesavara's Abhinaya darpana.

3) Jalal-ud-Din-Rume: *Mathnavi* Δ73xG07,1

జాలాలుద్దీన్ చాల గొప్పవ్యక్తి. సూఫీమత ప్రవర్తల్లో గొప్పవాడు. అతని రచనలవల్ల సూఫీ మత విభాగం ఆవిర్భావం చెందింది. కాబట్టి వేరుగా రాయాలి. ఆయన 1207 లో జన్మించాడు. తాంత్రిక అనుభవానికి గుర్తు Δ.

73 = Sufism

73xG07 = Exponent of Sufism who was born in the year 1207 (జలాలుద్దీన్ రూమి)

73xG07,1 = His first work (Mathnavi)

4) Nannaya Bhattacharya : *Andhra Sabda Chintamani* P35,Ex1,1

ఇందులో P35 = Telugu Language.

P35,E = Ancient Telugu Language

P35,Ex1 = First Clasical work on Telugu Language written by Nannayya

P35,Ex1,1= Nannayya's first work

5) Thyaga Raja's Kirtans

NR = Music

NR441 = South Indian Music

NR441x = South Indian Music in 17th Century

NR 441, Kx1,59= A treatise on South Indian Music composed by one who was born in 1759 ie Thyagaraja

NR441, Kx1,59,1= His First work

పూర్వ సాధారణ పృథక్కరణలో x సాధారణ పృథక్కరణ ఉంది. ఐతే ఈ సాధారణ పృథక్కరణ సాధారణ పుస్తకాలకు కాలం, స్థలంతో పాటు వస్తుంది. వ్యక్తిగత పుస్తకాలకు కేవలం కాలంతోనే వస్తుంది. అందువల్ల మహాగ్రంధ సాధనలో వాడే x కుACI లో వాడేx కు గల భేదాన్ని గమనించాలి. ఏదైనా ఒక రచన మహాగ్రంథస్థాయిని చేరుతున్నపుడు x గ్రంధంపై వచ్చే వివరణలకు ప్రత్యేకంగా వర్గసంఖ్య నివ్వవలసిన అవసరం లేదని రంగనాథన్ సి.సి.లో వివరించారు.

BRAOU

## అవగాహన ప్రశ్నలు-1

ఈ క్రింది శీర్షికలకు వర్గ సంఖ్యలను తయారు చేయండి.

a) World history from early times to 1945

b) Travelyan : Illustrated History of England 1926

c) Making of American Party System 1789 to 1809

d) Economics of Tea Industry in India

e) Property right in Musim Law

f) Marketing of Cotton to Egypt

g) Indian code of criminal procedure

h) Admissibility of circumastantial evidence in Indian Law.

i) Shakespeare: Hamlet

j) Buddist Sculpture

k) Colon Classification by SR Ranganathan

l) Sociology of Rural women

m) Alcoholism among urban youth

n) Inflamation of Skin in neck region.

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

BRAOU

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

## 3.3 పద్ధతులు, నిర్ణీతాలు (SYSTEMS AND SPECIALS)

ద్విబిందు వర్గీకరణలో రంగనాథన్ పలుక్రొత్త అంశాలను వర్గీకరణ సౌలభ్యం కోసం చేర్చారు. వాటిలో పద్ధతులు, నిర్ణీతాలు ఒక ప్రత్యేక అంశం. చాలా విషయాలను అర్థం చేసుకోవడానికి విషయాలను పలు విధాలుగా పరిగణించవలసి ఉంటుంది. పరిశోధకులు, విషయాలను విద్యాపరంగా చూడడంలో తమ సిద్ధాంతాలను లేదా తమ ఆలోచనలను, పద్ధతులను అనుసరిస్తారు. విషయానికి సంబంధించిన పలురకాల ఆలోచనా విధానాలను ఆ విషయానికి ప్రత్యేకతలుగా, అదేవిధంగా (ఆ) విషయంలో ఒక విషయం గురించి ప్రత్యేకంగా ఉన్న ఎడల నిర్ణీతంగా గుర్తిస్తాం. ఈ ప్రక్రియనే ప్రాథమిక వర్గ విపులీకరణ అని అంటారు.

### 3.3.1 పద్ధతులు

పద్ధతులకు సంబంధించిన ఉదాహరణలు

| | | |
|---|---|---|
| Physics | : | Gravitational Theory, Kinetic Theory, Ether Theory, Electromagnetic Theory, Electron Theory, Radio Activity, Relativity, Quantum Theory & Wave mechanism |
| Agriculture | : | Forestry |
| Medicine | : | Ayurveda, Siddha, Unani, Homeopathy and |
| Psyschology | : | Experimetal, Psycho-analytic Behaviouristic, Eidetict, Field and 'We' |
| Education | : | Commenius School , Rousseau's School, Pestalozzi's School, Fichtes School, Herbart's School, Froebel's School, Kindergarten, Mann's School, Manual Trainning, Plantoon School, Montessori School, & Basic. |
| Economics | : | War Economics, Cooperative Sooialism, Syndicalism, Communism and Technocracy. |

కాలక్రమసాధన (CD) ద్వారా పద్ధతులకు సంకేతాలను నిర్మించవలసి ఉంటుంది. పద్ధతి ఆవిర్భవించిన కాలాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఈ విషయం కింద ఉదాహరణ ద్వారా మీకు విశదపరచడమౌతుంది. Psychology లో మీరు Sigmund Freud పేరు విని ఉంటారు. వీరు Psychoanalysis ఆలోచనా సరళికి ఆద్యులు. వీరి సిద్ధాంతం1890 లో ఏర్పడుటచే సంకేతం SM 9 గా ఇచ్చాం.

BRAOU

| | | |
|---|---|---|
| S | = | Psychology |
| M | = | 1800 |
| M9 | = | 1890's |

ఈ విధంగా ఏర్పడిన పద్ధతులను ప్రాథమిక వర్గాలుగా గుర్తించి ప్రధాన వర్గానికి ఉండే ముఖ్య సూత్రాన్ని కొంచెం మార్పుతో వాడవలసి ఉంటుంది. ప్రధాన వర్గంలో మూర్తిమత్వానికి ముందు కామా(,)గుర్తు ఉండదు. కాని పద్ధతులు వాడినపుడు ప్రధాన వర్గానికి మూర్తిమత్వ ముఖానికి మధ్య (,) కామాను ఉపయోగించాలి. ఈ విధంగా (,) కామా గుర్తు వాడని చో పద్ధతి మరొక ప్రాథమిక వర్గంగా తయారౌతుంది.

ఈ కింద ఇచ్చిన ఉదాహరణ ద్వారా మీరు ఈ విషయాన్ని అవగాహన చేసుకోగలుగుతారు.

Study of Emotion According to Gestalt Psychology

దీనిలో ప్రధాన వర్గం గెస్టాల్ట్ పద్ధతి మొదట తీసుకోవాలి. దీని తరువాత Psychology ప్రధాన వర్గముఖ సూత్రాన్ని వాడాలి.

| | | |
|---|---|---|
| SN, [P] | : | [E] [2P] |
| Absent | : | Emotion |

వర్గసంఖ్య : SN: 52

మరియొక ఉదాహార పరిశీలిద్దాం.

Study of Emotion of Adults according to Gestalt Psychology.

| | | |
|---|---|---|
| SN,[P] | : | [E][2P] |
| Adolescent | : | Emotion |
| 2 | | 52 |

వర్గ సంఖ్య SN, 2:52

పద్ధతి ముఖానికి మూర్తిమత్వానికి మధ్యకామా ఉండని యెడల వర్గసంఖ్యSN2:4 అవుతుంది. పట్టికలో SN2 అంటే Eidetict, ఇది Psychology లో వేరొక ఆలోచనా సరళి. 1920 లో ఉద్భవించినది. N2=1920's అందుచే పద్ధతికి, మూర్తిమత్వానికి కామా ఉంచాలి. అలాకాని యెడల ఆ సంఖ్య వేరొక ఆలోచన సరళిని సూచిస్తుంది. పద్ధతులను ఉదహరిస్తూ దిగువ ఇచ్చిన ఉదాహరణలు చూడండి.

1) Interpretation of Dreams of Children according to psychoanalysis
2) Study of emotion of adolescent boys according to Behaviouristic psychology
3) Treatment of asthama in Ayurvedic Medicine
4) Horneopathic cure for skin diseases
5) Teaching deaf children under basic education system.
6) Cooperative marketing
7) Cooperative marketing of Rice
8) Teaching method of primary school children by Montessori school method
9) Naturopathy is answer to get rid of your excess fat
10) Direct taxation in Communism.

BRAOU

ఉదాహరణకు సమాధానాలు:

1) Interpretation of dreams of children according to psychoanalysis

ప్రధాన వర్గం Psychology

కలలకు సంబంధించిన విషయం అయితే వర్గసంఖ్య S:811 అగును.

బాలల కలలకు వర్గసంఖ్య S15 : 811 (పిల్లలు, యువకులుగా తీసుకొంటే)

మనోవిశ్లేషణకు కోలన్ వర్గీకరణలో విపులీకరణ ప్రాథమిక వర్గం. దీనికి సంఖ్య SM9 అగును.

SM9 ముఖసూత్రం

| | | | |
|---|---|---|---|
| SM9, | [P] | : | [E] [2P] |
| | Children | | Dreams |
| | 15 | | 811 |

కాబట్టి వర్గసంఖ్య SM9, 15:811

2) Study of Emotion of adolscent boys according to Behaviouristic Psychology

విపులీకరణ ప్రాథమిక వర్గం = Behaviouristic Psychology SN1.

ముఖ సూత్రం

SN1, [P]: [E] [2P]

| | |
|---|---|
| Adolescent boys | Emotion |
| 21 | 52 |

వర్గసంఖ్య SN1, 21:52

3) Treatment of asthma by Ayurvedic Medicine

Ayurvedic Medicine = LB

ముఖసూత్రం

| | | | | |
|---|---|---|---|---|
| LB. | [P] | :[E] | [2P] | :[2E] [3P] |
| | Bronchi | Disease | Caused by Complicated functioning | Treatment |
| | 44 | 4 | 53: | 6 |

వర్గసంఖ్య LB,44:453:6

4) Homeopathic cure for skin diseases

Homoeopathy medicine = LL

ముఖసూత్రం

| | | |
|---|---|---|
| LL, | [P] : [E][2P] | : [2E] [3P] |
| Skin | Disease | Cure Treatment |
| 87 | 4 | 6 |

BRAOU

వర్గసంఖ్య LL,87: 4:6

5) Teaching of deaf children under basic education system.

Basic education system = TN3

ముఖసూత్రం

| | |
|---|---|
| TN3[P] : | [E] [2P] |
| Deaf children | Teaching |
| 67-1 | 3 |

Deaf Children కు 67-1 సంఖ్య అది అచ్ఛాధన సాధన ద్వారా వచ్చింది.

ముఖసూత్రం TN3, 67-1

6) Cooperative Marketing

Cooperative = XM

ముఖసూత్రం= XM [P] : [E] [2P]

absent Marketing

వర్గసంఖ్య XM:51

ఇందులో మూర్తిమత్వంతో సంబంధించిది కాదు కనుక కలిపే కామా, చిహ్నం వాడనక్కరలేదు.

7) Cooperative Marketing of Rice

Coorperative = XM

| | | |
|---|---|---|
| ముఖసూత్రం | XM [P] : | [E] [2P] |
| | Rice | Marketing |
| | 8 (J381) | 51 |

X 8 (J) ను ఉపయోగించి తద్వారా Rice కు

X 8 (J381) గా ఇవ్వాలి.

కనుక వర్గ సంఖ్య X M,8(J381):51

8) Teaching methods of primary school children by Montesson method

Montessori school = TNI

| | | |
|---|---|---|
| ముఖసూత్రం | TNI, [P]: [E] [2P] | |
| | Primary | Teaching |
| | School | Method |

అందువల్ల వర్గ సంఖ్య TN1,15:3

9) Naturopathy is answer to get rid of excess fat

Naturopathy = LM

Facet Formula

LM, [P]:[E][2P]:[2E] [3P]

ఈ శీర్షికలో సరైనముఖం లభ్యంకాలేదు. 'ఒబేసిటీ' నకు వర్గీకరణ ఇవ్వనందున శరీరంలో కొవ్వు అధికంగా చేరిన వారు ఇది పోషణకు సంబంధించిన జబ్బు అనుకోవాలి.

| [P] | :[E] | [2P] | :[2E] | [3P] |
|---|---|---|---|---|
| Tissue of | Disease | Nutrition | Cure on Treatment the body | |
| 12 | 4 | 6 | 6 | |

( పట్టికలో obesity నకు L12:46 తప్పుగా ఇవ్వబడింది.)

కనుక సంఖ్యLM,12:46:6

10) Direct Taxation in Communism

Communism = XN

ముఖ సూత్రం XN, [P] : [E] [2P]

అందువలన వర్గ సంఖ్య XN,62

### 3.3.2 నిర్ణీతాలు

కొన్ని విషయాలకు ప్రత్యేకతలు ఉంటాయి. వీటిని ద్విబిందు వర్గీకరణలో ఆ విషయాల నిర్ణీతాలుగా గుర్తిస్తారు. ద్విబిందు వర్గీకరణలో ఈ క్రింది చెప్పబడిన విషయాలలో ప్రత్యేకతలు ఉంటాయి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | Physics | 2) | Chemistry | 3) | Biology |
| 4) | Agriculture | 5) | Medicine | 6) | Economics మొదలగునవి. |

నిర్ణీతాలన్నీ ప్రతి విషయంలో పద్ధతులు లేని పక్షంలో చివర ఉంటాయి. నిర్ణీతాల అమరిక పరిణామ సిద్ధాంత ప్రకారం ఉంటాయి.

కొన్ని అనగా చాలా కొద్ది విషయాలలో అక్షర క్రమంలో ఇవ్వబడినట్లు ఉంటాయి. అదికేవలం యాదృచ్ఛికం పద్ధతులకుసంబంధించిన నియమాలే నిర్ణీతాలకు వర్తిస్తాయి. భావన తలంలో నిర్ణీతాలకు సంఖ్య 9, రోమన్ పెద్దబడి అక్షరాన్ని వాడాలి.

Eg: L9C Child Medicine.

ఈ విషయంలో ప్రత్యేకతలను గూర్చి వివరణ ద్వారా తెలియజేయడానికి కిందకొన్ని ఉదాహరణలు ఈయబడినవి.

1) A textbook of Pediatrics
2) Surgery of Tonsils of children
3) Wages in Public Enterprise
4) Wages in Road Transport public utility service.
5) Treatment of Asthama in old age
6) Strike in small scale paper industry
7) Biochemical analysis of carbohydrates
8) Biology of Old age
9) Woophing cough in children
10) Management of Banks in Private sector.

BRAOU

**సమస్యలకు సమాధానాలు:**

1) A text book of pediatrics

Pediatrics వైద్య శాస్త్రంలో ఒక విభాగం. ఇది ప్రత్యేకంగా పిల్లలకు సంబందించిన వ్యాధ్యుల గురించి సి.సి.లో పిల్లల వైద్యాన్ని నిర్ణీతాలుగా ఇవ్వబడి Child Medicine గా పేర్కొన్నారు. దీనికి వర్గ సంఖ్య L9C. ఇది శీర్షికకు సరైన సంకేతం

2) Surgery of Tonsils of Children

CC లో పిల్లల వైద్యం విపులీకరణ ప్రధానవర్గం : L9C

ముఖసూత్రం

| | | |
|---|---|---|
| L9C [P] | : [E] [2P] | : [2E] [3P] |
| Tonsil | Disease | Surgery |
| 219 | : 4 | : 7 |

కనుక వర్గసంఖ్య L9C,219:4:7

3) Wages in Public Enterprises

ప్రధానవర్గం Economics

CC లో Public Enteriprise ఒక నిర్ణీత విపులీకరణ ప్రధాన వర్గం

Public Enterprises కు వర్గసంఖ్య X 9W

| | | | | |
|---|---|---|---|---|
| ముఖసూత్రం | X9W, | [P] | : | [E] [2P] |
| | | absent | | Wages |
| | | | | 93 |

కాబట్టి వర్గసంఖ్య X9W:93

ఇక్కడ [P] అనునది లేనందువలన సహాయ చిహ్నం, కామాకు ప్రాముఖ్యంలేదు.

4) Wages of Road Transport Public Utility Services

ఇక్కడ Public Utility ను Economics కు సంబంధించిన నిర్ణీతంగా తీసుకోవాలి.

Public Utility = X9V.

| | | | |
|---|---|---|---|
| ముఖసూత్రం X9V, | [P] | : | [E] [2P] |
| | Road | | Wages |
| | Transport | | 93 |
| | 411 | | |

కనుక వర్గసంఖ్య X9V,411:93

5) Treatment of Asthma in old age.

ప్రధాన వర్గం Medicine

వృద్ధాప్యాన్ని నిర్ణీతంగా తీసుకున్నాము = L9E

ముఖసూత్రం

| | | |
|---|---|---|
| L9E,[P] | :[E] [2P] | :[2E] [3P] |
| Bronchi | Complicated Functions Disease | Treatment |
| 44 | 453 | 6 |

కాబట్టి వర్గసంఖ్య L9E,44:453:6

6) Strike in small scale paper industry

Small scale paper Industry నిర్ణీతం= X9B.

| | | |
|---|---|---|
| ముఖసూత్రం | X9B,[P] | :[E][2P] |
| | Paper industry | Strike |
| | 8(M13) | 979D |

కాబట్టి వర్గసంఖ్య X9B,8(M13):979D

7) Biochemical analysis of carbohydrates

ప్రధాన వర్గం Chemistry లో నిర్ణీతంగా ఇవ్వబడింది.

E9G Biochemistry

ముఖసూత్రం

E9G, [P] : [E] [2P]



BRAOU

| | |
|---|---|
| Carbohydrate | Analysis |
| 68 | 3 |

కాబటి వర్గ సంఖ్య E9G,68:3

8) Biology of Old age

Biology ప్రధాన వర్గంలో Old age నిర్ణీతం కనుక సంఖ్య G9E

9) Whooping cough in Children

Child medicine = L9C

ముఖసూత్రం

| | | | | |
|---|---|---|---|---|
| L9C, | [P] : Respiratory System | [E] Disease | [2P] : Bacteria | [2E] [3E] Absent |
| | 4 | 4 | 24 | |

Whooping cough కు సంఖ్య, L4:4242

చివరి 2 సంఖ్య బ్యాక్టీరియావల్ల వచ్చిన వ్యాధికి ఇవ్వబడింది. కాబట్టి వర్గసంఖ్య L9C,4:4242

10) Management of Banks in Private sector

Private sector ను నిర్ణీతం X9S

ముఖసూత్రం

| | | | |
|---|---|---|---|
| X9S, | [P] | : | [E] [2P] |
| | Banks | | Management |
| | 62 | | 8 |

BRAOU

వర్గసంఖ్య X9S,62:8

కొన్ని సందర్భాల్లో పద్ధతులు, నిర్ణీతాలను ఒకే ప్రధానవర్గంలో తీసుకొనడానికి అవకాశం ఉంది. అటువంటి వాటికి కొన్ని ఉదాహరణలు:

**పద్ధతులు, నిర్ణీతాలను కలిపి ఉపయోగించటం**

Treatment of wooping cough of children through Ayurvedic medicine

ఇందులో పద్ధతులు, నిర్ణీతాలు, రెండూఉన్నాయి. ఇటువంటి సందర్భాల్లో పద్ధతి ప్రత్యేకత దాఖలు అయిన పక్షంలో పద్ధతిని ముందుగా ఆ తరువాత నిర్ణీతం, రెండింటి మధ్య కామా ఉండాలి.

Whooping Caugh సంఖ్యను L4:4242 గా ఇచ్చాము.

| | |
|---|---|
| Treatment of whooping cough through Ayurvedic medicine | LB,4:4242:6 |
| Teatment of whooping cough of of children through Ayuredic medicine | LB,9C,4:4242:6 |
| LB | Ayurvedic Medicine |
| 9C | Child medicine |

నిర్ణీతాలను, పద్ధతులకు కలుపునపుడు రెండవ L ను వదిలివేసి రెండింటి మధ్యకామా ఉంచాలి.

L9C, 4:4242:6 ఉదాహరణ 9 నిర్ణీతాల్లో ఇవ్వబడింది.

అదేవిధంగా మరొక ఉదాహరణ ఈ క్రింద ఇవ్వబడింది.

Management of small scale leather coopertive industry

ఈ ఉదాహరణలో పద్ధతులు, నిర్ణీతాలు ఉన్నాయి.

| | | |
|---|---|---|
| Cooperatives పద్ధతి | = | XM |
| Small Scale, నిర్ణీతం | = | X9B |

Leather industry = M97 ( ప్రధాన వర్గం M ఉపయుక్త కళలు నుండి )

| | | |
|---|---|---|
| Economics of | | |
| Leather industry | = | X8 (M97) |
| Management is [E] | = | 8 |

కనుకవర్గ సంఖ్య XM,9B,8(M97):8

## అవగాహన ప్రశ్నలు-2

ఈ క్రింది శీర్షికలకు వర్గ సంఖ్యలను తయారుచేయండి.

a) Fear in children- astudy by experimental psychology
b) Management of cooperative sugar factories in Maharastra
c) Nature cure of diabetics in old age.
d) Psychoanalytic theories of adolescent personality
e) Pension schemes in public enterprises
f) Recruitment of staff in cooperative retail business
g) Homeopathy Medicine for Nervous disorders
h) Communism and public utility services
i) Answers to droughts in India - dry farming
j) Ayurvedic medicine for Jaundice.

సూచన: i) ఈక్రింద ఇచ్చిన స్థలంలో జవాబులు రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

BRAOU

## 3.4 ముఖ్యవిషయాలు

ఈ భాగంలో మనం సాధనలు, పద్ధతులు, నిర్ణీతాల గురించి, తెలుసుకున్నాం. వృధక్కరణలను నిశిత పరచడానికి ద్విబిందు వర్గీకరణలో పలు సాధనాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన ఉదాహరణలకు నిర్మాణాన్ని తెలుసుకున్నారు.

CC లో అతి ముఖ్యసాధన: కాలక్రమసాధనం (CD), భౌగోళిక సాధనం (GD), విషయసాధనం (SD), అది ఆచ్ఛాదన సాధనం (SID), స్మృతిసాధనం (MD), అక్షరసాధనం (AD).

## 3.5 అవగాహనప్రశ్నలకు జవాబులు

1. (a) V1'N45
   (b) V56'N3
   (c) V73,4'M09 ← L89
   (d) X8(J451).44
   (e) Z(Q7),2
   (f) X8 (J781) :51.677
   (g) Z44,7,15
   (h) Z44,94,3
   (i) O111,2J64,51
   (j) NA44,C
   (k) 2:51N3
   (l) Y15-31
   (m) Y12-33:411
   (n) L17-87:722

BRAOU

2. (a) SM,1:526
   (b) XM,8(J94):8.4435
   (c) LM,9E,283:46:6
   (d) SM9,2:7
   (e) X9W:9581
   (f) XM,512:952
   (g) LL,7:4:6
   (h) XN,9V
   (i) J9D.44
   (j) LB,291:453:6

## 3.6 అభ్యాసాలు

ఈ క్రింది శీర్షికలను CC6 ప్రకారం వర్గీకరించండి.

a) Wages in building Industry
b) German Philosophy of 18th Century
c) Administration of agricultural Libraries
d) Essential of International relations
e) Wardha system of education for adults in India
f) Introduction to the theory of relativity
g) Foundation of Experimental Embryology
h) Labour problem in private sector road transport companies
i) Need for proportional representation in Indian Democracy
j) Manual Training of illiterate females
k) Homeopathic treatement for amoebic dysentry
l) Christian Marriage Laws
m) Prevention of Measles in children through vaccination
n) Basic eduction of students of rural community

## 3.7 పదకోశం

BRAOU

కాలక్రమ సాధనం (Choronological Device) : వర్గ విభజనను కాలాన్ని ఆధారంగా తీసుకొని విభజించటం.

ఉల్లేఖనా సాధన (Enumeration Device) : ఈ సాధన ద్వారా వర్గాల నిర్మాణం గానీ, ఒక ముఖంలోని వృధక్కరణలు గానీ, ఒక పంక్తి లోని వృధక్కరణలను నేరుగా ఉల్లేఖించటం.

భౌగోళిక సాధన (Geographical Device) : పట్టికలోని వృధక్కరణాలను నిశిత పరచడానికి గానీ కొత్తది ఏర్పరచడానికి గానీ భౌగోలిక స్థలాల సంఖ్యలను ఉపయోగించటం.

విషయ సాధన (Subject Device) : ఈ సాధన ద్వారా ఒక విషయంలో ఉండే ముఖాన్ని వేరొక విషయంలో ఉండే సంకేతాన్ని వినియోగించి నిశిత పరచటం. ఈ సంకేతాన్ని వృత్తాకార కుండలీకరణలలో ఉంచాలి.

# భాగం - 4 : సాధారణ వ్యధక్కరణలు (COMMON ISOLATES)

విషయక్రమం


4.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

4.1 ప్రవేశిక

4.2 సాధారణ వృధక్కరణాలు: అవసరం, రకాలు

4.3 పూర్వసాధారణ వృధక్కరణలు (ACI)

4.3.1 స్థలముఖానికి ముందు మాత్రమే ఉపయోగించదగిన పూర్వ సాధారణ వృధక్కరణలు

4.3.2 స్థలముఖానికి తరువాత మాత్రమే ఉపయోగించదగిన పూర్వ సాధారణ వృధక్కరణలు

4.3.3 కాలముఖం తరువాత మాత్రమే ఉపయోగించదగిన పూర్వ సాధారణ వృధక్కరణలు

4.4 ఉత్తర సాధారణ వృధక్కరణలు (PCI)

4.4.1 శక్తి సాధారణ వృధక్కరణలు

4.4.2 మూర్తిమత్వ సాధారణ వృధక్కరణలు

4.5 ముఖ్య విషయాలు

4.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

4.7 అభ్యాసాలు

4.8 పదకోశం


BRAOU

## 4.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

పుస్తకాలను సి.సి. 6కు అనుగుణంగా వర్గీకరించటంలో సాధారణ వృధక్కరణల భావనను మీకు పరిచయం చేస్తున్నం. వాటిని వర్గీకరణలో ఉపయోగించడాన్ని గురించి ఈ భాగంలో మీరు తెలుసుకుంటారు.

ఈ భాగం చదివాక మీరు కింది విషయాలను వివరించగలుగుతారు.

- సాధారణ వృధక్కరణలు, వాటి రకాలు
- సి.సి.6 లో ఉన్న సాధారణ వృధక్కరణలు ఉపయోగించి అభ్యాసాలను చేయటం.

## 4.1 ప్రవేశిక

మనం, నిర్దేశించిన ముఖ సూత్రం ప్రకారం సాధారణ పుస్తకాలను వర్గీకరించాం. అంతేకాక, ఇంతవరకు మనం చేసిన వర్గీకరణ కూడా విషయ అక్షణాలకు అనుగుణంగా చేసిందే. కాని అన్ని పుస్తక ప్రచురణలు ఒకే విధంగా ఉండవు. వాటి భౌతిక రూపంలోనూ, సమాచార అమరికలోనూ, విషయ పరిగణనలోనూ, తేడాలు ఉంటాయి. అటువంటి అంశాలను వర్గీకరణలోవిడగొట్టి చూపించడానికి వర్గీకరణ పద్ధతిలో కొన్ని ప్రత్యేకతలు అవసరం. విషయాలు, నిఘంటువు రూపంలోనే, విశ్వకోశం రూపంలోనే లేదా ఒక పత్రిక రూపంలోనో

పొందుపరచబడి ఉండవచ్చు. అది విషయ సిద్ధాంతం కావచ్చు, విషయ చరిత్ర కావచ్చు లేదా జీవిత చరిత్ర రూపంలోనైనా ఉండవచ్చు. ఒక విషయానికి సంబంధించిన గణాంకవిషయాలు, సాహిత్యనివేదిక, మొదలైన వాటిని వేరువేరుగా అమర్చేటపుడు అవి మనకు ఉపయోగపడతాయి. ఆ విధంగా అంశాలను విశదీకరించడం వల్ల ఆచూకీ గ్రంథపాలకునకు, సమాచార నిర్వహణలో అపారంగా ఉపయోగపడతాయి.

## 4.2 సాధారణ వృధక్కరణలు: అవసరం, రకాలు

సాధారణ వృధక్కరణలు జ్ఞాన విషయాల భాగాలుకావు. ఐనప్పటికి ఇవి అనేక మిశ్రమ విషయాల విడి అంశాలుగా రూపొందుతున్నాయి. వీటిని వర్గీకరణ పద్ధతిలో ఏప్రధాన వర్గానికైనా వర్తింపజేయడం వల్ల వీటిని "సాధారణ వృధక్కరణలు" అని పిలుస్తారు.

ఒకచిన్న ఉదాహరణ ద్వారా పుస్తక భౌతిక, విషయ లక్షణాల ఆవశ్యకత మీకు తెలుస్తుంది. ఉదా॥ Moghal India అనే ఒక పుస్తకం, Moghal India in Maps అనే దానిపై ఒక పుస్తకం తీసుకుందాం. ఇందులో మొదటి పుస్తకం- ఒకానొక ప్రత్యేక కాలానికి చెందిన భారతదేశ చరిత్రను వివరిస్తుంది. రెండవపుస్తకం ప్రత్యేక కాలానికి చెందిన భారతదేశ చరిత్రను పటాల ద్వారా తెలియజేస్తుంది. ఎవరైనా ఒక వ్యక్తి ఆ కాలానికి చెందిన పటాలను చూడదలచినపుడు, గ్రంథాలయంలో అటువంటి పటాలను తెలిపే వర్గీకరణ చేసి ఉన్నప్పుడు, అతను ఆ సమాచారాన్ని పొందటానికి దేశపటాల లేఖనానికి సంబంధించిన అనేక పుస్తకాలను పటాలను వెతకవలసిన అవసరం లేదు. ఇటువంటి పరిగణన అన్ని వర్గీకరణ పద్ధతులలోనూ గుర్తించబడింది. ఆయా పద్ధతుల్లో అవసరమైన ఏర్పట్లు కూడా ఉంటాయి. అటువంటి ఏర్పాట్లను రకరకాల పేర్లతో పిలుస్తున్నారు. అవి సహాయపట్టికలు Auxiliary Tables ప్రామాణిక ఉప విభజనలు Standard Subdivisions సాధారణ వృధక్కరణలు Common Isolates లాంటివి. ద్విబిందు వర్గీకరణలో వీటిని సాధారణ వృదక్కరణలు అని పిలుస్తారు.

BRAOU

రంగనాథన్ సాధారణ వృధక్కరణను ఈ విధంగా నిర్వచించారు. "A Common Isolate is an isolate idea denoted by the same isolate term and represented by the same isolate number, quite irrespective of the compound subject in which it occurs, or the basic subject with which the compound subject goes" (*Prolegomena*; p.93) సాధారణ వృధక్క రణఅనేది - ఏ మిశ్రమ విషయంలోగానీ, ప్రాథమిక విషయంలోగానీ, ఉన్నటికీ అది ఒకే పదం, ఒకే సంఖ్యలో గుర్తింపబడి ఒకే గుర్తు కలిగి ఉంటుంది.

సి.సి. రెండు రకాలైన వృధక్కరణలను గుర్తించింది. అవి పూర్వసాధారణ వృధకర్కరణలు (ACI ) ఉత్తరసాధారణ వృధక్కరణలు (PCI ).

## 4.3 పూర్వసాధారణ వృధక్కరణలు (Anteriorising Common Isolates - ACI)

పూర్వ సాధారణ వృధకరణలు అనేవి ప్రాథమిక ప్రవర్గాల ఆధారంతో నియోగించబడినవి కావు. సాధారణ పుస్తకాలకు ముందు రావలసిన విషయాలకు వీటిని వినియోగిస్తారు. తద్వారా ఈ వృధక్కరణ వినియోగించిన పుస్తకాలు ముందు వస్తాయి. ఈ పుస్తకాలనే "ఉపగమన పదార్థాలు" (అప్రోచ్‌మెటీరియల్) అని అంటారు. నిరంతర అధ్యయనానికి అవసరమైన, సమగ్రమైన పుస్తకాలు ఉపయోగించేముందు పరిచయాత్మక పరిశీనకు ఉపగమన పదార్థాల అవసరం ఉంటుంది. ఉదాహరణకు - గ్రంథసూచిక, పదకోశం, పట్టిక సూత్రం, దేశపటాల సంపుటం, విశ్వకోశం, పాఠ్య ప్రణాళిక, మొదలైనవి. సి.సి.6లో పత్రికలనూ సమావేశ ఉత్తర్వులనూ పూర్వసాధారణ వృధక్కరణాలలో చేర్చడం జరిగింది. పూర్వ సాధారణ వృధక్కరణాలను విషయానికి వినియోగించేటప్పుడు ఎటువంటి అనుసంధాన సంకేతాలనూ వాడవలసిన అవసరం లేదు. పూర్వ సాధారణ వృధక్కరణలను చిన్నబడి అక్షరాల ద్వారా సూచించాలి.

గణిత శాస్త్రానికి సంబంధించిన పుస్తకానికి వర్గసంఖ్య "B" అనుకుందాం. మనం, పూర్వసాధారణ వృధక్కరణను "B" కి చేర్చితే పూర్వ సాధారణ వృధక్కరణాలను వినియోగించిన/ వాడిన పుస్తకాలు పుస్తక

అమరికలో సాధారణ పుస్తకాలకంటే ముందు వస్తాయి. ఉదా॥ "A Bibliography on mathematics" కు వర్గసంఖ్య"Ba" దిగువస్థాయిఅక్షరం"a" పూర్వసాధారణ వృధక్కరణ గ్రంధసూచిని తెలియజేస్తుంది. పుస్తక అమరికలో "Ba"ముందువచ్చి తరువాత వస్తుంది. అంటే గ్రంథాలయంలో గ్రంథాల/పుస్తకాల అమరికలో"Ba" వర్గసంఖ్య ముందువస్తుంది. వర్గసంఖ్య "B" తరువాత వస్తుంది. అందువల్లనే ఈ వృధక్కరణలను "ఉపగమనపదార్థాలు" అంటారు. గ్రంథాలయంలోని ఈ ఉపగమన పదార్థాల మూలంగా చదువరి తను చదవదలచిన విషయంపై ఒక అవగాహన ఏర్పరచుకోగలుగుతాడు.

పూర్వసాధారణ వృధక్కరణలు మూడు రకాలు:

1) స్థల ముఖానికి ముందు ఉపయోగించిన పూర్వ సాధారణ వృధక్కరణలు

2) స్థల ముఖానికి తర్వాత మాత్రమే ఉపయోగించదగిన పూర్వ సాధారణ వృధక్కరణలు.

3) కాల ముఖానికి తర్వాత మాత్రమే ఉపయోగించదగిన పూర్వసాధారణ వృధక్కరణలు.

### 4.3.1 స్థల ముఖానికి ముందు ఉపయోగించదగిన పూర్వ సాధారణ వృధక్కరణలు

స్థల ముఖానికి ముందు ఉపయోగించదగినపూర్వ సాధారణ వృధక్కరణలను సి.సి. 6 లోని పుట సంఖ్య 2.5 లో పేర్కొనడమైంది. పూర్వ సాధారణ వృధక్కరణలు (స్థలముఖానికి ముందు ఉపయోగించదగినవి)

| Number | Team | Facet formula |
|---|---|---|
| a | Bioliography | a[T] |
| c | Concordance | |
| d | Table | |
| e | Formula | |
| f | Atlas | f[T] |
| k | Cyclopaedia | k[P],[P2] |
| m | Periodical | m[P],[P2] |
| n | Serial | n[P],[P2] |
| p | Conference proceedings | p[P],[P2] |
| v | History | v[S].[T] |
| w | Biography | v[S],[T] |
| | General | w[S].[T] |
| | Individual | w[P] |
| | Autobiography | w[P],1 |
| | Ana | w[P],2 |
| | Letters | w[P],4 |
| x | Works (Collection or Selection) | |
| | General | x[S]. [T] |
| | Individual | x[P] |
| y1 | Programme of instruction | |
| y2 | Syllabus | |
| y3 | Synopsis | |
| y4 | Scope | |
| y5 | Case study | same as for w |
| y8 | Digest | |

BRAOU

ఉల్లేఖించిన విభాగాలను పరిశీలించినపుడు,కొన్ని పూర్వసాధారణ వృధక్కరణలకు స్వంత ముఖసూత్రాలు ఉండటాన్ని గమనిస్తారు. ఈ సాధారణ వృధక్కరణల ముఖసూత్రాలను గురించి నియమాల భాగంలో (పుటసంఖ్య 1.45) వివరించడం జరిగింది. ఉదాహరణకు: విశ్వకోశం లేదా నిఘంటువు ముఖ సూత్రం k[P],[P2].

ఇక్కడ [P] భౌగోళిక సాధన [GD] ద్వారా పొందినభౌగోళిక స్థల విస్తరణను, [P2] కాలక్రమసాధన (CD) ద్వారాపొందిన చారిత్రిక ఆరంభాన్ని తెలియ జేస్తాయి.

సి.సి.లో ఇవ్వబడిన, సాధారణ వృధక్కరణలకు సంబందించిన ఉదాహరణలను గమనిద్దాం.

పైనపేర్కొన్న సాధారణ వృధక్కరణ పట్టీఆధారంగా ఈ కొన్ని ఉదాహరణలను వివరించడమైంది. ఏదైనా సాధారణ వృధక్కరణలను ఉపయోగించినపుడు ముందుగా వర్గసంఖ్యనుసాధించాలన్న ప్రాధమిక నియమాన్ని గుర్తుంచుకోవాలి.

ఉదాహరణలు :

1) Buddhism - a bibliography 1976

2) A bibliography on the history of Indian freedom struggle, 1981

3) Shakespeare's Concordance

4) Mathematical tables

5) Chemical formulas

6) World Atlas, 1979

7) An atlas of Frogs

8) Kirk & Othmer Encyclopaedia of Chemical Technology

9) Dictionary of automobile engineering

10) British Journal of Psychology 1926

11) Indian Journal of Economics, 1939

12) Directory of foreign trade
(published annually by the Department of Commerec, started in 1956)

13. Proceedings of the Indian Mathematical Conference 1983.

14) A short history of Sanskrit Literature

15) International bibilography on the history of religions

16) Sir C.V. Raman - a biographical sketch

17) Alfred Tennyson -his life and works

18) A collection of Telugu short stories

19) Biography of Pandit Jawaharalal Nehru (1889-1964)

20) Correspondence of Indira Gandhi (1917-1984)

BRAOU

పైఉదాహరణలకు సమాధానాలు:

1) Buddhism - a bibliography, 1976

ఇక్కడ ముందుగా చేయవలసింది-సంబంధితప్రధాన వర్గం ముఖసూత్రం ప్రకారం వర్గసంఖ్యను సాధించడం. కాబట్టి పుస్తక విషయం బుద్ధిజం, వర్గసంఖ్య Q4. విషయ సంఖ్యను కనుగొన్న తరువాత ఏదైనా సాధారణ వృధక్కరణను ఉపయోగించవలసిన అవసరం ఉందో లేదో తెలుసుకోవాలి. ఈ ఉదాహరణ విసయంలో

పుస్తకం గ్రంథ సూచి కనుక సాధారణ పృథక్కరణను ఉపయోగించవలసిన అవసరం ఉంది. గ్రంథసూచీకి సాధారణ పృథక్కరణ గుర్తు a. దీనికి ఆతిధ్యమిచ్చే (ప్రధాన) వర్గానికి చేర్చాలి. కాబట్టి మొత్తం సంఖ్య Q4a. నియమాలలో గ్రంథసూచీకి సంబంధించిన కాలాన్ని పేర్కోవాలి. ఈ నియమం గ్రంథసూచీ చలామణిలో ఉండే కాలాన్ని తెలుసుకోటానికి ఉపయోగపడుతుంది. ఈ శీర్షికలో 1976 ప్రచురణ కాలం కాబట్టి ఈ గ్రంథసూచీ 1970 దశకంలో ప్రచురించబడిన శీర్షికలు కలిగి ఉందని భావించవచ్చు. కాబట్టి ఈ శీర్షికకు వర్గసంఖ్యQ4aN7

వర్గసంఖ్య వివరణ :

Q = Religion

Q4 = Buddhism

Q4a = A Bibiography on Buddhism

Q4aN7 = A Bibliography on Buddsism brought upto 1970s.

ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, కాలానికి సంబంధించిన అనుసంధాన సంకేతాన్ని వాడలేదు. ఇందుకు గల కారణం శీర్షికనందు అస్పష్టత అనేది లేదు. అంతేకాక సంఖ్యలో ఒక అంకెను తగ్గించడమైంది.

2) A Bibliography on the history of Indian Freedom movement, 1981

Main Class = History=V

Indian freedom movement = V44:51

Bibliography on Indian freedom movement = V44:51a

వెనుకటి శీర్షికలో లాగా a ను కాలంతో పొడిగించవచ్చు. ఇందులో ఇచ్చిన కాలం ఏమిటి? 1981? కానీ విషయానికి సంబందించిన కాలం 1981 కాదు. ఎందుకంటే ఆ ప్రచురణ వెలుగులోకి వచ్చిన కాలం 1981, కానీ ఆప్రచురణలో ఉన్న అంశం మాత్రం 1947 వరకే (భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం). కాబట్టి ఇక్కడ ఇవ్వవలసిని కాలం 1947. ఇటువంటి సందర్భాల్లో ఖచ్చితమైన కాలాన్ని పేర్కోవాలి. కావున ఈ శీర్షికకు వర్గసంఖ్య

V 44: 51aN47

3) Shakespeare's Concordance

ఒక రచయిత వాడిన ముఖ్యమైన పదాలను అక్షరక్రమంలో ఉంచి, ఆపదాలు ఉండే చరణాలను/భాగాలను సూచించే పట్టీనే పదవిషయప్రయోగ సూచిక (పదకోశం) అంటారు.

Main Class = Literature = O

Shakespeare O 111, 2J64 (ముఖసూత్రాం ప్రకారం సాధించిన సంఖ్య)

Shakespeare's Concordance O111,2J64C (ఆతిధ్యమిచ్చిన వర్గానికి సాధారణ పృథక్కరణ జత చేయడమైనది)

4) Mathematical Tables

Main Class = Mathematics = B

ఇక్కడ విషయం విశాలమైనది. అందువల్ల వేరే విషయం విభజన లేదు. కాబట్టి మనం సాధారణ పృథక్కరణ పట్టికలను మాత్రం జతచేయాలి. కాబట్టి ఈ శీర్షికకు వర్గసంఖ్యBt.

5) Chemical Formulas

Main class = Chemistry = E

BRAOU

పైన పేర్కొన్న ఉదాహరణవలే వేరే విభజన లేనందున సాధారణ వృథక్కరణను మాత్రం జతచేస్తే చాలు. కాబట్టి వర్గసంఖ్యEe

6) World Atlas, 1979
Main Class = Geography = U
World Geography U.1
World Atals U.1f

గ్రంథసూచిక విషయంలో f ను [T] ముఖంతో జతచేయవలెను. అలా చేసినట్లైన, అట్లాస్ ఎంత సామీప్య కాలానికి చెందినదో తెలుసుకోవచ్చును. కాబట్టి ఈ శీర్షికకు పూర్తి వర్గసంఖ్య U.1fN7

ఇచ్చట 1979 ప్రచురణ కాలాన్ని తెలుపుతుంది. కనుక దశకాన్ని మాత్రం చూపితే చాలు.

7) Atlas of the frog
Main class = Zoology = K
No. for frog K9325
Atlas of frog K9325f

8) Kirk & Othmer's Encyclopaedia of Chemical Techonology, 1978.
Main Class = Technology = F

ఇంకా చేయవలసిన విషయ విభజన లేదు. కాబట్టి విశ్వకోశ సాధారణ వృథక్కరణను అతిధ్య మిచ్చే తరగతి జతపరచవచ్చును. Fk

k కు ముఖసూత్రం కలదు. అది k[P][P2]. ఇక్కడ [P] సంబంధిత అస్థిత్వంగల దేశానికి లేక ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఆ దేశాన్ని లేదా ప్రాంతాన్ని భౌగోళిక సాధన (GD) ద్వారా పొందడం జరుగుతుంది. [P2] అస్థిత్వం ప్రారంభానికి ప్రాతినిధ్యం వహించి, కాలానుక్రమసాధన (CD) ద్వారా పొందబడుతుంది.

అటువంటి పరిస్థితిలో వర్గసంఖ్య Fk73,N

BRAOU

మొదటి ముద్రణ 1949-56 మధ్యకాలంలో అమెరికాలో ప్రచురింపబడింది, కావున ఇక్కడ శతాబ్దం సంఖ్యను ఇవ్వాలి.

9) Dictionary of Automobile Engineering
Main Class = Engineering = D
Automobile Engineeiring = D5133
Dictionary of Automobile Engineering = D5133k

10) British Journal of Psychology
Main Class = Psychology = S

ఇంకా విషయాన్ని విభజన చేయవలసిన అవసరం లేదు. కాబట్టి, ప్రధాన వర్గానికి సాధారణ వృథక్కరణలను జతచేయవచ్చు. Sm

'm' కు ప్రత్యేక ముఖసూత్రం ఉంది. అది m[P],[P2]

'k' వలెనే 'm' ముఖసూత్రంలోకూడా [P]ని భౌగోళిక సాధన (GD) ద్వారా, [P2] ని కాలక్రమసాధన (CD) ద్వారా పొందటం జరుగుతుంది. అందువల్ల వర్గసంఖ్య Sm56,N26

పీరియాడికల్స్ విషయంలో మనం ఏ సంపుటాన్ని వర్గీకరిస్తున్నామనే విషయాన్ని కాకుండా, పిరియాడికల్‌కు సంబంధించిన అన్ని సంపుటాల సమూహానికి ఒకే వర్గసంఖ్యనిస్తాం. పై ఉదాహరణ విషయంలో మొదటి సంపుటం 1926 లో ప్రచురింపబడింది. సంపుటాలు అనేవి వాటి పుస్తక సంఖ్యచే గుర్తించబడతాయి.

11) Indian Journal of Economics, 1939

Main Class = Economics = X

ఇందులో వేరేవిషయ విభజన లేదు కనుక, జర్నల్‌కు సంబంధించిన సాధారణ వృధక్కరణను ఆతిధ్యమిచ్చే తరగతి (ప్రధాన తరగతి) కి జతచేయవచ్చు, కాబట్టి వర్గసంఖ్య Xm

m కు ప్రత్యేక ముఖసూత్రం ఉంది. అది- m[P],[P2] ముఖసూత్రం ప్రకారం వర్గసంఖ్య Xm 44N39

12) Directory of foregin trade

(Published annually by the Department of Commerce, Started in 1956)

Main Class = Economics = X

Foreign trade (Export, import) = X:51

Directory (Same as Serial Publication) = X:51n

k లాగానే n కు ప్రత్యేక ముఖసూత్రం ఉంది. అది - n[P],[P2]

X:51n44,N56

13) Proceedings of the Indian Mathematical Conference (first Conference held in 1924)

Main Class = Mathematics = B

ఇంకా విషయ విభజన ఏమిలేదు.

సమావేశ సారాంశాలకు సాధారణ వృధక్కరణ p

k లాగానేp కి ప్రత్యేక ముఖసూత్రం ఉంది. p [P],[P2] సమావేశాలు కాలక్రమానుగుణంగా జరుగుతూ ఉంటే ఈ ముఖసూత్రం వర్తిస్తుంది. లేనట్లైతే కాలక్రమసాధన (CD) ద్వారా సమావేశం జరిగిననంవత్సరాన్ని తీసుకుంటాం. కాబట్టి వర్గసంఖ్య Bp44,N24

BRAOU

14) History of Sanskrit Literature

Main Class = Literature = O

Sanskrit Literature

చరిత్రకుసాధారణ వృధక్కరణ v=O15v

v ని [S], [T] లతో జతపరచవచ్చు

ఉదా॥ B9v44'N1

| | | |
|---|---|---|
| ఇందులో B9 | = | Astronomy |
| B9v | = | History of Astronomy |
| B9v44 | = | History of Indian Astronomy |
| B9v44'N1 | = | History of Indian Astronomy brought upto 1910's |

15) International Bibliography on history of religions

Main Class = Religion = Q

History of religions = Qv

Bibliography on the history of religions = Qva

ఇక్కడ రెండు సాధారణ వృధక్కరణలు వాడడమైంది. అవసరమైన చోట రెండు సాధారణ వృధక్కరణలను వరుసగా (ఒకదాని తర్వాత ఒకటి) వాడవచ్చు.

16) Sir C.V. Raman - a Biographical sketch (1888-1970)

Main Class = Physics = C

జీవిత చరిత్రల సంకలనాల విషయంలో వర్గసంఖ్యలను వీలైనంత చిన్నవిగా రూపొందించడం మంచిది. పై ఉదాహరణ విషయంలో ప్రధాన వర్గాన్ని (MC) ఇంకా విభజించవలసిన అవసరం లేదు.

జీవిత చరిత్రకు సాధారణ వృధక్కరణ సకేతం దీనికి [P] తో జతపరుస్తారు. జీవిత చరిత్రను సంబంధిత వ్యక్తిపుట్టిన సంవత్సరం ఆధారంగా కాక్రమ సాధన (CD) సహాయంతో రూపొందిస్తారు. పై ఉదాహరణ ప్రకారం 1888లో పుట్టారు. కాబట్టి వర్గసంఖ్య CwM88.

17) Alfred Tennyson - His life and works (1809-1892)

Main Class = Literature = O

Tennyson ఆంగ్లకవి. ఇక్కడ వర్గసంఖ్యను ముఖసూత్రం ఆధారంగా రూపొందించాలి.

O111, 1M09,

సాధారణ వృధక్కరణను ఆతిధ్య మిచ్చు (ప్రధాన) తరగతికి జతచేస్తే వర్గసంఖ్య O111,1M09

సాహిత్యం విషయంలో రచయిత తర్వాత వచ్చే వర్గాన్ని కాలక్రమ సాధన ద్వారా పొందాలి. సాధారణ వృధక్కరణను తిరిగి నిశిత పరచనవసరం లేదు.

18) A collection of Telugu Short Stories

(Youngest author born in 1949)

Main Class = Literature = O

Telugu Short stories = O35,3N4

Collection of Telugu short stories = O35,3N4x

BRAOU

సంకలనాల విషయంలో అతి పిన్న వయస్కుడైన రచయిత పుట్టిన సంవత్సరాన్ని రెండు అంకెల వరకు చూపితే సరిపోతుంది.

19) Biography of Pandit Jawaharlal Nehru (1889-1964)

Main Class = History = V

Prime Minister of India కు దగ్గరి విభజన V44.21

చరిత్ర గూఢమత వర్గాల విషయంలో సాధారణ వృధక్కరణ-జీవిత చరిత్రకు బదులు Case Study 7 ను ఉపయోగిస్తారు. అందువలన వర్గసంఖ్య V44,21y7M89

20) Correspondence of Indira Gandhi (1917-1984)

వ్యక్తికి సంబంధించిన ఉత్తరాలు, ఉత్తర ప్రత్యుత్తరాలను ఆ వ్యక్తి జీవిత చరిత్రలో భాగంగా పరిగణించి, తదనుగుణంగా వర్గీకరణ చేస్తాం. ఇటువంటి అంశాలకు వర్గసంఖ్య-పైన పేర్కొన్న 19వ ఉదాహరణ మాదిరిగా ఉంటుంది. ఐతే ఇక్కడ వర్గసంఖ్యలో ఉత్తరాల కోసం 4 సంకేతం జతచేయబడుతుంది. ఆ విధంగా శీర్షికకు వర్గసంఖ్య.

V44,21y 7N17,4

పై వర్గసంఖ్యలో చివరన పేర్కొన్న 4 జీవిత చరిత్రను వేరుపరచి, వ్యక్తికి చెందిన ఉత్తరాలు, ఉత్తర ప్రత్యుత్తరాల ఆధారంతో వర్గసంఖ్యను రూపొందించినట్లు విశదపరుస్తుంది. ఇంకా రెండు రకాల పూర్వసాధారణ

వృధక్కరణలు ఉన్నాయి. అవి. (1) స్థలం తరువాత చేర్చవలసిన పూర్వసాధారణ వృధక్కరణలు, (2) కాలం తరువాత చేర్చవలసిన పూర్వసాధారణ వృధక్కరణలు

### అవగాహనప్రశ్నలు-1

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందిండండి.

a) A bibliography on wheat (covers upto 1970s)
b) Dictionary of physics
c) Enyclopaedia Britannica (Started in Gr. Britain in 1769)
d) Indian Journal of Chemistry (Started in 1963)
e) Proceedings of Indian Science congress (Waltair, 1975)
f) History of Mathematics in India (brought upto 1990)
g) Autobiography of Sri C.V.Raman (born in 1988)
h) Letters of Pandit Nehru (Born in 1889)
i) Shri Aurbindoo : a biography
j) Ranganathan : a multifaceted Personality (born in 1892)

గమనిక : i) కింద ఇచ్చిన ఖాళీ స్థలంలో మీ సమాధానాలు రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................
........................................................................................................................

BRAOU

### 4.3.2 స్థలముఖం తర్వాత మాత్రమే ఉపయోగించదగిన పూర్వసాధారణ వృధక్కరణలు

వర్గ సంఖ్యలో ఈ పూర్వ సాధారణ వృధక్కరణలను స్థలముఖం తర్వాత మాత్రమే ఉపయోగిస్తాం. ఇందుకు సంబంధించి, సి.సి.6 పుట సంఖ్య 2.6 లో రెండు రకాల విభజన ఉంది.

పూర్వసాధారణ వృధక్కరణలు (స్థల ముఖం తర్వాత మాత్రమే ఉపయోగించదగినవి)

| Number | Team | Facet Formula |
|---|---|---|
| r | Administration Report | |
| s | Statistics (if Periodical) | s[T] |

పూర్వసాధారణ వృధక్కరణల గణాంకాల కాలముఖాన్ని నేరుగా చేర్చుఅవకాశం ఉంది. (పీరియాడికల్ అయితే).

సాధారణ వృధక్కరణలు r,s,t లు ఉపయోగించడాన్ని క్షుణంగా అర్థంచేసుకోవాలి. శాశ్వత సంస్థ నివేదికలకు 'r' ను ఉపయోగిస్తాం. అయితే ఈ నివేదికలు క్రమం తప్పకుండా బయటకు వస్తుండాలి. ప్రధానంగా పరిపాలనా సంబంధమైన నివేదికలు అయి ఉండాలి. వీటికే r ఉపయోగిస్తారు.

ఉదాహరణలు :

1) Administrative report of the Cochin Port Trust for the year 1971-72

| | | | | |
|---|---|---|---|---|
| Main Class | = | Economics | = | X |
| Port | = | | | X 428 |
| Cochin Port | | | | X 428.4412.C |

(ఇక్కడ C=Cochin, ఈ విషయాన్ని మనం స్థలానికి సంబంధించిన రెండవ అంచె గురించి చర్చించినపుడు తెలుసుకుంటాం)

ఇప్పుడు వర్గసంఖ్యకు సాధారణ వృధక్కరణ చేరిస్తే X 428.4412.Cr వర్గసంఖ్యకు[T] ముఖాన్ని చేర్చుట ద్వారా ఇంకా ప్రత్యేకించి చూపవచ్చును. అటువంటి సందర్భంలో వర్గసంఖ్య X428.4412. CrN72 పరిపాలనా సంబంధమైన నివేదికల విషయంలో కాలముఖాన్ని చేర్చినపుడు నివేదిక మొదటి సంవత్సరాన్ని చూపిస్తారు. మిగిలిన వ్యక్తిగత సంవత్సరాలను పీరియాడికల్ ప్రచురణలలో లాగా పుస్తక సంఖ్య కింద చూపిస్తాం.

2) Administrative Report on Public Libraries in Andhra Pradesh 22:4416r

3) Population of India: 1981 Census Y:5.44sN81

BRAOU

### 4.3.3 కాలముఖం తర్వాత మాత్రమే ఉపయోగించదగిన పూర్వసాధారణ వృధక్కరణలు

ఈ సాధారణ వృధక్కరణలను కాలముఖం తర్వాత మాత్రమే ఉపయోగిస్తాం. ఇంకెక్కడా రావు. వీటిని సి.సి-6 పుటసంఖ్య 2.6 లో ఇచ్చారు. ఈ కింది వాటిని కాలముఖం తర్వాత మాత్రమే ఉపయోగించదగిన పూర్వసాధారణ వృధక్కరలుగా పేర్కొనవచ్చు.

| | | | |
|---|---|---|---|
| s | Statistics (if Stray) | v | Source material |
| t | Commission report | v5 | Literature |
| t4 | Survey | v6 | Tradition |
| t5 | Plan | v7 | Archeology etc. (as V History) |
| t6 | Ideal | v8 | Archive (as in V history) |

ఒక ప్రత్యేక పని లేదా కార్యక్రమం కోసం ఏర్పడిన సంఘం లేదా సమితి సమర్పించిన నివేదిక (ఉదా॥ జీతాల చెల్లింపుల సవరణ సంఘం నివేదిక) ను సూచించడానికి tని ఉపయోగిస్తాం. అదే విధంగా గణాంకాలను సూచించడానికి, కొన్ని నియమాలకు లోబడి sను ఉపయోగిస్తాం. కాలం తర్వాత ఉపయోగించే విభజనాత్మక (చెదిరిన) గణాంకాలను తెలియజేస్తుంది. ఉదా॥ మనం హైదరాబాదు నగరంలో టి.వి. వినియోగించే వారి గురించి గణాంశ విశ్లేషణ చేసినట్లైతే అవి విభజనాత్మక గణాంకాలవుతాయి. వీటిని కాలం తర్వాత sతో జతపరుస్తారు. పైవిధంగా కాక, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక -గణాంశ శాఖవారు ఎప్పటికప్పుడు అందించిన గణాంక వివరాలను స్థలం తర్వాత sతో జత చేస్తారు. పై పట్టిక ఆధారంగా కొన్ని ఉదాహరణలను రూపొందించడమైంది.

ఉదాహరణలు :

1) A Survey ofSocial Conditions in Bombay, 1969.

2) Indian Labour Bureau : Pocket book of labour Ltatistics, 1976.

3) Report on the public library system in Great Britain, 1949

4) Annual Statistics of Rice crop in Andhra Pradesh, 1981

5) A survey of illeterates in India, 1979

6) Reserve Bank of India : Report on Currency and banking, 1981

7) Textile labour enquiry report

8) Statistical data on suicides in India, 1977

పై ఉదాహరణలకు సమాధానాలు:

1) A Survey of Social Conditions in Bombay, 1969

| | | | | |
|---|---|---|---|---|
| Main Class | = | Sociology | = | Y |

ఇందులో సాఘిక పరిస్థితులు అనేది విశాల విషయం కాబట్టి విషయ ఉపవిభజన అనేది తలెత్తదు. సమీక్ష (సర్వే) సంఖ్యను సాధారణ వృధక్కరణల నుండి ఇస్తాం. కావున వర్గసంఖ్య.

Y.4431'N7t4

పై వర్గసంఖ్యకు వివరణ :

| | | |
|---|---|---|
| Y. 4431 | = | Social Conditions in Bombay |
| Y.4431'N7 | = | Social Conditions in Bombay in 1970's |
| Y.4431'N7t14 | = | A Survey of Social Conditions in Bombay in 1970's |

2) Indian labour bureau : Pocket book of labour statistics, 1976

| | | | | |
|---|---|---|---|---|
| Main class | = | Economics | = | X |
| Labour | = | X:9 | | |
| Indian Labour | = | X:9.44 | | |

ఇందులో ప్రచురణ సంస్థ క్రమబద్ధమైన చర్య కాబట్టి సాధారణ వృధక్కరణలను స్థలం తర్వాత ఉపయోగిస్తాం. ఈ శీర్షికకు వర్గసంఖ్య X:9.44sN7

3) Report on the public library system in Great Britain, 1949.

| | | | |
|---|---|---|---|
| Main Class | = | Library Science= | 2 |
| Public Libraries | = | 22 | |

ఇది సమితి నివేదిక, కాబట్టి సాధారణ వృధక్కరణను కాలం తర్వాత ఉపయోగిస్తాం. ఇందులో సాధారణ వృధక్కరణ t కావున వర్గసంఖ్య 22.56'N5t

4) Annual Statistics of Rice crop in Andhra Pradesh, 1981

| | | | | |
|---|---|---|---|---|
| Main Class | = | Agriculture | = | J |
| Rice Crop | = | J381 | | |

వార్షిక గణాంకాలకు చెందిన సాధారణ వృధక్కరణలను స్థలం తరువాత చేర్చాలి. కాబట్టి వర్గసంఖ్య J381.4416sN81.



BRAOU

5. A Survey of illiterates in India, 1979

Main Class = Education = T

Illiterates = T38

A Survey done in 1979 = T38.44'N79t4

6) Reserve Bank of India : Report on Currency and banking, 1981

Main Class = Economics = X

Currency and Banking = X61

ఇటువంటి సందర్భాల్లో స్థూల సంఖ్యను ఇస్తే చాలు. ప్రత్యేకంగా చలామణిలో ఉన్న ద్రవ్యానికి, బాంకింగ్‌కు సంఖ్యలను ఇవ్వవలసిన అవసరం లేదు. ఈ అంశాన్ని పుస్తక సూచీకరణ విషయంలో పరిశీలిస్తాం. రిజర్వుబ్యాంకుకు అటువంటి నివేదికలు సర్వసాధారణం. కాబట్టి ఇచ్చుట ఉపయోగించే సాధారణ వృథక్కరణ కాబట్టి పై శీర్షికకు వర్గసంఖ్య X61,44.81

7) Textile labour inquiry report, 1953

Main Class = Economics = X

Textile labour = X8 (M7):9

ఇది సమితి నివేదిక, కావున సాధారణ వృథక్కరణ t

వర్గసంఖ్య X8(M7):9.44'N53t

8) A Statistical data on Suicides in India, 1977

Main Class = Sociology = Y

Suicide = Y :45111

Y:45 Z[P2]

BRAOU

ఇందులో ఆత్మహత్యకోసం ఉపయోగించిన సంఖ్య విషయంలో కొంత వివరణ అవసరం. సమాజ శాస్త్రంలో పేర్కొన్న Y:45 అంటేనేరం. 45మిగిలిన విభజన కోసం న్యాయ శాస్త్రంలోనున్న 45 విభజనలను అనుసరించాలని సూచన ఉంది. మనం Z[P2] ను పరిశీలించినపక్షంలో, 5111 ఆత్మహత్యలకు సంబంధించిన సంఖ్య. ఇందులో నేరానికి చెందిన 111 మాత్రమే మనం తీసుకుంటాం. ఇందులో (ఈ శీర్షికలో) గణాంశ వివరాలు విభజనాత్మక సంకలనాలు. దీనికి ఉపయోగించదగిన సాధారణ వృథక్కరణ s. ఈ సాధారణ వృథక్కరణలను కాలముఖం తర్వాత ఉపయోగిస్తాం. కాబట్టి వర్గసంఖ్య.

Y: 45111. 44'N7s.

## అవగాహన ప్రశ్నలు-2

కింద ఇచ్చిన శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Report of the Education Commission (India), 1966

b) Higher Education in India: Fourth Five Year Plan (1969-73)

c) Annual Report on Coal Miners Provident Fund, 1972-73

d) Survey on Medical Libraries in India, 1989

e) Source Literature on Earth Quakes in India (upto 1993)

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీస్థలంలో మీ సమాధానాలు రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన సమాధానాలతో మీ సమాధానాలను సరిపోల్చుకోండి.

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 4.4 ఉత్తరసాధారణ వృధక్కరణలు (పిసిఐ - PCI)

ఇంతవరకు మనం పూర్వసాధారణ వృధక్కరణల గురించి తెలుసుకున్నాం. ఆయా పూర్వసాధారణ వృధక్కరణలను ఎటువంటి అనుసంధాన (గుర్తులు) సంకేతాలు లేకుండా వర్గసంఖ్యకు జతచేశాం. ఐతే ఇంకా కొన్ని సాధారణ వృధక్కరణలు ఉన్నాయి. వాటిని వర్గసంఖ్యకు జతచేసేటపుడు అనుసంధాన సంకేతాలను ఉపయోగిస్తాం. వాటినే ఉత్తర సాధారణ వృధక్కరణలు అనివ్యవహరిస్తారు. ఈ ఉత్తర సాధారణ వృధక్కరణలు మూడు రకాలు. అవి 1. మూర్తిమత్వ సాధారణ వృధక్కరణలు, 2. శక్తి సాధారణ వృధక్కరణలు, 3. పదార్థ సాధారణ వృధక్కరణలు. సి.సి. 6 సంపుటంలో (పాఠ్యాంశంలో ఉపయోగించేది) కేవలం మూర్తిమత్వ, శక్తి సాధారణ వృధక్కరణలకు గూర్చి మాత్రమే చర్చించడమైంది.

BRAOU

ఏదైనా వర్గానికి ఉత్తర సాధారణ వృధక్కరణలనుజోడించినట్లైతే ఆ వర్గవిస్తృతి తగ్గిపోతుంది. తత్ఫలితంగా ఏర్పడిన సంఖ్యనుసహజ వర్గసంఖ్యకు తర్వాత అమర్చాలి. అంటే కొత్తగా ఏర్పడిన సంఖ్య (విస్తృతి తగ్గినసంఖ్య) సహజ వర్గసంఖ్య తర్వాత వస్తుంది.

ఈ ప్రక్రియలో ముందుగా, ముఖసూత్రం ఆధారంతో వర్గసంఖ్యను రూపొందించి, తర్వాత ఉత్తరసాధారణ వృధక్కరణ సంఖ్యను జతపరచాలి. ఉత్తర సాధారణ వృధక్కరణలలో రెండు రకాలు ఉన్నాయి.

1) శక్తి సాధారణ వృధక్కరణలు, 2) మూర్తిమత్వసాధారణ వృధక్కరణలు (సి.సి.6 పుటసంఖ్య 2.6 చూడుము)

### 4.4.1 శక్తి సాధారణ వృధక్కరణలు

ఉత్తర సాధారణ వృధక్కరణలు : శక్తి సాధారణ వృధక్కరణలు

| | | | |
|---|---|---|---|
| b1 | Calculating | f3 | Experiment |
| b2 | Designing | f4 | Discussion |
| b6 | Measuring | | |
| | | g | Criticism |
| c1 | Weighing | p | Drafting |
| | | r | Reporting |
| f | Investigation | u | Surveying |
| f2 | Observation | | |

వర్గసంఖ్యకు జతచేసేటపుడు, శక్తి సాధారణ వృధక్కరణకు ముందు కోలన్: వస్తుంది.

ఉదాహరణలు:

1) Observing the Lunar eclipse B92:57:f2

| | | |
|---|---|---|
| B9 | = | Astronomy |
| B92 | = | Moon |
| B92:57 | = | Eclipse of the moon |

పరిశీలన అనేది శక్తి సాధారణ వృధక్కరణ. అందువలన అనుసంధానసంకేతం కోలన్ ఉపయోగించి సాధారణ వృధక్కరణను చూపాలి. కాబట్టి వర్గసంఖ్య. B92:57:f2

2) Experiments in physics

ఇక్కడ విషయం Physics = C

పరిశోధన అనేది శక్తి సాధారణ వృధక్కరణ.

వర్గసంఖ్య C:f3

3) Critical Study of Shakespeare's Plays O111,2J64:g

Shakespeare నాటికలకు వర్గసంఖ్య O111,2J64

ఉత్తర సాధారణ వృధకర్కరణ g ని విషయసాధన ద్వారా (SD) స్పష్టంగా తెలుసుకోవచ్చు.

4) Treatment of love in Shakespeare's plays

O111,2J64:g(S:55)

మనస్తత్వ శాస్త్రంలో 'ప్రేమ' కు వర్గసంఖ్య S : 55

5) Treatment of Death in Tagore's Works

O157,1M61:g (L:5191)

ముందుగా టాగోర్ కు సంఖ్యను రూపొందించాలి. తర్వాత ఉత్తర సాధారణ వృధక్కరణను విషయసాధన ద్వారా స్పష్టపరచాలి. దాన్ని వర్గసంఖ్యకు చేర్చాలి. ఇక్కడ వైద్యశాస్త్ర (Medicine) ప్రధాన వర్గం (MC) లో చావు కు సంఖ్య L:5191

పై సంఖ్యను వివరణ చేస్తే

| | | |
|---|---|---|
| O157 | = | Bengali literature |
| O157,1 | = | Bengali Poetry |
| O157,1M61 | = | Bengali poet born in the year 1961 (Rabindranath Tagore) |
| O157,1M61:g | = | Critical Study of Tagore's Works |
| O157,1M61:g(L:5191) | = | Description of death in Tagore's works |

### 4.4.2 మూర్తిమత్వ సాధారణ వృధక్కరణలు

మూర్తిమత్వ సాధారణ వృధక్కరణను స్థల వృధక్కరణ తర్వాత చేర్చాలి. ఈ మూర్తిమత్వ సాధారణ వృధక్కరణ చేర్చేముందు కామా (Comma) ను చేర్చి, మూర్తిమత్వ సాధారణ వృధక్కరణను జతపరచాలి. ముఖసూత్రం, మూర్తిమత్వ సాధారణ వృధక్కరణలుకింద ఇవ్వడమైనది.

BRAOU

ఉత్తర సాధారణ వృథక్కరణలు : మూర్తిమత్వసాధారణ వృధక్కరణలు

(Cl),[P],[P2]:[E]

| | | | |
|---|---|---|---|
| b | Profession | f2 | Observational |
| | | f3 | Experimenting |
| d | Institution | f4 | Discussionla |
| | | f7 | Yogic (Asrama) |
| e | Educational (in which the subject represented by the host class, is taught) | g | Learned Society |
| | | h | Industrial body |
| | e2 Lower | k | Commercial body |
| | e4 Higher | w | Administrative department of Government |
| f | Investigating | | |

స్థానిక సంస్థ విషయంలో [P]లోని వృథక్కరణను అక్షర క్రమసాధన (AD) ద్వారా పొందడం జరుగుతుంది. అదే స్థానికేతర సంస్థ విషయంలో సాధారణ వృధక్కరణను సాధన ద్వారా (CD) రూపొందించడం జరుగుతుంది. ఐతే దీనికి ముందు 9 వస్తుంది.

అవసరమైతే, ఉత్తర సాధారణ వృధక్కరణలకు చరిత్ర V ప్రధాన వర్గంలోనున్న [P2]:[E] ముఖాలు జతచేయవచ్చు.

BRAOU

ఉదాహరణలు:

1) Irrigation Research Institute- Annual Report, 1983.

సహవ్యాప్త (సమవిస్తారిత)సంఖ్యలను సాధించాలంటే, ముందుగా Irrigation Research Institute కు సంఖ్యను రూపొందించాలి. ఈ విషయంలో మూర్తిమత్వ ఉత్తర సాధారణ వృధక్కరణ కొన్ని మార్గదర్శకాలను పొందుపరచినది. ఈశీర్షికలోని Irrigation కు సంఖ్య కోసం Engineering ప్రధాన వర్గంలో చూడాలి. కాబట్టి పై శీర్షికకు వర్గసంఖ్య

D2.44,f3,RrN83

సాధారణంగా ఉత్తర సాధారణ వృధక్కరణలను స్థలముఖం తర్వాత జతచేస్తాం. కాబట్టి పై వర్గసంఖ్యకు వివరణ:

| | | |
|---|---|---|
| D2 | = | Irrigation |
| D2.44 | = | Irrigation in India |
| D2.44,f3 | = | Irrigation Experimenting Institute<br>(పూర్వ సాధారణ వృధక్కరణను కామాతో జత చేయాలి) |
| D2,44,f3,R | = | Irrigation Research Experimenting Institute, Roorke<br>(R ను అక్షరక్రమ సాధనద్వారా పొందడమైంది. దీనికిముందు కామాను ఉంచాలి.) |

| | | |
|---|---|---|
| D2.44,f3,Rr | = | r ను పూర్వ సాధ్వారణ వృధక్కరణలనుండి Administrative Report కొరకు తీసుకొనడమైనది. |
| D.2.44. f3 Rr N83 | = | Rorke Irrigation Research Institute report for the year 1983. |

2) Power and functions of Osmania University Vice-Chancellor

T4.44.e4,O,12:3

పై వర్గ సంఖ్యకు వివరణ ఇచ్చే ముందు, ఉత్తర సాధారణ వృధక్కరణలకు ఇచ్చిన ముఖ సూత్రాన్ని కింద వివరించడమైంది.

PCI = Personality Common Isolates (మూర్తిమత్వ సాధారణ వృధక్కరణ)

సాధారణంగా మూర్తిమత్వ సాధారణ వృధక్కరణాన్ని(PCI) స్థలవృధక్కరణ తర్వాత చేరుస్తారు.

| (PCI), | [P] | [P2] | : | [E] | [2P] |
|---|---|---|---|---|---|
| | to be added by (AD) or(CD) | is taken from the main clas V History | | from the main class V History | |

వర్గసంఖ్య వివరణ :

ద్విబిందు వర్గీకరణలో ప్రధాన వర్గాలు శుద్ధ విభాగం, అనువర్తిత విభాగాలు ఒకటి తర్వాత మరొకటి క్రమంలో అమర్చబడి ఉన్నాయి. ఐతే సి.సి. మాత్రం శుద్ధవిభాగాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. G నుండి L వరకు గల వర్గాలుగా రంగనాథన్ జీవశాస్త్ర వర్గాలుగా పేర్కొన్నారు. ఈ వర్గాల్లో శుద్ధ,అనువర్తిత విభాగాలు

ఒకటి తర్వాత మరొకటి ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఉదాహరణకు,కనిపిస్తాయి. ఉదాహరణకు, H Geology తర్వాత HX Mining. I Botany తర్వాత J Agriculture, K Zoology తర్వాత KX Animal Husbandry, L Medicine తర్వాత LX Pharmacognosy వర్గాలు అమర్చబడి ఉన్నాయి.

ఈ భాగంలో ఇంకా తొమ్మిది ప్రధానవర్గాల గురించి తెలుసుకుంటారు. ఇందులో కొన్ని ప్రధాన వర్గాలకు సారూప్యతను కలిగి ఉండే అంశాలు కొన్ని ఉన్నాయి. జీవ శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రాలకు సమస్యా ముఖం ఒక్కటే. కాబట్టి సమశ్యా ముఖాన్ని వృక్షశాస్త్ర, జంతుశాస్త్ర వర్గాల్లో పునర్చరణ చేయలేదు. వృక్షశాస్త్రం, పశుపోషణ వర్గాలలో మూర్తిమత్వ ముఖం సముదాయ సంకేతం (గ్రూప్‌నోటేషన్) పై ఆధారపడి ఉంది. వైద్య శాస్త్ర ప్రధానవర్గంలో ఉల్లేఖించిన చాలా పృథక్కరణలను అవసరాన్ని బట్టి అన్ని వర్గాలకు వర్తింపజేయవచ్చు. ప్రత్యేకించి జీవశాస్త్ర వర్గంలోని వ్యాధులు విషయంలో సంఖ్యలను వైద్య శాస్త్ర వర్గంనుండి తీసుకుంటాం. అవసరమైతే పృథక్కరణలను ఏ విధంగా నిశితపరచవచ్చో తగుచోట్లలో సూచనలు ఇవ్వడంజరిగింది.

## 8.2 జీవశాస్త్రం

జీవరాశులైన మొక్కలు, జంతువులు, మానవుని గురించి అధ్యయనమే జీవశాస్త్రం. ఇది వైద్యశాస్త్ర అధ్యయనానికి ఆధారం. వైద్య శాస్త్రంలో పరిశోధన అంటే నిజానికి జీవశాస్త్రంలో ప్రాథమిక పరిశోధన అని చెప్పవచ్చు. కాబట్టి మొక్కలు, జంతువులు, మనుషుల గురించి సంయుక్త లేదా వివరాణాత్మక అధ్యయనం చేసేటపుడు అది జీవశాస్త్ర ప్రధాన వర్గం కిందికి వస్తుంది.

| | | | |
|---|---|---|---|
| ముఖసూత్రం | G[P] | : | [E] [2P] |
| | Organ and Special grouping | | Problem |

BRAOU

సమాస్యాముఖం 33,341,345 346; వాటి ఉపవిభజనలు అయినపుడు, అవసరాన్ని బట్టి [2M] ను జతచేయాలి. పదార్థముఖం అంటే [2M] రసాయన శాస్త్రంలోని మూలపదార్థ ముఖంతో సమానం.

కేంద్రబిందువు (Focus) 12 నుండి 18 అయ్యి, సమస్యాముఖంలో 5 అయినపుడు, అవసరాన్ని బట్టి [E] ని జత చేయవచ్చును.

పై నియమాల ఆధారంగా, కింద కొన్ని సాధించిన ఉదాహరణలు ఇవ్వడమైంది.

1) Cell Structure

కణాలను గురించిన అధ్యయనం జీవశాస్త్ర విషయ సంబంధమైంది. కాబట్టి [P] కింద సంఖ్యను రూపొందించాలి. గ్రంధ శీర్షికలలో ఇచ్చిన పదాల మాదిరిగానే పట్టికలలో మీకు పదాలు కనిపించకపోవచ్చు. ఈ శీర్షికనందు నిర్మాణం అంటే జంతువుల, మొక్కల స్వరూపం లేదా శరీర నిర్మాణం (Anatomy). కాబట్టి ఈ శీర్షికకు వర్గ సంఖ్య

G11 : 2 ఇందులో

| | |
|---|---|
| G | = Biology |
| GII | = Cell Biology |
| GII | = Morphology of cells or structure of cells |

2) Life on Australian Seashore

ఈ రకమైన పుస్తకాలకు సంబంధించిన విషయాన్ని సముద్రతీర జీవశాస్త్రాలుగా పిలుస్తారు. పట్టికలో [P] ముఖం కింద ఉపయోగించిన పదం - Costal. ఈ శీర్షికలో వేరే ముఖం స్థలానికి చెందినది. కావున శీర్షికకు వర్గసంక్య

G95531

3) Notes on microscopical technique for zoologist

శీర్షికలోని విషయాన్ని విశ్లేషించినట్లైతే, అది జువాలజిస్టులు కోసం మైక్రోస్కోపి లేదా జువాలజిస్టుల వైపు పక్షపాతాన్ని కల్గిఉన్న మైక్రోస్కోపి అని నిర్ధారణ చేసుకుంటారు. ఇక్కడ మైక్రోస్కోపికి సంఖ్య 19 ఈ విషయ శీర్షికలో పక్షపాత దశల సంబంధం ఉంది. కావున వర్గసంఖ్య

G:190bk ఇందులో

| | | |
|---|---|---|
| G | = | Biology |
| G:19 | = | Microscopy |
| G:190b | = | Microscopy biased towards |
| G:190bK | = | Microscopy biased towards Zoology |

4) Protein metabolism

విషయాన్ని ముఖసూత్రం ప్రకారం విశ్లేషించి నట్లైతే కింది విధంగా ఉంటుంది.

| Main class | [P] : | [E] [2P] ; | [2M] |
|---|---|---|---|
| G | Absent | Metabolism | Protein |

శక్తి ముఖం తర్వాత [2M] ఎలా వస్తుందన్న సందేహం మీకు కలుగవచ్చు. పంచప్రాథమిక ప్రవర్గాల క్రమం PMEST. అంటే [E]కి ముందే [M] ముఖం రావాలి. కాని పై విషయ శీర్షికలో [E] తర్వాత [M] వచ్చింది, అందువల్ల ఇక్కడ [M] ముఖం రెండో వర్తులం కిందకు వస్తుంది.

BRAOU

Metabolism కు వర్గసంఖ్య, నిర్మాణం G:33. Focus in [E] లో కేంద్రస్థానం 33 అయినపుడు పదార్థ సంఖ్యను వర్గసంఖ్యలోకి తీసుకోవలసివచ్చినపుడు ఆ పదార్థ సంఖ్యను రసాయన శాస్త్ర ప్రధాన వర్గం [P] నుండి తీసుకోవాలి. కాబట్టి ఈ శీర్షికకు సహవ్యాప్తి సంఖ్య

G:33,92Z2

5) A physiological study of embryo cell

Embryo అనేది జీవశాస్త్ర ప్రధాన వర్గంలో నిర్ణీతాల (Specials) కిందకువస్తుంది. పద్ధతులు (Systems) లేదా నిర్ణీతాలు (Specials) గురించి అధ్యయనం చేసేటపుడు వాటిని ముందు తీసుకొని, ప్రధాన వర్గానికి నిర్దేశించిన ముఖసూత్రాన్ని సంబంధిత ప్రధాన వర్గపద్ధతికి లేక నిర్ణీతానికి వర్తింపజేయాలి. కాబట్టి పై శీర్షికకు ముఖసూత్రం ఈ విధంగా ఉంటుంది. - G9B,[P] : [E] [2P] పద్ధతులు, నిర్ణీతాల విషయంలో [P]కి ముందు కామా ఉండాలన్న విషయాన్ని గుర్తుంచుకోండి.

| | |
|---|---|
| G9B,[P] : | [E] [2P] |
| Cell | Physiology |
| 11 | 3 |
| వర్గసంఖ్య | G9B,11:3 |

6. Bio-statistics

జీవ శాస్త్రంలో గణాంక పద్ధతులు లేదా జీవశాస్త్ర అధ్యయనం కోసం గణాంకాలను ఉపయోగించడం అనేది ఈ శీర్షికలోని విషయం ఇందులో గణాంకాలు జీవశాస్త్రం మధ్య వచ్చాయి. కాబట్టి గణాంకాలను (Statistics) విషయ సాధన ద్వారా చూపడమైంది. వర్గసంఖ్య G: (B28). ఇందులో

G = Biology

B28 = Statistics విషయ సాధన చే వర్తింప జేయడమైంది.

7. Flora and Fauna of the Himalayas.

ఇటువంటి విషయాలను జీవశాస్త్ర ప్రధాన వర్గం కింద వర్గీకరించాలి. ఇది మొక్కలు, జంతుసామ్రాజ్యానికి చెందిన వివరణాత్మక అధ్యయనం. కేంద్ర బిందువు (Focus) బహుముఖమైనపుడు, అది (Focus) ప్రాతినిధ్యం వహించవలసిన అవసరం లేదు. కాబట్టి [P] ముఖాన్ని వదిలివేయవచ్చు. [E] [2P] క్రింద వివరణాత్మక అధ్యయానికి 13 ప్రాతినిధ్యం వహిస్తుంది. కాబట్టి సంఖ్య G:13

శక్తి ముఖం 12 నుండి 18 అయినపుడు సాధారణంగా స్థల వృథక్కరణను జతచేయాలి. Himalaya ప్రాంతాన్ని రెండవ అంచె స్థలంచే జతచేయాలి. అటువంటప్పుడు సహవ్యాప్తసంఖ్య

G: 13.4.g7H

హిమాలయ పర్వతం నేపాల్, భూటాన్, భారతదేశాలలో వ్యాప్తించి ఉన్నందున స్థలానికి 4 సంఖ్యను ఇవ్వడమైంది.

BRAOU

8) Symposium on amino acid metabolism (This was held in USA in 1973)

వర్గసంఖ్య G:33;92Zp73,N73 ఇందులో

G:33 = Metabolism

G: 33;92Z = Metabolism of amino acid

ఇక్కడ 92Z అనేది [2M] కిందికి వస్తుంది. దీన్ని రసాయన శాస్త్ర ప్రధాన వర్గంలోని [P] నుండి తీసుకోవడమైంది.

G: 33;92Zp= ఇక్కడ p అనేది సమావేశ ఉత్తర్వుల Conference Proceedings కొరకు ఉపయోగించిన పూర్వసాధారణ వృథక్కరణ.

(Proceedings or Seminars, Symposia, Workshops, Conference

లకు పూర్వసాధారణ వృధక్కరణ ఒక్కటే)

G:33,92Zp73= Held in USA

G:33;92Zp73,N73 Amino Acid metabolism 1973 USA లోజరిగిన సమావేశ ఉత్తర్వులు.

9) Genetics for medical students

G:6 = Genetics

ఈ విషయ శీర్షికలో విషయం వైద్యం వైపు పక్షపాతాన్ని కలిగి ఉంది. కాబట్టి పక్షపాత దశల సంబంధాన్ని జతచేయాలి. G:60bL

10) జీవశాస్త్ర వర్గం కింద సాధారణంగా వచ్చే మరికొన్ని విషయాలు Ecology, Evolution, Reproductive method, Ontogency. ఒక చోట మనం Ecology of Silent Valley అనే శీర్షిక కోసం సంఖ్యను రూపొందించాం. కాబట్టి సాధించిపెట్టిన సంఖ్యను చూడకుండా సంఖ్యా నిర్మాణానికి ప్రయత్నించండి. వేరొక చోట Origin of species by Charles Darwin (1809-1863) అనే శీర్షికను చూశాం. అందులో గ్రంథ విషయం Evolution theory. డార్విన్ లేఖలు- Collected letter of Charles. Drawin అనేశీర్షిక కింద ప్రచురితమయ్యాయి. ఈ రచనకు వర్గసంఖ్య G:6wM09,4. ఒకవ్యక్తి తాలూకా ఉత్తర ప్రత్యుత్తరాలను ఆ వ్యక్తి జీవిత చరిత్ర కింద వర్గీకరించాలి. కాబట్టి పై సంఖ్యకు వివరణ:

| | | |
|---|---|---|
| G:6 | = | Evolution |
| G:6w | = | Biography of a person who is known in the subject of evolution. |
| G:6wM09= | | 1809 లో పుట్టి,Evolution అనే విషయంలో ప్రఖ్యాతిచెందిన వ్యక్తి జీవితచరిత్ర |
| G:6wM09,4= | | The last 4 is for letters. పూర్వ సాధారణ వృథక్కరణల కింద చూడండి. |

## అవగాహన ప్రశ్నలు-1

కింది శీర్షికలకు వర్గ సంఖ్యలను రూపొందించండి.

a) Respiratory organs of living organisms
b) Microphotography of nucleus
c) Life on Australian Sea Shore
d) Chemical effect of enzymes
e) Symposium on protein metabolism (Russia : 1988)
f) Organic evolution for Medical students
g) Ecology of Indian Ocean
h) Natural history of Switzerland
i) Morphological differences between Cells and tissues
j) Conservation of forest ecology

BRAOU

గమనిక i) కింది ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 8.3 భూ విజ్ఞాన శాస్త్రం

ప్రపంచ చరిత్రలో భూమి, దాని మార్పులను కలుగజేసే రాళ్ళు, మట్టి మొదలైన పదార్థాలను గురించిన శాస్త్రమే భూ విజ్ఞాన శాస్త్రం. భూ విజ్ఞాన శాస్త్ర ప్రధాన వర్గం కింద పేర్కొన్న సంప్రదాయ వర్గాలను కింద ఇవ్వడమైంది.

| | |
|---|---|
| H1 | Mineralogy |
| H2 | Petrology |
| H3 | Structural Geology |
| H4 | Dynamic Geology |
| H5 | Stratigraphy |
| H6 | Palaeontology |
| H7 | Economic Geology |
| H8 | Cosmic Hypothesis |

భూ విజ్ఞాన శాస్త్రాన్ని ముందుగా సంప్రదాయ వర్గాలుగా విభజించి, ప్రతి సంప్రదాయ వర్గానికి ముఖసూత్రాన్ని ఇవ్వాలి. H3,H4,H5 వర్గాలు విషయంలో వాటికి ముఖసూత్రాలు లేవు. వర్గాలు ఉల్లేఖింపబడ్డాయి.

H1[P] : E[2P]

Substance Problem

రసాయన శాస్త్ర ప్రధాన

వర్గంలోని [P] ముఖం

నుండి పొందవలెను.

BRAOU

1) Crystalline Structure of Sapphire

వర్గసంఖ్య H1922:8 ఇందులో

H1 = Mineralogy

H1922 = Mineralogy of Sapphire

H1922:8 = Crystallography of Sapphire

2) Uranium Prospecting

వర్గసంఖ్య H11691:15 ఇందులో

H1 = Mineralogy

H11691 = 1691 ను రసాయన శాస్త్ర ప్రధాన వర్గం [P] నుండి తీసుకోవడమైంది.

H1169:15= Prospecting of Uranium

3) Geology of sand and sandstone

దీని సాంప్రదాయ వర్గం H2. H2 కు ముఖసూత్రం:

H2 [P] = [E] [2P]

Substance Problem

పట్టికలలో 8 దాని ఉపవిభజనల్లు మినహా H1లోని [2P]మాదిరిగానే.

| | | |
|---|---|---|
| వర్గసంఖ్య | | H2321 |
| H2 | = | Petrology |
| H2321 | = | Geology of Sandstone 321 ను H2 లోని [P] కింద ఇచ్చిన సంఖ్యను తీసుకోవడమైంది. |

4) Sedimentary rocks of France

| | | |
|---|---|---|
| వర్గసంఖ్య | | H23.53 ఇందులో |
| H2 | = | Petrology |
| H23 | = | Sedimentary rocks. 3 ను H2లోని [P] నుండి తీసుకోవడమైంది. |
| H23.53 | = | Sedimentary rocks in France. |

5) The earth's crust

ఇక్కడ విషయం నిర్మాణాత్మక భూ విజ్ఞానం కాబట్టి దీన్ని H3 సంప్రదాయ వర్గం కింద చూప వచ్చును. నిర్మాణాత్మక భూ విజ్ఞానానికి (Structural Geography) ముఖ సూత్రం లేదు, కాని సంఖ్యలన్ని ఉల్లేఖింపబడ్డాయి. H413 is for movement and earth's crust.

6) Mexico's Earth Quake of 1985

వర్గసంఖ్య H4132.74'N85 ఇందులో

| | | |
|---|---|---|
| H4132 | = | Earth Quake |
| H4132.74 | = | Earth Quake in Mexico |
| H4132.7485 | = | Mixico's Earth Quake of 1985 |

7) Extinct crocodiles of the Triassic age

BRAOU

ఇక్కడ విషయం Palaeontology. Palaeontology కి సంప్రదాయ వర్గం పొందు పరచినప్పటికీ దాన్ని కేవలం Palaentology కి మాత్రమే ఉపయోగిస్తారు. Palaentology అంటే జంతువుల శిలాజాలను గురించి అధ్యయనం చేసే శాస్త్రం H6 (Palaeontology) ను జంతుశాస్త్ర ప్రధాన వర్గంలోని సహజ సిద్ధ సముదాయాల నుండి నిశిత పరచనచ్చు.

| | | |
|---|---|---|
| వర్గసంఖ్య | | H6946 |
| H6 | = | Palaeontology (పురాజీవశాస్త్రం) |
| H6946 | = | Palaeontology of Crocodiles |
| | | 946 ను జంతుశాస్త్ర వర్గంలోని సహజ సిద్ధ సముదాయాల నుండి తీసుకోవడమైంది. |

ఈ విషయశీర్షికలో ప్రాథమిక ప్రపర్గమైన కాలం కూడా కలదు. కాలాన్ని భూ విజ్ఞాన కాలాలతో ఇవ్వడం జరిగింది, కాబట్టి ఆ విధంగానే వర్గసంఖ్యను రూపొందించాలి. H5 కింద భూమి పరిణామంలోని వివిధ కాలాలను పొందుపరచడం జరిగింది. H5 కు బదులుగా A (9999 B.C. కి ముందు కాల వృథక్కరణ) ని ఉపయోగించి, సరియైన కాలాన్ని H5 తాలూకా ఉపవిభజన నుండి తీసుకోవాలన్న నియమం ఉంది. ప్రస్తుతం మనం చర్చిస్తున్న విషయంతో మనం Triassic age కు సంఖ్యను తయారుచేయాలి. Triassic age కు సంఖ్య H531. నియమం ప్రకారం H5 కు మారుగా A ను ఉపయోగించాలి. అపుడు సంఖ్య A31 అవుతుంది. కావున ఇచ్చిన శీర్షికకు సహవ్యాప్త సంఖ్యH6946'A31. A31 ని కాల వృథక్కరణంగా సింగిల్ ఇన్వెర్టెడ్ కామాతో చూపడమైంది.

8) Some Remains of the dinosaurus of the Cretaceous age

వర్గసంఖ్య H6945'A34

ఈ శీర్షిక కూడా ఉదాహరణ 7 వంటిదే.

| | | |
|---|---|---|
| H6 | = | Paleontology (పురాజీవశాస్త్రం) |
| H6945 | = | 945 ను జంతు శాస్త్ర వర్గం నుండి dinsaurus కోసం తీసుకోవడమైంది. |
| H6945'A34= | | H534 is cretaceous age. H5 కు బదులు A ని కాలవృధక్కరణంగా తీసుకోవడమైంది. |

9) Copper decosits : origin, evolution and present charascteristics.

ఇందులో విషయం Economic geology దీనికి సంప్రదాయ వర్గం H7. H7 ముఖసూత్రం కూడా H1 ముఖసూత్రం మాదిరిగానే ఉంటుంది. వర్గసంఖ్య H7113

| | | |
|---|---|---|
| H7 | = | Economic Geology |
| H7113 | = | 113 ని రాసాయన శాస్త్ర ప్రధాన వర్గం [P] నుండి తీసుకోవడమైనది. సమశ్యాముఖం బహువ్యాప్తమైంది. అందువల్ల దాన్ని విడిచిపెట్టడమైంది. |

10) Quantitative evaluation of predicted resources of oil and gas.

ఈ శీర్షికలో కూడా విషయం Economic Geology. Oil and gas అంటే పెట్రోలియం అని అర్థం.

వర్గసంఖ్య H7555:155 ఇందులో

| | | |
|---|---|---|
| H7 | = | Economic Geology |
| H7555 | = | Economic Geology of Petroluem 555 ని Technology వర్గం తీసుకోవడమైంది. |
| H7555:155= | | 155ను H1 వర్గంలోని [E] [2P] నుండి చూపడమైంది. |

BRAOU

## అవగాహన ప్రశ్నలు-2

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Crystallography of Ruby

b) Occurence of Sedimentary Rocks in China

c) Primate fossils of Mesozoic Period

d) Palaeozoic Archeornithes of Nilgiri mountains

e) Diamond deposits in Muslim countries

f) Cainozoic insects

g) Artificial production of pearls in Italy

h) Journal of petrology (Japan, 1980)

i) Quaternary stratigraphy of Himalayas

j) Underground water in Ganges delta

గమనిక : i) ఈ కింద ఇచ్చిన ఖాళీలో మీసమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 8.4 గనుల త్రవ్వకం (MINING)

భూమినుండి త్రవ్వకం ప్రక్రియ ద్వారా లోహాలనూ ఖనిజాలనూ పొందటాన్ని గురించి చర్చించే శాస్త్రమే మైనింగ్ .

BRAOU

మైనింగ్ కు ముఖసూత్రం

| | | |
|---|---|---|
| HX[P] | [P] : | [E] [2P] |
| Substance as in H7 | Work | Problem |

HZ కు బదులుగా HX ఉపయోగంలోకి వచ్చినట్లు గమనించగలరు. CC6 పుట సంఖ్య 2.4 చూడండి.

ఉదాహరణలు :

1) Accidents in coal mines

వర్గసంఖ్య HX551 : 44 ఇందులో

HX = Mining

HX551 = Coal mining. 551 ను Technology ప్రధాన వర్గం నుండి తీసుకోవడమైంది.

HX551:44= Accidents in Coal mines

2) Mining of Diamonds

వర్గసంఖ్య HX91 ఇందులో

HX = Mining

HX91 = Mining of diamonds, 91 ను H1 నుండి తీసుకోవడమైంది.

3) Sulphur mining industry of Poland

వర్గసంఖ్య HX161.595 ఇందులో

| | | |
|---|---|---|
| HX | = | Mining |
| HX161 | = | Sulphur mining.161 ను రసాయన శాస్త్ర ప్రధాన వర్గంలోని [P] నుండి పొందడమైంది. |
| HX161.595 | = | Sulphur mining in Poland |

4) Drilling of tunnels in mines

వర్గసంఖ్య HX,3:13 ఇందులో

| | | |
|---|---|---|
| HX | = | Mining |
| HX3 | = | Tunnels in mines |
| HX3:13 | = | Drilling of tunnels in mines |

5) Mine Ventilation and air conditioning

వర్గసంఖ్య HX:53 ఇందులో

| | | |
|---|---|---|
| HX | = | Mining |
| HX:53 | = | Ventilation in mines. |

Ventilation, Air Conditioning రెండింటినీ వర్గీకరించ లేమని గమనించండి. విషయం తాలూకా మిగిలినభాగాన్ని విషయ సూచీ ద్వారా తెలుసుకోవాలి.

BRAOU

## అవగాహనప్రశ్నలు-3

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Lighting System in coal mines

b) Diamond ore dressing

c) Drilling of Sulphur mines

d) Surface transport and health problems in copper mines

e) Excavation of the pit in Gold mines of Kolar.

గమనిక: i) ఈ కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 8.5 వృక్ష శాస్త్రం (Botany)

మొక్కలకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయన విషయమే వృక్షశాస్త్రం (బోటనీ). నియమాలకు సంబంధించినంత వరకూ ఈ వర్గం చాలా సులభతరమైంది. మొక్కల పేర్ల విషయంలో మాత్రమే కష్టంగా ఉంటుంది. మొక్కల పేర్లు లాటిన్ భాషలో ఉంటాయి. వృక్ష శాస్త్రం శాస్త్రజ్ఞులు మాత్రం తెలుసుకొనే విధంగా ఉంటాయి. కాబట్టి వర్గీకరణ కారుడు మొక్కలకు వాడు నామాలనూ, గ్రీకు పేర్లనూ తెలుసుకోవలసిన అవసరం ఉంటుంది.

ముఖ సూత్రం

| I[P], | [P2] : | [E] [2P] |
|---|---|---|
| Natural group or Names of Plants | Organ or part of Plants | Problem as given under the main class G |

1) Physiology of flowering plants

వర్గసంఖ్య I5:3 ఇందులో

I5 = Phanerogamia flowering plants పుష్పించే మొక్కలు

I5:3 = Physiology of flowering plants. జీవశాస్త్ర ప్రధానవర్గం నుండి శక్తి ముఖాన్ని తీసుకోవడమైంది.

2) Respiratory System in plants

వర్గసంఖ్య I4

ఇందులో మొక్కలు వృక్షశాస్త్ర ప్రధాన వర్గం కిందకు వస్తాయి 4 ను వైద్యశాస్త్ర ప్రధానవర్గం నుండి తీసుకోవడమైందిన అవసరాన్ని బట్టి కావలసిన సంఖ్యలను వైద్యశాస్త్ర వర్గం నుండి తీసుకోవాలని కింద సూచన ఉంది.

3) Bacterial diseases in plants

వర్గసంఖ్య I: 424 ఇందులో

I = Botony

I4 = మొక్కలకు వచ్చు జబ్బులు (Pathology or diseases of plants) 4నుజీవశాస్త్ర ప్రధాన వర్గం నుండి తీసుకోవడమైంది.

I:424 = Bacterial diseases of plants. 24 ను వైద్య శాస్త్ర ప్రధాన వర్గంనుండి తీసుకోవడమైంది. జీవశాస్త్ర వర్గం కింద వచ్చే 4 విస్తరణ సంకేయలను వైద్య శాస్త్ర ప్రధాన వర్గంలోని 4(Deseases) నుండి తీసుకోవాలని జీవశాస్త్ర వర్గంలోని 4 కింద సూచన ఉంది.

4) A study of root diseases of flowering plants

వర్గసంఖ్య I5,13:4

BRAOU

I5 = Flowering plants

I5,13 = Roots of flowering plants. 13 ను పట్టికలలో ఉల్లేఖించిన [P2] నుండి తీసుకోవడమైంది.

I5,13:4 = Diseases of the roots of flowering plants

5) Physiology of seeds

వర్గసంఖ్య I 178:3 ఇందులో

I = Botony

I178 = Seeds [P2] నుండి తీసుకోవడమైంది.

I 178:3 = Physiology of seeds

6) Nitrogen metabolosm in plants

వర్గసంఖ్య = I:33;150

I = Botany

I:33 = Metabolism

I:33;150 = 150 is nitrogen Substance [2M] రసాయన శాస్త్రంలోని [P]

7) An outline study of fosil plants

వర్గసంఖ్య I:8 ఇందులో

I:8 = Palaeobotany

Palaeobotany (వృక్ష పురాజీవశాస్త్రం) Fossil botany ను (వృక్షశిలాజాలు) అనికూడా పిలుస్తారు.

BRAOU

8) Research methods in plant ecology

వర్గసంఖ్య I:5:f ఇందులో

I = Botony

I:5 = Ecology

I:5:f = Research in plant ecology

f Research(Energy Comman Isoltate)

9) Numerical tazonomic study of the genus salix

వర్గసంఖ్య I 891:11 ఇందులో

I = Botony

I891 = Salicineae is Salix family or Willow family of plants

I 891:II = Classification, or nomenclature or taxonomy of salicineae family of plants

10) Morphology of ferns

వర్గసంఖ్య = I42:2 ఇందులో

I = Botany

I42 = Fern, Fililieae

I42:2 = Morphology of ferns

## అవగాహన ప్రశ్నలు-4

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Reproduction of flowering plants

b) Fungal diseases in flowering plants

c) Wild flowers of Ceylone hills

d) Nitrogen metabolism in plants

e) An outline of study of fossils of Rosales

f) Indian Botanical society

g) Botanica (Indian Journal started in 1950)

h) Comparative study of primary and secondary roots of dicotyledons

గమనిక : i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 8.6 వ్యవసాయ శాస్త్రం

వ్యవసాయం అనేది నేలను సాగు చేసి పంటలు పండించే ఒక కళ. ప్రత్యేకించి పైర్లను పెంచడం ఇది ఫలసాయం మొక్కల పెంపకం, పంటలు వేయటం, పంటకోత మొదలైన వాటికి సంబంధించిన అధ్యయనం. వ్యవసాయశాస్త్ర వర్గమూర్తిమత్వ వృధక్కరణలు సముదాయ సంకేతం (గ్రూప్ నోటేషన్) పై ఆధారపడి ఉంటాయి. సముదాయ సంకేతం రెండు లేక మూడు పూర్ణ అంకెలను కలిగి ఉంటుంది. ఐతే ఖాళీ అంకె మాత్రం ఉండదు. సముదాయ పద్ధతి సంఖ్యలు ఒకే వరుసగా రూపొందుతాయని భావించడమైంది. వ్యవసాయ శాస్త్ర వర్గంలో రూపొందిన వరుస మూలంగా సముదాయ సంకేతం వల్ల ప్రయోజనాన్ని అర్థం చేసుకోవచ్చు.

వ్యవసాయ శాస్త్ర వర్గముఖ సూత్రం:

| | | | |
|---|---|---|---|
| J[P] : | [E] [2P] | : | 2[E] [3P] |
| Plant | Problem | | Operation |

[P] మూడు భాగాలుగా ఉంటుంది మొదటి విభాగాన్ని ప్రయోజనం (యుటిలిటి) వరుస అనీ, రెండవ విభాగాన్ని భాగం (పార్ట్) వరస అనీ,మూడవ విభాగాన్ని అనుకూల వర్గం వరుస అనీ పిలుస్తారు. ఈ మూడింటిని కలిపితే మనం మొక్క పేరును పొందుతాం. పొందిన మొక్కను అక్షర క్రమ సాధన ద్వారా ఇంకా ప్రత్యేకించి చూడవచ్చు. ఈ సంఖ్యా నిర్మాణ ప్రక్రియను ఉదాహరణ ద్వారా వివరిస్తున్నాం.

| | | |
|---|---|---|
| J3 | : | Food ( 3 అనేది[P] తాలూకా ప్రయోజనం వరసలోనిది) |
| J33 | : | Root (3[P] తాలూకా భాగం వరస నుండి తీసుకున్నది) ఇక్కడ Root ను ఆహారంగా చెప్పడమైంది. |
| J331 | : | Beet root (1 ని అనుకూల వర్గంనుండి పొందడమైంది) |
| J3 | : | Food |
| J34 | : | Stem as food |
| J341 | : | Potato as food |
| | | |
| J3 | : | Food |
| J35 | : | Leaf as food |
| J3511 | : | Rhubarb leaf as food |
| J3 | : | Food |
| J36 | : | Flower as food |
| J361 | : | Cauliflower as food |
| | | |
| J3 | : | Food |
| J37 | : | Fruit |
| J371 | : | Apple as food |
| J3751 | : | Mango as food |
| J3751B | : | Benishan Mangos B (ఒక రకమైన మామిడి పండ్లు) B ని అక్షర క్రమ సాధన ద్వారా పొందడమైంది. |

BRAOU

ప్రయోజనం (Utility). భాగం (Part) వరస[P] లను జత చేయటం వల్ల ప్రాథమికంగా ఉపయోగించిన మొక్కను పొందవచ్చు.

J5 నూనె మొక్కను సూచిస్తుంది. J53 మొక్క వేరు నుండి పొందిన నూనెకు సంఖ్య. J54 అనేది మొక్కకాండం నుండి పొందిన నూనెను సూచిస్తుంది. J55 అనే సంఖ్య మొక్కల ఆకులనుండి పొందిన నూనెను సూచిస్తుంది. J56, మొక్కల పుష్పాల నుండి పొందిన నూనెకు ప్రాతినిధ్యంవహిస్తుంది. అదే విధంగా మొక్కల విత్తనాల (గింజల) నుండి పొందిన నూనెకు సంకేతం. ఐతే వర్గీకరణకారుడు పైన తెల్పిన సిద్ధాంతాలు ఆధారంగా వర్గసంఖ్యలను రూపొందించటంలో పూర్తి స్వేచ్ఛను కలిగి ఉంటాడు.

శక్తి ముఖం కింద వచ్చే[2P] అనేది భేదాత్మక ముఖం. అదే విధంగా శక్తిముఖం రెండవ వర్తులం కూడా భేదాత్మకమైనదే. ఈ రెండూ కూడా ఉల్లేఖింపబడ్డాయి.

వ్యవసాయ శాస్త్ర ప్రధాన వర్గంలోని కొన్ని సాధించిన ఉదాహరణలు కింద ఇవ్వడమైంది.

1) Harvesting of Rice

వర్గసంఖ్య J381:7

ఇది చాలా సులభమైన సంఖ్య. ఇందులో [P], [E] రెండూ కూడా ఉల్లేఖింపబడ్డాయి. J3 అంటే ఆహారం, J38 అంటే ఆహారపు గింజలు, J381 అంటే ధాన్యం / పండ్లు. ఇక్కడ 1ని అనుకూల ప్రవర్గం ఆధారంగా తీసుకోవడమైంది. ధాన్యాన్ని రైస్ అతిముఖ్యమైన అనుకూల ఆహారం భావించి, మానవ ఆహార ధాన్యాల్లో మొదటి స్థానాన్ని ఇవ్వడం జరిగింది.

2) Soil conservation operation in agriculture

ముఖసూత్రం ప్రకారం వర్గసంఖ్య J:1:7 ఇందులో

| | | |
|---|---|---|
| J | = | Agriculture |
| J:1 | = | Soil |

J:1:7 = Soil Conservation 7ను [2E] నుండి తీసుకోవడమైంది. ఇది కేవలం మట్టికి మాత్రమే వర్తిస్తుంది. మట్టి [E] ఐనపుడు 7 అనేది భేదాత్మక ముఖం అవుతుంది.

3) Cold Storage of apples in India in Summer Season

| | | | | |
|---|---|---|---|---|
| ముఖసూత్రం J [P] | : | [E] [2] | : | [2E] [3P] |
| Apples | | Harvesting | | Cold Storage |

వర్గసంఖ్య J371:7:84

ఇందులో ఆపిల్స్‌కు శీతలీకరణ పద్ధతిలో నిల్వచేయడం అన్నది విషయాంశం. ఆపిల్స్ కోసం సంఖ్యను [P] కింద పొందుపరచడం జరిగింది. శీతల నిల్వకు సంఖ్యను [2E] కింద చూపడమైంది. మొదటి [E] లేకుండా నేరుగా [2E]ని తీసుకోరాదన్న విషయాన్ని మనం ఇదివరకే చర్చించాం. ఇక్కడ పంటకోత ప్రక్రియ జరగనిదే శీతలీకరణ పద్ధతిలో నిల్వచేయడం అన్నది విషయాంశం. ఆపిల్స్ కోసం సంఖ్యను [P] కింద పొందుపరచడం జరిగింది. శీతల నిల్వకుసంఖ్యను [2E] కింద చూపడమైంది. మొదటి [E]లేకుండా [2E]ని తీసుకోరాదన్న విషయాన్ని మనం ఇదివరకే చర్చించాం. ఇక్కడ పంటకోత ప్రక్రియ జరగనిదే శీతలీకరణ పద్ధతిలో నిల్వచేయడం అన్న అంశం తలెత్తదు. కాబట్టి పంటకోతను [E] క్రింద పొందు పరచాలి. ఇపుడు సంఖ్యను వివరిస్తే.

| | | |
|---|---|---|
| J371 | = | Apples |
| J371:7 | = | Harvesting of Apples |
| J371:7:84 | = | Cold Storage of Apples |

ఇప్పుడు మనం స్థల, కాల సంఖ్యలను జతచేయవచ్చు. అపుడు పూర్తిసంఖ్య

J371:7:84 44'n3 ఇందులో 44 India. 'n3 రెండవ అంచెకాలం ఈ శీర్షికలో వేసవికాలం.

4) Preventive measures for fugus

| | | | | |
|---|---|---|---|---|
| ముఖసూత్రం J[P] | : | [E] [2P] | : | [2E] [3P] |
| Grapes | | Disease fungus | | Preventive measure |

వర్గసంఖ్య J374: 433:5

BRAOU

| | | |
|---|---|---|
| J374 | = | Grapes |
| J374:4 | = | Diseases of grapes |
| J374:433 | = | Fungus diseases of grapes<br>33 సంఖ్యను వైద్య శాస్త్ర పట్టికలోని 4 Diseases నుండితీసుకోవడమైంది. 2[P] కి చెందిన సంఖ్య ఉల్లేఖింపబడింది. ఇందులో Fungus కు 33 ఇవ్వడమైంది. |
| J374: 433:5 | = | నివారణోపాయాలను అంటే [2E] [3P] ని కూడా వైద్య శాస్త్ర పట్టికల నుండి పొందడమైంది. దీనిని స్మృతి సహాయక సాధాన (Mnemonic device) ద్వారా పొందడమైంది. |

5) Use of green manure in horticulture

వర్గసంఖ్య J1:21 ఇందులో

| | | |
|---|---|---|
| J | = | Agriculture |
| J1 | = | Horticulture |
| J1:2 | = | Use of Manure in Horticulture |
| J1:21 | = | Use of green manure in horticulture. ఇక్కడ ఎరువును [E] కింద చూపినపుడు [2P] నుండి తీసుకొన్న 1 ఇక్కడ 2 కు వర్తిస్తుంది, అంటే వేరే రకమైన భేదాత్మక ముఖం అవుతుంది. |

6) Cashewnut curing in Kerala

BRAOU

వర్గసంఖ్య J3896: 6 : 4412 ఇందులో

| | | |
|---|---|---|
| J3896 | = | Cashewnut |
| J3896:7 | = | Harvesting of cashewnut |
| J3896:7:6 | = | Curing of Cashewnut<br>ఇక్కడ 6ను [2E] నుండి తీసుకోవడమైంది. [2E] నుండి తీసుకున్న సంఖ్యను కలపడానికి ముందు [E] నుండి సంబంధిత సంఖ్యను తీసుకోవాలి. |
| J3896:7:6:4412 | | 4412 is Kerala<br>ఇక్కడ చివరి సంఖ్య (4412) కేరళను తెలియజెప్పటానికి స్థలవృధక్కరణల నుండి తీసుకోవడమైంది. |

7) Physical Properties of soil

వర్గసంఖ్య J:1 ఇది Soil Physics అంశంతో కూడుకున్న పుస్తకం. ఇందులో Soil అనే విషయం భౌతిక శాస్త్ర విషయంతో పెనవేసుకొని ఉన్నందువల్ల, భౌతిక శాస్త్రాన్ని విషయసాధన ద్వారా వర్తింపజేయాలి.

| | | |
|---|---|---|
| J:1 | = | Soil |
| J:1(C) | = | Soil Physics (C=Physics, విషయసాధన ద్వారా పొందినది.) |

8) Citrus growing in India

Citrus అనేపళ్ళకు పట్టికలోమీకు ఎటువంటి సంఖ్య ఉండదు. అందువల్ల ఇక్కడ ఏది ఉపయుక్త వరస, ఏది భాగం వరుస అన్నదీ మీరునిర్ణయించుకోవాలి. Citrus పళ్ళను ముఖ్యంగా మందుల తయారీలో వాడతారు. అందువల్ల ఉపయుక్త వరస J6 అవుతుంది. అంటే మందు గాఉపయోగించిన పళ్ళు లేదా మందుల తయారీలో ఉపయోగించిన పళ్ళు J67 కింద కొన్ని సంఖ్యలు సాధించి ఇవ్వడంజరిగి నందువల్ల వరసనుఇంకా విస్తృత పరచవచ్చు. కాబట్టి మనం J676 సంఖ్యను ఇచ్చాం. వర్గీకరణకారునికి ఇది ఇంకొక రకమైన స్వయంప్రతిపత్తి.

9) Physiology of the Plantain flowers

వర్గసంఖ్య J3731, 16: 93 ఇందులో

J3731 = Plantain

J3731,16 = Flowers of plantains. ముఖసూత్రంలో J[P] ని ఇవ్వనప్పటికీ ముఖసూత్రాలను ఎలా రూపొందించాలి. తగు సంఖ్యలను ఎలా జతచేయాలి అన్న అంశమే [P2]. 16ను I Botany లోని [P2] నుండి తీసుకోవడమైంది.

J3731,16:93 = Physiology of flowers of plantains

10) Application of fertilizer in Vegetable growing

వర్గసంఖ్య = J93:24:3 ఇందులో

J93 = Vegetable

J93:24 = Fertilizer for vegetable. 4 ను[2P] నుండి తీసుకోవడమైంది. [E] లోని 2 ను తీసుకోకుండా నేరుగా 4 ను తీసుకోరాదు.

J93:24:3 = 3ని [2E] నుండి తీసుకోవడమైంది. ఇందులో 3 అంటే వర్తింపజేయటం (Application)

BRAOU

## అవగాహన ప్రశ్నలు -5

కిందిశీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Cleaning of Corn Seeds

b) Application of fertilizers in Dry farming of Cocoa

c) Soilless farming of tomoto : its use in USA

d) Roots of Potato plants

e) Control of insect pests of Sugarcane

f) Storing potassic manures for chillies

g) Patato Abstracts ( Pablished from UK)

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 8.7 జంతు శాస్త్రం

జంతువులకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయనమే జంతుశాస్త్రం.

జంతుశాస్త్ర వర్గం - వృక్ష శాస్త్ర వర్గాన్ని పోలి ఉంటుంది. మూర్తిమత్వ ముఖంలో మొక్కలకు బదులుగా జంతు జాతిని గురించి వివరించడం జరుగుతుంది. ఐతే ఇక్కడ జంతుజాతుల రకాలను తెలసుకోవడం కష్టతరమైన విషయం జంతువుల పేర్లు గ్రీకు కుసంబంధించినవి. సాధారణ నామాలు, సాంకేతిక నామాలు విశ్వకోశంలో, జంతు వర్గీకరణ పుస్తకాల్లో కనిపిస్తాయి. కాబట్టి జంతువుల పేర్లను కనుగొనటానికి వీటిసహాయాన్ని మీరు తీసుకోవచ్చును. మూర్తిమత్వ ముఖం ఉల్లేఖింపబడింది. జీవశాస్త్రంలో ఉండే శక్తి ముఖాలనే జంతు శాస్త్ర ముఖాలకు వాడాలి. కింద సాధించిన పది ఉదాహరణలున్నాయి.

BRAOU

1) Evolution of Vertebrates

వర్గసంఖ్య K9:66 ఇందులో

| | | |
|---|---|---|
| K | = | Zoology |
| K9 | = | Vertebrates |
| 66 | = | Evolution. శక్తిముఖాన్ని G Biology వర్గంనుండి తీసుకోవడమైంది. |

2) Digestive Organs of invertebrate animals

వర్గసంఖ్య K1,2

| | | |
|---|---|---|
| K1 | = | Invertebrate animals |
| K1,2 | = | ఇక్కడ ముఖసూత్రం K[P],[P2]:[E] [2P] ని వైద్య శాస్త్ర ప్రధాన వర్గంలోని అంగం (Organ) ముఖం నుండి తీసుకోవడమైంది. వైద్యశాస్త్ర వర్గంలో జీర్ణ వ్యవస్థకు సంఖ్య 2. |

3) Brain fever among wild animals

వర్గసంఖ్య K9954,72:414 ఇందులో

| | | |
|---|---|---|
| K9954 | = | Wild animals |

K9954,72= 72 is for Brain. దీన్ని ఉదాహరణ రెండులోని సూత్రం ఆధారంగా వైద్యశాస్త్ర అంగం ముఖం నుండి తీసుకోవడమైంది.

K9954,72:4= Brain discases in wild animals.

K9954,72:414= 14 for fever. దీనిని వైద్య శాస్త్రంలోని [2P] నుండి పొందడమైంది.

4) Insect Morphology

వర్గసంఖ్య K86 : 2 ఇందులో

K86 = Insects

K86:2 = Morphology of insects. 2 ను జీవశాస్త్ర వర్గం నుండి తీసుకోవడమైంది.

5) Natural History of fishes

వర్గసంఖ్య K92:12 ఇందులో

K92 = Fishes

K92:12 = Natural History of fishes.12 ను జీవశాస్త్ర వర్గంనుండి పొందడమైనది.

6) Preserving wild animals

వర్గసంఖ్యK9954 :527 ఇందులో

K994 = Wild animals

K994 : 527= Conservation of wild animals. 527 ను జీవశాస్త్ర వర్గంనుండి తీసుకోవడమైనది.

BRAOU

7) Elephant abodes in India

ఇదివరకే చెప్పినట్లు, జంతువులకు గ్రీకు నామాలు వాడినందున వాటిసంఖ్యను కనుక్కోవడం కష్టం. ఇటువంటి సంఖ్యలను కనుగొనడానికి సాధారణమైన పేర్లు, జంతువుల జంతుశాస్త్ర సంబంధమైన పేర్లు ఉన్న ద్వ్యాయాదశాంశ పట్టికలను పరిశీలించడం ఒక మార్గం. ఏనుగులు తొండంగల జంతుజాతికి చెందినవి. అందువల్ల సంఖ్య కింది విధంగా ఉంటుంది.

వర్గసంఖ్య K9786:571.44 ఇందులో

K9786 = Proboscides

K9786:571= Abode of elephants. 571 ను జీవశాస్త్రంలోని [E] నుండి పొందడమైంది.

K9786:571.44= Abode of elephants in India

8) A hereditical study of apes

వర్గసంఖ్య K9797:61 ఇందులో

K9797 = Primates (monkeys/apes )

K9797:61 = Hereditical Study of apes

9) Cellur biology of vertebrate regeneration and repair

వర్గసంఖ్య K9,11:677 ఇందులో

| | | |
|---|---|---|
| K9 | = | Vertebrate Zoology |
| K9,11 | = | Cells of Vertebrates. 11ని వైద్యశాస్త్ర వర్గంనుండి పొందడమైంది. (ఉదాహరణ 3 ను చూడండి) |
| K9,11:677= | | Generation of Vertebrate Cells |

10) The world of tiger

వర్గసంఖ్య K97911:13 ఇందులో

| | | |
|---|---|---|
| K97911 | = | Fissipedia. ఇందులో పిల్లిజాతికి చెందిన క్షీరదాలనన్నింటీని వర్ణించడమైనది. వేరే విభజనను ఇవ్వలేదు. |
| K97911:13= | | Popular description of tigers. |

**అవగాహన ప్రశ్నలు-6**

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Virus infection to the eyes of wild animals

b) Katabolism of sulphur in birds

c) Nervous System of Vertebrates

d) Insect Atlas of India (1975)

e) Russian Association of systematic zoologists (Moscow, 1965)

f) Comparative Study of physiology of aves and mammals

g) International council of bird conservation.

BRAOU

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

## 8.8 పశుపోషణ

పసుపోషణ లేదా జంతు సంరక్షణ అనేది ఇంచుమించు ద్విబిందు వర్గీకరణంలోని వ్యవసాయ వర్గాన్ని పోలిఉంటుంది. మూర్తిమత్వ ముఖం సముదాయ సంకేతం పై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ శాస్త్ర వర్గంలో లాగా ఇందులోని శక్తిముఖం భేదాత్మకముఖం. అవసరాన్ని బట్టి జీవశాస్త్ర, వైద్య శాస్త్ర వర్గాల నుండి సంఖ్యలను జతచేసే అవకాశం కలదు. ముఖసూత్రం

| | | |
|---|---|---|
| KX [P]: [E] [2P] | : | [2E] [3P] |
| Animals Problem | | Handing or operation |

వ్యవసాయ శాస్త్ర ప్రధాన వర్గంలో లాగా [P] ఉపయుక్త (Utility) భాగం (Part)వరుస అవుతుంది. [2P] [E]పై ఆధారపడి, భేదాత్మక ముఖంగా ఇవ్వబడి ఉంటుంది. వ్యవసాయ శాస్త్ర వర్గంనుండి తీసుకున్న సంఖ్యలతో లోని [2E] [3P] ని వర్తింపజేయవచ్చు. కొన్ని సాధించిన ఉదాహరణలు కింద ఇవ్వడమైంది.

1) Reproduction in farm animals

ఫార్మ్ జంతువులు బహుళ కేంద్రకమైనవి, కావున విస్తృత సంఖ్యచే ప్రతిపాదించబడతాయి.

వర్గసంఖ్య KX:67 ఇందులో

KX = Animal Husbandry చేసిన మార్పుకు అనుగుణంగా ప్రధాన వర్గాల పట్టికలో KZ కు బదులు KX ఇవ్వడమైంది. పుటసంఖ్య 2.4 చూడండి.

KX:6 = Breeding of farm animals

KX:67 = Reproduction in farm animals 67 ను జీవశాస్త్ర వర్గం నుండి పొందడమైంది.

BRAOU

2) Approved practices in poultry production

వర్గసంఖ్య KX351 : 7 ఇందులో

KX351 = Fowl or poultry

KX351:7 = Poultry produce

3) Milk production and processing

వర్గసంఖ్య KX31 : 71 ఇందులో

KX31:7 = Secretion of domestic animals

KX31:71 = Milk production. 1 ని [2P] నుండి తీసుకోవడమైంది.
[E] 7 అయ్యి [P]31 అయినపుడు [2P] లో 1 తీసుకుంటాం.

4) Veterinary Medicine

వర్గసంఖ్య KX:96 ఇందులో

KX = Animal husbandry or Veterinary Science

KX:96 = Pharmacognosy or Pharmacy. మందులను తయారు చేసే శాస్త్రం

5) Fundamentals of dairy chemistry

వర్గసంఖ్య KX:311:7:(E) ఇందులో

KX311 = Cow farming

KX311:7 = Produce of cow or dairy farming. అన్నిరకాల పాల ఉత్పత్తులు ఈ సంఖ్య కింద వర్గీకరింపబడ్డాయి.

KX311:7[E]= The Chemistry of dairy Products. [E] ని విషయసాధన ద్వారా పొందడమైంది.

6) Storing of dairy products

వర్గసంఖ్య KX311:7:8 ఇందులో

KX311:7 = Dairy products ( ఉదాహరణ 5 మాదిరిగా )

KX311:7:8= 8 is for storage. వ్యవసాయశాస్త్ర వర్గంలోని [2E] [3P] నుండి తీసుకోవడమైంది.

7) How to raise and train dachshund

Dachshund అనేది ఒక రకమైన కుక్క

KX541 = Dogs

KX541D = ప్రత్యేక రకమైన కుక్కజాతిని తెల్పుటకు D ని అక్షర క్రమ సాధన ద్వారా చేర్చడమైంది.

KX541 D:8= Training of Dachshunds

8) Grass as a feed of the Cattle

వర్గసంఖ్య KX2:1 (J251) ఇందులో

BRAOU

KX2 = Cattle

KX2:1 = Cattle feed

KX2:1(J251)= For feed, 1 of [E]

Foci లోని [2P] ని విషయ సాధన ద్వారా పొందడమైనది. J251 గడ్డిని సూచిస్తుంది. ఈ సంఖ్యను వ్యవసాయ శాస్త్ర వర్గంనుండి విషయ సాధన ద్వారా పొందినందువల్ల బ్రేకెట్లలో ఉంచడమైంది.

9) Prevention of infectious diseases in Poultry farming

వర్గసంఖ్య KX351:42:5 ఇందులో

KX351 = Poultry farming

KX351:4 = Diseases in Poultry

KX351:42= 2ను వైద్య శాస్త్ర ప్రధాన వర్గంలోని [2P] నుండి పొందడమైంది. 4 వ్యాధులను సూచిస్తుంది. 42 అంటువ్యాధులు.

KX351:42:5= 5ను వైద్యశాస్త్ర వర్గంనుండి నివారణో పాయాలకు పొందుపరచడమైంది. [2E] [3P] ని కూడా వైద్య శాస్త్ర ప్రధాన వర్గం నుండి తీసుకోవడమైంది.

10) Veterinary Surgery with particular reference to horses

వర్గసంఖ్య KX442:4:7 ఇందులో

KX442 = Horses

KX442:4 = Diseases in horses

KX442:4:7= Surgery of horses

7 శాస్త్ర చికిత్సకు ప్రాతినిధ్య వహిస్తుంది. ఈ సంఖ్యను వైద్యశాస్త్ర ప్రధాన వర్గంలోని [2E] [3P] నుండి పొందడమైంది. [E] నుండి సరియైనసంఖ్యను తీసుకోకుండా నేరుగా [2E][3P] నుండి సంఖ్యను జతపరచటానికి వీలు లేదు. అందువల్ల [E] నుండి 4 తీసుకొన్నాం.

### అవగాహన ప్రశ్నలు- 7

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Storing of Starch feed for dogs

b) Cold storage of buffalo cheese

c) Directory of Veterinary Surgeons (Madras, 1981)

d) Treatment of fever in domestic pigs

e) How to raise and train a palmaryian (dog)

గమనిక: i) క్రింద ఇచ్చిన ఖాళీస్థలంలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈభాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

BRAOU

................................................................................

................................................................................

................................................................................

................................................................................

................................................................................

## 8.9 వైద్యశాస్త్రం

మానవ సంబంధమైన వ్యాధులను నిరోధించి, నయం చేయడానికి మానవ శరీరాన్ని గురించి అధ్యయనం చేయడమే వైద్యశాస్త్రం. వైద్య శాస్త్ర ముఖసూత్రం.

| | | | | |
|---|---|---|---|---|
| L | [P]<br>Organ of<br>the body | :[E]<br>Problem | [2P]<br>Cause of<br>Diease | :[2E] [3P]<br>Handling for 4 of [E] |

అవయం సంఖ్య 1, దాని విభజనలు మానవ శరీరంలోని భాగాలకు ఇవ్వడమైంది. అదే విధంగా 2 నుండి 8 వరకు ఉండే అవయవ సంఖ్యలను పనిచేసే భాగాలకు ఇవ్వడమైంది. వివిధ శరీర భాగాలలోని పనిచేసే భాగాలను అధి-అఛ్ఛాదన సాధన ద్వారా సూచిస్తారు. ఉదాహరణకు: Nose tissues L4-12 సంఖ్య

ఇస్తారు. ఇందులో L4 అంటే Nose ,12 అంటే tissue. ఈ రెండింటిని హైఫన్‌తో కలిపితే Nose tissue కుసంఖ్య ఏర్పడుతుంది.

అవసరాన్ని బట్టి పదార్థ ముఖాన్ని [2M], [3M] లను ఉపయోగించవచ్చు. వృధక్కరణలు [E] ముఖంలోని 523,524,527 ఐనపుడు, రసాయన శాస్త్రం లేదా సాంకేతిక శాస్త్ర ప్రధాన వర్గం నుండి మూలపదార్థ (Substance) Foci ని తీసుకొని [2M] ను ఉపయోగించవచ్చు. [3M] ను ఒక ప్రత్యేకమైన మందుకోసం [2E] తర్వాత ఉపయోగిస్తాం.

పై ముఖసూత్రం ఆధారంగా కింద కొన్ని ఉదాహరణలను సాధించడమైంది.

1) Physiology of the tissues of small intestine

వర్గసంఖ్య L26-12: 3 ఇందులో

| | | |
|---|---|---|
| L26 | = | Small intestine |
| L26-12 | = | Tissues of small intestine. Tissues కు సంఖ్య 12 ను అధిఅచ్ఛాదన సాధనద్వారా పొందడమైనది.<br>Tissues of small intestine కు L2-26 సంఖ్య కూడా ఇవ్వవచ్చును. ఒకే అర్థం వచ్చే అటువంటి సందర్భాల్లో, ఏ వర్గానికి ఎక్కువ ఇవ్వాలో నిర్ణయం తీసుకొని సంఖ్యను నిర్మించాలి. |
| L26-12:3 | = | Physiology of small intestine tissues |

BRAOU

2) Handbook of fundamental nursing techniques

వర్గసంఖ్య L:4:1 ఇందులో

| | | |
|---|---|---|
| L | = | Medicine |
| L:4 | = | Diseases |
| L:4:1 | = | Nursing [E] లోని 4 కు [2E] వర్తిస్తుంది. దీనిని సూత్రం లోనే తెలియజేయడమైంది. కాబట్టి [E] నుండి సరియైన సంఖ్యలేకుండా Nursing కు సంఖ్యను తీసుకోరాదు. ఎందుచేతనంటే వ్యాధి ఉంటేనే చికిత్స అన్న ప్రశ్న ఉదయిస్తుంది. |

3) Outlines of clinical diagonosis

వర్గసంఖ్య L:4:31 ఇందులో

| | | |
|---|---|---|
| L:4 | = | Disease |
| L:4:31 | = | Clinical Dignosis. ఉదాహరణ 2 లో తెల్పిన వివరణలు ఇక్కడ కూడా వర్తిస్తాయి. |

4) A manual fo family planning and contraceptive practices

సాధారణ వైద్యానికీ, స్త్రీల వైద్యానికీ మధ్య బేధం కల్పించబడింది. వైద్యశాస్త్ర ప్రధాన వర్గంలో అనేకమైన నిర్ణీతాలు, పద్ధతులున్నాయి. వివిధ తరగతుల వ్యక్తులకనుగుణంగా పుస్తకాలను వర్గీకరించి, అమర్చాలని ద్విబిందువర్గీకరణ పద్ధతి తెలియజేస్తోంది. ఈ శీర్షికలో విషయం జననాల నియంత్రణకు చెందింది. కాబట్టి శీర్షికను స్త్రీల వైద్యం కింద వర్గీకరించాలి. వర్గసంఖ్య L9F:394 ఇందులో

L9F = Female Medicine

L9F:394 = Birth Control. L9F కు మాత్రమే వర్తించేటట్లు [E] లో ప్రత్యేక పట్టిక ఉంది.

5) The structure of the eye

వర్గసంఖ్య = L185: 2 ఇందులో

L185 = Eyes

L185:2 = Morphology of the eye

Morphology కి సరిసమానమైన ఇతర పదాలు Anatomy, Structure

6) Cancer and Radiotheraphy

కేన్సర్ వ్యాధికి రేడియో ధార్మిక కిరణాల ద్వారా చికిత్స అన్నది శీర్షిక అర్థం. కేన్సర్ వ్యాధి శరీరంలో ఏ భాగానికైనా, అవయవానికైనా సోకుతుంది. కాబట్టి అవయవ ముఖం బహుకేంద్రకమైంది.

వర్గసంఖ్య L:47:625 ఇందులో

L = Medicine

L:4 = Disease

L:475 = Cancer (75 ను కేన్సర్ లేదా హాని కరమైన కంతి కోసం [2P] నుండి తీసుకోవడమైంది.

L:475:625= రేడియో ధార్మిక కిరణాల ద్వారా చికిత్స కోసం 625 సంఖ్యను [2E] [3P] నుండి పొందడమైంది.

7) Diet regulation for Ulcer

పుండు అనేది శరీరంలోని వివిధ భాగాలపై ప్రభావం చూపుతుంది. ఐతే ఈ శీర్షికలో పుండు కాలేయానికి చెందినదిగా భావించడమైంది. సంఖ్యను ఉల్లేఖించనప్పటికీ కిందవిధంగా నిర్మించవచ్చును.

BRAOU

వర్గసంఖ్య L291:474:642 ఇందులో

L291 = Liver

L291:4 = Disease of liver

L291:474 = 74 for Ulcer. 74 [2P]

L291 :474:642= Diet Regulation for Ulcer of the Liver. 642

8) Preventive measures for heart attacks

వర్గసంఖ్య L32:5 ఇందులో

L32 = Heart

L32:4 = Heart diseases

L32:4:5 = Prevention of heart diseases.

9) State control of alcholic drinks

వర్గసంఖ్య L:52454 ఇందులో

L:524 = State control of intoxicants

L:52454 = State Control of alcoholic drinks

54 ను సాంకేతిక శాస్త్ర ప్రధాన వర్గంలోని [P] నుండి తీసుకోవడమైంది. 524 కింద ఇచ్చిన నియమాలను చూడండి.

10) Arsenic injuction for low blood pressure

వర్గసంఖ్య L32:451:616;153 ఇందులో

| | | |
|---|---|---|
| L32 | = | Heart |
| L32:4 | = | Heart diseases |
| L32 : 451= | | Under functioning of heart. తక్కువ రక్తపీడనం అనేది గుండెపరిస్థితిని తెల్పుతుంది. ఇది రక్త సంబంధమైన వ్యాధికాదు. 51 సంఖ్యను under-functioning కొరకు[2P] నుండి తీసుకోవడమైంది. ఈ సంఖ్యను పట్టికలో ఉల్లేఖించనప్పటికీ, నియమాల ఆధారంగా నిర్మించడం జరిగింది. |
| L32:451:616= | | Treatment through injuction method |
| L32:451:616;153 | | 153 అనేది [3M] ఇంజక్షన్ కోసం ఉపయోగించిన పదార్థం. ఈ 153 రసాయన శాస్త్ర మూల పదార్థ ముఖం నుండి పొందడమైంది. అంటే రసాయన శాస్త్ర ప్రధాన వర్గం నుండి పొందడమైంది. సి.సి.లో Depth Classification ఏ విధంగా సంభవమో ఇది ఒక ఉదాహరణ. |

11) An introduction tomedicalgenetics

పట్టికల్లో వైద్యశాస్త్ర ప్రధాన వర్గం కింద జన్యు శాస్త్రానికి సంబంధించి ఎటువంటి సంఖ్యను పొందుపరచలేదు. జీవశాస్త్ర వర్గంలో, ఆ శక్తి ముఖం కింద జెనిటిక్స్ ఇవ్వబడింది. ఇదే సంఖ్యను వైద్య శాస్త్రానికి వర్తింపజేయవచ్చును.

| | | |
|---|---|---|
| L:6 | = | Medical genetics |

BRAOU

వైద్య శాస్త్ర ప్రధాన వర్గంలో అనేక నిర్ణీతాలు, పద్ధతులున్నాయి. మూడోభాగం లో ఈ అంశం గురించి చర్చించాం. నిర్ణీతాలు, పద్ధతులపై కింద సాధించిన ఐదు ఉదాహరణలు ఉన్నాయి.

12) Treatment of mumps in young children

ఈ రకమైన పుస్తకాలను వ్యక్తుల రకాల కింద వర్గీకరించటానికి ద్విబిందు వర్గీకరణ పద్ధతి అవకాశాన్ని కల్గి ఉంది. ఈ శీర్షిక విషయంలో పిల్లల వైద్యం పరిగణనలోకి తీసుకోవడమైంది.

వర్గసంఖ్యL9C, 2161:423:6

| | | |
|---|---|---|
| L9C | = | Child medicine |
| 2161 | = | Parotid gland<br>నిర్ణీతాలు,పద్ధతుల విషయంలో [P] కి ముందు కామా ఉంచాలి. |
| L9C, 2161 : 4= | | Disease in a Children effecting parotid gland |
| L9C,2161:423= | | 23 is Virus. ఇది [2P] కిందకు వస్తుంది. వైరస్ ద్వారా ఉమ్మినీటి గ్రంథిని ప్రభావితం చేసే పిల్లలలో వచ్చేవ్యాధి అనేది ఇక్కడి విషయం. ఇది mumps కు సమానం. |
| L9C,2161 :423:6 | | 6is for treatement |

13) Insomnia in Old age

L9E,7:452 ఇందులో

| | | |
|---|---|---|
| L9E,7 | = | Nervous system in people |
| L9E,7:4 | = | Disease of nervous system in old people |
| L9E, 7:452= | | 52 is for over functioning. అంటే ముసలి వాళ్ళలో నరాల వ్యవస్థ అధికంగా పనిచేయడాన్ని Insomnia పరిగణించడమైంది. పట్టికలో ముద్రణ పరమైన తప్పు దొర్లింది. |

14) Cure for insomnia in Ayurvedic Medicine

వర్గసంఖ్య LB,7:452:6 ఇందులో

| | | |
|---|---|---|
| LB | = | Agurvedic medicine |
| LB,7 | = | Nervous system in Ayurvedic |
| LB,7:452 | = | Insomnia in Ayurvedic Medicine |
| LB,7:452:6= | | 6 is for treatment or cure |

15) Cure of insomnia by Ayurvedic medicine in case of old people

ఈ శీర్షికలో నిర్ణీతాలు, పద్ధతులు రెండూ ఉన్నాయి. అటువంటి సందర్భాలలో పద్ధతులను ముందు చూపించి, తర్వాత నిర్ణీతాలను తీసుకోవాలి. నిర్ణీతానికి చెందిన సంఖ్యను జత చేసేటపుడు ప్రధాన వర్గానికి సంబంధించిన అంకెను విడిచిపెట్టి, నిర్ణీతానికి ముందు కామాను ఉంచాలి. పై శీర్షికకు వర్గసంఖ్య.

BRAOU

LB,9E,7:452:6

| | | |
|---|---|---|
| LB | = | Ayurvedic medicine |
| LB,9E | = | Old age - Lను విడిచిపెట్టి L9E నిర్ణీతాల నుండి తీసుకోవడమైంది. |
| LB,9E,7 | = | 7 is Organ facet for nervous system |
| LB,9E7:4 = | | 4 is diseases |
| LB,9E,7:452= | | A disease caused by over functioning of the nervous system- insomnia |
| Lb,9E,7:452:6= | | 6 is for treatment or Cure. |

16) Homoeopathic treatment of Poilio affected children

పై శీర్షికలోలాగా ఈ విషయ శీర్షిక నందు కూడా నిర్ణీతాలు, పద్ధతులూ రెండూ ఉన్నాయి.

వర్గసంఖ్య LL,9C,76:411:6 ఇందులో

| | | |
|---|---|---|
| LL | = | Homoeopathy |
| LL,9C | = | Homoeopathic medicine for children |
| LL,9C,76 | = | 76 is organ facet for sensory nerve |
| LL,9C,76:4 | = | 4 is for disease |
| LL,9C,76:411 | = | 11 is from [2P] for atrophy or disease caused by the degeneration of the sensory nerve i.e., paralysis |
| LL,9C,76:41:6 | = | 6 is treatment. |

అవగాహన ప్రశ్నలు-8

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Functional disorder in eye tissues

b) First acid in industries

c) X-ray diagnosis of lung cancer

d) Saline Injection

e) Unani treatment of rickets in children

f) Plastic surgery of nose

g) Nature cure of gout in old gar

h) Naturopathy for heart diseases

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

................................................................................................................................................

BRAOU

## 8.10 ఔషదాల తయారీ శాస్త్రం

ఔషదాలను తయారు చేసే శాస్త్రాన్ని ప్రత్యేక ప్రధాన వర్గంగా పరిగణించడమైంది. దీనిని సంప్రదాయ వర్గాలు ఆధారంగా విభజించడమైంది. ఐతే ఇందుకు సంబంధించి సవివరంగా పట్టికలు ఇవ్వలేదు. ఔషదాల తయారీకి సంబంధించిన వర్గానికి ఎటువంటి ముఖసూత్రం ఇవ్వలేదు ఔషద తయారీకి మూర్తిమత్వ ముఖం పొందుపరచలేదు. కొన్ని సాధించిన ఉదాహరణలు కింద ఇవ్వడమైంది.

1) History of Pharmacy in Britain 1970

వర్గసంఖ్య LX8v56'N7 ఇందులో

| | | |
|---|---|---|
| LX | = | Pharmacognosy గమనిక: LZ స్థానంలో LX ఉపయోగంలోకి వచ్చింది. సి.సి. పుటసంఖ్య 2.4 పరిశీలించండి. |
| LX8 | = | Pharmacy |
| LX8v | = | V is for history సాధారణ వృధక్కరణ |
| LX8v56 | = | History of Pharmacy in Britain |
| LX8v56'N7 | = | History of Pharmacy in Britain brought upto 1970s |

2) British Pharmacopoeia

Pharmacopoeia అనేది ఒక పుస్తకం లేదా ఔషదాల తయారీకి సూచనలు కలిగిన ఔషదాల జాబితా.

వర్గసంఖ్య LX556,1 ఇందులో

LX3 = Pharmacology

LX5 = Pharmacopoia/ సంప్రదాయవర్గం

LX556 = 56 is Great Britain. Under LX5, [P] నిష్ఠల పృథక్కరణలనుండి పొందడమైంది.

LX556,1 = 1 is from [P2] అధికారిక ఔషదాల జాబితాను తెలియజేస్తుంది.

3) Drugs effecting respiratory system

వర్గసంఖ్య LX3:2(L4) ఇందులో

LX3 = Pharmacology

LX3:2 = Stimulation

LX3:2(L4) = L4 is from [2P]. దీనిని విషయ సాధన ద్వారా పొందడమైంది. దీన్ని గురించి నియమాల్లో తెలియజేయడమైంది. L4 అంటే శ్వాసక్రియ వ్యవస్థ

4) Your heart and Vitamin E

వర్గసంఖ్య LX3975E:2 (L32) ఇందులో

LX3 = Pharmacology

BRAOU

LX3975E = 975E ని విటమిన్‌కు రసాయన శాస్త్ర ప్రధాన వర్గం [P]నుండి తీసుకోవడమైంది. దీన్ని స్మృతి సహాయక చిహ్నం ఆధారంగా రూపొందించడమైంది. నియమాల్లో [P]ఉల్లేఖింపబడలేదు, కాబట్టి [P] మూల పదార్థం అవుతుంది.

LX3975E:2= [E] లో విశదమైన ఉల్లేఖన లేనందున దగ్గరి అర్థాన్నిచ్చు పదాన్ని ఎంచుకోవాలి.

LX3975E:2(L32)= L32 is for heart దీనిని విషయసాధన ద్వారా పొందడమైంది.

5) Indian Pharmaceutical Association (1932)

వర్గసంఖ్య LX8:44,g,9N3 ఇందులో

LX8 = Pharmacy

LX8:44 = 44 is India

LX8:44,g = A Society of Pharmacy. ఇక్కడ g అనేది మూర్తి మత్వ ఉత్తరసాధారణ పృథక్కరణ

1930 లో భారత దేశం లో స్థాపించిన Indian Pharmaceutical Association 1930 దశకంలో స్థాపించిన అటువంటి వేరే సంస్థ ఏదీ లేనందున 1932 కు సంఖ్య ఇవ్వనవసరం లేదు.

**అవగాహన ప్రశ్నలు-9**

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Stimulating effect of Glucose

b) British Pharmacopoeia

c) Official list of swiss drugs

d) Eastern Pharmacist (Started in 1978 in India)

e) American Pharmaceutical Association (1945)

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 8.11 ముఖ్యవిషయాలు

BRAOU

ఈ బాగంలో జీవ విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన ప్రధాన వర్గాలలో పుస్తకాలను ఎలా వర్గీకరించాలో తెలుసుకున్నారు. జీవశాస్త్రం, భూగర్భ శాస్త్రం, గనుల త్రవ్వకం, వృక్షశాస్త్రం, వ్యవసాయశాస్త్రం, జంతుశాస్త్రం, పశుపోషణ, వైద్యశాస్త్రం, ఔషద తయారీ శాస్త్ర ప్రధాన వర్గాలను గురించి అవగాహన చేసుకున్నారు. ప్రధాన వర్గాల్లోని కొన్నింటిలో కొన్నిఅంశాలు ఒకే రీతిగా (Common) గా ఉంటాయి. (G.I,K) ల ప్రధాన వర్గాలలో సమస్యా ముఖం ఒకేరీతిలో ఉంటుంది. అందువల్ల వాటిని జీవశాస్త్రంలో ఇవ్వబడినందున ఇతర ప్రధాన వర్గాల్లో ఇవ్వలేదు.

## 8.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. a) G4
   b) G113:1995
   c) G95531.8
   d) G:33E:982
   e) G:33E;92 Z2p58,N88
   f) G:66obL
   g) G:5,95
   h) G:12.594
   j) G95124:527

2. a) H1921:8
   b) H23:155.41
   c) H69797'A3
   d) H6961.44.g7N'A2

e) H791.1(Q7)
f) H686'A4
g) H198:164.52
h) H2m42,N8
i) H55.4.g7H
j) H7210.44.e5G

3. a) HX551.55
b) HX91:2
c) HX161:13
d) HX113,8:5
e) HX118,1:11.4413.K

4. a) I5:67
b) I5:433
c) I5,16.4498.g7
d) I:33:150
e) I831:8
f) I.44,g,9N
g) Im44,N5
h) I8,1320v3

5. a) J385:78:5
b) J9D,482:24
c) J98,37943:7:97.73
d) J341,13
e) J311:438:55
f) J674:243:8
h) J387am 56,N

6. a) K9954,185:423
b) K96:332:161
c) K9,7
d) K86:12.44fN7
e) K:11.56,g,9N
f) K960v7:3
g) K96:527.I,g,9N

7. a) KX541:1 (E6892):8
b) KX312:78:84
c) KX:4:7n4411,N8
d) KX334:414:6
e) KX51P:8

8. a) L12-185:45
b) L9X:4:97
c) L45:47257:3253
d) L:4:616;41171
e) LD,9C,81:483:6
f) L41:4:77
g) LM,9E,192:485
h) LM,32:4:6

9. a) LX36813:2
b) LX556,1
c) LX5594,1
d) LX8m44,N8
e) LX8.73,g,9N4

BRAOU

## 8.13 అభ్యాసాలు

కింది శీర్షికలకు CC6 ప్రకారం వర్గీకరించండి.

a) Geology of the coastal plain of Maharashtra
b) A short history of Kolar gold fields
c) Use of underground vehicle in coal mines
d) A genetic study of birds
e) Complete handbook of bee keeeping
f) Pet cats: their care and handling
g) Gymnosperms: structure and evolution
h) Grape pests in California
i) Parrakeets, their care and brreding
j) A book of personal hygiene
k) Meningitis in children
l) Ayurvedic medicine for hepatitis

BRAOU

# భాగం-9 : ప్రధాన వర్గాల నుండి ఉదాహరణలు : మానవ శాస్త్రాలు

విషయక్రమం


9.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

9.1 ప్రవేశిక

9.2 లలిత కళలు

9.3 సాహిత్యం

9.4 భాషాశాస్త్రం

9.5 మతం

9.6 తత్వశాస్త్రం

9.7 మనస్తత్వ శాస్త్రం

9.8 ముఖ్యవిషయాలు

9.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

9.10 అభ్యాసాలు


BRAOU

## 9.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

మానవ శాస్త్రాలకు సంబంధించిన ప్రధాన వర్గాల పట్టికల గురించి ఈ భాగంలో మీరు పరిచయం చేసుకుంటారు. ఈ భాగంలో లలిత కళలు, సాహిత్యం, భాషా శాస్త్రం, మతం, తత్వశాస్త్రం, మనస్తత్వ శాస్త్రాల ప్రధాన వర్గాలను గురించి తెలుసుకుంటారు.

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు

- ప్రతి ప్రధాన వర్గం తాలూకా ముఖ సూత్రాలను, ప్రధాన వర్గాలోని పట్టికల నిర్మాణాన్ని వివరించగలుగుతారు.
- ప్రధాన వర్గాలకు సంబంధించిన విషయాలతో కూడుకున్న పుస్తకాలకు వర్గసంఖ్య నిర్మాణం చేపట్టగలగుతారు.

## 9.1 ప్రవేశిక

ద్విబిందు వర్గీకరణలో ప్రధాన వర్గాల గమనం- ప్రకృతి శాస్త్రాలను అధిరోహించిన తరువాత ఆధ్యాత్మిక అనుభవం, మార్మికవాదం ప్రధాన వర్గాల వద్ద శిఖరాన్ని చేరుకుంటుంది. తర్వాత గమనం అవరోహణ క్రమంలో లలితకళలు, సాహిత్యం, భాషలవైపు సాగుతుంది. ఇక్కడ ఎక్కువ అవగాహన, తక్కువ అంతర్ దృష్టి కన్పిస్తాయి.

ఈ భాగంలో 6 ప్రధాన వర్గాలున్నాయి. సాహిత్యం, భాషాశాస్త్ర ప్రధాన వర్గాల్లోని మొదటి అంచె [P] ని అధ్యాయం 5 లోని భాషా విభజనల నుండి తీసుకోవడమైంది.

## 9.2 ప్రవేశిక

లలిత కళల ప్రధాన వర్గాన్ని ముందుగా సంప్రదాయ వర్గాలుగా విభజించారు. ముఖసూత్రాను ఈ సంప్రదాయ వర్గాలకు అనువర్తించడమైంది.

| | | | |
|---|---|---|---|
| NA | Architecture | NM | Graphic Art |
| NB | Town Planning | NN | Engraving |
| NC | Plastic Art | NP | Drawing |
| ND | Sculpture | NQ | Painting |
| NE | Lapidiary Art | NR | Music |
| NF | Numismatic Art | NS | Dance |
| NG | Mould Art | NT | Theatre |
| NH | Ceramic Art | NU | Puppet play |
| NJ | Inlay Art | NV | Shadow play |
| NL | Embroidery | NW | Cinema |
| NK | Toy Making | NX | Talkie |

శైలి (Style) అని పిలువ బడే ఒక అంశం (Factor) ఎక్కువ సంప్రదాయ వర్గాల్లో కనిపిస్తుంది. ప్రతీదేశం తన స్వంత సంప్రధాయాలను కలిగి ఉండి స్వంత శైలిని అబివృద్ధి చేసుకుంటుంది. ఉదా: నిర్మాణశైలి, చిత్రలేఖనా శైలి, సంగీతశైలి, మొదలైనవి. ఒకేదేశంలో పలు రకాల శైలి ఉండవచ్చు. వాటినే మనం వివిధ చిత్రలేఖనా పద్ధతులు, వివిధ నాట్యపద్ధతులు అని పిలుస్తారు. మనం ప్రతిరోజూ వినే కొన్ని సామాన్యమైన అంశాలు మాత్రమే ఇవి. కాబట్టి ముఖసూత్రాలలో [P] [P2] కలిసి శైలిని తెలియజేస్తాయి. ఈ శైలిని భౌగోళిక సంఖ్య (స్థలవృధక్కరణ), కాలక్రమ సంఖ్య (కాలవృధక్కరణ)లతో రూపొందిస్తాం. మిగిలిన అన్ని సందర్భాల్లో ముఖాలు ఉల్లేఖింపబడినవి. లేదా వృధక్కరణను ఎలా ఉపయోగించాలో సూచనలు ఇవ్వడమైంది.

BRAOU

అర్కిటెక్చర్‌కు ముఖసూత్రం

| | | | | |
|---|---|---|---|---|
| NA[P], | [P2] | [P3] | ,[P4] | [E] |
| Style derived by (GD) | derived by (CD) | Utility | Part | Technique |

[P2] [P3] ల మధ్య కామాను ఉపయోగించలేదు ఎందుచేతనంటే [P2] ఎప్పుడూ రోమన్ అక్షరాలలోనూ, [P3] అరబిక్ సంఖ్యలలోను ఉంటాయి. అందువల్ల కామాను వాడవలసిన అవసరం లేదు. ఇలా చెయడం వల్ల వర్గసంఖ్యలో ఒక అంకెను ఆదాచేయవచ్చు. కింద కొన్ని సాధించిన ఉదాహరణలున్నాయి.

1) Hellenic Architecture, its genesis and growth

Hellenic Architecture అనేది పూర్వగ్రీకు నిర్మాణాలకు చెందినది. దీనికోసం తయారు చేయబడినసంఖ్య ఇవ్వడమైంది. వర్గసంఖ్య NA51,C ఇందులో

| | | |
|---|---|---|
| NA | = | Architecture |
| NA51 | = | 51 ను స్థలవృధక్కరణల నుండి Greece కోసం తీసుకోవడమైంది. |

NA51C = C ని Ancient Greece కోసం కాలవృధక్కరణలనుండి పొందడమైంది. (1 to 999BC)

2) Architecture of South Indian Temples

వర్గసంఖ్య NA441,8 (Q2) ఇందులో

NA = Architecture

NA441 = Dravidian 441 అంటే దక్షిణ భారతదేశం కూడా

NA441,8(A) Architecture of other South Indian Buildings కట్టడాలను సాధన ద్వారా కలుపుకోవచ్చునని 8(A) కింద సూచనలున్నాయి.

NA441,8 (Q2)= Q2 is for Hinduism

8(Q2) అంటే హిందూమత సంబంధిత కట్టడాలు లేదా దేవాలయాలు.

ఇక్కడి మొత్తం వర్గసంఖ్యకు అర్థం - దక్షిణ భారతదేశంలో దేవాలయాల నిర్మాణం.

3) Architecture of pillars in Jain Temples

వర్గసంఖ్య NA44,E8(Q3)45 ఇందులో

NA44,E = Jain Architecture. ఇది ఉల్లేఖింపబడిన సంఖ్య, ఇందులో 44[P][P2] అవుతుంది. E11 వ శతాబ్దాన్ని తెలియజేస్తుంది.

NA44,E8(Q3)= 8(Q3) is [P3] for Religious Buildings of the Jains

NN44,E8(Q3),45= 45 is form [P4] for pillars. [P3] లేకుండా వర్గసంఖ్య నిర్మాణంలో కొంత తడబాటుకు అవకాశం ఉందన్న విషయాన్ని గమనించగలరు.

BRAOU

4) An introduction to the study of landscape design

NB,5,3:3

NB = Town planning

NB,5 = City Planning 5 ను [P3]నుండి పొందడమైంది. ఇది సాధారణ విషయ అధ్యయనం అయినందున [P] [P2] లు లేవు. నగరానికి సంబంధించిన లాండ్స్కేప్‌ను రూపకల్పనగా ఊహించడమైంది.

NB,5,3 = 3 ని [P4] నుండి landscape కోసం తీసుకోవడమైంది. నగరానికి సంఖ్యను [P3] నుండి కాకుండా నేరుగా [P4] నుండి తీసుకున్నట్లైతే సంఖ్య NB,3 అవుతుంది. అంటే పట్టణం ప్రణాళిక, ఇక్కడ 3 ను [P4] నుండి కాకుండా [P3] నుండి తీసుకోవాలి.

NB,5,3:3 = The last 3 is for plan (design) ఆర్కిటెక్చర్ కింద శక్తి ముఖానికి ఇచ్చిన సంఖ్యను తీసుకోవాలి.

5) Italian Sculpture of the Renaissance

ఇదివరకే చెప్పినట్లు లలిత కళల కింద ఉన్న అన్ని సంప్రదాయ వర్గాలకు [P] [P2] లు సమానం. ఆర్కిటెక్చర్ కింద కేవలం ఉదాహరణాత్మక సంఖ్యలు మాత్రం సాధించబడ్డాయి. Renaissance Architecture కు ఇచ్చిన సంఖ్య NA5,J. ఇందులో 5 ను యూరప్ కోసం తీసుకోవడమైంది. ఈ విధంగా పై శీర్షికకు వర్గసంఖ్య ND52,J ఇందులో

| | | |
|---|---|---|
| ND | = | Sculpture |
| ND52 | = | Italian Sculpture |
| ND52,J | = | J is for 16th Century or Renaissance Period |

6) Design of the Buddhist bronze idols

దీనిని విగ్రహాదిక విద్యగా చెప్పవచ్చు. ఇది దేవతల విగ్రహాల చిత్రాలను గురించిన అధ్యయనం. దీనిని సాంప్రదాయ వర్గం Sculpture

| | | |
|---|---|---|
| ND44 | = | Indian Sulpture |
| ND44,C | = | Buddhist Sulpture |
| ND44,C8(Q4) | = | 8(Q4)Buddhist iconography<br>పట్టికల్లో దీనిని 9(Q)గా ఇవ్వడం జరిగింది. కాని దానిని ముద్రణాపరమైన తప్పుగా గమనించండి. |
| ND44,C(Q4);5 | = | 5 ను bronze కు గాను [M]ముఖం నుండి తీసుకోవడమైంది. |

ND44,C8(Q4);5:4=The last 4 is for design [E]

BRAOU

7) Water colour painting

వర్గసంఖ్య NQ:3 ఇందులో

| | | |
|---|---|---|
| NQ | = | Painting |
| NQ:3 | = | Water Colour painting. మిగిలిన ముఖాల ఉనికిలేదు. |

8) Water colour landscape paintings

వర్గసంఖ్య NQ,3:3 ఇందులో

| | | |
|---|---|---|
| NQ,3 | = | Landscape painting. Sulpture కు ఇచ్చినట్లుగా [P3] నుండి పొందడమైంది. |
| NQ,3:3 | = | Water colour landscape painting |

9) Italian Renaissance water colour landscape painting

వర్గసంఖ్య NQ52,J3:7:3 ఇందులో

| | | |
|---|---|---|
| NQ52,J | = | Italian Renaissance Painting (ఉదాహరణ 5 చూడండి) |
| NQ52,J3 | = | 3 for landscape. ఉదాహరణ 8 లో లాగానే దీన్ని [P3] ముఖంనుండి తీసుకోవడమైంది. ముఖసూత్రం ప్రకారం ఈ సంఖ్యను చేర్చటానికి ఎటువంటి అను సంధాన సంకేతం అవసరం లేదు. |
| NQ52,J3;7 | = | 7 is for Canvas from [M] |
| NQ52,J3;7:3 | = | Last 3 is for water colour సహవ్యాప్త సంఖ్యను పొందడమైంది. |

10) Carnatic Vocal Music

వర్గసంఖ్య NR441:91 ఇందులో

| | | |
|---|---|---|
| NR441 | = | South Indian music |
| NR441;91 | = | South Indian Vocal music. Vocal ను ఇక్కడ ముఖం పదార్థంగా చూపడమైంది. దక్షిణ భారత సంగీతాన్ని కర్ణాటక సంగీతంగా పరిగణించడమైంది. |

11) Projection of Crime in Indian Films

వర్గసంఖ్య NW440aY45 ఇందులో

| | | |
|---|---|---|
| NW | = | Cinema |
| NW44 | = | Indian Cinema |
| NW440a | = | 0a అనేది సాధారణ దశసంబధానికి సంకేతం |
| NW440aY:45 | = | Y:45 is for crime. Sociology వర్గం నుండి తీసుకున్న సంఖ్య. కాబట్టి వర్గసంఖ్య అర్థం. Indian Films and Crime. |

12) A treatise on Bharatanatyam

వర్గసంఖ్య NS44x1,1ఇందులో

| | | |
|---|---|---|
| NS | = | Dance |
| NS44 | = | Indian Dance |
| NS44x1,1 | = | Classical Indian dance written by Bharatamuni |

BRAOU

13) Silver Coins of the Moghul period

వర్గసంఖ్య ND44,J71:615 ఇందులో

| | | |
|---|---|---|
| ND44,J7 | = | Moghul sulpture |
| ND44,J71 | = | Moghul Coins |
| ND44,j71;615 | = | Moghul Coins made out of other materials<br>వర్గీకరణలో ఇంకా ముందుకుపోతే '6' ను విభజించవచ్చు. 615 వెండి నాణాలు. 15 ను రసాయన శాస్త్రం తాలూకా మూలపదార్థముఖం నుండి తీసుకోవడమైంది. |

14) Shakespearean Theatre

వర్గసంఖ్య NT561, Jఇందులో

| | | |
|---|---|---|
| NT | = | Theatre |
| NT561 | = | England |
| NT561,J | = | J is for 16th Century. Theatre అనేది Tudors కాలానికి చెందినది. Shakespeare కూడా అదే కాలానికి చెందినవాడు. |

15) A Biographical Sketch of Leonardo da Vinci 1452 - 1519

వర్గసంఖ్య NQ52,JW152 ఇందులో

| | | |
|---|---|---|
| NQ52 | = | Italian Painting |
| NQ52,J | = | లియోనార్డోడా విన్సీ ఒక కళాకారుడు, సంగీత కారుడు, ఇంజనీర్, ప్రకృతి శాస్త్రవేత్త. కానీ పునరుద్ధరణ కాలానికి చెందిన చిత్రకారునిగా ప్రాముఖ్యాన్ని పొందాడు. |

## అవగాహన ప్రశ్నలు-1

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Models of Secondary Schools in Modern India
b) Town Planning in India Today
c) Location of Public baths in Moghul Towns
d) Metropolitan theatre plan
e) Design of Terracota human figures in India
f) Provisions of Parks in metropolitan cities in India
g) Modelling moon in ivory
h) Notation in Indian Vocal music
i) Life of Ravi Shanker
j) International Association of Art (founded 1964)

BRAOU

గమనిక: i) కింది ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలనురాయండి.

ii) ఈ భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 9.3 సాహిత్యం

సాధారణంగా గద్యం, పద్యం,నాటకం అనే మూడు రూపాల్లో ఏదో ఒక రూపంలో ఏదైనా ఒక భాషలోఉండే మొత్తం సాహిత్య సంబంధ మిశ్రమాన్ని సాహిత్యంగా పేర్కొనవచ్చు.

ముఖసూత్రం

| | | | |
|---|---|---|---|
| O[P] | ,[P2] | [P3] | ,[P4] |
| Language | Form of Literature | Author | Work No. |

భాషలను భాషాపట్టికల నుండి తీసుకోవాలి. అనువాద గ్రంథాలను మూలభాషను బట్టి వర్గీకరించాలి. ఉదాహరణకు కాలిదాసు శకుంతల నాటకం తెలుగు అనువాదం తీసుకొండి. దాన్ని సంస్కృతం కింద వర్గీకరించాలి. గానీ తెలుగు భాష కింద కాదు. తెలుగు భాషపుస్తక సంఖ్యలో ఉంటుంది. అనుకూలభాషను తెలియజెప్పటానికి భాష అంకెను ఇవ్వడానికి బదులు హైఫన్(-) ఉపయోగిస్తే సరిపోతుంది. ఉదా: మీ సాహిత్య సంకలనాలు చాలా వరకు ఉర్దూభాషలో ఉన్నట్లైతే,O ఇస్తే సరిపోతుంది. ఈ అంశాన్ని ముందుగా నిర్ణయించుకుంటే పుస్తకాలకు ఇచ్చే వర్గసంఖ్యలన్నీ ఒకే విధంగా ఉంటాయి. పుస్తకాలను రచనా నైపుణ్యం దృష్టిలో చర్చించేటపుడు భాషావృథక్కరణను వదిలివేయాలి. ఉదా: The art of writing one act plays ఈ పుస్తకం ఆంగ్లంలో రచించినప్పటికీ భాషా సంఖ్యను వదిలివేయాలి.

పద్యం, నాటకం, కల్పన మొదలైన సాహిత్యరూపాలు పట్టికలో ఉల్లేఖింపబడింది. ఐతే కొన్ని సందర్భాలల్లో పుస్తక రూపం సంకలనారూపానికి సమానంగా ఉండకపోవచ్చును. ఉదా: a book on the Biography of Rabindranath Tagore. ఈ పుస్తకం గద్యంలో రచితమైనప్పటికీ, వర్గీకరణలో పద్యరూపం సంఖ్యను ఇవ్వడం జరిగింది. ఎందువల్లనంటే టాగోర్ పద్యకవిగా సుపరిచుతుడు కాబట్టి ఆ విదంగా వర్గసంఖ్యను రూపొందించడమైంది.

BRAOU

రచయిత సంఖ్యను వారు పుట్టిన సంవత్సరం ఆధారంగా ఇవ్వాలి. రచయిత సంఖ్యను ఇచ్చేటప్పుడు వివిధ ఆచూకీ గ్రంధాలను పరిశీలించి, ఆ రచయిత పుట్టిన సంవత్సరాన్ని కనుగొని కాల వృథక్కరణ ద్వారా సంఖ్యను ఇవ్వాలి. రచయిత పుట్టిన సంవత్సరాన్ని కనుగొనడం సాధ్యపడనప్పుడు, కనీసం రచయిత పుట్టిన శతాబ్దనైనా తెలుసుకొని శతాబ్ద అంకెను, రచయిత పేరులో మొదటి అక్షరాన్ని తీసుకొని రచయిత సంఖ్యను రూపొందించాలి. వివిధ రచయితల రచన సంకేతాల విషయంలో అతి పిన్న వయస్కుడైన రచయిత పుట్టిన సంవత్సరాన్ని రెండు అంకెల వరకు ఇవ్వాలి. అంటే శతాబ్దం, దశాబ్దం.

సంకలన సంఖ్యను గుర్తించి, సముదాయ సంకేతం ద్వారా సంఖ్యను ఇవ్వాలి. ఈ అంశం గురించి రెండోభాగంలో తిరిగి పరిశీలించండి.

కింద కొన్ని ఉదాహరణలు పొందుపరచడమైంది.

1) The art of Writing one act plays

ముఖసూత్రం O[P],[P2] [P3],[P4]

పుస్తకం ఆగ్లంలో ఉన్నప్పటికీ, పుస్తక విషం మాత్రం ఆంగ్ల సాహిత్యాన్ని గురించి కాదు. దీన్ని అన్ని సాహిత్యాలకు వర్తింపజేయవచ్చు. కాబట్టి సాహిత్య ముఖం బహుకేంద్రకమై ఉంటుంది. అందువల్ల సాహిత్య ముఖాన్ని వదిలివేయవచ్చును. ఇక్కడ చర్చిస్తున్న సాహిత్య రూపం నాటకం, కావున వర్గసంఖ్య O,2

ఇటువంటి రచనల విషయంలో రచయితకు ప్రాముఖ్యం ఉండదు. కాబట్టి [P3].[P4] లను సాధించవలసిన అవసరం లేదు. ద్విబిందు వర్గీకరణలో ఏకపాత్ర నాటికకు ప్రత్యేక సంఖ్య ఇవ్వలేదు. కాబట్టి వీటిని నాటకం సంఖ్య మాత్రమే ప్రతిపాదించగలం.

2) Galsworthy's (1867-1933) Plays: a critical survey

వర్గసంఖ్య O111,2M67:g ఇందులో

| | | |
|---|---|---|
| O111 | = | English Literature |
| O111,2 | = | English Plays |
| O111,2M67 | = | Plays of Galsworthy, పుట్టిన సంవత్సరం 1867 ను కాలవృధక్కరణ ప్రకారం మార్పు చేయడమైంది. |
| O111,2M67:g | = | g is critical studies, శక్తి ఉత్తర సాధారణ వృధక్కరణల నుండి పొందినది. |

3) Mulk Raj Anand: Morning face (His 17th work)

వర్గసంఖ్య O1113N05,31 ఇందులో

| | | |
|---|---|---|
| O111 | = | English Literature |
| O111,3 | = | English fiction |
| O111,3N5 | = | A novelist born in the year 1905 |
| O111,3N05,31 | = | 17th work (3rd group 1st work) |
| O111,3N05,31,M | = | రచనా సంఖ్యను అక్షరక్రమ సాధన (AD ) ద్వారా ప్రతిపాదించడమైంది. సాధారణంగా రచనా సంఖ్య కాలాన్ని గుర్తించడం అసాధ్యం కాబట్టి దీనికి అక్షర క్రమసాధన (AD ) ద్వారా రచనా సంఖ్యను ఇవ్వడానికి రంగనాథన్ ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు. |

4) Thomas Carlyle (1795-1881): Heroes and hero worship

వర్గసంఖ్య O11,6L95,H ఇందులో

| | | |
|---|---|---|
| O111 | = | English Literature |
| O111,6 | = | Other form of Prose |
| O111,6L95 | = | Year of birth of author, 1795 for Carlyle |
| O111,6L95,H | = | అక్షర క్రమ సాధన (AD) ద్వారా ప్రతిపాదించిన రచనా సంఖ్య |

5) Geography of Kaliasa

వర్గసంఖ్య O15,2D40:g (U) ఇందులో

| | | |
|---|---|---|
| O15 | = | Sanskrit literature |
| O15,2 | = | Sanskrit Drama |

ఇక్కడ పుస్తక విషయం- కాళిదాసు భౌగోళిక విజ్ఞానానికి సంబంధించిన అధ్యయనం. ఈ పుస్తకం గద్యరూపంలో ఉంది. ఐతే పుస్తకాన్ని వర్గీకరణ చేసేటప్పుడు సంబంధిత రచయిత ఏ రచనా రూపంలో సుపరిచితుడో ఆ రూపం కింద వర్గీకరించాలి.

BRAOU

| | | |
|---|---|---|
| O15,2D40 | = | D40 is approximate date of Kalidas |
| O15,2D40:g | = | Criticism or Study of Kalidasa's Plays |
| O15,2D40:g(U) | = | ఇని విషయ సాధన ద్వారా నిశిత పరచవచ్చును. 'U' is for Geography |

6) A study of Ghalib's (1796-1869) love poems

వర్గసంఖ్య O168,1L96:g(S:55) ఇందులో

| | | |
|---|---|---|
| O168 | = | Urdu Literature |
| O168,1 | = | Urdu Poetry |
| O168,1L96 | = | Urdu Poetry of an author born in the year 1796. |
| O168,1L96:g | = | Criticism or study of Ghalibs poetry |
| O168,1L96:g(S:55) | | Treatment of love in Ghalib's Poems |

7) History of Telugu Literature

వర్గసంఖ్య O35v ఇందులో

| | | |
|---|---|---|
| O35 | = | Telugu Literature |
| O35v | = | History of Telugu Literature ఇటువంటి విషయాలలో రూపం, రచయితల ఉనికి ఉండదు. |

8) Influence of Religion on Marathi Literature

వర్గసంఖ్య O1550gQ ఇందులో

| | | |
|---|---|---|
| O155 | = | Marathi Literature |
| O1550g | = | 0g for influencing Phase (ప్రభావిత దశ సంబంధం) |
| O1550gQ | = | Q for Religion |

9) Letters of William Wordsworth (1770-1850)

ఈ శీర్షికలో సంబంధిత వ్యక్తి జీవిత చరిత్ర కిందకు లేఖలు వస్తాయి.

వర్గసంఖ్య O111,1L704,4 ఇందులో

| | | |
|---|---|---|
| O111 | = | English Literature |
| O111,1 | = | English poet |
| O111,1L70 | = | L70 is for 1770, Wordsworth పుట్టిన సంవత్సరం |
| O111,1L70w | = | w జీవిత చరిత్రకు సాధారణ పృథక్కరణ: సాహిత్య వర్గం విషయంలో దీనిని (Cl) కాలంతో ఇంకా నిశిత పరచవలసిన అవసరం లేదు. |
| O111,1L70w,4 | = | 4 shows the Source of Biography ( ఈ శీర్షికలో రచయిత లేఖలు) |

10) A Collection of Japanese Love Poems

వర్గసంఖ్య O42,1x(S:55) N2ఇందులో

| | | |
|---|---|---|
| O42 | = | Japanese Literature (భౌగోళిక సాధన ద్వారా పొందినది) |
| O42,1 | = | Japanese Poetry |



BRAOU

| | | |
|---|---|---|
| O42,1x | = | Collection of Japanese Poetry |
| O42,1x(S:55) | = | Collection of Japanese love Poetry |
| O42,1x(S:55)N2 | = | The Youngest Poet born in 1921 ఇక్కడ రెండు అంకెల వరకే చూపడమైంది. |

**అవగాహన ప్రశ్నలు-2**

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించాలి.

a) Abhigyan Shakuntalam (First work of Kalidas)

b) Good Earth /Pearl S Bulk (born in 1892 : 10th work)

c) Godan: Prem Chand (born 1880;7th work)

d) Hostory of Urdu Literature

e) Influence of religion on Sanskrit Literature

f) A study of Ghalib's love poems (1796 - 1869)

g) R.K.Narayan : The Guide (born in 1906 : 12th work)

h) Collection of English Poetry (Youngest author born in 1946)

i) Collection of English Poetry (youngest author born in 1946)

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

BRAOU

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 9.4 భాషా శాస్త్రం

భాషలకు సంబంధించిన శాస్త్రమే భాష శాస్త్రం

భాషాశాస్త్ర ముఖసూత్రం:

| P[P] | ,[P2] | [P3] | : | [E] [2P] |
|---|---|---|---|---|
| Language | Variant & Stage | Element | | Problem |

భాషాసంఖ్యను భాషావృథక్కరణ నుండి తీసుకోవాలి. సాధారణంగా భాషాభివృద్ధిలో పురాతన తెలుగు, నవీన తెలుగు వంటి దశలు ఉంటాయి. ఈ దశలను సంబంధిత భాషల చరిత్ర నుండి పొందాలి. దశ ప్రారంభమైన శతాబ్దాన్ని ప్రారంభ కాలంగా ఉపయోగించాలి. పట్టికలో కొన్ని సాధించిన ఉదాహరణలు ఇవ్వడమైంది.

రూపాంతర సంఖ్య ( వేరియంట్ నంబర్) అనేది మాండలికాలు, పరిభాష, అపరిచిత పదజాలాలను కలిగి ఉంటుంది. అవసరమైతే భౌగోళిక వృథక్కరణను జతచేయటం ద్వారా రూపాంతర సంఖ్యను విస్తృత పరచవచ్చు.

కింద కొన్ని సాధించిన ఉదాహరణున్నాయి.

1) Telugu Dialect of Vijayawada

వర్గసంఖ్య P35,9D4416.V ఇందులో

| | | |
|---|---|---|
| P35 | = | Telugu Language |
| P35,9D | = | Telugu Dialect |
| P35,9D4416 | = | Telugu Dialect-Andhra Pradesh |
| P35,9D4416.V | = | V for Vijayawada రెండవ అంచెస్థలం. |

2) Modern American Jargon

వర్గసంఖ్య P111,J973 ఇందులో

| | | |
|---|---|---|
| P111 | = | English Language |
| P111,J | = | Modern English |
| P111,J,9J | = | Modern English Jargon |
| P111,J,9J73 | = | Modern English Jargon, U.S.A |

దశ రూపాంతర సంఖ్యలు రెండూ ఒకే చోట వచ్చినట్లైతే దశ సంఖ్య తర్వాత రూపాంతర సంఖ్యను ఉంచాలి. రెండింటి మధ్య కామా ఉంచాలి.

3) Modern French Phonetics

వర్గసంఖ్య P122,H:1 ఇందులో

| | | |
|---|---|---|
| P122 | = | French Language |
| P122,H | = | Modern French Language |
| P122,H:1 | = | French Phonetics |

4) Telugu Dictionary

వర్గసంఖ్య P35:4k ఇందులో

| | | |
|---|---|---|
| P35 | = | Telugu Language |
| P35:4 | = | Meaning given to Telugu words |
| P35:4k | = | Dictonary కి సాధారణ వృథక్కరణ k |

5) Telugu - English Dictionary

వర్గసంఖ్య P35:4k ఇందులో

ద్విభాషా నిఘంటువుల విషయంలోఏభాషలో ఐతే అర్థం ఇవ్వబడిందో ఆ భాషను పుస్తక సంఖ్యలో చూపించాలి. ఉదాహరణలు 4,5 లోని వర్గసంఖ్యలు ఒక్కటేనని గమనించండి. పుస్తక సంఖ్యలో మాత్రమే తేడా కనిపిస్తుంది. పరిచయ సంఖ్యలో వర్గసంఖ్య, పుస్తక సంఖ్యలు ఉండునన్న విషయం మీకు తెలుసు. ఈ ఉదాహరణ విషయం తీసుకొని ఆ పుస్తకం 1959 లో ప్రచురింపబడినట్లు భావిస్తే, పరిచయ సంఖ్య కింది విధంగా ఉంటుంది.

పరిచయ సంఖ్య P35: 4k 111,J9 ఇందులో

| | | |
|---|---|---|
| P35:4k | = | Telugu Dictionary |
| P35:4k | = | Telugu-English Dictionary |
| 111 | | 111 ఆంగ్ల భాషకు సంఖ్య. దీనిని పుస్తక సంఖ్యలో భాగంగా ఇవ్వడమైంది. |
| P35:4K 111,J9 | = | J9 is for the year 1959. వీటికోసం ప్రత్యేకంగా పట్టికకలదు. సి.సి. పుటసంఖ్య 1.13 చూడండి. |

6) Dictionary of Psychology

వర్గసంఖ్య S: (P111:4)k

విషయ నిఘంటువులను సంబంధిత విషయం కిందనేవర్గీకరించాలి. నిఘంటువు సంఖ్యను విషయసాధన ద్వారా పొందాలి. పైసంఖ్యకు వివరణ.

BRAOU

| | | |
|---|---|---|
| S | = | Psychology |
| S: (P111:4) | = | P111 is English Language. P11:4 is for meaning given |
| S:(P111:4)k | = | k Dictionary కి సాధారణ పృథక్కరణ |

7) Grammar of Vedic Sanskrit

వర్గసంఖ్య P15, A:2 ఇందులో

| | | |
|---|---|---|
| P15 | = | Sanskrit Language |
| P15,A | = | Vedic Sanskrit. A is stage of the Language |
| P15,A:2 | = | Morphology of the Language which is equivalent to grammar |

8) Composition of ancient Tamil words

వర్గసంఖ్య P31, A3:291 ఇందులో

| | | |
|---|---|---|
| P31 | = | Tamil Language |
| P31,A | = | Ancient Tamil |
| P31,A3 | = | Ancient Tamil words |
| | | 3 is from [P3]. [P2] ను ఒకే రోమన్ పెద్దబడి అక్షరంలో ఇచ్చినందున [P2] [P3] ల మధ్య కామా అవసరం లేదు. |

9) Borrowed words in Hindi

వర్గసంఖ్య P152,3 : 58 ఇందులో

| | | |
|---|---|---|
| P152 | = | Hindi Language |
| P152,3 | = | Words in Hindi. Stage [P3] |
| P152,3:58 | = | Words borrowed in Hindi Language |

10) Hindi readers for beginners

వర్గసంఖ్య P152,9 ఇందులో

| | | |
|---|---|---|
| P152 | = | Hindi Language |
| P152,9 | = | Hindi readers వివిధ వాచకాలను బ్రాకెట్లలో చూపిస్తాం. వాచకం సంఖ్య 2 అయితే వర్గసంఖ్య P152, 9(2) అవుతుంది. |

**అవగాహన ప్రశ్నలు-2**

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించాలి.

a) Old Hindi Phonology

b) Borrowing of words in Urdu Language

c) Telugu Dialect of Guntur

d) French Reader for Class-IV

e) Punjabi- Bengali Dictionary

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

BRAOU

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 9.5 మతం

ఇది ఎటువంటి సమస్యలు లేని వర్గం. ఈ వర్గముఖాలు ఉల్లేఖింపబడినవి. పుస్తకాలకు- ప్రత్యేకంగా మత సంబంధమైన పుస్తకాలకు వర్గసంఖ్యలను ఏ విధంగా పొందాలో తెలియజేయడానికి మూడవ భాగంలో సోదాహరణంగా కొన్ని సంఖ్యలను ఇవ్వడమైంది. ఐతే మనం ఉల్లేఖింపబడిన సంఖ్యల వరకే పరిమితమై వర్గసంఖ్యలను రూపొందిస్తాం.

| | | |
|---|---|---|
| Q[P] | : | [E][2P] |
| Religion | | Problem |

ప్రపంచంలో గల చాలా మతాలను ఉల్లేఖించడమైంది. ఏవైనా ఉల్లేఖింపబడని మతాలు ఉంటే వాటిని భౌగోళిక సాధన (GD ) లేదా కాలక్రమ సాధన (CD ) ద్వారా పొందవచ్చు. చాలా మతాలు శాఖలుగా విభజింపబడి ఉంటాయి. ఉల్లేఖించని ఉపశాఖలను కాలక్రమ సాధన (CD ) ద్వారా పొందాలి.

ఉదాహరణలు:

1) Teachings of the Buddha

వర్గసంఖ్య Q4:51 ఇందులో

| | | |
|---|---|---|
| Q4 | = | Buddhism |
| Q4:51 | = | Preachings in Buddhism |

2) Difference between Mahayana and Hinayana Buddhism

వర్గసంఖ్య Q410w2 ఇందులో

| | | |
|---|---|---|
| Q41 | = | Hinayana Buddhism |
| Q410w | = | 0w అంతర్ వరస భేద సంబంధం. భేదాత్మక దశల సంబంధం విషయంలో నియమాల ప్రకారం ముందుగా వచ్చిన వృధక్కరణలను ముందు తీసుకోవాలి. |
| Q410w2 | = | 2ను మతం ప్రధాన వర్గంలోని [P] కింద గల 42 నుండి తీసుకోవడమైంది. ఈ 2 Mahayana Buddhism ను సూచిస్తుంది. Hinayana, Mahayana రెండూ కూడా ఒకే వరుసకు చెందినందున, దీనిని అంతర్ వరస సంబంధంగా భావించడమైంది. Mahayana Buddhism విషయంలో 4 ను వదిలివేయాలి. |

BRAOU

3) Influence of Hinduism on Jainism

ఇక్కడ విషయంలో వేరే విధమైన దశల సంబంధాన్ని కలిగి ఉంది. హిందూమతం, జైన మతాలలో దేన్ని ముందు తీసుకోవలెనో ముందుగా నిర్ణయించుకోవాలి. శీర్షికలను విశ్లేషించినట్లైతే హిందూమతం ప్రభావాన్ని చూపే అంశం, అందువల్ల దీన్ని తర్వాత తీసుకోవాలి. అంతేకాక జైన మతం, హిందూమతం రెండూ కూడా ఒకే ముఖానికి చెందినవి, కాబట్టి రెండింటి మధ్య అంతర్ ముఖ సంబంధం ఉంది.

వర్గసంఖ్య Q30r2 ఇందులో

| | | |
|---|---|---|
| Q3 | = | Jainism |
| Q30r | = | 0r అంతర్ముఖ ప్రభావ దశ సంబంధానికి సంకేతం |
| Q30r2 | = | 2 is for Hinduism from Q2 |

4) Hindu festivals

వర్గసంఖ్య Q2:457 ఇందులో

| | | |
|---|---|---|
| Q2 | = | Hinduism |

| | | |
|---|---|---|
| Q2:457 | = | Hindu Festivals ప్రత్యేక పండుగను అక్షర క్రమ సాధన (AD) ద్వారా వేరుపరచి చూపవచ్చును. నియమం ఏమీ లేనప్పటికీ, ఇచ్చిన ముఖాన్ని పొడిగించడానికి వర్గీకరణలో వర్గీకరణ కారుడు స్వేచ్ఛ తీసుకోవచ్చు. |

5) New Testament

వర్గసంఖ్య Q6:23 ఇందులో

| | | |
|---|---|---|
| Q6:2 | = | Christian scripture |
| Q6:23 | = | ప్రతిమతానికి అనేక పవిత్ర గ్రంథాలుంటాయి. వీటిని అనుకూల వర్గసాధన ద్వారా సాధించవచ్చు. ద్విబిందు వర్గీకరణ భాగం 3 లో అటువంటి చాలా సంఖ్యలు సాధించబడ్డాయి. |

6) Pilgrimage to Mecca

వర్గసంఖ్య Q7:4198.461.M ఇందులో

| | | |
|---|---|---|
| Q7 | = | Islam |
| Q7:4198 | = | Pilgrimage |
| Q7:4198.461 | = | 461 is Arabia |
| | | ద్విబిందు వర్గీకరణ లోని భౌగోళిక వృథక్కరణల జాబితా పాతదైపోయింది. ఈ ప్రచురణ తర్వాత ఉద్భవించిన అనేక దేశాలను పొందుపరచి, మొత్తం భౌగోళిక వృథక్కరణ జాబితాను నవీకరించవలసిన ఆవశ్యకత ఉంది. |
| Q7:4198.461 M | = | M is for Mecca. రెండవ అంచె స్థలం |

BRAOU

7) Religion in ancient Rome

వర్గసంఖ్య Q852 ఇందులో

| | | |
|---|---|---|
| Q8 | = | Other Religions |
| Q852 | = | 52ను Italy కి గాను భౌగోళిక వృథక్కరణ నుండి తీసుకోవడమైంది. |

8) Studies in the Brahmanas

బ్రాహ్మణులు వైదిక మతానికి చెందిన వారు, కాబట్టి [P] Q1 అవుతుంది.

వర్గసంఖ్య Q1:22 ఇందులో

| | | |
|---|---|---|
| Q1 | = | Vedic Religion |
| Q1:22 | = | Brahmanas |

ఇక్కడ తడబాటు పడవలసిన పనిలేదు. ఎందుకంటే 22 అనేది కేవలం Q1 కు మాత్రమే వర్తింపజేసే భేదాత్మక ముఖం.

9) Sthala Purana of Tirupati

వర్గసంఖ్య Q2:3816.T ఇందులో

| | | |
|---|---|---|
| Q2 | = | Hinduism |
| Q2:38 | = | Sthala Purana |

| | | |
|---|---|---|
| Q2:3816 | = | 4416 (Andhra Pradesh) స్థల వృధక్కరణ నుండి తీసుకోవడమైంది. విషయం భారతదేశంలోని ఒక ప్రాంతానికి చెందిన మత చరిత్ర అయినపుడు, భారత దేశానికి చెందిన 44 సంఖ్య విడిచిపెట్టి మిగిలిన సంఖ్యను జతచేస్తే సరిపోతుందని నియమాలలో చెప్పడమైంది. |
| Q2:3816.T | = | T రెండవ అంచెస్థలం Tirupathi ని సూచిస్తుంది. |

10) Religious institutions of Roman Catholics in India

వర్గసంఖ్య Q62:6.44 ఇందులో

| | | |
|---|---|---|
| Q62 | = | Roman Catholics |
| Q62:6 | = | Religious institutions of RomanCatholics |
| Q62:6.44 | = | Religious institutions of Roman Catholics in India |

**అవగాహన ప్రశ్నలు-2**

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించాలి.

a) Hindu festivals
b) Pilgrimage to Mecca
c) Sthala Purana of Srisailam
d) The Prayers of Arya Samaj
e) Sri Guru Granth Sahib

BRAOU

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 9.6 తత్త్వ శాస్త్రం

ప్రకృతి, ఉనికి, నిజత్వం, జ్ఞానం, మంచితనం మొదలైన వాటిని గురించిన అధ్యయనమే తత్త్వశాస్త్రం.

తత్త్వశాస్త్రాన్ని ముందుగా సంప్రధాయ బద్ధంగా విభజిస్తారు, కాబట్టి ముఖసూత్రాలు సాంప్రదాయ వర్గానికీ వర్తిస్తాయి. R1 తర్కం (లాజికల్),R2 జ్ఞాన మీమాంస (epistemology) ఎటువంటి ముఖసూత్రాలు లేకుండా ఉల్లేఖింపబడ్డాయి. R5 రసజ్ఞాన విద్య (Aesthetics), R8 ఇతర తత్త్వ పద్ధతులు ఉల్లేఖింపబడలేదు. R6 భారతీయ తత్త్వం (మనకు అనుకూల పద్ధతి) ద్విబిందు వర్గీకరణ భాగం 3 లో భారతీయ తత్త్వాన్ని విపులంగా విభజించడమైంది.

ఉదాహరణలు

1) Deductive logic and Psychology

ఇది తర్కం, మనస్తత్వాల మధ్య సాధారణ సంబంధం.

వర్గసంఖ్య R120aS ఇందులో

| | | |
|---|---|---|
| R12 | = | Deductive logic |
| R120a | = | 0a సాధారణ దశా సంబంధానికి అనుసంధాన సంకేతం |
| R120aS | = | S Psychology ప్రధాన వర్గం. |

2) Ethics of Marriage

వర్గసంఖ్య R4217 ఇందులో

| | | |
|---|---|---|
| R4 | = | Ethics |
| | = | 217 is [P] for R4, i.e., ethics of marriage |

3) Ethics in the medical profession

వర్గసంఖ్య R44 (L) ఇందులో

| | | |
|---|---|---|
| R4 | = | Ethics |
| R44 | = | Professional ethics |
| R44(L) | = | L for Medicine |

BRAOU

4) Ethics for Cricketiers

వర్గసంఖ్య R462141 ఇందులో

| | | |
|---|---|---|
| R4 | = | Ethics |
| R46 | = | Ethics of leisure and amusement |
| R462141 | = | 2141ను MY ( Useful Arts) వర్గం నుండి తీసుకోవడమైంది. 2141 క్రికెట్ సంఖ్య |

5) Philosophy of Kant

వర్గంసంఖ్య R85xL24 ఇందులో

| | | |
|---|---|---|
| R8 | = | Other Systems of Philosophy |
| R855 | = | German Philosophy, భౌగోళిక సాధన (CD) ద్వారా 8 ని నిశిత పరచవచ్చును |
| R855xL24 | = | 1724 వ సంవత్సరంలో పుట్టిన German Philosopher (Immanuel Kant); x మహాగ్రంథసాధన (Classic Device) |

6) Outline of Hindu Philosophy

వర్గసంఖ్య R61 ఇందులో

| | | |
|---|---|---|
| R6 | = | Indian Philosophy |
| R61 | = | Hindu Philosphy |

7) Presumptions in Nyaya Philosophy

వర్గసంఖ్య R62,215 ఇందులో

| | | |
|---|---|---|
| R6 | = | Hindu Philosophy |
| R62 | = | Nyaya Philosophy |
| R62,215 | = | 215 ను R215 Epistemology వర్గం నుండి తీసుకోవడమైంది 215 Presumption [P2] ను R నుండి తీసుకోవాలని నియమం ఉంది. పుటసంఖ్య 1.111 చూడండి. |

8) Presumptions in Advaita Philosophy

వర్గసంఖ్య R66,9215 ఇందులో

| | | |
|---|---|---|
| R6 | = | Hindu Philosophy |
| R66 | = | Advaita Philosophy |
| R66,9 | = | 9 is Sectorising digit (పూర్వం దీనిని octave digit అనేవారు ) [P] గాని R65 నుండి R6899 వరకు ఉంటే, R కింద ఉల్లేఖింపబడిన సఖ్యలను సెక్టర్ డిజిట్స్‌గా ఉపయోగించుకోవాలన్నది నియమం. |
| R66,9215 | = | 215 Presumptions. ఉదాహరణ 7 లో వివరించినట్లుగా |

BRAOU

9) Brahmasutra - Bhasya

వర్గసంఖ్య R66,5 ఇందులో

| | | |
|---|---|---|
| R6 | = | Hindu Philosophy |
| R66 | = | Advaita Philosophy |
| R66,5 | = | Brahmasutra [P2] లోని Foci R65 నుండి R6893 వరకు అనువర్తింప జేయడానికి [P] లోని సరియైన Foci ని గురించి తెలుసుకొని ఉండాలి. |

10) A Short history of Chinese Philosophy

వర్గసంఖ్య R841v ఇందులో

| | | |
|---|---|---|
| R8 | = | Other systems of Philosophy |
| R841 | = | 41 ని స్థల వృధక్కరణల నుండి తీసుకోవడమైంది. R8 ను భౌగోళిక సాధన (GD)చే విభజించడమైంది. |
| R841v | = | v History కి సాధారణ వృధక్కరణ. v ని ఇంకా నిశిత పరచవలసిన అవసరం లేదు. |

అవగాహన ప్రశ్నలు-5

a) Realistic Philosophy of Jains
b) Ethics in Library profession
c) Family ethics of Royality
d) Treatment of animals according to Jains
e) Ethics of wrestling

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకోండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 9.7 మనస్తత్వ శాస్త్రం

మానవ ప్రవర్తనకు సంబంధించిన శాస్త్రమే మనస్తత్వ శాస్త్రం. ఇది మనసు, ప్రవర్తన, వైఖరి తీరు/ అభిప్రాయం మొదలైన వాటికి సంబంధించిన శాస్త్రం.

BRAOU

మనస్తత్వ శాస్త్రానికి సంబంధించిన నియమాలు చాలా సులభమైనవి. వృధక్కరణలు ఉల్లేఖింపబడ్డాయి. మనస్తత్వశాస్త్రంలో విస్తరించిన వర్గపద్ధతులు ఉన్నాయి. అటువంటి విషయాల్లో నొక్కి చెప్పబడిన ప్రత్యేక సముదాయ భావనలతో కూడుకున్న గ్రంథాలను ముందుగా పద్ధతుల కింద వర్గీకరించాలి. మనస్తత్వ శాస్త్రానికి ముఖసూత్రం.

| | | |
|---|---|---|
| S[P] | : | [E] [2P] |
| Entity | | Problem |

అస్థిత్వం (Entity) కింద Child అనే పదానికి అర్థం - యుక్త వయస్సుకి లోపల ఉండే, ఆడ, మగ పిల్లలు. పిల్లల మనస్తత్వాన్ని S1 చే సూపిస్తాం.

ఉదాహరణలు

1) Adolescent Personality

వర్గసంఖ్య S2:7 ఇందులో

| | | |
|---|---|---|
| S | = | Psychology |
| S2 | = | Adolescent |
| S2:7 | = | Adolescent Personality |

2) Anxiety in Old age

వర్గసంఖ్య S38:56 ఇందులో

| | | |
|---|---|---|
| S38 | = | Old Age |
| S38:56 | = | Anxiety in old age |

3) A psychological Study of the Brain Reaction of genius Persons

వర్గసంఖ్య S61:12 ఇందులో

| | | |
|---|---|---|
| S61 | = | Genius Persons |
| S61:1 | = | Nervous reactions of genius persons |
| S61:12 | = | 2ను Medicine ప్రధాన వర్గం నందలి ఆర్గాన్ ముఖం లోని 72 brain నుండి తీసుకొన్నాం. |

4) Fear in Blind infant Child

వర్గసంఖ్య S13-68:526 ఇందులో

| | | |
|---|---|---|
| S13 | = | Infants |
| S13-68 | = | Blind infants ఆధి ఆచ్ఛాదన సాధన (SID) ద్వారా పొందిన సంఖ్య |
| S13-68:526 | = | Fear in Blind infants |

5) Fear in blind infant boys

వర్గసంఖ్య S13-21-68:526 ఇందులో

| | | |
|---|---|---|
| S13 | = | Infants |
| S13-21 | = | Infant boys. పిల్లలు ఆడైనా మగైనా కావచ్చు. కాబట్టి అదిఆచ్ఛాధన సాధన ద్వారా వేరు పరచడమైంది. |
| S13-21-68 | = | Blind infant boys. మరోఅదిఆచ్ఛాదన సాధన ఆచరణను గమనించండి. అది ఒకే వృధక్కరణను ఏర్పాటు చేస్తుంది. |
| S13-21-68:526 | | Fear in blind inant boys. |

BRAOU

6) Psychoanalytic study of dreams

మనస్తత్వ శాస్త్రంలో మానసిక విశ్లేషణ అనేది ఒక పద్ధతి కాబట్టి దానిని ముందుగా పద్ధతులు కింద వర్గీకరించాలి.

వర్గసంఖ్య SM9:811 ఇందులో

| | | |
|---|---|---|
| SM9 | = | Psychoanalytic |
| SM9:811 | = | Psychoanalytic of dreams |

7) Psychoanalysis of dreams of children

వర్గసంఖ్య SM9,1:811 ఇందులో

| | | |
|---|---|---|
| SM9 | = | Psychoanalytic |
| SM9,1 | = | Psychoa:.alysis of Childre...1ని [P] నుండి పొందడమైంది. నియమాల ప్రకారం 1 కి ముందు కామా ఉంచాలి. |
| SM9,1:811 | = | Psychoanalytic Study of the the dreams of children |

8) A Psychological Study of cubans

వర్గసంఖ్య S77927 ఇందులో

| | | |
|---|---|---|
| S7 | = | Psychology of a Race |
| S77927 | = | 7927 is Cuba. Race ను భౌగోళిక సాధన (GD) చే విభజించడమైంది. |

9) Psychology in industry

వర్గసంఖ్య S0aX8(A) ఇందులో

| | | |
|---|---|---|
| S | = | Psychology |
| S0a | = | 0a సాధారణ దశ సంబంధ సంకేతం |
| S0ax8(A) | = | X8 is Industry |

పరిశ్రమతో సంబంధం ఉన్న మనస్తత్వం. దీనినే పారిశ్రామిక మనస్తత్వం అని పిలుస్తారు.

10) Handbook of Research in child development

వర్గసంఖ్య S1:f ఇందులో

| | | |
|---|---|---|
| S1 | = | Child Psychology |
| S1:f | = | Research కి ఉత్తర శక్తి సాధారణ పృధక్కరణ |

**అవగాహన ప్రశ్నలు-6**

BRAOU

కింది శీర్షికలకు వర్గసంఖ్యలను రూపొందించండి.

a) Memory of Children
b) Psychotherapy of mentally sick women
c) Emotion of old people according to behaviourism
d) Emotional study of deaf women
e) Indian Journal of Experimental Psychology (1967)
f) Hindu Social Psychology

గమనిక: i) కింద ఇచ్చిన ఖాళీలో మీ సమాధానాలను రాయండి.

ii) భాగం చివర ఇచ్చిన జవాబులతో మీ సమాధానాలను సరిచూసుకొండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 9.8 ముఖ్యవిషయాలు

ఈ భాగంలో మానవ శాస్త్ర ప్రధాన వర్గాలను పరిచయం చేయడం జరిగింది. మాన శాస్త్రం N నుండి S వరకు గల (అంటే లలిత కళలు, సాహిత్యం, భాషలు, మతం, తత్వశాస్త్రం, మనస్తత్వ శాస్త్రం) వర్గాలను కలిగి ఉంది. వివిధ ప్రాథమిక షరతులను; ముఖవిశ్లేషణ, ముఖ సంశ్లేషణ సిద్ధాంతాలను ప్రయోగించడాన్ని ఈ సముదాయంలో వివిధ వర్గాల కింద ఇచ్చిన ఉదాహరణలు క్షుణంగా వివరించాయి. 'O Literature' ప్రధాన వర్గముఖసూత్రం నాలుగు అంచెల మూర్తిమత్వ ముఖాలను కలిగి ఉంది. ఇందులో [P3] రచయిత సంఖ్యను కాలక్రమ సాధన ద్వారా (CD ) ద్వారా రూపొందిస్తే; [P4] రచన సంఖ్యను సముదాయ సంకేతం ద్వారా రూపొందించాం. మానవ శాస్త్ర ప్రధాన వర్గాలలో కాలక్రమ సాధన (CD), భౌగోళిక సాధన (GD), ఇతర సాధనలను విరివిగా ఉపయోగించాం. P Linguistics' ప్రధాన వర్గాలలో రూపాంతర సంఖ్య స్టేజ్ సంఖ్యలను ఉపయోగించడానికి చెందిన ప్రత్యేక నియమాలు పొందు పరచడమైంది.

## 9.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1) a) NA44,N8(J2):8
   b) NB44,N
   c) NB,44,J3,62:1
   d) NB,7,671:3
   e) ND44,N1:7:4
   f) NB44,N7,66
   g) ND,N282:8:8
   h) NR44,N18:91
   i) NR44wN20
   j) N1,g,9N64

2. a) O15,2D40,1
   b) O111,3M92,22
   c) O152,3,M80,17
   d) O168v
   e) O150gQ
   f) O168,1196:g(S.55)
   g) O111,3N06,24
   h) O111,1xN46

3. a) P152,D:1
   b) P168:58
   c) P35,9D.4416.G
   d) P122,9(4)
   e) P153:4k

BRAOU

4. a) Q2:457

   b) Q7:4198.46 I.M

   c) Q2:3816.S

   d) Q29M8:4146

   e) Q84412:2

5. a) R325, (Q3)

   b) R44,(2)

   c) R42,(Y48)

   d) R47,(Q3)

   e) R46245

6. a) S1:43

   b) S55-64:86

   c) SN1,38:52

   d) S55-67:52

   e) SMm44,N6

   f) S873(Q2)

## 9.10 అభ్యాసాలు

కింది శీర్షికలను CC6 ప్రకారం వర్గీకరించండి.

a) Architecture of Moghal Tombs

b) Manipuri Dance Style

c) A critical study of Henrik ibsen's works

d) Nature in Wordsworth's poetry (Born in 1770)

e) Urdu Dialect of Kurnool

f) Comparative study of Digambaras and Svetambaras

g) Ethics for politicians

h) Indian Philosophy since Independence 1979

i) Psychology of foster children of pre-school age

j) Psychoanalysis of dreams of women.

BRAOU

# భాగం-10 : ప్రధానవర్గాలనుండి ఉదాహరణలు : సామాజిక శాస్త్రాలు

విషయక్రమం

10.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

10.1 ప్రవేశిక

10.2 విద్య

10.3 భూగోళిక శాస్త్రం

10.4 చరిత్ర

10.5 రాజనీతి శాస్త్రం

10.6 అర్థశాస్త్రం

10.7 సమాజ శాస్త్రం

10.8 న్యాయశాస్త్రం

10.9 ముఖ్యవిషయాలు

10.10 అవగాహనప్రశ్నలకు జవాబులు

10.11 అభ్యాసాలు

BRAOU

## 10.0 ఉద్దేశాలు, లక్ష్యాలు

ఈ భాగంలో సామాజికశాస్త్ర ప్రధానవర్గాల గురించి మీరు తెలుసుకుంటారు. ద్విబిందు వర్గీకరణ పద్ధతి ప్రకారం సాంఘికశాస్త్రవర్గంలో T నుండి Z వరకు గల వర్గాలు ఉంటాయి. అంటే విద్య, భౌగోళికశాస్త్రం, చరిత్ర, రాజనీతిశాస్త్రం. అర్థిక శాస్త్రం, సమాజశాస్త్రం, న్యాయశాస్త్రాలు ఉంటాయి.

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు

- సామాజిక శాస్త్ర ప్రతీ ప్రధానవర్గానికి ముఖసూత్ర వివరణను చేయగలుగుతారు.
- సామాజిక శాస్త్ర ప్రధానవర్గాలలోని పట్టికల నిర్మాణ వివరణ ఇవ్వగలుగుతారు.
- సామాజిక శాస్త్రప్రధానవర్గాలకు సంబంధించి విషయాలతో కూడుకున్న గ్రంథాలకు వర్గసంఖ్యల నిర్మాణం చేయగలుగుతారు.

## 10.1 ప్రవేశిక

ద్విబిందు వర్గీకరణలోని ప్రధానవర్గాల క్రమంలో మానవ శాస్త్రాల తరువాత సామాజిక శాస్త్రాలు వస్తాయి. విద్య, భౌగోళికశాస్త్రం, చరిత్ర, రాజనీతిశాస్త్రం, అర్థశాస్త్రం, సమాజశాస్త్రం, సంఘసేవ (సోషల్‌వర్క్), న్యాయశాస్త్రాలు సామాజిక శాస్త్రాల కిందకు వస్తాయి. గ్రీకు అక్షరం ( Σ ) సిగ్మాను సామాజిక శాస్త్రాలకు నిర్దేశించడమైంది. దీనిని పాక్షిక సమగ్రవర్గంగా పేర్కొనడమైంది. YX సోషల్ వర్క్ ప్రధాన వర్గానికి ఎటువంటి పట్టికనూ ఇవ్వలేదు.

ద్విబిందు వర్గీకరణలో సామాజిక శాస్త్రాలను ప్రత్యేక పద్ధతిలో పరిగణించడం జరిగింది. రాజనీతి శాస్త్రం, ప్రభుత్వపాలన (నిర్వహణ) వంటి విషయాలను చరిత్ర ప్రధానవర్గభాగాలుగా పరిగణిస్తారు. అదే విధంగా వాణిజ్య శాస్త్రం, వ్యాపార నిర్వహణ శాస్త్రం వీటిని అర్థశాస్త్రభాగాలుగా పరిగణిస్తారు. సిసి6 మలిముద్రణలో కొన్ని మార్పులను ప్రవేశపెట్టడమైంది. ఈ మార్పులు విద్య, చరిత్ర (V:19 Foreign Policy as Host Class) ల పట్టికలో చేర్చబడినవి. గ్రంథాలను వర్గీకరించే టప్పుడు ఈ మార్పులను దృష్టిలో పెట్టుకోవాలి. (అనుబంధంలో ఇచ్చిన విధంగా)

## 10.2 విద్య

బోధనకూ, జ్ఞాన సముపార్జనకూ, సంబంధించిన కళాత్మకమైన ప్రయోగవిధానమే విద్య.

విద్య, మనస్తత్వ శాస్త్ర వర్గాల మధ్య కొన్ని పోలికలున్నాయి. రెండింటికి,[P] ముఖం స్మృతి సహాయక చిహ్నం. విద్యలో కూడా పద్ధతులున్నాయి. విద్యకు ముఖసూత్రం.

| | | | | |
|---|---|---|---|---|
| T | [P] | : | [E] | [2P] |
| Education | | | Problem for 2,3&5 of [E] to be derived by (SD) | Method |

[E] లోని 3,4,5 లకు భేదాత్మక ముఖాలున్నాయి.

ఉదాహరణలు

1) Education of minority people in India

| | | |
|---|---|---|
| వర్గసంఖ్య | | T9 (Y58), 44 ఇందులో |
| T9 | = | Education of other classes |
| T9 (Y58).44 | = | Y58 ను సహజ శాస్త్ర వర్గంనుండి మైనారిటీ వర్గాన్ని విషయ సాధన ద్వారా పొందడమైంది. |
| T9(Y58).44 | = | Education of minority class in India |

2) Story method of teaching at the kindergarten schools

| | | |
|---|---|---|
